తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

22-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 292, పేజీలు : 16 వెల : 6.50



22-11Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:53 AM Page 1





మంగళవారం ఒడిశాలో మూడు కొత్త రైళ్లను ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## మత్స్యకారుల సంక్షేమంపై సర్కార్‌కు ఏదీ చిత్తశుద్ధి?

≫ పాలకులకు చిత్తశుద్ధి లేకపోవటమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. గుజరాత్, కేరళ తీరాల్లో ప్రతి 30 కి.మీకు ఒక జెట్టీ ఉండటంతో మత్స్యకారుల ఉపాధికి, వేటకు సౌలభ్యం ఏర్పడిందన్నారు. మన రాష్ట్రంలో మాత్రం జెట్టీలు నిర్మిస్తాం, హార్బర్లు కట్టిస్తాం అని మాటలు మాత్రమే ఈ ప్రభుత్వం చెబుతోందన్నారు. సిఎం అధికార నివాసానికి రూ.451 కోట్లు వెచ్చించేందుకు నిధులు విడుదల చేసే ప్రభుత్వం మత్స్యకారులకు జెట్టీలు, హార్బర్ల నిర్మాణానికి మాత్రం ఆసక్తి చూపటం లేదన్నారు. రుషికొండపై నిర్మితమవుతున్న రాజమహల్ కోసం చేస్తున్న ఖర్చుతోఒక హార్బర్‌ను నిర్మించవచ్చన్నారు.. ఏడు జెట్టీలు నిర్మాణం చేయవచ్చన్నారు. ఈ ప్రభుత్వానికి మత్స్యకారుల ఉపాధి, సంక్షేమ అనేవి ప్రాధాన్యం కాదన్నారు. రుషికొండను కొల్లేసి మహల్ నిర్మించుకోవటమే ముఖ్యం అని తేటతెల్లమవుతోందన్నారు.. మత్స్యకారులకు సంబంధించిన సంక్షేమ పథకాల అమలులో సైతం నిబంధనల పేరుతో కోతలు వేస్తున్నారని దుయ్యబట్టారు. వలలు, డీజిల్ రాయితీలపైనా శ్రద్ధ లేదన్నారు. ఉమ్మడి ప్రభుత్వంలో, హామీలు, శంకుస్థాపనలతో సరిపుచ్చుకుండా మత్స్యకారులకు ఉపాధి కల్పనపై ప్రణాళికాబద్దంగా ముందుకు వెళ్లామన్నారు. మన మత్స్యకారులు గుజరాత్, కేరళ, మహారాష్ట్ర లాంటి చోట్లకు వలసలు వెళ్లాల్సిన అవసరం లేకుండా తీర ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. తీర గ్రామాల్లో విద్య,వైద్య వసతుల మెరుగుదలపైనా, మత్స్యకార కుటుంబాల్లోని మహిళలు, వృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిపెడతామన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో రూ. 751 కోట్ల ఆస్తులు సీజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 21:** ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ నేషనల్ హెరాల్డ్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. ఇప్పటికే ఈ కేసులో సోనియాగాంధీ,రాహుల్‌గాంధీని విచారించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరో కీలక విషయాన్ని వెల్లడించింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో రూ.751.90 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మంగళవారం ప్రకటించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం(పిఎంఎల్ఏ) కింద అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌తో పాటు దాన్ని నిర్వహిస్తోన్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు తాత్కాలిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపింది. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్) ఢిల్లీ,ముంబాయి, లక్నో నగరాల్లో రూ.661.69 కోట్ల ఆస్తులను కలిగి ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని ఈడీ వెల్లడించింది. దీంతో పాటు ఏజేఎల్‌లో ఈక్విటీ షేర్ల రూపంలో యంగ్ ఇండియన్ రూ.90.21 కోట్లు కలిగి ఉందని తెలిపింది.మ మరోవైపు నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సోనియా,రాహుల్‌గాంధీలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్‌కుమార్ బన్సల్‌ను ఇదివరకే విచారించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. కాగా, నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేషన్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్) ప్రచురణకర్తగా ఉంది. సోనియా,రాహుల్ సహా కొందరు కాంగ్రెస్ నేతలు ప్రమోటర్లుగా ఉన్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ దానికి యాజమాన్య సంస్థ.

# మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం

≫రువు వద్ద పులికాట్ సరస్సు ముఖ ద్వారాన్ని పూడిక తీసి, తెరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలనుకున్నామన్నారు.ఆ కార్యక్రమం వీలును బట్టి ఈ నెలాఖరులోనో,వచ్చే నెలలోనో చేపడతామని పేర్కొన్నారు.అనంతరం ఆయా జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు,లబ్దిదారులతో సిఎం జగన్ వర్చువల్ విధానంలోనే మాట్లాడారు. దేశంలో మత్స్యఉత్పత్తి, మార్కెటింగ్ రంగంలో రాష్ట్రాన్ని ముందంజ నింపేందుకు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఆక్వారంగంలో అద్భుతమైన ఫలితాలను సాధించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గత 54 నెల్లో మత్స్యకారుల భరోసా కింద 2,18,153 మందిమత్స్యకారులకు రూ.4,485.98 కోట్లు వ్యయం చేసామన్నారు. మత్స్యకార భరోసా కింద 1,15,618 మందికి రూ.538.01 కోట్లు.పడవలకు డిజిల్ రాయితీపై 20,514 మంది లబ్దిదారులకు రూ.118.27కోట్లు, వేటకు వెళ్లి మృతి చెందిన 159 మంది కుటుంబాలకు రూ.15.90కోట్లు ఆర్థిక చేయూతను అందించామన్నారు. జిఎస్‌పిసి తవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన 16,554 కుటుంబాలకు రూ.78.22 కోట్లు, ఎఎన్‌జీసీ తవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన 23,458 మంది కుటుంబాలకు రూ.485,56 కోట్లు,41,850 ఆక్వా రైతులకు విద్యుత్తు రూ.3,250కోట్లు రాయితీపై ఇచ్చామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత సముద్రంలో వేట నిషేధ సమయంలో రూ.10వేల భృతిని ఇస్తున్నామన్నారు.దీనివలన రూ.118కోట్లు వ్యయం చేసామన్నారు.ఫిషింగ్ హార్బర్లు,ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు విస్తృతంగా ఏర్పాటు చేసామన్నారు.సముద్రంపై వేటకు వెళ్ళే మత్స్యకారుల స్థితిగతులను మెరుగుపరిచి వలసలను అరికట్టే లక్ష్యంతో రూ.3,793 కోట్లతో ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన 10ఫిషింగ్ హార్బర్లు,6 ఫిష్‌ల్యాండింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మత్స్యకారులకు అత్యంత ప్రయోజనాన్ని కల్పించే దిశలో రూ.3000కోట్లు వ్యయంతో ఎనిమిది ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఆక్వా రంగంలో విప్లవాత్మక దిశలో సంస్కరణలను తీసుకుని వస్తున్నామన్నారు. మత్స్యకారుల అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి తమ పభుత్వం పలుసంక్షేమ కార్యక్రమాలను ప్రణాళిక యుతంగా ముందుకు తీసుకుని వెళ్తుందని తెలిపారు.మత్స్యకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేసారు.మత స్యకారుల ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఇప్పటికే దేశంలో గుజరాత్‌తో సమాంతరంగా ఆక్వారంగంలో మనం ముందున్నామన్నారు.విద్యా,వైద్యంతో సహా అన్ని సంక్షేమ పథకాలను మత్స్యకారులకు అందిస్తామని తెలిపారు. ఓఎన్జీసీ పైపు లైన్ నిర్మాణం వల్ల జరుగుతున్న తవ్వకాలు వల్ల ఉభయ గోదావరి జిల్లాల్లో, అంబేద్కర్ కోనసీమ జిల్లా 16,408 మంది మత్స్యకారుల కుటుంబాలకు,కాకినాడ జిల్లాలోమరో 7,050 మంది మొత్తంగా 23,458 మంది మత్స్యకార కుటుంబాలకు కలిగిన నష్టాన్ని భర్తీ చేస్తున్నామన్నారు.నెలకు రూ.11,500 చొప్పున ఈ కార్యక్రమంలో ఓఎన్జీసీతో మాట్లాడామన్నారు.వారి తరపున ఓఎన్జీసీతో మాట్లాడి 3దశల్లో రూ.323 కోట్లు నష్టపరిహారం ఇప్పటికే ఇప్పించామన్నారు.4వ విడత ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకుఉ రూ.161కోట్లు నష్ట పరిహారం ఈ ఒక్కరోజున ఇక్కడ నుండి నేరుగా వారి ఖాతాల్లోకి జమచేసే కార్యక్రమం జరుగుతుందనా ్నరు.ఎక్కడ మనసు ఉంటుందో అక్కడ మార్గం ఉంటుందన్నారు.మంచి చేయాలనే తపన ఉంటే దేవుడి సహకారం ఉంటుందన్నారు.40 బోట్లు కాలిపోయాయని మన దృష్టికి వస్తే బాధితులను ఆదుకోవాలని తపన పడ్డామన్నారు.ఇన్సూరెన్స్ లేదని తెలిసినా వెంటనే మత్స్యకారుల కుటుంబాలకు మంచి జరగాలని బోటు విలువ లెక్కగట్టమని చెప్పి 80వాతం ప్రభుత్వమే ఇచ్చేటట్లుగా వెంటనే ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.ఈ రోజే నష్ట పరిహారం తాలూకా చెక్కులు పంపిణీ చేయాలని ఆదేశించామన్నారు.ప్రతి విషయంలో మనస్సు పెట్టి అని ్న రకాలుగా మత్స్యకారులకు తోడుగా ఉండే ప్రభుత్వం మనదన్నారు. ఓఎన్జీసీ అధికారులకు మనస్ఫూర్తిగా నా తరపున,ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలియ చేసూ ్త ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలోనే మత్స్య,పశుసంవర్ధకశాఖా మం త్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మూసుకుని పోయిన పులికాట్ సరస్సు సముద్ర ముఖ ద్వారాన్ని రూ.94.75 కోట్ల వ్యయంతో పునరుద్దరించేందుకు సిఎం జగన్ నిర్ణయం తీసుకున్నారన్నారు. తద్వారా సరస్సుకు పూర్వవైభవం తీసుకుని రావడంతో పాటు మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కల్పించనున్నట్లు తెలిపారు.ఈ రోజు ఈ పనులు ప్రారంభించాల్సి వుందన్నారు.అయితే వర్షకారణంగా ఈ కార్యక్రమాన్ని నెలాఖరు నిర్వహిస్తామన్నారు.దేశీయ మత్స్య వినియోగాన్ని తమ ప్రభుత్వం పెంచిందన్నారు. ఫిష్ ఆంధ్రా బ్రాండ్ ద్వారా ణాణ్యమైన చేపలు,రొయ్యలు అందుబాటులోకి తీసుకుని వచ్చి దేశీయ వినియోగం పెంచడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 ఆక్వాహబ్‌లు,వాటికి అనుసంధానంగా 4వేల రిటైల్ దుకాణాలు ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.ఇప్పటికే 2,184 రిటైల్ దుకాణాలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఆక్వా ఉత్పత్తిలో త్వరలో గుజరాత్‌ను దాటి దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తామన్నారు. పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మంగళవారం జైపూర్‌లో కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేస్తున్న ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, సిఎం అశోక్ గెహ్లాట్

# ఫైబర్‌నెట్ కేసులో ఆస్తుల జప్తునకు ఎసిబి కోర్టు అనుమతి

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఫైబర్‌నెట్ కేసులో టెరాస్టాప్ ఆస్తుల అటాచ్‌కు విజయవాడ ఎసిబి కోర్టు మంగళవారం అనుమతినిచ్చింది. మొత్తం రూ.114 కోట్ల విలువైన ఆస్తుల అటాచ్‌మెంట్‌కు అనుమతినిస్తూ ఆదేశాలు జారీ చేసింది.టెరాస్టాప్ కంపెనీ ఆస్తుల అటాచ్‌మెంట్‌కు సంబంధించి గతంలో సిఐడి వేసిన పిటిషన్‌పై ఎసిబి కోర్టు న్యాయమూర్తి హిమబిందు తీర్పు వెలవరించారు. తుమ్మల గోపిచంద్(ఏ11) ఆయన సతీమణి తుమ్మల పవనదేవి, ఆయన ఎండీగా ఉన్న టెరాసాఫ్ట్‌వేర్ లిమిటెడ్ సంస్థల ఆస్తులు, కనుమూరి కోటేశ్వరరావు(ఏ23)తో పాటు ఆయన డైరెక్టర్‌గా ఉన్న నెప్‌టాప్స్ ఫైబర్ సోల్యూషన్స్ సంస్థ ఆస్తులు జప్తు చేయాలని సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టును అభ్యర్దించింది.గుంటూరు.విశాఖపట్టణం, హైదారాబాద్‌లలో నిందితులకు చెందిన రూ.114 కోట్లు ఆస్తులను జప్తు చేయాలని విన్న వించింది.ఈ కేసుకు సంబంధించి జరిగిన విచారణలో సీఐడీ తరపున ప్రత్యేక పీపీ వాదనలు విన్పించారు.నిధుల దుర్వినియోగ ఆరోపణ 2014 నాటిది అయితే అంతకు ముందున్న ఆస్తులను ఎలా జప్తు చేస్తారని న్యాయమూర్తి హిమబిందు ప్రశ్నించారు.అందుకు స్పందనగా దుర్వినియోగం అయిన నిధుల మొత్తాన్ని విలువ చేసే ఆస్తులను జప్తు చేసే అధికారం న్యాయస్థానానికి ఉందన్నారు. ఈ అంశంపై తీర్పును వెలువరించిన న్యాయమూర్తి ఫైబర్‌నెట్ కేసులో టెరాస్టాప్ ఆస్తుల అటాచ్‌కు అనుమతిని ఇచ్చారు.

## నేడు, రేపు తెలంగాణలో పవన్ ఎన్నికల ప్రచారం

**అమరావతి, నవంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ప్రచారానికి బుధవారం నుంచి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ శ్రీకారం చుట్టనున్నారు. వివరాలిలా ఉన్నాయి.. భాజపా పొత్తుతో తెలంగాణ ఎన్నికల్లో జనసేన పోటీచేస్తున్న సంగతి తెలిసిందే.. ఉమ్మడి అభ్యర్థుల తరపున పవన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈనెల 22, 23 తేదీల్లో పర్యటన షెడ్యూల్‌ను పార్టీ ఖరారుచేసింది.వరంగల్, కొత్తగూడెం, సూర్యాపేట, దుబ్బాకలో జరిగే ఎన్నికల ప్రచార సభల్లో పవన్ పాల్గొనున్నారు.

ఈనెల 22న మధ్యాహ్నం 2 గంటలకు వరంగల్‌లో జరిగే సభలో ఆయన ప్రసంగిస్తారు. 23వ తేదీ ఉదయం 11 గంటలకు కొత్తగూడెం, మధ్యాహ్నం 2 గంటలకు సూర్యాపేట అనంతరం సాయంత్రం 4 గంటలకు దుబ్బాకలో జరిగే ఎన్నికల ప్రచారసభల్లో పవన్ పాల్గొంటారు.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:21/11/23

| DAY - SINGAM SERIES Dr No:214 | DAY - KUIL SERIES Dr No:214 |
|---|---|
| 1st Prize Rs.100000/- 166693 | 1st Prize Rs.100000/- 213564 |
| 2nd Prize Rs.7000/- 49084 | 2nd Prize Rs.7000/- 38761 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07617 16524 30080 57914 66315 | 13321 28351 33295 33809 39933 |
| 66973 68639 72367 81071 97847 | 43687 44592 45740 52760 62386 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0000 0244 1437 1903 3076 3095 3376 | 2411 6733 6947 7151 7699 7919 9298 |
| 5595 6111 6760 | 9354 9494 9886 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0921 1541 2726 3699 5156 6695 7109 | 0098 0727 1093 3720 3823 4427 6434 |
| 7238 9133 9655 | 7672 7807 9051 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0351 1399 2556 3385 6036 7585 8867 | 0065 1511 2649 4536 5780 7137 9229 |
| 0353 1467 2561 3618 6115 7675 8919 | 0236 1523 2882 4550 5940 7221 9304 |
| 0397 1648 2576 3858 6293 7678 9354 | 0286 1605 3006 4559 6111 7398 9506 |
| 0488 1693 2662 3872 6516 7720 9397 | 0463 1767 3080 4588 6181 7631 9527 |
| 0530 1724 2669 3956 6545 7972 9486 | 0555 1796 3299 4591 6229 7707 9634 |
| 0601 1737 2782 4099 6701 7977 9490 | 0606 1808 3520 4646 6351 7817 9696 |
| 0756 1754 2783 4135 6719 7989 9552 | 0748 1948 3554 4730 6509 7905 9813 |
| 0888 1823 2909 4670 6776 8072 9666 | 0808 1995 3641 4834 6576 7997 9858 |
| 0902 1837 2916 4705 6787 8115 9677 | 0839 2053 3693 4961 6632 8126 9961 |
| 0947 1987 3024 4834 6838 8238 9925 | 0970 2165 3873 4991 6667 8137 9974 |
| 1161 2193 3041 4939 6933 8294 | 0985 2234 3934 5026 6811 8242 |
| 1335 2274 3059 5237 7141 8301 | 1013 2502 3967 5090 6905 8366 |
| 1363 2276 3249 5452 7243 8666 | 1210 2589 3981 5235 6932 8528 |
| 1384 2322 3326 5707 7462 8738 | 1331 2591 4058 5356 7094 8552 |
| 1393 2479 3336 5767 7575 8824 | 1446 2644 4530 5464 7124 8959 |

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:21/11/23

| DAY - ROSA SERIES Dr No:214 | DAY - DEAR SERIES Dr No:214 |
|---|---|
| 1st Prize Rs.100000/- 328475 | 1st Prize Rs.100000/- 856842 |
| 2nd Prize Rs.7000/- 96927 | 2nd Prize Rs.7000/- 57251 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11140 11871 18089 31304 37605 | 20600 33859 34186 38501 44079 |
| 54483 67214 71875 85958 94475 | 51106 61913 67892 69319 70505 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0438 0957 2773 4690 6341 7190 7523 | 1019 1040 2762 3632 4617 4897 5527 |
| 8248 9143 9325 | 6830 9327 9793 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0482 1268 1874 2908 3087 3169 3658 | 0181 0857 2233 3272 4714 5312 7701 |
| 4358 4593 9867 | 8154 8497 9851 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0083 1861 3165 4507 5928 7612 9122 | 0332 2212 3571 4997 6102 7356 8915 |
| 0195 1878 3197 4622 6182 7709 9146 | 0633 2234 3615 5034 6416 7392 8972 |
| 0233 2000 3252 4663 6267 7887 9307 | 0682 2239 3624 5221 6488 7418 9178 |
| 0251 2004 3266 4695 6270 7952 9359 | 0733 2302 3666 5298 6528 7626 9203 |
| 0365 2028 3427 4792 6272 8005 9418 | 0861 2313 3751 5317 6610 7996 9344 |
| 0622 2557 3490 4795 6466 8039 9450 | 1039 2412 3869 5389 6853 8196 9594 |
| 0638 2682 3672 4881 6534 8088 9586 | 1153 2438 3933 5424 6881 8259 9651 |
| 0653 2729 3674 5125 6565 8120 9753 | 1155 2490 4047 5437 6972 8321 9687 |
| 0743 2735 3725 5141 6573 8439 9793 | 1246 2569 4167 5473 6979 8377 9707 |
| 1386 2740 3744 5283 6607 8523 9850 | 1385 2664 4333 5707 7040 8512 9715 |
| 1410 2923 3997 5547 6826 8639 | 1501 2733 4376 5730 7051 8514 |
| 1489 2935 4076 5663 6886 8797 | 1559 2773 4496 5738 7076 8526 |
| 1511 2988 4236 5705 6994 8939 | 1646 3451 4548 5753 7084 8577 |
| 1583 3057 4334 5730 7450 8955 | 1941 3527 4581 5874 7124 8630 |
| 1757 3146 4492 5876 7532 8979 | 2200 3529 4929 6022 7235 8790 |

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:21/11/23

| DAY - THANGAM SERIES Dr No:214 | DAY - VAIRAM SERIES Dr No:73 |
|---|---|
| 1st Prize Rs.100000/- 563649 | 1st Prize Rs.50000/- 187141 |
| 2nd Prize Rs.7000/- 23051 | 2nd Prize Rs.7000/- 99640 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01365 05751 23691 45592 50504 | 01989 07046 26168 27898 29839 |
| 51934 55463 79168 82444 99610 | 39559 42010 43778 55020 97661 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1463 2430 3121 3503 3754 5233 6145 | 0557 2280 2334 3390 4229 6147 7275 |
| 7001 7654 8784 | 7865 8358 9097 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1890 2457 4987 5621 5702 6018 6974 | 0338 0673 1680 1976 3874 4421 5304 |
| 8237 8646 8812 | 6047 6563 7555 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0090 1677 2764 4681 6008 7479 9158 | 0060 1262 2377 4208 5429 7438 8834 |
| 0250 1734 2769 4690 6300 7766 9237 | 0115 1279 2470 4380 5447 7493 8884 |
| 0398 1750 2869 4697 6336 7806 9298 | 0174 1414 2507 4419 5521 7542 9086 |
| 0437 1788 3173 4832 6387 7852 9312 | 0194 1441 2895 4508 5525 7601 9158 |
| 0472 1848 3373 4983 6459 8072 9348 | 0218 1552 3130 4514 5672 7673 9276 |
| 0481 1960 3396 5020 6485 8192 9568 | 0279 1554 3201 4542 6023 7964 9380 |
| 0560 1981 3406 5028 6637 8197 9691 | 0323 1710 3210 4779 6052 8004 9558 |
| 0626 2132 3890 5087 6774 8250 9704 | 0349 1742 3453 4815 6369 8041 9620 |
| 0796 2186 3978 5210 6863 8318 9831 | 0358 1753 3500 4837 6784 8077 9718 |
| 1058 2265 4224 5375 6941 8459 9974 | 0397 1769 3610 4867 6819 8176 9911 |
| 1212 2321 4248 5451 6992 8466 | 0548 1806 3747 5053 6893 8190 |
| 1317 2402 4469 5537 7063 8598 | 0632 1995 3760 5093 6918 8255 |
| 1402 2494 4529 5748 7180 8702 | 0767 2075 3957 5200 7047 8338 |
| 1418 2581 4591 5749 7337 8737 | 1236 2111 4110 5343 7083 8377 |
| 1541 2753 4629 5920 7371 8751 | 1251 2149 4194 5398 7122 8824 |

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:21/11/23

| DAY - NALLANERAM SERIES Dr No:214 | DAY - MANI SERIES Dr No:73 |
|---|---|
| 1st Prize Rs.50000/- 539186 | 1st Prize Rs.50000/- 379557 |
| 2nd Prize Rs.7000/- 31986 | 2nd Prize Rs.7000/- 54166 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00771 13565 17481 26361 49396 | 25203 30479 30690 33906 34623 |
| 53653 72348 74659 79146 98931 | 44085 50995 51121 88611 88684 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1714 2390 4026 4159 4738 4783 6224 | 5298 5773 6025 7275 7852 8515 8824 |
| 6669 6780 8653 | 8911 9218 9779 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1938 2181 3938 5186 5366 5491 8028 | 0236 1490 2717 3825 4494 5656 6482 |
| 8639 8873 8876 | 6529 8092 8477 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0011 2292 3912 5326 7019 8410 9083 | 0043 2255 3974 5135 6558 8244 9193 |
| 0062 2339 3914 5379 7094 8429 9093 | 0428 2368 4034 5344 6563 8377 9228 |
| 0218 2467 4111 5601 7116 8624 9134 | 0579 2389 4056 5833 6593 8509 9339 |
| 0402 2468 4147 5654 7195 8655 9163 | 0620 2439 4141 5850 6821 8522 9427 |
| 0504 2511 4268 5687 7258 8696 9197 | 0828 2573 4170 5934 6890 8624 9429 |
| 0669 2518 4401 6062 7371 8728 9288 | 0940 2728 4719 6049 6959 8666 9579 |
| 0802 2539 4424 6143 7454 8733 9325 | 1013 2729 4746 6066 7077 8732 9582 |
| 0872 2542 4474 6459 7463 8819 9535 | 1109 2895 4873 6080 7107 8811 9593 |
| 0891 2840 4590 6588 7526 8836 9567 | 1131 3202 4909 6126 7220 8937 9798 |
| 1012 2918 4638 6700 7626 8851 9877 | 1188 3363 4973 6175 7347 8974 9919 |
| 1053 3070 4696 6743 7674 8882 | 1321 3721 5015 6247 7604 9017 |
| 1434 3376 4828 6830 7881 8894 | 1392 3768 5043 6447 7625 9022 |
| 1536 3542 4865 6888 8070 8909 | 1943 3803 5061 6488 7853 9053 |
| 2128 3559 4974 6920 8080 8939 | 1997 3836 5070 6521 8034 9063 |
| 2219 3900 5183 6995 8320 9009 | 2236 3880 5090 6532 8235 9104 |

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:21/11/23

| DAY - KUMARAN SERIES Dr No:214 | DAY - VISHNU SERIES Dr No:214 |
|---|---|
| 1st Prize Rs.50000/- 739769 | 1st Prize Rs.50000/- 265471 |
| 2nd Prize Rs.7000/- 45738 | 2nd Prize Rs.7000/- 67429 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03329 03454 13959 22879 26882 | 04660 05043 07866 09273 14703 |
| 32064 41339 50231 78495 84533 | 15324 16082 45544 49478 60004 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0741 0780 1882 1947 3800 6783 7065 | 0365 1027 3556 4395 5568 5676 5922 |
| 7945 8337 8453 | 6196 6303 7812 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0412 0694 1316 1763 2231 3869 5717 | 0433 0622 0957 1332 4326 5496 6531 |
| 6916 8863 9697 | 8517 8829 9701 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 1984 3332 4713 6134 7655 8908 | 0035 1572 2573 4178 5911 7660 9240 |
| 0148 2015 3348 4980 6153 7701 8910 | 0093 1635 2595 4282 5919 7684 9488 |
| 0455 2066 3430 5135 6247 7708 9085 | 0143 1877 2830 4285 6159 7728 9546 |
| 0572 2100 3485 5310 6265 7791 9088 | 0295 1892 2864 4870 6231 7839 9580 |
| 0608 2108 3507 5354 6323 7928 9221 | 0435 1980 3024 4936 6232 7843 9645 |
| 0763 2161 3583 5585 6346 7952 9355 | 0574 2047 3205 4950 6454 7921 9647 |
| 0859 2207 3641 5598 6355 8119 9488 | 0652 2067 3256 4993 6474 7964 9729 |
| 0943 2420 3881 5780 6553 8395 9507 | 0761 2118 3317 5180 6570 8257 9837 |
| 1039 2551 3902 5929 6615 8450 9672 | 0943 2337 3358 5213 6713 8682 9855 |
| 1083 2647 4071 5946 6774 8493 9837 | 0980 2375 3360 5250 6794 8738 9895 |
| 1210 2851 4075 5965 6943 8511 | 1175 2377 3398 5294 6796 8918 |
| 1400 2948 4332 6024 7056 8528 | 1224 2455 3541 5423 6951 8963 |
| 1503 3012 4358 6028 7151 8628 | 1322 2513 3565 5610 7127 9071 |
| 1532 3040 4424 6076 7217 8790 | 1366 2515 3836 5691 7260 9207 |
| 1566 3206 4464 6115 7450 8832 | 1524 2555 4131 5811 7367 9231 |

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:21/11/23

| SWARNALAXMI SERIES Dr No:214 | DAY - LION SERIES Dr No:73 |
|---|---|
| 1st Prize Rs.50000/- 657557 | 1st Prize Rs.50000/- 424986 |
| 2nd Prize Rs.7000/- 79815 | 2nd Prize Rs.7000/- 12232 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15236 29785 45962 47294 57490 | 14784 26983 35746 47127 57852 |
| 68063 72257 85572 89365 96501 | 63474 73471 88523 95789 97528 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1545 3481 3642 5196 5956 6488 6511 | 0639 1806 1937 2182 2222 4980 5269 |
| 6801 8574 8699 | 5893 9020 9825 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0292 1088 1842 3031 4138 5559 5739 | 1337 1472 1620 1656 3291 6421 6538 |
| 6140 6160 6438 | 7810 7972 9235 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0064 1930 2988 4134 5959 7570 9182 | 0002 1291 3371 4850 6095 7768 9078 |
| 0173 1940 3228 4202 5984 7828 9482 | 0005 1306 3382 4923 6124 7829 9144 |
| 0297 1985 3246 4229 6002 8012 9634 | 0138 1343 3443 4981 6315 7949 9229 |
| 0415 1986 3265 4339 6311 8048 9688 | 0507 1381 3534 5005 6424 7959 9292 |
| 0416 1989 3326 4353 6690 8126 9811 | 0608 1538 3594 5275 6456 8042 9330 |
| 0530 1993 3461 4380 6827 8157 9824 | 0691 1650 3595 5360 6549 8052 9363 |
| 0606 2024 3659 4567 6939 8221 9871 | 0730 1845 3612 5381 6654 8189 9418 |
| 0961 2149 3661 4591 6941 8327 9875 | 0838 2113 3967 5450 6686 8240 9518 |
| 1003 2161 3744 4650 6959 8604 9965 | 0936 2323 4223 5470 6786 8313 9775 |
| 1087 2363 3838 5056 7027 8702 9976 | 1049 2548 4239 5471 7002 8442 9861 |
| 1248 2477 4048 5144 7103 8749 | 1088 2633 4257 5678 7093 8539 |
| 1405 2611 4050 5462 7211 8763 | 1184 2729 4286 5785 7100 8598 |
| 1437 2688 4079 5616 7227 8766 | 1220 2737 4452 5898 7524 8778 |
| 1560 2820 4095 5837 7387 8807 | 1230 2846 4688 5917 7544 8866 |
| 1724 2871 4115 5935 7426 9038 | 1275 3184 4751 6092 7708 9043 |

# వైకుంఠద్వార దర్శనంలో తప్పని కష్టాలు!

≫ 25వేల టిక్కెట్లు మహాలఘుదర్శనంకోసమే దేశవిదేశాల్లోని భక్తులు ముందుగానే పొందారు. వీరితోబాటు 10వేల రూపాయలు దర్శనాలు శ్రీవాణి బ్రేక్ దర్శనాలు ముందుగానే ఆన్‌లైన్‌లో రోజుకు 2వేల టిక్కెట్లు లెక్కన జారీచేసేశారు. వీరికి మహాలఘులోనే వైకుంఠద్వార దర్శనాలు కల్పించనున్నారు.ఇప్పటికే పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి రోజుకు 27వేలమంది భక్తులకు అవకాశం కల్పించారు. ఇదేగాక రాజ్యాంగహోదాలో ఉన్న ప్రముఖులు నేరుగా వస్తేనే విఐపి బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. సుప్రీంకోర్టు, రాష్ట్రాల హైకోర్టులన్యాయమూర్తులు, ఐఎఎస్,ఐపిఎస్ ఉన్నతాధికారులు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు,టిటిడి బోర్డు సభ్యులు ఆ రెండు రోజులు డిసెంబర్ 23,24వతేదీల్లో వైకుంఠ ఏకాదశి,ద్వాదశితో బాటు అన్ని రోజుల్లో తరలివచ్చే అవకాశం ఉంది. మిగిలిన సామాన్యభక్తులు తమయాత్రకు అనుగుణంగా ఆపదిరోజులకు సంబంధించి ఆఫ్‌లైన్‌లో రోజుకు 50వేల టైమ్‌స్లాట్ సర్వదర్శన టోకెన్లు లెక్కన 4.25లక్షలు విడుదల చేయనున్నారు. ఈ టోకెన్లను తిరుపతిలోని 9చోట్ల వందకౌంటర్లలో భక్తులకు డిసెంబర్ 22వతేదీ నుండి నిరంతరాయంగా జారీచేస్తారు. ఈ వైకుంఠద్వార దర్శనాలకు తమిళనాడు,కర్నాటక, మహారాష్ట్ర,కేరళ రాష్ట్రాలనుండేగాక తెలుగురాష్ట్రాలనుండి కూడా భక్తులు ముందుగానే తిరుపతికి చేరుకోవాల్సిన పరిస్థితి వుంటుంది. ఇక్కడకు చేరుకున్న సామాన్యభక్తులు ఆ పదిరోజుల్లో ఏదోఒకరోజు టైమ్‌స్లాట్ టోకెన్ పొందితే తిరుపతిలోనే బసచేయకతప్పదు. దీనివల్ల సామాన్యభక్తులకు కష్టాలు ఎదురవుతాయి. ఇప్పటికే టిటిడిలో బోర్డు సభ్యులు, అధికారగణం కూడా తమతమ స్థాయిలో ఈ దర్శనాలకు సంబంధించి జాబితా సిద్ధం చేసుకున్నారు. ఆ పదిరోజులు టోకెన్, టిక్కెట్ లేని భక్తులకు ఆలయంలోపలకు చేరుకునే అవకాశం కూడా ఉండదు. మరీ ఈ టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకోలేని సామాన్య భక్తుల పరిస్థితి ఏంటనేది కూడా టిటిడి వర్గాలు ఆలోచనలో పడ్డాయి.

# స్టూడెంట్ల బాహాబాహీ

≫ వర్గాలకు చెందిన ఇరువురు విద్యార్థులకు గాయాలు అయ్యాయి. ఈ వివాదం మరింత ఉద్రిక్తతకు దారి తీయడంతో ఇరు వర్గాలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు.

**ఘటనపై డిఎస్పీ సమగ్ర విచారణ**

ఒంగోలు రిమ్స్ కళాశాల మెడికల్ విద్యార్థుల ఘర్షణపై ఒంగోలు డిఎస్పీ నారాయణస్వామిరెడ్డి సమగ్ర విచారణ చేపట్టారు. ఘర్షణకు బాధ్యులైన విద్యార్థులను పిలిపించి విచారించారు. సోదరభావంతో మెలగాల్సిన విద్యార్థులు ఘర్షణకు దిగి వీధిరౌడిల్లా వ్యవహారించడం ఏమిటంటూ విద్యార్థులను హెచ్చరించారు. ఈ వివాదానికి బాధ్యులైన విద్యార్థులపై ప్రిన్సిపాల్ వెంకటరమణ చర్యలు తీసుకున్నారు. హాస్టల్ వ్యవహారంలో ఇరువురు విద్యార్థుల మధ్య తలెత్తిన వివాదం ఉద్రిక్తలకు దారి తీయడం, విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడులకు దిగడం జరిగింది. ఈ వ్యవహారంపై మరింత సమగ్ర విచారణ చేసి బాధ్యులైన విద్యార్థులపై సత్వరమే చర్యలు తీసుకొని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. కళాశాల యాజమాన్యం తొలుత గట్టి చర్యలు తీసుకుని ఉంటే ఈ వ్యవహారం ఇంత వరకు దారి తీసేది కాదని వారు పేర్కొన్నారు. మరో సంవత్సర కాలం తరువాత వైద్య వృత్తి చేపట్టనున్నట్లు ఈ విద్యార్థులు ఈ దాడులకు పాల్పడి కేసులు నమోదు కావడం బాధాకరమని పలు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. విద్యార్థుల మధ్య నెలకొన్న వివాదాన్ని చక్కదిద్ది తిరిగి మంచి వాతావరణాన్ని నెలకొల్పేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# 'సుప్రీం'కు సిఐడి

≫ బెయిల్‌ను ఇచ్చింది.

**జడ్జిల దూషణ కేసులలో విచారణ రెండు వారాలకు వాయిదా వేసిన హైకోర్టు**

స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబుకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్‌ను విధించింది.ఈ ఆదేశాలను ఇచ్చిన న్యాయమూర్తి హిమబిందు పైన, హైకోర్టులో చంద్రబాబు కేసుల్లో ప్రతికూల ఆదేశాలు ఇచ్చిన న్యాయమూర్తిపైన తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులకు చెందిన సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలను,చిత్రాలను కొందరు పోస్టు చేసారు.వీటిపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమైంది.ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం చంద్రబాబు అరెస్ట్, రిమాండ్, బెయిల్ తిరస్కరణ అనంతరం జడ్జిలను దూషించారంటూ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర ఉన్నత నా ్యయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

**మద్యం కేసులో విచారణ నేటికి వాయిదా**

చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్న మద్యం కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరుపై విచారణను ఈ నెల22కు వాయిదా వేసింది.ఈ కేసులో మరో నిందితునిగా చంద్రబాబు హయంలో ఎక్సైజ్‌శాఖా మంత్రిగా ఉన్న కొల్లు రవీంద్ర ఉన్నారు.ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ కుడా బుధవారానికి వాయిదా పడింది.ఈ కేసులో చంద్రబాబు,రవీంద్రల తరపున న్యాయవాది నాగముత్తు వాదనలు విన్పించారు.ఈ కేసులో చంద్రబాబు,రవీంద్రను అన్యాయంగా ఇరికించారని ఆయన వాదనల్లో ఆరోపించారు. మద్యం కంపెనీలకు అప్పటి ప్రభుత్వ అనుమతులన్ని పారదర్శకంగా జరిగాయన్నారు.ఆ నాడు ఈ అంశాన్ని అప్పటి ప్రతిపక్షంగా ఉన్న నేటి అధికార పార్టీ ఎటువంటి అభ్యంతరం తెలపలేదని హైకోర్టుకు వివరించారు.ఈ కేసులో సీఐడీ న్యాయవాది తన వాదనలను విన్పిస్తారు.

## వారం - వర్జ్యం

తేది : 22-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
దశమి రా.11.04, పూర్వాభాద్ర
సా.6.37, వ.రా.3.40-5.11,
దు.ఉ.11.30-12.15, అనురాధ కార్తె
శుభసమయం ఉ.6.15-6.45,
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** నిర్మాణ వ్యవహారాలలో ప్రత్యక్ష పర్యవేక్షణకు ప్రాముఖ్యతనిస్తారు. ఆధిక్యం కలిగి ఉంటారు.

**వృషభం :** విదేశాలలో స్థిరపడిన ఆత్మీయ వర్గం యొక్క సహాయ సహకారాలు లభిస్తాయి.

**మిథునం :** నూతన వ్యాపారానికి ఏర్పడిన ప్రతిబంధకాలు తొలగిపోతాయి. ముఖ్యమైన రహస్యాలు తెలుసుకుంటారు.

**కర్కాటకం :** నిరాధారమైనటువంటి పుకార్లను ఏమాత్రం నమ్మరు. ఖర్చులు అదుపులో ఉంటాయి.

**సింహం :** లక్ష్య సాధన దిశగా పట్టుదలతో ముందుకు సాగుతారు. చర్చలు ఫలవంతంగా సాగుతాయి.

**కన్య :** ముఖ్యమైన విషయాలను ఇతరులకు అప్పగిస్తారు. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి అనుకూలం.

**తుల :** స్వల్పమైన ఒడిదుడుకులు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి పనులను చక్కబెట్టుకోగలుగుతారు.

**వృశ్చికం :** సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం. వృత్తి ఉద్యోగాల పరంగా ఉన్నతిని సాధిస్తారు.

**ధనుస్సు :** న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతారు. వస్తువుల మరమ్మత్తుల సూచన.

**మకరం :** ఇతరుల బాధ్యతను కూడా మీరే నిర్వహించవలసి వస్తుంది. వాహన యోగం.

**కుంభం :** ఎదుటివారి లోపాలను ఎత్తి చూపి, మీలోని లోపాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తారు.

**మీనం :** స్వలాభం లేకుండా ఏపనీ చేయరు. పరిస్థితులు అందుకు కారణం అవుతాయి.


- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో౦, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
22-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 292, పేజీలు : 16 వెల : 6.50

నేషనల్ హెరాల్డ్ కేసులో రూ. 751 కోట్ల ఆస్తులు సీజ్ 2లో
విభజన చట్టంలోని అంశాల అమలుపై కేంద్రం సమీక్ష 7లో

## చంద్రబాబుకు బెయిలుపై 'సుప్రీం'కు సిఐడి



**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఎపి హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై సిఐడి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బెయిల్‌మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సిఐడి సుప్రీంలో సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసింది, స్కిల్ డెవలప్‌మెంట్ కుంభ కోణం కేసులో చంద్రబాబు కీలక నింది తునిగా ఉన్నారు.52 రెండు రోజుల పాటు ఆయన రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు.ఆయనకు హైకోర్టు పూర్తిగా ఆరోగ్య కారణాలపై నాలుగు వారాల మధ్యంతర బెయిల్ ఈ నెల28వరకు ఇచ్చింది.ఈ క్రమంలో ఆయనకు సోమవారం ఏపీ హైకోర్టు పూర్తి స్థాయి బెయిల్ ఇచ్చింది.

చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ సందర్భంలో ఇచ్చిన షరతులు మాత్రం ఈ నెల28 వరకు అమలులో ఉంటాయని స్పష్టం చేసింది.ఈ నెల 29 తరువాత ఆయన రాజకీయ సమావే శాలు, ర్యాలీల్లో పాల్గొన వచ్చునని తెలిపింది. ఇందుకు చంద్రబాబు అనారోగ్య కారణాలను ఆయన తరపు న్యాయవాదులు లేవనెత్తిన కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంది.ఈ క్రమంలో హైకోర్టు చంద్రబాబుకు బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్‌ను దాఖలు చేసింది. పిటిషన్‌ను భారత అత్యున్నత న్యాయస్థానం విచారణకు స్వీకరించింది.

**ఐఆర్ఆర్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ 23కి వాయిదా**

ఐఆర్ఆర్ అలైన్‌మెంట్‌లో అవకతవకల అభియో గాలు ఎదుర్కొంటున్న విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ ఈనెల 23కి వాయిదా పడింది.రాజధాని రింగ్‌రోడ్డు(ఐఐఆర్) కేసులో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుపై సిఐడి తీవ్ర అభియోగాలు చేసింది.దాంతో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.

ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈకేసులో వాదనలు విన్పించడానికి, కొన్ని డాక్యుమెంట్లు సమర్పించడానికి కొంత వ్యవధి కావాలని సిఐడి న్యాయవాదులు హైకోర్టును అభ్య ర్థించారు.

దీంతో హైకోర్టు కేసు విచారణను ఈ నెల23కి వాయిదా వేసింది. సిఐడి అభియోగించిన పలుకేసుల్లో నిందితునిగా చంద్రబాబు ఉన్నారు. స్కిల్ స్కామ్ కేసులో విజయవాడ ఏసీబీ కోర్టు ఆయన రిమాండ్ విధించింది. అనంతర పరిణా మాల్లో ఆయనకు హైకోర్టు షరతులతోకూడిన మధ్యంతర బెయిల్‌ఇచ్చింది.ఈ క్రమంలో సోమవారం ఆయన హైకోర్టు సాధారణ ≫2

ఫైబర్‌నెట్ కేసులో ఆస్తుల జప్తునకు ఎసిబి కోర్టు అనుమతి 2లో

# మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం



మంగళవారం విజయవాడలో మత్స్యకారకుటుంబాలకు డిబిటి ద్వారా రూ.161.86కోట్లు జమచేసిన సిఎం. చిత్రంలో మంత్రి సీదిరి అప్పలరాజు ఉన్నారు.

## జీవనోపాధి కోల్పోయిన 24,458 మత్స్యకార కుటుంబాలకు రూ. 161.86 కోట్లు జమ

## రాష్ట్ర వ్యాప్తంగా 26 ఆక్వాహబ్‌లు, 4 వేల రిటైల్ దుకాణాలు ఏర్పాటు: సిఎం జగన్

### ప్రపంచ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిఎం

**విజయవాడ, నవంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** మత్స్య కారుల సంక్షేమానికి ప్రభుత్వం పరిపూర్ణ సహకారం అందిస్తోం దని సిఎం జగన్ స్పష్టం చేసారు.వారి జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఓఎన్జీసీ పైపులైన్ వల్ల నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు సిఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంనుంచి వారి ఖాతాలకు నిధులు విడుదల చేసారు.ముందుగా ఆయన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా సిఎం జగన్ వారికి శుభాకాంక్షలుతెలిపారు. వర్చువల్ విధానంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాలోని 24,458 మంది కుటుంబాలకు రూ.161.86 కోట్లను సిఎం జగన్ విడుదల చేసారు.ఈ కార్యక్రమాన్ని సూళ్లూరుపేటలోనే జరుపుకోవాలని అనుకున్నామన్నారు. వర్షాల తాకిడి వల్ల అక్కడికి చేరుకొనే పరిస్థితి లేక పోస్ట్‌ఫోన్ చేసుకున్నాం, మనం ఇవ్వాలనుకున్న చేయాలనుకున్న ఆర్థిక సాయం ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఓఎన్జీసి పైపులైన ద్వారా నష్టపోతున్న మత్స్యకారులందరికి ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామ న్నారు. తిరుపతిజిల్లా వాకాడు మండలం రాయద ≫2

# వివిధ దేవాలయాల్లో 59 మంది గ్రేడ్-3 ఇఒలు

## నియమిస్తున్నట్లు ప్రకటించిన దేవాదాయ మంత్రి సత్యనారాయణ

### రాష్ట్రంలో టిడిపికి భవిష్యత్తు లేదు: మంత్రి



**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ దేవాలయాల్లో ఎపిపిఎస్సీ ద్వారా 59 మంది గ్రేడ్-3 ఈవోల నియామకం చేపట్టినట్లు ఎపి ఉపముఖ్యమంత్రి (దేవాదాయ, ధర్మాదాయ మంత్రిత్వశాఖ) కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఇప్పటికే వీరిలో 54 మందికి అలాట్ మెంట్ ఇచ్చామన్నారు.రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు లేదన్నారు.ఆ పార్టీ జనసేనతో కలిసి తమ పార్టీపై పోటీ చేసినా, గెలవలేదని స్పష్టం చేసారు.

మంగళవారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి విషయంలో తమ పార్టీ ఒక నిర్దిష్ట కార్యా చరణతో పనిచేస్తుందన్నారు. రూ.549 సిజిఎఫ్ నిధులతో దేవాలయాల పునరుద్దరణ చేస్తున్నామ న్నారు. కొత్త వాటిని నిర్మిస్తున్నామన్నారు.త్వరలో రాష్ట్రంలోని 8వేల దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం కింద ఆలయానికి రూ.5వేలు ఇస్తామన్నానరు.తిరుపతిలో హథీరామ్ మఠానికి చెందిన మహంత్ అర్జున్‌దాస్‌ను తొలిగిస్తూ ధార్మిక పరిషత్ నిర్ణయించింది.ఆయనపై 16 అభియోగాలు రుజువు అయ్యాయని తెలిపారు.త్రిమెన్ కమిటీ ఇచ్చిన నివేదిక సిఫార్సు మేరకు అర్జున్ మహంత్‌ను తొలిగిస్తూ ధార్మిక పరిషత్ ఏక గ్రీవంగా నిర్ణయం తీసుకుందన్నారు.ఆయన స్థానంలో రమేష్‌నాయుడు అనే వ్యక్తిని మఠం బాధ్యులుగా నియమించామన్నారు. రాష్ట్రంలో గత మూడు నెలలుగా చోటు చేసుకున్న పరిణామాలు గమనిస్తే చంద్రబాబుకు ప్రజల్లో ఎటువంటి గుర్తింపు ఉందో తెలుస్తుందన్నారు.

అక్రమాలకు పాల్పడి, తప్పులు రుజువై జైలుకు వెళ్లిన చంద్రబాబు చివరికి ఆరోగ్యాన్ని సాకుగా పెట్టుకుని బెయిల్ పొందాడన్నారు.అనేక రోగాలు న్నట్లు వైద్యులు ద్వారా ఎటువంటి వైద్య పరీక్షల నివేదికలు సృష్టించుకొన్నాడో ప్రజలందరికి తెలుసునన్నారు.

ఆయనకు బెయిలు రాగానే కొన్ని ప్రసార మాధ్య మాలు న్యాయమూర్తులు అనని వ్యాఖ్యలనురాసి, ఆయన నీతిమంతుడని నిరూపించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు.ఇక టిడిపి-జనసేన నడుమ పొత్తుకుదిరినా అంతర్గతకుమ్ములాటలు ముదురుతు న్నాయన్నారు.వచ్చే ఎన్నికల్లో తమ పార్టీనే గెలు స్తుందన్నారు.మళ్ళీ సీఎం జగన్‌నే అన్నారు.



## మత్స్యకారుల సంక్షేమంపై సర్కార్‌కు ఏదీ చిత్తశుద్ధి?

### ఉమ్మడి ప్రభుత్వం రాగానే ప్రణాళికాబద్ధంగా అడుగులు : పవన్

**అమరావతి, నవంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** కడలినీ, కాయకష్టాన్ని నమ్ముకుని ఆటుపోట్లతో జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ శుభాకాంక్షలు అని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడి సంపూర్ణ ఆనందంతో ఉండాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో ఆ దిశగా అడుగులు వేస్తామన్నారు. మెరైన్ ఫిషింగ్‌కు తగ్గట్టు సుదీర్ఘ తీరం ఉన్న మన రాష్ట్రంలో, ఇన్ ల్యాండ్ ఫిషింగ్‌కు అనువుగా ఎన్నో జల వనరులు ఉన్నాయన్నారు. కానీ మన మత్స్యకారులకు తగిన జీవనోపాధి లేకపోవటంతో ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారన్నారు. మత్స్యకా రుల సంక్షేమ, ఉపాధి కల్పనపై రాష్ట్ర ≫2

## గ్రామీణ రహదార్లకు మహర్దశ

### రూ. 1045 కోట్ల పిఎంజిఎస్‌వై నిధులు మంజూరు

**రాజంపేట అర్బన్, నవంబరు 21 ప్రభాతవార్త :** రాష్ట్రంలో గ్రామీణ రహదారులకు మోక్షం లభించ నుంది. పంచాయతిరాజ్‌శాఖ ద్వారా నిర్మించిన రోడ్లు అస్తవ్యస్థంగా మారాయి. ఈ రోడ్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖకు పంపింది. ఈ మేరకు రాష్ట్రంలో పిఎంజిఎస్‌వై ద్వారా గ్రామీణ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు మంగళవారం పంచాయతిరాజ్‌శాఖ ఇంజనీరింగ్ చీఫ్ టెండరు ఉత్తర్వులను జారీ చేశారు. 1045 కోట్ల రూపాయల వ్యయంతో గ్రామీణ రహదారు లను నిర్మించనున్నారు. ఈనెల 15న రాష్ట్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి పరిపాలనపర మైన ఉత్తర్వులు జారీ చేయగా తాజాగా ఇంజనీరింగ్ చీఫ్ రోడ్ల పనులకు సంబంధించి టెండరు నోటిఫికేషన్‌ను ప్రకటించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో 916.22 కిలోమీటర్ల పొడవైన 115 రహదారులను నిర్మించనున్నారు. ఈ రోడ్ల నిర్మాణానికి 576.15 కోట్లు నిధులు ఖర్చు చేస్తారు.

అలాగే కడప జిల్లాలోని పాపఘ్ని నదిపై 22 కోట్ల వ్యయంతో హైలెవల్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. ఇదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని పలునదులు, వంకలు, వాగులపై హైలెవల్ వంతెన లను 72 చోట్ల నిర్మించనున్నారు. ఈ బ్రిడ్జిల నిర్మా ణానికి 469 కోట్ల నిధులు ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు టెండరు ఉత్తర్వులు జారీ అయ్యాయి.



## వైకుంఠద్వార దర్శనంలో తప్పని కష్టాలు!

### తిరుపతిలో 9-చోట్ల ఆఫ్‌లైన్ సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు

### డిసెంబరు 22నుండి మంజూరు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసంలో ఎంతో విశిష్టమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల్లో తెరచుకునే 'వైకుంఠద్వార దర్శనాలకు' సామాన్యభక్తులకు కష్టాలు తప్పవా?!అనే విమ ర్శలు మొదలయ్యాయి. వైష్ణవాలయాలలో ఎంతో పవిత్రమైన ముక్తి మార్గం వైకుంఠద్వారం దర్శనం కోసం లక్షలాదిమంది సామాన్యభక్తులు విశ్వాసంతో ఆలయాలకు చేరుకుంటారు. ఆ రోజుల్లో సామాన్య భక్తులు చేరుకుంటే వారికి సౌకర్యాలు, సదు పాయాలు కల్పన తలకుమించిన భారంగానే ఉంటుంది. ఈ ఏడాది ముందుగానే తిరుమల తిరు పతి దేవస్థానం తిరుమల ఆలయంలో డిసెంబర్ 23వతేదీ నుండి 2024 జనవరి 1వరకు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి ఇప్పటికే 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు 2.25 లక్షలు టిక్కెట్లు ఆన్‌లైన్‌లోవిడుదల చేయ డంతో బుక్‌అయ్యాయి. రోజుకు సరా సరి ≫2

## ఒంగోలు రిమ్స్‌లో స్టూడెంట్ల బాహాబాహీ



తరగతి గదిలోనే కొట్టుకుంటున్న విద్యార్థులు

### రెండు వర్గాల మధ్య యుద్ధకాండ

### ఒకరిపై ఒకరు ఫిర్యాదు

### ఘటనపై విచారణకు అధికారులు ఆదేశం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యవిద్యార్థుల పిడిగుద్దుల యుద్ధం కొనసాగింది. తరగతి గదిలోని ఇరు వర్గాలు బాహాబాహీకి దిగి తీవ్ర స్థాయిలో వివాదానికి తెరతీశారు. దేవాలయం లాంటి తరగతి గదిలోనే వీధిరౌడిల్లా వ్యవహరించి ఘర్షణకు దిగారు. ఒక్కసారిగా చోటు చేసుకున్న ఉద్రిక్త వాతావరణంతో ఏం జరుగుతుందోనన్న భయానక వాతావరణంలో విద్యార్థులు పరుగులు తీశారు. వివరాల్లోకి వెళ్తే.. గతంలో రెండు వర్గాల మధ్య ఇదే రీతిలో ఘర్షణ చోటు చేసుకోవడంతో ప్రిన్సిపాల్ వెంకటరమణ సమగ్ర విచారణ చేసి ఒక వర్గం విద్యార్థులను హాస్టల్ నుంచి పంపించి వేశారు. మెడికల్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రెండు వర్గాలుగా విడిపోయి హాస్టల్ మెస్ విషయంలో కొంతమంది కాంట్రాక్టర్ ద్వారా నడపాలని, మరికొంత మంది విద్యార్థుల ద్వారా నడపాలని పంతానికి దిగారు. కొంతమంది మద్యం తాగి వచ్చి తరచు వివాదాలు దిగుతున్నందున ఆగష్టు నెలలో ఈ విషయంపై సమగ్ర విచారణచేసి ప్రిన్సిపాల్ కొంత మంది విద్యార్థులపై చర్యలు తీసుకోవడం జరిగింది. తరచు ఘర్షణలకు దిగుతున్న కొంత మంది మూడో సంవత్సరం విద్యార్థులను హాస్టల్ నుంచి బయటకు పంపించివేశారు. ప్రవేటు హాస్టల్‌లో ఉంటూ ఆ వర్గం విద్యార్థులు క్లాసులకు హాజరవుతూ ఉన్నారు. ప్రభుత్వ హాస్టల్‌లో లేకుండా బయటకు పంపించేందుకు కారణమైన కొంత మంది విద్యార్థులపై అక్కసు పెంచుకున్నారు.

ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నా సమయంలో సెమినార్ జరుగు తుండగా ఇద్దరు విద్యార్థులు ఒకరిపై ఒకరు హేళన చేసుకోవడం జరిగింది. ఈ విషయం మరింత ఘర్షణకు దారి తీసింది. కళాశాల అధ్యాపకులు క్లాస్ నుంచి వెళ్లిపోయిన తరువాత తరగతి గదిలోనే ఒకరిపై ఒకరు కాళ్లు చేతులతో దాడి చేసుకున్నారు. ఈవ్యవహారం ప్రిన్సిపాల్‌కుతెలియడంతో ఇరు వర్గాలను పిలిపించి చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించారు. ఆ గొడవలో ఇరు ≫2

ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతున్నాం 5లో




అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ ఆసియా ఫుట్‌బాల్ కన్ఫెడరేషన్ ప్రత్యేక అవార్డు అందుకున్న దృశ్యం

## అనంతపురం స్పోర్ట్స్ అకాడెమీకి ఎఎఫ్‌సి అవార్డు

### కౌలాలంపూర్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్న అకాడెమీ

**అనంతపురం, నవంబరు 21 ప్రభాతవార్త బ్యూరో :** రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ యొక్క అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ (ఎఎస్‌ఎ), ఆసియా ఫుట్‌బాల్ కన్ఫిడరేషన్ ద్వారా క్షేత్రస్థాయి ప్రత్యేక అవార్డు-2023ను నవంబరు 21న అందుకుంది. కౌలాలంపూర్‌లో నవంబర్ 21న నుంచి 23వ తేది వరకు జరుగుతున్న 3వ ఎఎఫ్‌సికాన్ఫరెన్స్‌లో నిర్వ హించబడిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈఅవార్డును అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ సాయి కృష్ణ పుల్లూరు అందుకున్నారు. 2000 సంవత్సరంలో అనంతపురంలో ప్రారంభమైన అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ, క్షేత్రస్థాయి ఫుట్ బాల్ అభివృద్ధిలో విశేషకృషి చేసినందుకుగాను ఉత్తమ క్షేత్రస్థాయి ప్రాజెక్టుగా ఈగుర్తింపును అందు కుంది. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలోని ఫుట్ బాల్ ప్రోగ్రామ్‌కు ఆసియా ఫుట్‌బాల్ కన్ఫి డరేషన్ నుంచి ఉత్తమ క్షేత్రస్థాయి ఫుట్‌బాల్‌ప్రాజెక్టు కేటగిరి కింద ఈ ప్రత్యేక గుర్తింపును పొందడం చాలా సంతోషం. ఈ అవార్డు ప్రధానం చేసిన ఆసియా ఫుట్‌బాల్ కాన్ఫెడరేషన్, అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్యలకు కృతజ్ఞతలుఅని అవార్డు అందు కున్న ఏఎస్ఏ డైరెక్టర్ సాయికృష్ణ పుల్లూరు అన్నారు.

వార్త

అశ్రద్ధ చేయబడిన తోట కలుపుతో నిండినట్లే, అశ్రద్ధ చేయబడిన సామర్థ్యం వాడి నశిస్తుంది.

- ఎథెల్ ఆర్ ఏజ్

# పటిష్టమైన విత్తన చట్టమే పరిష్కారం!

భాధపడడం తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాట పడుతున్నారు. తమకు ఎంతటి నష్టంజరిగినా ఎవరు ఎంతగా మోసగించినా తమలోతాము కుళ్లికుళ్లి మనసులోనే బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధపడతారేతప్ప తమను దగా చేసినవారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు సాహసించకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ ఖర్మకు తామే బాధపడుతూ మౌనరోదనతో ఇంటిముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలుతెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అంతేకాదు ఓట్లకోసం తమ దగ్గరికి వస్తున్న వివిధ పార్టీల నాయకులను నిలదీస్తున్నారు. గతంలో ఈ సంప్రదాయం కొంతవరకుఉన్నా ఇప్పుడు పెరిగిందనేచెప్పొచ్చు. ప్రచారాలకు వస్తున్న నాయకులను కొన్ని గ్రామాల్లో నిలదీస్తున్నారు. గతఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి ప్రస్తావించి ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నిస్తున్నారు. సమస్యల ఊబిలో కూరుకుపోతున్న రైతన్నల నుండి నేతలు నిరసనలు ఎదుర్కొంటున్నారు. ఆరుగాలం అష్టకష్టాలుపడి పండించి తెచ్చినపంటలను అమ్ముకోవడంలో వారు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. దేశవ్యాప్తంగా చూసినా అధికశాతం మార్కెట్‌యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలను నిర్ణయించడంలో దగా, ఒక్కటేమిటి ఎక్కడవీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యంపొంచి ఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్టే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంతకాలం రైతులకు ఈ బాధలు తప్పవు. అందుకే విత్తేదగ్గర నుంచి విక్రయించేవరకు అన్నిస్థాయిల్లో దగా జరుగుతున్నది. దీనిని నిరోధించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. ఇప్పుడు తెలంగాణలో రబీసీజన్ ఆరంభంకాబోతున్నది. పంటకు విత్తనాలు మూలం. యేటా ఎందరో రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయి ప్రాణాలు తీసుకుంటున్నారు. మరొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని, పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటల వెనక్కి పంపేందుకు వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీచేస్తున్నా ఈ నకిలీవిత్తనాలవ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితిలో లేరు. యేడాది యేడాదికి ఈ నకిలీ విత్తన వ్యాపారం దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలుగురాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. రైతుల అవసరాలను, డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని ఈ నకిలీవిత్తనాలు భారీఎత్తున సరఫరాచేస్తున్నారు. ప్రతియేడాది సీజన్ ఆరంభంలో అధికారులు చేస్తున్న దాడుల్లో వేలాదికోట్ల రూపాయలువిలువైన నకిలీ, నాసిరకం విత్తనాలు పట్టుబడుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. కేంద్రప్రభుత్వం అనుమతి లేకుండా పర్యావరణానికివిఘాతం కలిగించే హెర్బిసైట్ టాలరెంట్ (హెచ్‌టి)విత్తనాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో యధేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి. ఈ విత్తనాలు విత్తిన రైతు లు కలుపును నియంత్రించేందుకు గ్లైక్రోసెట్ అనేఅత్యంత విషపూరిత రసాయనాన్నిపిచికారీ చేస్తారు. ఇది చల్లిన ప్రాంతంలో హెచ్‌టి పత్తి మొక్కలు తప్ప మిగతా అన్నిమొక్కలు చనిపోతాయి. ఈ రసాయనాన్ని వాడితే పర్యావరణం దెబ్బతిని మానవజీవనానికి విఘాతం కలుగుతుందనే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం ఈ విత్తనాలను అనుమ తించడం లేదు. అయినా లేబుళ్లను మార్చి రకరకాల పేర్లతో కొన్ని ప్రైవేట్ కంపెనీలు రైతులకు అమ్ముకుంటున్నారు. ఇక కూరగాయలకు సంబంధించిన నకిలీవిత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులులాంటి ఎలాంటి ఆధారాలు లేకుండా కోట్లాది రూపాయల విలువైన కూరగాయల విత్తనాలు ఇతరరాష్ట్రాల నుంచి తెలుగురాష్ట్రాలకు తెప్పించుకొని అమ్ముకుంటున్నారు. వీటికి రైతులు అడిగినా ఎలాంటి రసీదులు ఇవ్వకుండా ఆధారాలులేకుండా చూసుకుంటున్నారు. ఈ వ్యాపారం ఇక్కడా అక్కడాఅనికాదు. తెలుగురాష్ట్రాల్లో బాహాటంగా జరుగుతున్నా అధికారులకు స్పష్టంగాతెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. రబీ సీజన్‌కు సంబంధించిన సాగు ప్రారంభం కావడంతో పెద్దఎత్తున ఈ నకిలీ, నాసిరకం విత్తనాలు చేరుకున్నట్లు సమాచారం. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యా ఈ నకిలీవ్యాపారులపై ఆధారపడక తప్పడం లేదు. అసలు ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయ అధికారులన్నా పాలకులు చేస్తున్న హెచ్చరికలన్నా ఆ వ్యాపారుల్లో భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నా లోపభూయిష్టమైన విత్తన చట్టమే ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఆ చట్టం రైతుల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉంది. ఆ చట్టాన్ని మార్చాలని, దానిస్థానంలో పటిష్టమైన కొత్తచట్టం తేవాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. విదేశాల్లో నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసం చేసిన దళారులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి చర్యల కారణంగా చైనా లాంటి దేశాల్లో నకిలీ విత్తనాలు లేవు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయిన వారిసంఖ్య తక్కువేమీ కాదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. వారికున్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన అవసరం ఉంది.

> గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశలేనివాడు మనిషిగా మనలేడు.
>
> పింట్రో



> చిలుక పలుకుల్లాగా మనం ఎన్నో వల్లెవేస్తూ వాటిని ఆచరించకపోవడానికి శారీరక బలహీనత, బలహీనమైన మనస్సులే ప్రధాన కారణం.
>
> స్వామి వివేకానంద



## ప్రజావాక్కు



### దిగజారుతున్న రాజకీయాలు!

తెలంగాణ ఎన్నికల తీరుతెన్నులు ఈ రోజుల్లో చూస్తుంటే రాజకీయాలు ఇంత దిగజారిపోతాయని ఊహించలేదు. ఎవరు ఏపార్టీనుండి ఎప్పుడు బయటికిపోతారో, ఎప్పుడు ఇతర పార్టీలో రాత్రికిరాత్రి చేరతారో అంతా రాజకీయ మాయలాగుంది. ఏ పార్టీకి నైతిక, రాజకీయ విలువలు లేవు. అంతా వ్యాపారం. పదవీ వ్యామోహం, మోసపూరిత ఆలోచనలు అధికార పార్టీవారు నయానా భయానా అధికార అండదండలతో అందరిని దగ్గరికి రప్పించుకుంటుంది. ప్రతిపక్షాలు అధికారంలోకి వస్తే పదవి తప్పకుండా ఇస్తామని ఆశలు పెడుతూ ఇతర పార్టీ వారిని ఆకర్షిస్తుంది. ఇకపోతే ప్రజలు కూడా తెలివి మీరి డబ్బుకు దాసోహం. రాజకీయ సమావేశాలు ఎక్కడ చూసినా విపరీత జనం. అన్ని పార్టీల వారికి అంతులేని జనం. ప్రజలు కండువాలు మార్చి దినసరి డబ్బుతో అందరిని తృప్తి పరుస్తున్నారు. రోజు కూలి కంటే ఎక్కువ డబ్బు వస్తుందని ప్రజలు విపరీతంగా సమావేశాలకు హాజరవుతున్నారు. డబ్బు, ఉచిత భోజనం, మద్యం. ఇంకా ఏమి కావాలి? గొప్ప అవకాశం ప్రజలకు. మరి పోలీసు వారు పట్టుకునే డబ్బు, మద్యం ఎవరిది? ఎక్కడి నుండి వచ్చింది. కేవలం ఎన్నికలకు సంబంధం లేని డబ్బును, నగలను పట్టుకొని ఘనకార్యం సాధించినట్లు ఎన్నికల సంఘం ప్రగల్భాలు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరి వీధి, నల్గొండజిల్లా

### ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి

ప్రతీ నెలా మూడో శుక్రవారం ఆర్టీఐడేగా పరిగణించి, దరఖాస్తులను అప్పీళ్లను సత్వరమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నట్టు ఆంధ్రప్రదేశ్ సమాచారం కమిషనర్ ఇటీవల మీడియాతో చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సమాచార హక్కు చట్టం అమలు అవుతున్నది లేనిది అలాగే ఆర్టీఐ డే సెక్షన్ 4(1)బి అమలు, మొదలగు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్‌లు ఇబ్బడి ముబ్బడిగా ఆకస్మిక తనిఖీలు జరపాలి.

-శీరాపు శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా

### పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి

నేటి విద్యార్థిలోకం పుస్తక పఠనంపై నిర్లక్ష్యం వహిస్తోంది. పుస్తక పఠనం వల్ల ఎన్నోతెలియని విషయాలు తెలుస్తాయి. ప్రతీ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లోనూ, విశ్వవిద్యాలయాల్లోనూ గ్రంథాలయాలు విధిగా ఉండాలి. ఒక పీరియడ్ పుస్తక పఠనపీరియడ్‌గా ఉండాలి. విద్యార్థులు తమకు నచ్చిన పుస్తకాలుచదువుకొనేలా ఉపాధ్యాయులు చూడాలి.

- వి.కనకమ్మ, విశాఖపట్నం

### వాట్సాప్ గ్రూపుల ప్రయోజనం

జాతి, మత విభేదాలు, ప్రాంతీయాభిమానాలు విస్మరించి అందరూ ఒకే మానవజాతికి చెందినవారమని, అందరూ భారతీయులని భావించాలనే ప్రబోధాలు సర్వత్రా వినబడతాయి. నాయకులు వేదికపై ఉపన్యాసాలు ఇస్తూనే ఉంటారు. సంకుచిత భావాలు ఉండరాదని వాట్సాప్ గ్రూపులలో కులమత సంఘాలు, రాజకీయ పార్టీల సంఘాలు పుట్టడం మంచి శుభపరిణామమే! జాతి సమైక్యతను కోరేవారు ఈ గ్రూపులలో ఉన్నారు. అయితే తమ అభివృద్ధికి పాటుపడినట్లే తమ వాట్సాప్ గ్రూపు అభివృద్ధికి కూడా అన్ని విధాలా కృషి చేయాలి. అప్పుడే మంచి ఫలితాలను చూడగలం. సమాజంలో జరిగే అన్ని మంచి విషయాలనుగ్రూపులోని వారందరికీ తెలియచేసి, సభ్యులను చైతన్యపరచాలి. ఈవాట్సాప్ గ్రూపులద్వారా ఇతరులతోవిరోధం పెట్టుకోకుండా స్నేహాన్ని పెంపొందించుకోవడం ఎంతో అవసరం.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### కాంగ్రెస్ సత్తా చాటేనా?

ఇప్పుడే కాదు గతంలోనూ కాంగ్రెస్‌పార్టీ అపజయాలను చవిచూసింది. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన ఎన్నికలలో అయితే మరింత దారుణ పరాజయాన్ని ఎదుర్కొంది. అయితే ఈ పరాజయం ఉత్తరభారతంలోనే కావటం గమనార్హం. దక్షిణ భారతంలో మాత్రం ఘన విజయం సాధించి అందరిని విస్మయానికి గరి చేసింది. తెలుగు ప్రజల ఆదరాభిమానాలతో 42/42 లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది కాంగ్రెస్‌పార్టీ. 1980లో జరిగిన ఎన్నికలలో మరోసారి తెలుగుప్రజల ప్రేమాభిమానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగలిగింది. 1991 తర్వాత ఎన్నికలలో గెలిచిఅధికారాన్ని అందుకోలేకపోయినా అత్యధికలోక్‌సభ స్థానాలను గెలుచుకుని తెలుగునాట తనకు తిరుగులేదని నిరూపించుకుంది. అలానే ఈ మధ్య కర్ణాటక శాసనసభ ఎన్నికలలో అద్భుత విజయాన్ని అందుకుంది. తమకు మంచిచేసినవారిని ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని ఫలితాలు రుజువు చేస్తున్నాయి.

-మిథునం, హైదరాబాద్

### సింహం నవ్వుతుంది

తమ నాయకుడు సింహం అని సింహంలా బతుకుతున్నారని, సింహాన్ని ఎవరూ ఏమీ చేయలేరని, సింహంతో పోలుస్తూ మాట్లాడుతుంటారు. సింహం ఒక జంతువు. అడవిలో ఉండేది. క్రూరమైనది. జాలి, దయ, లేనిది. జింకలు, దుప్పిలు, గుర్రాలను చంపి తినేది. మనుషులని ఒక జంతువులా అదీ క్రూర జంతువుతో పోల్చడమేంటి? అంతకన్నా తమ నాయకుడు హుందాగా, ఎవరికి తలవంచకుండా గొప్పగా బతుకుతున్నారని అంటే బావుంటుంది.

-బి.పెంటయ్య, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# ప్రధాన పార్టీలకు గల్ఫ్ గుబులు!

**గల్ఫ్ సంక్షేమంపై ఇచ్చిన హామీలను నెరవేర్చని బిఆర్‌ఎస్‌కు గల్ఫ్ కార్మికులు దూరమైనారు. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేక ఓటు ఎటు మళ్లుతుంది. ఎవరిని వరిస్తుందో చూడాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కూడా గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్దగా చేసింది ఏమీలేదు. తెలంగాణ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ సంక్షేమానికి కృషి చేస్తామని బిజెపి హామీ ఇచ్చింది. గల్ఫ్‌బోర్డు ఏర్పాటు చేస్తామని, గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది. ఆయా నియోజకవర్గాలలో సంబంధిత అభ్యర్థులు సైతం గల్ఫ్ బాధితులకు న్యాయం చేకూరుస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు.**



రామ కిష్టయ్య సంగనభట్ల

గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 15 లక్షల మంది తెలంగాణ ప్రవాసి కార్మికులు, గత పదేళ్లలో గల్ఫ్ నుంచి తిరిగి వచ్చి గ్రామాలలో నివసిస్తున్న మరో 15 లక్షల మంది గల్ఫ్ రిటనీలు, వారి కుటుంబ సభ్యులు నవంబర్ 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమ ప్రభావం చూపనున్నారు. ఒక ప్రవాసికి తన కుటుంబంలో ముగ్గురు, నలుగురు సభ్యులు ఉంటారనుకుంటే ఒక కోటి గల్ఫ్ ఓటు బ్యాంకు ఉన్నట్లే. ప్రధాన పార్టీల గెలుపు, ఓటములను ప్రభావితం చేయగలిగిన పరిస్థితి. తమ హక్కులు, సంక్షేమం కోసం గల్ఫ్‌కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై చేస్తున్న పోరాటం ఇప్పుడు రాజకీయ మార్గాన్ని ఎంచుకున్నది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్, అధికారం కోసం అర్రులు చాస్తూ వేచి ఉన్న కాంగ్రెస్‌పార్టీలకు ఈ ఎన్నికల్లో గల్ఫ్ గండం పొంచి ఉంది. 1980 దశకంలో ఢిల్లీ కేంద్రంగా గల్ఫ్ గురించి తనకు ఎదురైన చేదు అనుభవాలను మరిచిపోలేని కెసిఆర్ గల్ఫ్ కార్మికుల అంశంపై కోపం, పగ పెంచుకున్నట్లు ఆయన సమకాలీకులు చెబుతుంటారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తానని మాట తప్పడం, గల్ఫ్‌బోర్డు, ఎన్నారై పాలసీ అంశాన్ని మూలకు పడేయడం ఉత్తర తెలంగాణలో బిఆర్‌ఎస్‌ను ఆత్మరక్షణలోకి నెట్టివేసింది. తమ అభ్యర్థులను ఎలాగైనా గట్టెక్కించేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో ఇటీవల డిచ్‌పల్లి సభలో తెల్లరేషన్ కార్డుదారులకు ఇవ్వనున్న రూ. 5లక్షల బీమా పథకాన్ని గల్ఫ్ కార్మికులకు కూడా వర్తింపచేస్తామని కెసిఆర్ హామీ ఇచ్చారు. భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిస్తూ, దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న గల్ఫ్ కార్మికులు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా తమ గల్ఫ్ సంఘాల నేతలను ప్రత్యక్ష రాజకీయాల్లోకి దించారు. సిరిసిల్ల నుంచి గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక అధ్యక్షులు దొనికెని క్రిష్ణ ఇండిపెండెంట్‌గా టీవీ రిమోట్ గుర్తుతో మంత్రి కెటిఆర్‌తో తలపడుతున్నారు. నేతాజీ స్థాపించిన ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ టికెట్లపై సింహం



గుర్తుతో నాలుగు నియోజకవర్గాల్లో గల్ఫ్ లీడర్స్ రంగంలో ఉన్నారు. గల్ఫ్ జెఎసి ఛైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ (వేములవాడ) గల్ఫ్ కార్మికులు, చెరుకు రైతులు, బీడీ కార్మికుల ఉమ్మడి అభ్యర్థి చెన్నమనేని శ్రీనివాస్‌రావు (కోరుట్ల), ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల (నిర్మల్), గల్ఫ్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి బూత్కూరి కాంత (ధర్మపురి) నుంచి పోటీలో ఉన్నారు. ఐదు స్థానాల్లో పోటీలో ఉన్న గల్ఫ్ సంఘాల నాయకులకు ఓటు వేసి గెలిపించాలని సౌదీ అరేబియా, యూఏఈ (దుబాయి), ఒమాన్ (మస్కట్), కువైట్, ఖతార్, బహరేన్, ఆరు అరబ్ దేశాలతో పాటు సింగపూర్, మలేసియా తదితర దేశాల నుంచి గ్రామాలలోని తమ కుటుంబ సభ్యులకు పెద్దఎత్తున వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, జూమ్, బోటిమ్, ఐఎంఒ లాంటి యాప్‌లతో ఆడియో, వీడియో, కాల్స్ చేస్తున్నారు. రాజకీయ యుద్ధానికి స్మార్ట్‌ఫోన్లు ఆయుధాలుగా మారాయి. గల్ఫ్‌దేశాలలో నివసిస్తున్న వారు, గల్ఫ్ రిటనీలు కలిసి విలేజ్ డయాస్పోరా (గ్రామ ప్రవాసి) వాట్సాప్ గ్రూపుల ద్వారా రాజకీయంగా సంఘటితమవుతున్నారు. వివిధ దేశాలలో నివసిస్తున్న వలస కార్మికులు ప్రత్యక్షంగా ఒకరినొకరు కలుసుకోవడం వీలు కానందున వాట్సాప్ గ్రూపులను రాజకీయ వేదికలుగా ఉపయోగించుకుంటున్నారు. గల్ఫ్ వలసలు అధికంగా ఉన్న ముథోల్, ఖానాపూర్ (ఎస్టీ) చొప్పదండి (ఎస్సీ) బాల్కొండ, ఆర్మూర్, జగిత్యాల, ఎల్లారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ రూరల్‌లతోపాటు గల్ఫ్ వలసలు ఒక మోస్తరుగా ఉన్న ఆదిలాబాద్, మంచిర్యాల, కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, మానకొండూరు (ఎస్సీ), నిజామాబాద్ అర్బన్, బోధన్, పెద్దపల్లి, దేవరకద్ర, మక్తల్, మెదక్, సిద్దిపేట, దుబ్బాక, నల్గొండ, మిర్యాలగూడ, భువనగిరి, పరిగిలలో గల్ఫ్ ఓటుబ్యాంకు ఎవరి వైపు మొగ్గుచూపుతుంది అనే చర్చ నడుస్తోంది. ఈ నియోజక వర్గాల్లో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీలో లేనందున గల్ఫ్ సంఘాలు ఎలాంటి పిలుపు ఇస్తారో అని కాంగ్రెస్, బిజెపిలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. గల్ఫ్ సంక్షేమంపై ఇచ్చిన హామీలను నెరవేర్చని బిఆర్‌ఎస్‌కు గల్ఫ్ కార్మికులు దూరమైనారు. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేక ఓటు ఎటు మళ్లుతుంది. ఎవరిని వరిస్తుందో చూడాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కూడా గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్దగా చేసింది ఏమీ లేదు. తెలంగాణ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ సంక్షేమానికి కృషి చేస్తామని బిజెపి హామీ ఇచ్చింది. గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేస్తామని, గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది. ఆయా నియోజకవర్గాలలో సంబంధిత అభ్యర్థులు సైతం గల్ఫ్ బాధితులకు న్యాయం చేకూరుస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు. ●

# 'సోషల్ ఫార్మసీ'ని అభివృద్ధి చేయాలి..



డాక్టర్ రాపోలు సత్యనారాయణ

చికిత్సా బృందంలో మెడికల్ ప్రాక్టిషనర్‌లకు యోగ్యులైన సహచరులు ఫార్మసిస్ట్‌లు. అవసరమైన ఔషధాలు సమకూర్చి, ఔషధాలకు సంబంధించిన సమగ్ర సమాచారం అందించేది ఫార్మసిస్ట్‌లు. ముడి ద్రవ్యాలు మొదలుకొని వితరణ వరకు ఉత్పత్తి అన్ని దశలు, నిలువ విధానం, ఔషధాల నాణ్యత, పనితనం, మోతాదు ప్రమాణం, పార్శ్వ ప్రభావాలు, పరస్పర చర్యలు వంటి అనేక విషయాలలో వారు విజ్ఞానం కలిగి ఉంటారు. ఔషధ చికిత్సలో తప్పులు దొర్లితే దుష్పరిణామాలు వాటిల్లి, రోగికి హాని జరగవచ్చు. రోగి భద్రతయే చికిత్స బృందానికి ప్రథమ ప్రాధాన్యత. 50 శాతం రోగులు మందులను ప్రిస్క్రిప్షన్‌లో రాసినట్లు వాడుకోరు. 60 శాతం మంది చెప్పిన సూచనలను తప్పుగా అర్థం చేసుకొంటున్నారు. వైద్యశాలలో 50 శాతం ఔషధ చికిత్స తప్పిదాలు రోగులు తాము ఇంతకుముందు వాడుతున్న మందుల వివరాలు తెలుపనందున జరుగుతున్నాయి. ప్రిస్క్రిప్షన్‌ను సమీక్ష చేయడం ద్వారా 66 శాతం చికిత్సాపరమైన దోషాలు తగ్గినట్లు జర్నల్ ఆఫ్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ (2003) తెలిపింది. ఔషధ దుష్పరిణామాలు, ఔషధ అంతచర్యలు గణనీయంగా తగ్గినట్లు బ్రిటిష్ జర్నల్ ఆఫ్ క్లినికల్ ఫార్మకాలజీ (201న) రాసింది. ఔషధ చికిత్సను సమన్వయం చేసినందువల్ల వ్యత్యాసాలను 84 శాతం సవరించగలిగినట్లు అమెరికన్ జర్నల్ ఆఫ్ హెల్త్ సిస్టమ్ ఫార్మసీ ( 2007) నివేదించింది. ఔషధ చికిత్స నిర్వహణ వల్ల ఔషధ అనుపాలన, చికిత్సా ఫలితాలు మెరుగుపడినట్లు జర్నల్ ఆఫ్ మానేజ్డ్ కేర్ అండ్ స్పెషాలిటీ (2019) గుర్తించింది. సహయోగిత్వ ఆరోగ్య రక్షణ బృందాల వల్ల ఔషధీయ తప్పిదాలు తగ్గి, చికిత్సా ఫలితాలు మెరుగుపడ్డాయని జర్నల్ ఆఫ్ ఇంటర్ ప్రొఫెషనల్ కేర్ (2013) చెప్పింది. ఇదంతా ఫార్మసిస్ట్ పరిధిలోని వ్యవహారం. రోగి భద్రత దృష్ట్యా అంతర్జాతీయంగా ఫార్మస్యూటికల్ కేర్‌కు ప్రాధాన్యత పెరిగింది. మనదేశంలో ఆరోగ్యరంగ వ్యవస్థలు ఫార్మసిస్ట్‌ల విస్తృత పరిజ్ఞానాన్ని వినియోగించుకోకుండా ఔషధాలు సమకూర్చే వరకు పరిమితం చేస్తున్నాయి. విషాదం ఏమిటంటే అది కూడా చాలా వరకు అనర్హుల చేతిలో జరుగుతున్నది. అందువల్ల రోగులకు జరుగుతున్న నష్టం అపారం. అందుకే ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐపిఎ) 62వ జాతీయ ఫార్మసీ సప్తాహం సందర్భంగా ' జాయిన్ ఫార్మసిస్ట్స్ టు ఎన్స్యూర్ పేషంట్ సేఫ్టీ' అనే నినాదాన్ని ఎంపిక చేసింది. ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ దేశంలోని ఫార్మసిస్ట్‌లు అందరికీ ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ. ఐపిఎ 1939లో ఏర్పాటు అయింది. ఫార్మ




సిస్ట్‌ల పక్షాన ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సలహాలు ఇస్తున్నది. సరైన మార్గదర్శనం చేస్తున్నది. వ్యవస్థలకు అవగాహన కల్పిస్తున్నది. ప్రజలను చైతన్యం చేస్తున్నది. ప్రభుత్వం 1940లో డ్రగ్స్ చట్టం, 1948లో ఫార్మసీ చట్టం తెచ్చింది. డ్రగ్స్ చట్టం ప్రకారం డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఫార్మసీ చట్టం ప్రకారం ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పడ్డాయి. దేశంలో ఫార్మసిస్ట్‌ల సంఖ్య చాలినంత లేనందువల్ల వృత్తి చాలా వరకు అన్యాక్రాంతం అయింది. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ) ఫార్మసిస్ట్‌ల సంఖ్య పెంచటమే పరిష్కారమని భావించింది. ఆ దిశగా కృషి చేసి సఫలీకృతం అయింది. ఫార్మసీ కళాశాలలు నెలకొల్పడానికి అనుమతులు ఇచ్చి ప్రోత్సహించింది. ఇప్పుడు పరిశ్రమకు కావలసిన బి ఫార్మ్, ఎం ఫార్మ్ పట్టభద్రులు లభిస్తున్నారు. కమ్యూనిటీ ఫార్మసీ (మెడికల్ షాప్స్) వైపు ఉన్న విద్యార్హతలు ఉన్నవారు అంతగా ఆసక్తి కనపరచనందున డి ఫార్మ్‌ను కొనసాగిస్తున్నది. హాస్పిటల్ ఫార్మసీ సేవల ప్రమాణాలు పెంచడానికి ఫార్మ్ డి కోర్సు ప్రారంభించింది. ప్రభుత్వ అధినేతలు, ఉన్నత అధికారుల అవగాహన రాహిత్యం, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, నేషనల్ మెడికల్ కౌన్సిల్ అభిజాత్యం వల్ల ప్రజలు ఫార్మసిస్ట్‌ల సేవలను సద్వినియోగం చేసుకోలేని దుస్థితి దాపురించింది. కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాల సవరణ, కొన్నింటి రద్దుకు పూనుకొన్నది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం సవరణ వల్ల మరింత సరళీకరణ జరిగి ఫార్మసీ వృత్తి పలుచబడింది. ఫార్మసీ చట్టంచేసి 75ఏళ్లు అయినా సరిగా అమలుకు నోచుకోలేదు. తాజాగా దానిని రద్దు చేయడానికి నేషనల్ ఫార్మసీ కమిషన్ బిల్ తెరమీదికి తెచ్చింది. ఫార్మసీ విద్యావంతులలో నిరుద్యోగం సమస్యగా మారింది. ఈ దశలో ఐపిఎ ఆరోగ్యరంగ నిపుణులు, ప్రభుత్వం, పౌరసమాజం పరిష్కారమార్గాలు వెతుకవలసి ఉన్నది. ముఖ్యంగా ఫార్మసిస్ట్‌లు క్రియాశీలకంగా ఉండాలి. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం అన్ని వైద్య కళాశాలలు, వైద్యశాలలో హాస్పిటల్ అండ్ క్లినికల్ ఫార్మసీ డిపార్ట్‌మెంట్స్ నెలకొల్పాలి. ఫార్మసీ డైరెక్టరేట్ ఏర్పాటు చేసి ఔషధ వ్యవహారాలు అన్ని దాని పరిధిలో చేర్చాలి. ఔషధాలు ఉన్నా అన్ని చోట్లా ఫార్మసిస్ట్‌లను నియమించాలి. స్వయం ఉపాధి కోరుకొనే వారికి సహకరించాలి. వినియోగదారుల సంఘాలు ఔషధ వితరణ విధిగా ఫార్మసిస్ట్‌ద్వారా జరిగేటట్లు దృష్టి సారించాలి. కమ్యూనిటీ ఫార్మసీ యజమానులు అదనపు ఫార్మసిస్ట్‌లను నియమించుకొని క్లయింట్‌లకు నాణ్యమైన సేవలు అందించాలి. ఫార్మసిస్ట్‌లు స్వయంఉపాధి మార్గాలు అన్వేషించాలి. స్టార్ట్ అప్ పరిశ్రమలు పెట్టాలి. మోడల్ ఫార్మసీలు ప్రారంభించి ప్రజలకు ఔషధాల వినియోగంపై కౌన్సిలింగ్, ఆరోగ్య విద్య, వ్యాధుల గుర్తింపు, దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణ, వ్యాక్సినేషన్ వంటి సేవలు అందుబాటులోనికి తేవాలి. సోషియల్ ఫార్మసీవైపు ఫార్మసిస్ట్‌లు ఇంతవరకు రాలేదు. కెరీర్‌గా ఎన్నుకొనతగిన మంచి భవిష్యత్తు ఉన్నరంగంసోసియల్ ఫార్మసీ. ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించి సోషియల్ ఫార్మసిస్ట్‌లు ప్రజలమన్నన పొందగలరు. ●

# ఎన్నికల హామీలకు ఓటర్లు మొగ్గుచూపేనా?

గుర్రం రాంమోహన్ రెడ్డి

ప్రధాన రాజకీయ పార్టీలు ఇచ్చిన ఎన్నికల హామీలకు భౌతికంగా ఓట్లు పడుతాయా అన్న వేల ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. వివిధ రాజకీయ పార్టీలు ఇచ్చిన ఆకర్షణీయమైన వాగ్దానాలకు హామీలకు ఓటర్లు ఎలా మొగ్గు చూపుతారన్న భావన సహంగా అందరిలో కలుగుతోంది. నిర్దిష్టమైన, నిర్ణాయాత్మకమైన కార్యాచరణ లేకుండా ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేసేందుకే ఎన్నికల ప్రణాళికరూపొందించి ప్రచారంనిర్వహిస్తూ ప్రజలముందు ఉంచిన ప్రధాన రాజకీయ పార్టీలు తమవైపు ఓటర్లు మొగ్గు చూపుతారన్న భావనతో ఉన్నాయి. బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి ఇతర రాజకీయ పార్టీలు ఇచ్చిన ఎన్నికల హామీలు ప్రజలు ఎలా అర్థం చేసుకుంటున్నారు. అమలు అవుతాయా? ఎన్నికల్లో గెలిస్తే ఎప్పటిలాగా అమలు చేస్తారన్న ఆలోచన ప్రజల్లో నెలకొంది. ఆయా పార్టీలు ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలపట్ల ఓటర్లు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలకు వేల కోట్లు ఖర్చు అవుతుంది. కాగా ఈనెల 30వ తేదీ తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, బిఎస్‌పి, సిపియం పార్టీలు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలకు వేలకోట్లు కావల్సివస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన కొత్త పథకాలు అమలు చేయాలంటే ఆర్థిక వనరులు ఎక్కడ నుంచి తెస్తారు? ఎలా నిధులు సమకూర్చుకుంటాయో అన్నఅంశాన్ని రాజకీయ పక్షాలు మచ్చుకైనా వెల్లడించలేదు. ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలకు బిఆర్‌యస్, ప్రభుత్వం నెలనెలా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. ఒక్క రైతుబంధు పథకం అమలుకోసం లక్ష కోట్లపైగా వెచ్చించింది. ఆసరా పెన్షన్ కోసం యేడాదికి దాదాపు 10వేల కోట్లుపైగా ఖర్చు చేస్తోంది. నెలనెలకు పెన్షన్ల కోసం 900 కోట్ల రూపాయలు అవసరం అవుతోంది. రైతుబీమా కోసం ప్రభుత్వం దాదాపు 600 కోట్లు ప్రిమియం చెల్లిస్తోంది. షాదీ ముబార్, కళ్యాణలక్ష్మీ, కెసిఆర్ కిట్టు పథకంకింద ఆడశిశువు పుడితేరూ.13వేలు, మగశిశువు పుడితే 12వేల రూపాయలు ప్రభుత్వంచెల్లిస్తోంది. ప్రభుత్వ నిర్వహణ ప్రభుత్వం ఉద్యోగులకు వేతనాలు, పథకాలు అమలు కోసం ప్రతి నెలా20వేల కోట్ల నుంచి 25వేల కోట్లరూపాయలు అవసరం అవుతోంది. ఇప్పటికే రూపాయలు నాలుగు లక్షలకోట్లు అప్పులు అయ్యాయి. కాగా కొత్తగా వికలాంగులకు ఆరువేలు, పెన్షన్లు ఆసరా పెన్షన్లు కింద ఐదువేల రూపాయలు, గ్యాస్ సిలిండర్ రూ.400, రైతుబంధు పథకంకింద ఎకరానికి రూ.16వేలు, ఆరోగ్య పథకానికి రూ.15 లక్షలు ఇలా బిఆర్‌ఎస్ ఎన్నికల ప్రణాళికలో కొత్తగా ఇచ్చిన 11పథకాలు అమలు చేయాలంటే అధిక ఆర్థికభారం పడక తప్పదు. ఇప్పటికే ఎఫ్ఆర్‌బిఎం తెలంగాణ ప్రభుత్వం చేస్తుంది. పాత కొత్తపథకాలకు కలిపి వేలకోట్లు రూపాయలు ఖర్చుచేయాల్సి ఉంటుంది. కొత్తపథకాలు అమలు చేస్తుందా? ఓట్ల కోసం అన్ని ఓటర్లు పెదవివిరుస్తున్నారు. బిఆర్‌ఎస్ హామీల వర్షం కురిపించగా తాము ఏమన్నా తక్కువ కాదన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల





ప్రణాళికల్లో పలు హామీలు వాగ్దానాలు ఇచ్చింది. కొత్తగా ఏ ప్రభుత్వంవచ్చినా పథకాలు అమలు చేయాలంటే తలనొప్పే. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ఓటర్లకు వివరిస్తున్నా ఓట్లు పడతాయా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల రూ. 2,500, గ్యాస్ సిలిండర్ రూ.500, గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పథకంకింద ఇంటి స్థలం ఉంటే రూ.5 లక్షలు, రైతు భరోసా, కూలీలకు యేడాదికి రూ.12వేలు, వరిపంటకు రూ.500 బోనస్, యువత కోసం కింద ప్రతివిద్యార్థికి రూ.5లక్షలు, చేయూత కింద ప్రతినెలా పెన్షన్ రూ.4000, రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా కావాలంటే వేల కోట్లు అవసరం అవుతోంది. ఇవికాక మైనార్టీల సంక్షేమం కోసం రూ.4000వేల కోట్లు, బి.సి డిక్లరేషన్ ప్రకటించి ఒక్కొక్కరికి రూ.10 లక్షలు ఇస్తామని అదనంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. భారతీయ జనతాపార్టీ హామీల పరంపరం కురిపించింది. సిపిఐ కూడా అనేక హామీలను ఇచ్చింది. ఆచితూచి ఎన్నికల ప్రణాళికలో హామీలు వాగ్దానాలను ఆపార్టీ ఇచ్చింది. అర్హులైన పేద కుటుంబాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, విద్యవైద్యంఉచితం, కేరళ తరహాలో 13రకాల నిత్యవసర వస్తువులు ఉచితంగా పంపిణీ, పేద కుటుంబాలకు సగం ధరకు గ్యాస్ సిలెండర్లు, సొంత స్థలం ఉన్నవారికి రూ.10 లక్షలు, కనీస వేతనం రూ.26వేలు ఇస్తామని సిపిఐ ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసింది. సిపిఎం సైతం రైతులకు, వ్యవసాయ కూలీలకు అసఘంటిత శ్రామికులకు, ఇళ్ల నిర్మాణం కోసం రైతులకు పరిహారం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వంటి పలుపథకాలను అమలుచేస్తామని హామీ ఇచ్చింది. ఎన్నికల్లో విజయదుంధుభి మోగించడానికి ఆయా పార్టీలు ఎన్నికల ప్రణాళికల హామీల వర్షం కురిపించాయి. కాని కింది వర్గాలను ఎలా ఆదుకుంటారు. సామాజిక సమన్యాయం ఎలా కల్పిస్తామన్న అంశాలతో భరోసా ఇవ్వలేకపోయాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్నిట్లో వెనుకబడి బతుకుబండి లాగుతున్న సామాజిక వర్గాల ఆర్థికఅభ్యున్నతి సంక్షేమం కోసం ఏంచేస్తారో ఆయా పార్టీలు స్పష్టంగా ప్రకటించలేకపోయాయి. ఎస్సీ జాబితాలోని 50 సామాజిక వర్గాలు, బిసి జాబితాలోని 106 సామాజిక వర్గాలు, ఎస్టీ జాబితాలోని 30సామాజిక వర్గాల సంక్షేమంకోసం, ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేకహామీలు ఆయా రాజకీయ పార్టీలు ఇవ్వలేదని కొన్నివర్గాలు బాహాటంగా వ్యక్తంచేస్తున్నాయి. అసంఘటిత శ్రామిక వర్గం, శ్రామిక మహిళలు, గుత్తికోయలు, కోయాలు, గొండులు, ఆదివాసీలు, రెల్లీబెండ్ల, బ్యాగరకీ, కాటికాపరులు, చిందులు, వంటి సామాజిక వర్గాల ఊసేలేదని ఆయా పార్టీలపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిరుద్యోగులకు చేయూత ఉద్యోగాలు, ఉపాధికల్పన ఎప్పటిలాగే ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారు అన్న అంశాలపై ఆయా పార్టీలకు స్పష్టత లోపించిందని ఓటర్లు ముఖ్యంగా యువ ఓటర్లు నిరసనగళం వినిపిస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు ఇచ్చిన హామీలు, వాగ్దానాలకు ఓటర్లు ఎలా ప్రభావితం అవుతారు. ఏ పార్టీకి బాసటగా నిలుస్తారు. ఓటర్ల ఆలోచన మనోగతం ఎలా ఉంటుందో నిజంగా అంతుబట్టని ప్రశ్న. ఉదయం ఒకపార్టీ జెండా, మధ్యాహ్నం మరో పార్టీ జెండా, సాయంత్రం ఇంకొకపార్టీ జెండా మోస్తూ జై కొడుతున్న ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందో అని ఆయా రాజకీయ పార్టీలకు వెలుగునీడలా భయం వెంటాడుతుంది.

# ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతూన్నాం



## హమాస్ అధిపతి హనియే

**గాజా,నవంబరు 21 :** ఉత్తర గాజాలో ఆసుపత్రులను హమాస్ తమ స్థావరాలుగా ఉపయోగించుకుంటోందని ఆరోపిస్తోన్న ఇజ్రాయెల్ తీవ్రస్థాయిలో దాడులు చేస్తోంది. ఈ సమయంలో సంధి గురించి హమాస్ అధిపతి స్పందించారు. ఇజ్రాయెల్ -హమాస్ మధ్య భీకర పోరు నేపథ్యంలో రెండింటి మధ్య సంధి కుదిర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానికి సంబంధించి త్వరలో ఒప్పందం కుదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, హమాస్ అధిపతి ఇస్మాయిల్ హనియే నుంచి వెలువడిన ప్రకటనలే ఇందుకు నిదర్శనం. అక్టోబర్ ఏడున ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడి జరిపిన హమాస్ మిలిటెంట్లు రెండు వందల మందికి పైగా తమచెరలో బంధించారు. వారి విడుదల కోసం ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోపక్క వారిని విడిచిపెట్టేవరకూ దాడులు ఆపమంటూ గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో సంధి ప్రయత్నాలు తుదిదశకు చేరుకుంటున్నట్లు అమెరికా వెల్లడించింది. 'గతంలో కంటే దగ్గరగా ఉన్నాం' అని ఒప్పందాన్ని ఉద్దేశించి అగ్రదేశం స్పందిచింది. ఈ నేపథ్యంలోనే హమాస్ అధిపతి ఇస్మాయిల్ హనియే నుంచి కూడా ఇదే తరహా స్పందన వెలువడింది.'ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతున్నాం' అని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాజావైపు నుంచి హమాస్ రెండు రాకెట్లను ప్రయోగించిందని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ఆ రాకెట్లను తమ రక్షణ వ్యవస్థ అడ్డుకుందని తెలిపింది. ఈక్రమంలో ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాల్లో ఎయిర్ రైడ్ సైరన్లు వినిపించాయి.

మరోపక్క ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు.. బందీల కుటుంబాలతో మాట్లాడారు. 'బందీలను విడిపించే వరకు మేం వెనక్కితగ్గం. అది ప్రభుత్వం బాధ్యత.వారి విడుదల పవిత్రమైన, అత్యున్నత మిషన్' అని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. గాజాలో మానవతా సాయం నిమిత్తం యుద్ధంలో స్వల్ప విరామాల కోసం అంతర్జాతీయ సమాజం చేస్తోన్న ప్రయత్నాలను ఐరాసలో భారత్ స్వాగతించింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా భారత్ దానిని వ్యతిరేకిస్తుందని తెలిపింది. అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి, శాంతియుత పరిస్థితులు నెలకొనే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చింది. అలాగే బందీలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

**గాజా పాలనాబాధ్యతలు పాలస్తీనా అథారిటీకే!: బైడెన్ వ్యాఖ్య**

ఇన్నాళ్లూ గాజాస్ట్రిప్‌లో హమాస్ పాలన ఉండేది. కానీ.. యుద్ధం మొదలైన తర్వాతి నుంచి హమాస్ కథ కంచికి చేరడంతో, గాజా పరిస్థితి ఏమిటి? అనేది చర్చనీయాంశంగా మారింది. మొదట్లో.. ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్ని బట్టి చూస్తే, అదే ఈ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుంటుందేమోనని అంతా అనుకున్నారు. గతంలోనూ గాజాను పాలించిన చరిత్ర ఇజ్రాయెల్‌కు ఉంది కాబట్టి, ఈ యుద్ధం తర్వాత అది తిరిగి ఆ ప్రాంతాన్ని పాలించినా ఆశ్చర్యపోనక్కరలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే.. తమకు గాజాను పాలించే ఆసక్తి ఏమాత్రంలేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తేల్చి చెప్పారు. మరి.. అలాంటప్పుడు గాజా పాలనా పగ్గాలు ఎవరికి దక్కుతాయి? అనే మిస్టరీగా మారింది.

తాజాగా ఈ మిస్టరీకి తెరదించుతూ.. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. వెస్ట్‌బ్యాంక్‌ను పాలిస్తున్న పాలస్తీనా అథారిటీనే అంతిమంగా గాజా పగ్గాలు చేపట్టాలని ఆయన అభిప్రాయపడ్డారు. తాము శాంతి కోసం తపిస్తున్నామని.. గాజా, వెస్ట్‌బ్యాంక్‌ను ఒకే పాలన ఛత్రం కిందకు తీసుకురావాలని అన్నారు. అలా జరిగితే.. రెండు దేశాల మధ్య సమస్యకు పరిష్కారంపై ముందడుగు వేసినట్లు అవుతుందని పేర్కొన్నారు. పాలస్తీనా అథారిటీని మరింత బలోపేతం చేయాలన్నారు. అయితే.. గాజా నుంచి పాలస్తీనా వాసుల్ని బలవంతంగా పంపించకూడదని సూచించారు. దురాక్రమణలు మళ్లీఉండకూదని.. పరోక్షంగా ఇజ్రాయెల్ ఆ ప్రాంతాన్ని ఆక్రమించకూడదని తెలిపారు. గాజాలో ఎలాంటిఅవాంతరాలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన చెప్పుకొచ్చారు. అయితే.. బెంజిమన్ మాత్రం జోబైడెన్ వ్యాఖ్యలతో ఏకీభవించలేదు. యుద్ధం ముగించిన తర్వాత గాజాను పాలించే సామర్థ్యం పాలస్తీనా అథారిటీకి లేదని ఆయన తేల్చి చెప్పారు.

# జమిలితో అందరికీ ప్రయోజనమే

## - రామ్‌నాథ్ కోవింద్



**రాయ్‌బరేలి,నవంబరు 21 :** ఒకే దేశం-ఒకే ఎన్నికలతో ఆదా అయ్యే డబ్బును దేశంలో అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేయొచ్చని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. దాని వల్ల అందరికీ ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. జమిలి ఎన్నికలు దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశమని మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ అన్నారు. దేశానికి మేలు చేసే విధంగా అన్ని రాజకీయ పార్టీలు ఒకే ఎన్నికకు మద్దతు ఇవ్వాలని కోరారు.

ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలిలో ఓప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఒకే దేశం -ఒకే ఎన్నికకు ఆయన మద్దతు తెలిపారు. ఏ పార్టీకైనా వీటితో ప్రయోజనమేనని అన్నారు. జమిలి ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీకి రామ్‌నాథ్‌కోవింద్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఒకే దేశం -ఒకే ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసి, దానికి నన్ను ఛైర్మన్‌గా నియమించింది.ఈ కమిటీ జమిలి ఎన్నికలు అమలు చేసేందుకు ప్రభుత్వానికి సూచనలుచేస్తుంది. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నాం. ఏదో ఒక సమయంలో అన్ని పార్టీలు జమిలి ఎన్నికలకు మద్దతు తెలిపాయి.

ఇది దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశం. దేశ ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పార్టీలు ఒకేదేశం -ఒకే ఎన్నికపై అధ్య యనానికి కేంద్ర ప్రభుత్వం సెప్టెంబరులో కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి మాజీ రాష్ట్రపతి కోవింద్ ఛైర్మన్‌గా వ్యవరిస్తుండగా .. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్షనేత అధిర్ రంజన్ చౌదరి, గులాంనబీ అజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైరనమన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్ సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీ సభ్యులుగా ఉన్నారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించారు. జమిలి ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే ఎదురయ్యే సవాళ్ళు, ఈ ఎన్నికల వల్ల ప్రయోజనాలను,ఇతర సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలించి నివేదిక ఇవ్వనుంది.

# బీహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి, ఇద్దరికి గాయాలు

**పాట్నా, నవంబర్ 21:** బీహార్‌లో మాధేపురా డిఎం కారు ఢీకొని ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. కాగా ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన ఫుల్‌పరాస్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో నమోదయింది. డిఎం కారు మాధేపురా వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సమయంలో వాహనం అదుపు తప్పింది. దీంతో రోడ్డు పక్కన పనిచేస్తున్న కూలీలను కారు ఢీకొట్టింది. వారిలో ఓ కూలీ, మహిళ, చిన్నారి అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన అనంతరం డిఎం డ్రైవర్ కారు వదిలి పారిపోయాడు. దీంతో ఆగ్రహించి స్థానికులు కారును ధ్వంసంచేశారు. ప్రమాదం జరిగిన వెంటనే డిఎం సిబ్బంది బైక్‌పై పారిపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వాహనం మొదట మహిళను ఆమెబిడ్డను ఢీకొట్టిందని, తరువాత అక్కడే పనిచేస్తున్న కార్మికులను ఢీకొట్టిందని అక్కడి వారు చెప్పారు. కూలీలు రాజస్థాన్ వాసులని, గాయపడిన వారిని చికిత్స కోసం దర్భంగా మెడికల్ కాలేజీ, ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. చనిపోయిన వారిలో 27 యేళ్ల గురియాదేవి, ఆమె 7 యేళ్లకూతురు, డిఎంసిహెచ్ కార్మికుడు రాజస్థాన్‌కు చెందిన అశోక్‌సింగ్‌గా గుర్తించారు. ప్రమాదానికి కారణమైన వారిని అరెస్ట్ చేయాలని, బాధితులకు తగిన పరిహారం ఇవ్వాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు.

# బ్రిక్స్ ప్లస్ సదస్సుకు ప్రధాని గైర్హాజరు..

## ఆ స్థానంలో విదేశాంగమంత్రి

**న్యూఢిల్లీ,నవంబరు 21 :** ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన బ్రిక్స్ ప్లస్ సమావేశానికి హాజరు కాకూడదని మోడీ నిర్ణయించుకున్నారు. ఇప్పటికే ఈ వివాదంలో ఉగ్రదాడిని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్‌కు భారత్ మద్దతు ప్రకటించినా గాజాలో అమాయకులు మరణాన్ని కూడా వ్యతిరేకిస్తోంది. నేడు జరుగనున్న సదస్సు కు నరేంద్ర మోడీ గైర్హాజరవుతున్నారు. ఈ సదస్సులో ఇజ్రాయెల్ -హమాస్ యుద్ధంపై చర్చించనున్నారు. ప్రధాని తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ ఈ సదస్సు కు హాజరుకానున్నారు. ఈ విషయాన్ని అధికారులు ధ్రువీకరించారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం, ఇతర పనులు ఉండటంతో ఈ కార్యక్రమంలో పాల్గొనేందకు ప్రధాని మోడీ నిరాకరించారు.

ఈ కార్యక్రమంలో రష్యా, చైనా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్ దేశాధినేతలు పాల్గొంటున్నారు. మరోవైపు భారత్ నుంచి ఇజ్రాయెల్-హమాస్ యుద్ధ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. బ్రిక్స్ ప్లస్ గ్రూపులోని దేశాలతో పోలిస్తే భారత్ ఈ వివాదంపై భిన్నంగా స్పందిస్తోంది. ఇప్పటి వరకు ఇజ్రాయెల్ బాంబింగ్‌నుగైర్హాజరైంది. ఇక బ్రిక్స్‌లోని రష్యా, చైనా, దక్షిణాఫ్రికా దేశాలు బహిరంగంగానే ఇజ్రాయెల్‌ను తప్పుపట్టాయి. దక్షిణాఫ్రికా టెల్‌అవీవ్ నుంచి తన రాయబారిని వెనక్కి పిలిపించింది. మరోవైపు ఇజ్రాయెల్ బాంబింగ్ ఆపాలని ఐరాసా భద్రతా మండలి తీర్మానం కోసం ఒత్తిడి చేసేందకు ఈ సమావేశం జరుగనుంది. ఇక గాజా మానవతా సాయం నిమిత్తం యుద్ధంలో స్వల్ప విరామం కోసం అంతర్జాతీ సమాజం చేస్తున్న ప్రయత్నాలు ఐరాసాలో నేడు భారత్ స్వాగతించింది.

ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా న్యూఢిల్లీ వ్యతిరేకిస్తుందని తెలిపింది. అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి,శాంతియుత పరిస్థతులు నెలకొనే దిశగా కృషి చేయాలని పిలుపు నిచ్చింది. అలాగే బందీలను బేషరతుగా విడుదల చేయాలని డిమాడ్ చేసింది. ఈసంక్షోభంలో కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చేందుకు ఇజ్రాయెల్-హమాస్ మరింత దగ్గరవుతున్నాయి. ఈ విషయాన్ని అమెరికా అధికారిక వర్గాలు ధ్రువీకరించాయి. హమాస్ రాజకీయ విభాగానికి అధికారి హనియే కూడా ఈ డీల్‌కు అంత్యత దగ్గర్లో ఉన్నామని ప్రకటించారు.

# అయోధ్యలో పూజారి పదవికి దరఖాస్తులు

## 20 పోస్టులకు 3 వేల అప్లికేషన్లు

**లక్నో, నవంబరు 21:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరంలో అర్చకుల పోస్టులకు భారీగా దరఖాస్తులు వెల్లువెత్తాయి. 20 పోస్టులకు దాదాపు 3 వేల దరఖాస్తులు వచ్చాయని రామమందిర తీర్థ క్షేత్ర ట్రస్టు వెల్లడించింది. వీరిలో 200 మందిని మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేసి ఇంటర్వ్యూలు నిర్వహించి అంతిమంగా 20 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేస్తామని ట్రస్టు ప్రతినిధులు వెల్లడించారు. ఈ పోస్టులకు మెరిట్ ఆధారంగా ఎంపిక చేసిన 200 మందికి అయోధ్యలోని విహెచ్‌పి ప్రధాన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులను పూజారులుగా నియమిస్తారు. అలాగే వీరికి ఆరునెలల శిక్షణ అనంతరం వివిధ పోస్టుల్లో నియమిస్తారు. అయితే ఈ పోస్టులకు ఎంపిక కాని అభ్యర్థులకు సైతం ట్రైనింగ్ ఇచ్చిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు ట్రస్టు కోశాధికారి గోవింద్ దేవ్ గిరి తెలిపారు. భవిష్యత్తులో అర్చక పోస్టుల ఖాళీలు ఏర్పడిన వారికే ఛాన్స్ ఉంటుందని పేర్కొన్నారు.

# టెక్సాస్‌లో నైట్‌క్లబ్‌పై విరుచుకుపడిన మెరైన్స్

**టెక్సాస్, నవంబరు 21:** అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో ఉన్న ఆస్టిన్ నైట్‌క్లబ్‌లో ఘర్షణ చోటుచేసుకున్నది. మెరైన్ దళాలు, సాధారణ పౌరుల మధ్య వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత రెండు గ్రూపులు ఘర్షణకు దిగాయి. సిక్త్ స్ట్రీట్‌లో ఉన్న వూడూ రూమ్ నైట్‌క్లబ్ వద్ద ఓ మెరైన్ ఫోన్‌ను తీసి ఓ మహిళ రోడ్డుపై విసిరేసింది. దీంతో వాగ్వాదం చోటుచేసుకుంది.

ఆ సమయంలో వైట్ హుడీ దుస్తులు వేసుకున్న ఓ వ్యక్తి.. మెరైన్స్‌పై పంచ్‌లు విసిరాడు. దీంతో రెండు గ్రూపుల్లోని వ్యక్తులు ఒకరిపై ఒకరు విరుచుకుపడ్డారు. ఓ వ్యక్తిని కిందపడేసి మరీ మెరైన్స్ దాడి చేశారు. ఆ తర్వాత స్థానిక పోలీసులు వచ్చి ఆ గొడవను పరిష్కరించే ప్రయత్నం చేశారు.

# 26/11 ముంబయి పేలుళ్లకు 15యేళ్లు

## 'లష్కరే'ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన ఇజ్రాయెల్



**న్యూఢిల్లీ,నవంబరు 21 :** పాక్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబాను ఉగ్రవాద సంస్థ జాబితాలో ఇజ్రాయెల్ అధికారికంగా ప్రకటించింది. ముంబయి పేలుళ్లకు 15 యేళ్ల పూర్తికావొస్తున్న వేళ.. ఇజ్రయెల్ ఈ నిర్ణయం తీసుకుంది. భారత వాణిజ్య రాజధాని ముంబయిలో భీకర ఉగ్రదాడి జరిగి 15యేళ్లు కావస్తోంది. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రభుత్వ కీలకనిర్ణయం తీసుకుంది. ఈ మారణహోమానికి కారణమైన 'లష్కరే తోయిబా'ను ఉగ్ర సంస్థగా అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. లష్కరే తోయిబాను ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చుతున్నాం. దీనికోసం భారత ప్రభుత్వం నుంచి ఎలాంటి అభ్యర్థన రాకపోయినప్పటికీ ..ఇజ్రాయెల్ ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం అవసరమైన అధికారిక ప్రక్రియను పూర్తిచేశాం. లష్కరే తోయిబా ఓ భయానక ఉగ్రసంస్థ. భారత పౌరులతోపాటు వందలాది మందిని పొట్టన బెట్టుకుంది. 2008 నవంబర్ 26 ఈ ఉగ్రసంస్థ చేపట్టిన క్రూరమైన దాడి తాలుకూ భయాలు ఇంకా మన గుండెలోలన ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. అని ఇజ్రాయెల్ఎంబసీ తమ ప్రకటనలో పేర్కొంది. తమ దేశంలో నరమేధానికి పాల్పడిన హమాస్‌ను అంతమొందించేందుకు గాజాలో ఇజ్రాయెల్ భీకర పోరు సాగిస్తున్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో హమాస్‌ను ఉగ్ర సంస్థగా ప్రకటించాలని ఇటీవల ఇజ్రాయెల్ రాయబారి భారత్‌నుకోరారు. ఆ తర్వాత కొన్నాళ్లకే .. లష్కరే తోయిబాను ఉగ్రసంస్థగా ప్రకటిస్తూ ఇజ్రాయెల్ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. పాకిస్తాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు.. నవంబర్ 26, 2008 సాయంత్రం కొలాబా సముద్రతీరం నుంచి ముంబయిలోకి చొరబడ్డారు. ఆ తర్వాత బృందాలుగా విడిపోయి ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్ రైల్వేస్టేషన్, తాజ్ హోటల్, నారిమన్ లైట్‌హౌస్.. ఇలా వరుసగా 12చోట్ల ఏకధాటిగా బాంబుల మోత మోగించారు. దాదాపు 60గంటలపాఉట సాగిన మారణ హోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో18 మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. మృతుల్లో భారతీయులతోపాటు 14 దేశాలకు చెందిన పౌరులు ఉన్నారు. ఇందులో నలుగురు ఇజ్రాయెల్ దేశస్థులున్నారు.

రేఖా సెం. 1429/2023/జి2 తేది 18.11.2023 — కలెక్టర్ వారి కార్యాలయం, విజయనగరం

**ఫారం నెం.VII**

( 2013 వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం లో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25. సబ్ రూల్ (1) ననుసరించి )

**రూఢి ప్రకటన**

ఈ క్రింద షెడ్యూలులో నిర్దిష్టపరిచిన భూములును మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనముకై అనగా కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయము నుండి జాతీయ రహదారి వరకు లింక్ రోడ్ నిర్మాణము కొరకు భూమి కావలయునని జిల్లా కలక్టర్, విజయనగరం వారు భావించినందున, 2013వ సంవత్సరము 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబందిత వ్యక్తులనుండి వచ్చిన అభ్యంతరంలపై విచారణ జరిపిన పిమ్మట విజయనగరం జిల్లా కలక్టరు వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్ దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూమి కావలసిన విభాగం అనగా కేంద్ర గిరిజన యునివర్సిటీ వారు భూసేకరణ కొరకు అవసరమైన ప్రధుర్వనిధులు లబ్యముగా యున్నవని తెలిపియున్నారు . ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

**రూఢి ప్రకటన**

విజయనగరం జిల్లా కలక్టరు వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూల్ దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయము నుండి జాతీయ రహదారి వరకు లింక్ రోడ్ నిర్మాణము కొరకు భూమి అవసరమైనదని ఇందు మూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా :విజయనగరం

గ్రామము : కి.కొత్తవలస — మండలం : దత్తిరాజేరు

| క్ర. సం. | సర్వే నెం. | మొత్తము విస్తీర్ణము | భూసేకరణ క్రింద విస్తీర్ణం | భూ వర్గీకరణ | భూమితో సంబంధం కలిగి ఉన్న వ్యక్తి పేరు మరియు చిరునామా | హద్దులు | | | | చెట్లు మరియు కట్టడముల వివరములు ఉన్నచో |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తర | దక్షిణ | తూర్పు | పడమర | |
| 1 | 3-1బి | 0.37 | 0.22 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకట నరసింహరాజు , కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 3-1ఎ | 3-2ఎ | 3-4ఎ, 3-6బి | యస్.బూర్జ వలస | మామిడి-6 |
| 2 | 3-2ఎ | 0.27 | 0.11 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు,కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 3-1బి | 3-2బి | 3-4ఎ | యస్.బూర్జ వలస | మామిడి-7, టేకు-4 |
| 3 | 3-4ఎ | 0.44 | 0.07 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు,కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 3-6బి | 3-4బి | 3-5ఎ | 3-1బి, 3-2ఎ | మామిడి- 8 |
| 4 | 3-5ఎ | 0.23 | 0.06 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు,కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 3-6బి | 3-5బి | 3-8, 3-9ఎ | 3-4ఎ | మామిడి- 5,టేకు-1 |
| 5 | 3-6బి | 0.34 | 0.21 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు,కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 3-6ఎ | 3-4ఎ ,3-5ఎ | 3-7బి, 3-8 | 3-1బి | మామిడి- 8 |
| 6 | 3-7బి | 0.23 | 0.14 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు,కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 3-7ఎ | 3-8 | 5-2 | 3-6బి | మామిడి- 5 |
| 7 | 3-8 | 0.22 | 0.22 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు,కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 3-7బి | 3-9ఎ | 5-2 | 3-6బి | మామిడి- 7 |
| 8 | 3-9ఎ | 0.35 | 0.03 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు,కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 3-8 | 3-9బి | 3-9బి | 3-5ఎ | మామిడి- 4 |
| 9 | 5-2 | 6.07 | 1.86 | స పుం. | పెదపెంకి శారద భర్త హిమకర్ | 5-1 | 5-3 | 6-6బి | 3-7బి, 3-8 | మామిడి-59,తాటి-2 , జీడి-5, టేకు-35, కాము -3 , నీలగిరి -2,నేరేడు-1 , మర్రి -1, బూర్గ-1, అకేషియా -1, సపోటా-1, తగురు-1 |
| 10 | 6-6బి | 0.30 | 0.17 | స పుం. | పెదపెంకి శారద భర్త హిమకర్ | 6-6ఎ | 6-7ఎ | 7 | 5-2,5-3 | మామిడి-7,తాటి-17 , జీడి-2, టేకు-2, నేరేడు-1 , మర్రి -1 |
| 11 | 6-7ఎ | 1.00 | 0.07 | స పుం. | ఆనాల మంగతాయారు భర్త సత్యనారాయణ | 6-6బి | 6-7బి | 7 | 6-6బి | మామిడి-3, తాటి-3 |

గ్రామము : యస్.బూర్జవలస — మండలం : దత్తిరాజేరు

| క్ర. సం. | సర్వే నెం. | మొత్తము విస్తీర్ణము | భూసేకరణ క్రింద విస్తీర్ణం | భూ వర్గీకరణ | భూమితో సంబంధం కలిగి ఉన్న వ్యక్తి పేరు మరియు చిరునామా | ఉత్తర | దక్షిణ | తూర్పు | పడమర | చెట్లు మరియు కట్టడముల వివరములు ఉన్నచో |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 46-6 ఎ | 0.70 | 0.33 | స పుం. | గేదెల పాదాలమ్మ భర్త లేటు రామస్వామి | 46-15, 46-7బి | 46-6బి | 46-7బి | 46-15 | జీడి-18, అకేషియా-1, టేకు-10,మామిడి-6, వేప -3,తాటి -8, రెట్ల-1, సిరిపిడి-1, ఇప్ప-2 |
| 2 | 46-7 బి | 1.20 | 0.36 | స పుం. | బిళ్లాన పైడపు నాయుడు తండ్రి సన్యాసి , బిళ్లాన అప్పలనాయుడు తండ్రి సన్యాసి | 46-7ఎ | 46-7సి | 46-8బి | 46-6ఎ, 46-15 | జీడి-1, అకేషియా-1, టేకు-3,మామిడి-22, వేప -1, తాటి -4 |
| 3 | 46-8 బి | 0.66 | 0.15 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు, కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 46-8ఎ | 46-8సి | 46-11 బి, 46-12ఎ | 46-7బి | జీడి-6, అకేషియా-1, మామిడి-4, వేప -2, తాటి -4, |
| 4 | 46-11బి | 0.46 | 0.20 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు, కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 46-11ఎ | 46-12ఎ | కి.కొత్తవలస | 46-8బి | మామిడి-12, జీడి-3 |
| 5 | 46-12ఎ | 0.26 | 0.23 | స పుం. | కనుమూరి మురళీకృష్ణంరాజు తండ్రి వెంకటనరసింహరాజు, కనుమూరి సంజీవరాజు తండ్రి వెంకటనరసింహరాజు | 46-11బి | 46-12బి | కి.కొత్తవలస | 46-8బి | జీడి-6, టేకు-2, మామిడి-6, వేప -1,తాటి -1 పనస-1 |
| మొత్తం | | | 1.27 | | | | | | | |

గ్రామము : అరికతోట — మండలం : రామభద్రాపురం

| క్ర. సం. | సర్వే నెం. | మొత్తము విస్తీర్ణము | భూసేకరణ క్రింద విస్తీర్ణం | భూ వర్గీకరణ | భూమితో సంబంధం కలిగి ఉన్న వ్యక్తి పేరు మరియు చిరునామా | ఉత్తర | దక్షిణ | తూర్పు | పడమర | చెట్లు మరియు కట్టడముల వివరములు ఉన్నచో |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 371-4బి | 6.10 | 0.98 | ఇ.మెట్టు | గొర్లి పాపమ్మ భర్త సన్యాసి (0.15) | 371-4ఎ | 364-2 | యస్.బుర్జ వలస | 371-3 | మామిడి - 8 ,జీడి-3,పొది-1 |
| | | | | | కిక్కర రాము తండ్రి సత్యం ( 0.16) | | | | | మామిడి -3, టేకు-1, వేప -4, జీడి-18 |
| | | | | | గొర్లి పైడితల్లి భర్త సన్యాసి (0.48) | | | | | టేకు-28, వేప-6, మామిడి-28, విప్ప-2, రేటు-1, జీడి-20 |
| | | | | | గొర్లి రామస్వామి తండ్రి రామస్వామి (0.15) | | | | | జీడి-1, మామిడి -4 |
| | | | | | గొర్లి రాము తండ్రి తాత (0.04 ) | | | | | జీడి-6 |

ఈ భూముల ప్లాను, భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, బొబ్బిలి వారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయంలోనైన తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణ వలన నిర్వాసితులయిన లేదా నష్టపోయిన కుటుంబములు ఏమియును లేవు.

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రోజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- నాగ లక్ష్మి .యస్., ఐ.ఎ.యస్.,

జిల్లా కలక్టరు, విజయనగరం

# షణ్ముఖునికి షోడశాభిషేకాలు

## సందడిగా సుబ్రమణ్య స్వామి ఆలయాలు

**శ్రీకాళహస్తి, నవంబర్ 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతనలో తన్మయత్వం పొందుతున్నారు.మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన చెంగల్వరాయస్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది.స్వామి వారికి షోడశాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టి ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలుమూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలు, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.



* షణ్ముఖ స్వామి



### టిడిపి పథకాలపై ప్రచారం నిబంధనలకు విరుద్ధం ఎలా అవుతుంది?: నరేంద్ర సూటి ప్రశ్న

**అమరావతి, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీపై మా పార్టీ ఇంటింటి ప్రచారంతో జగన్ అండ్ కోకు భయం పట్టుకున్నట్టు ఉందని తెదేపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పేర్కొన్నారు.. మ్యానిఫెస్టో ద్వారా ప్రజలకు ఏంచేస్తామో చెబుతూ మేం గ్రామ గ్రామాన తిరుగుతుంటే, వైకాపా వచ్చిన నొప్పేంటని ప్రశ్నించారు.. ఎన్నికల హామీలపై ప్రచారం నిబంధనల ఉల్లంఘనెలా అవుతుందన్నారు.. వైకాపాలో ఉన్న ఓటమి ఫ్రస్ట్రేషన్ అంతా హాఫ్‌మైండ్ నాలెడ్జ్ , క్యాంపు ఆఫీస్ సీనియర్ క్లర్క్ 'సజ్జల'లో కన్పిస్తోందని నరేంద్ర వ్యాఖ్యానించారు.. రేపు మేం అధికారంలోకి రావటం ఖాయమని, నువ్వూ నీ కుమారుడు ఉద్యోగాలు ఊడి నిరుద్యోగులు అవ్వటం ఖాయం అని పేర్కొన్నారు. సజ్జల కుమారుడికి యువగళం పథకం కింద నెలకు రూ.3వేలు ఇస్తామన్నారు.

# తిరుమల సమాచారం

## వసంతమండపంలో విష్ణుపూజలు



**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసం సందర్భంగా తిరుమలలోని వసంతమండపంలో మహిమాన్వితమైన సంబంధించిన పూజలు 23వతేదీ నుండి ప్రారంభమవుతున్నాయి. ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు. 23న గురువారం మధ్యాహ్నం విష్ణుసాలగ్రామపూజ, 24న శుక్రవారం మధ్యాహ్నం కైశికద్వాదశి,తులసీదామోదరపూజ, 29న గోపూజ,డిసెంబర్ 10న ధన్వంతరిజయంతి ప్రత్యేకపూజలు జరుగుతాయి.

## శ్రీనివాసదివ్యానుగ్రహహోమంకు ఏర్పాట్లు

### - రేపు తిరుపతిలో ప్రారంభం

**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** విశ్వశాంతి, సనాతన హిందూ ధర్మప్రచారానికి తిరుమలతిరుపతిదేవస్థానం తిరుపతి అలిపిరిలోని సప్తగోప్రదక్షిణమందిరంలో శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం నిర్వహణకు సకల ఏర్పాట్లు చేపట్టింది. ఈ హోమం విజయవంతం కోసం,సామాన్య భక్తులు తమతమ ముఖ్యమైన రోజుల్లో, విశేష పర్వదినాల్లో హోమం నిర్వహించుకునేలా ఇక్కడ ఏర్పాట్లు చేపట్టారు. ఈ హోమం తొలిసారిగా 23వతేదీ శుక్రవారం ఉదయం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా మంగళవారం తిరుపతిలో హోమం ట్రయల్‌రన్ నిర్వహించారు. ఈ హోమం విశిష్టతను దేశం నలుమూలలకు తెలియజేయాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశాల మేరకు టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, సిఇ నాగేశ్వరరావు, పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవితో కలసి యాత్ర ట్రయల్‌రన్‌ను ఎస్వీవేదవిశ్వవిద్యాలయం నుండి అలిపిరి వరకు చేపట్టారు. శ్రీనివాస దివ్యానుగ్రహహోమం రెండుగంటలు నిర్వహించనున్నారు. పుణ్యాహవచనం నుండి పూర్ణాహుతివరకు నిర్వహిస్తారు. హోమంలో పాల్గొనేందుకు రోజుకు 50 టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో, ఆన్‌లైన్‌లో 50టిక్కెట్లు జారీచేస్తారు. 23వతేదీ అలిపిరి టిక్కెట్లు జారీ అవుతున్నాయి.

## ఫిబ్రవరిలో పండితులతో చతుర్వేదసభ

**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణార్థం ఆధ్యాత్మికనగరం తిరుపతిలో 2024 ఫిబ్రవరిలో ప్రముఖ పండితులతో చతుర్వేద సభ ఘనంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతిదేవస్థానమ్ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం ప్రాంగణంలోని ఫరేడ్ మైదానంలో ఈ సభ నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు మొదలుపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించే దిశగా టిటిడి జెఇఒ సదాభార్గవి ఆదేశాలిచ్చింది. చతుర్వేదసభ నిర్వహణకు సంబంధించి దేశవ్యాప్తంగా ఉన్న 1,300మంది ప్రముఖ వేదపండితులు, ఆహితాగ్నులు, స్కీమ్ పారాయణదారులను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ,ఉద్యానవనం, వసతి,రవాణా తదితర విభాగాలు ఏర్పాట్లపై ఇప్పటినుండే తగిన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. మంగళవారం టిటిడిలోనివిభాగాధిపతులు ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, సిఎఇ శేషశైలేంద్ర, అదనపు ఎఫ్ఎసిఎఇ రవిప్రసాదు, డిపిపి కార్యదర్శి సోమయాజులు, అన్నమాచార్యప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ విభీషణశర్మ,పిఆర్ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.



# మత్స్యరంగ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### - రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



**అమరావతి, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** సుదీర్ఘ సముద్రతీరం , నిపుణులైన మన మత్స్యకార కుటుంబాలు రాష్ట్రానికి ఓ వరం అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. టిడిపి అధికారంలో ఉన్నపుడు రాష్ట్ర మత్స్యశాఖ రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలపటమే లక్ష్యంగా పనిచేశామన్నారు.. 2014-19 ఐదేళ్ల కాలంలోనే ఏకంగా రూ.788.38 కోట్లు ఖర్చుచేశామన్నారు..ఆదరణ పథకం కింద వలలు, పడవలు, ఐస్ బాక్సులు సహా ఇతర వృత్తి పరికరాలను 90శాతం సబ్సిడీతో అందించామన్నారు. ఇన్‌ఇన్ ల్యాండ్ సొసైటీ మత్స్యఆరులకు 75శాతం సబ్సిడీతో వలలు, పడవలు అందించామన్నారు.. డీప్ సీ ఫిషింగ్ నెట్స్, ఏరియేటర్స్, ఇన్లాండ్ నెట్స్, ఇన్లాండ్ బోట్స్, ఫైబర్ టోట్స్, గిల్ నెట్స్, రిఫర్ వ్యాన్స్, సముద్రపు పంజరాలు అందించామని గుర్తుచేశారు. డీజిల్ సబ్సిడీ తీసుకొచ్చి మత్స్యకారులకు తోడుగా నిలిచామన్నారు.. దేశంలో తొలిసారిగా 50ఏళ్లు దాటిన మత్స్యకారులకు పెన్షన్ అందించిన ఘనత తెదేపా ప్రభుత్వానిదే అన్నారు.. మత్స్యకారుల పిల్లల చదువుల కోసం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం,పశ్చిమ గోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఆరు రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రారంభించామన్నారు. వేటకు వెళ్లి మరణించిన వారి కుటుంబాలకు నెల రోజుల్లోనే డెత్ సర్టిఫికెట్ అందించి రూ.5లక్షల బీమా కల్పించినట్టు తెలిపారు.. హేచరీల్లో చేపపిల్లలు పెంచి చెరువులు, రిజర్వాయర్లలో వదిలి మత్స్యకారులకు వేట బాధ్యలు అప్పగించారన్నారు.. గతంలో ఆక్వా ఉత్పత్తుల్లో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం ప్రస్తుత ప్రభుత్వ విధానాలు, చేతకానితనంతో దిగజారి పోయిందన్నారు. ఆక్వా రైతులకు జగన్‌రెడ్డి వచ్చాక విద్యుత్ సబ్సిడీ నిలిపివేశారన్నారు. చెరువులు, రిజర్వాయర్లను సొసైటీలకు కాకుండా బహిరంగ వేలం వేసేలా జీఓ నెం 217 తెచ్చి మత్స్యకారుల పొట్టకొట్టారన్నారు.

# విద్యకు అంతర్జాతీయ స్థాయి దిక్సూచిగా ఎదగాలి

### రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకుని పాలకులుగా ఎదగాలని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అన్నారు. విద్యకు ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా తీసుకెళ్ళాలనా అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించాలన్నారు. మంగళవారం వర్సిటీలో ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ కళాశాల నూతన భవనం ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అవసరాలను తీర్చేందుకు ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ కోర్సులకు ఉజ్వల భవిత ఉందన్నారు. ఈ దిశగా యూనివర్సిటీలో టెక్నాలజీ ఎక్సలెన్స్ సెంటర్‌ను ప్రారంభించడం అభినందనీయం అన్నారు. డిజిటల్ యుగంలో ఆర్కిటెక్చర్, టెక్నాలజీ రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని, నూతన ఆవిష్కరణకు అద్భుత అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యా ప్రమాణాలు మెరుగు పర్చేందుకు మౌలిక సదుపాయాలు, నూతన కరికులం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం కేంద్రం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం మన విద్యార్థులను ప్రపంచ సవాళ్ళను అధిగమించేవారిగా ఎదగాలన్నారు. దేశం ఆర్థికంగా ఎదుగుతుందని ప్రస్తుతం ఉన్న 5వ స్థానం నుంచి 3వ స్థానానికి ఎగబాకనుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం 1.25లక్షల ఉద్యోగాలు ఇచ్చారని, ప్రభుత్వ, ప్రయివేట్ రంగంలో సుమారు 6. 10లక్షల ఉద్యోగాలిచ్చినట్లు వివరించారు. వర్సిటీలో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు తీసుకుంటున్న చర్యలపై సంతృప్తి వ్యక్తంచేసారు.

# సముద్రంలో మత్స్యకారులు ఇద్దరు గల్లంతు

### - బాధితులకు పదిలక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించిన సిఎం జగన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 21, ప్రభాతవార్త :** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం రోజున కాకినాడలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. చేపల వేట నిమిత్తం సోమవారం సాయంత్రం 5గురు మత్స్యకారులు వేటకు వెళ్ళడం జరిగింది. రాత్రి సమయం సముద్రంలో అలల తాకిడి, గాలి వేగంగా వీయడం వల్ల బోటు తిరగబడటంతో ముగ్గురు జాలర్లు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. సూర్యాపేటకు చెందిన గరికెన సత్తిరాజు (56), దమ్ములపేటకు చెందిన మైలపల్లి కృపదాసు (38), ఇద్దరు మృతి చెందారు. సూర్యారావుపేట గ్రామ సర్పంచ్ సూరాడ చిన్ని రాజు గిరికిన సత్తిరాజు ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపాన్ని తెలియజేశారు.

# పలాస రైల్వే స్టేషన్ వద్ద విషాదం

### రైలు కింద పడి ప్రేమికుల ఆత్మహత్య

**శ్రీకాకుళం, నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి** పలాస రైల్వేస్టేషన్ వద్ద విషాదం చోటు చేసుకుంది. గూడ్సు రైలు కింది పడి ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రేమికులను పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ ప్రాంతానికి చెందిన షేరింగ్ తాషి సెప్రా, రంజనారాయ్‌గా పోలీసులు గుర్తించారు. ఇద్దరు ప్రేమికులు శుక్రవారం రాత్రి గూడ్సు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. పలాస రైల్వే పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ ప్రాంతానికి చెందిన షేరింగ్ తాషి సెప్రా, రంజనా రాయ్ పలాస రైల్వే స్టేషన్ మూడో ప్లాట్‌ఫాంపై చాలా సేపు వేచి ఉన్నారు. అనంతరం శుక్రవారం రాత్రి గంటల సమయంలో విశాఖపట్నం నుంచి పలాస వైపు వస్తున్న గూడ్సు రైలు కింద ఇద్దరు ప్రేమికులు తలపెట్టి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతదేహాలు గూడ్సు రైలు పక్కన పడి ఉండడాన్ని చూసిన కొంత మంది రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. మృతులు ఎక్కడ నుంచి వచ్చారు? ఏ ప్రాంతానికి చెందిన వారు? ఎందుకు ఆత్మహత్యకు పాల్పడ్డారు తదితర అంశాలపై పోలీసులు ఆరా తీశారు.

# జగన్ పాలనలో పేద, మధ్యతరగతి వర్గాల జీవనం, ఆదాయం అధ్వానం

### - టిడిపి మహిళా నేత, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ధ్వజం

**అమరావతి, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నిత్యావసరాలు అమ్మాలంటే అడవి. కొనాలంటే కొరివి అన్నవిధంగా తయారయ్యాయని జగన్‌రెడ్డి అప్పులపిచ్చి, దోపీఇడీతో ప్రతి కుటుంబంపై రూ.2.80లక్షల అప్పులభారం పడిందని టిడిపి మహిళానేత, మాజీఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మంగళవారం ఆమె పార్టీ జాతీయ కార్యాలయంలోమీడియాతో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వంలోపేద, మధ్య తరగతి వర్గాల ఆదాయం అత్తెసరగా మారిందని అన్నారు. టిడిపి ప్రభుత్వంతో పోలిస్తే జగన్‌రెడ్డి హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. పెట్రల్, డీజిల్‌సహా వంటగ్యాస్, కూరగాయలు, పాలు, పప్పు దినుసుల ధరలు ఆకాశాన్ని అంటున్నాయని అన్నారు. టిడిపి ప్రభుత్వంపై గతంలో బాదుడే బాదుడు అని గగ్గోలుపెట్టిన జగన్‌రెడ్డి సిఎం అయ్యాక ప్రజల్ని వీరబాదుడు బాదుతున్నారన్నారు. సైకో సిఎం విద్యుత్ వ్యవస్థను నాశనం చేసి గతంలో ఒక్కో కుటుంబానికి నిలకు రూ.500 వచ్చే విద్యుత్ బిల్లు అమాంతం రూ.2వేలకు పెంచారన్నారు. ఆర్టీసీ చార్జీలు 20శాతం పెంచిన సైకో జగన్‌రెడ్డి మొత్తంగా రాష్ట్రప్రజలపై రూ.1000 కోట్ల భారం మోపారన్నారు. రాష్ట్రంలో మద్యనిషేధం అమలుచేస్తామని మాటిచ్చి. తన దోపిడీ కోసం కల్తీమద్యం అమ్మిస్తూ మాన ప్రాణాలతో జగన్‌రెడ్డి చెలగాటమాడుతున్నారని అన్నారు.



# భారీ వర్షాలతో మాంబట్టు వద్ద సిఎం పర్యటన రద్దు

**తడ, నవంబర్ 21 ప్రభాతవార్త** ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మంగళవారం జరపతలపెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన రద్దయింది. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని తడ మండలం మాంబట్టు వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించాల్సి ఉంది. రాష్ట్రంలోని మత్స్యకారులకు వరాలు ప్రకటించడంతో పాటు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన తర్వాత భారీవర్షాలు కురిశాయి. సోమవారం రాత్రి నుంచి కురిసిన వర్షంతో నెల్లూరు, తిరుపతి జిల్లాల పరిధిలో ఎక్కడ చూసినా తుపాను వాతావరణం కనిపించింది. ఉదయం వరకు ఎడతెరిపి లేని వర్షం కురుస్తూనే ఉండటంతో అధికారులు ఎట్టకేలకు ముఖ్యమంత్రి పర్యటన రద్దయినట్లు ప్రకటించారు. ఆ తర్వాత కొందరు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు నెల్లూరు వెళ్లి ముఖ్యమంత్రి జగన్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మరోసారి సూళ్లూరుపేట నియోజకవర్గంలో పర్యటనకు వచ్చి ఈ కార్యక్రమాలన్నింటినీ ప్రారంభిస్తానని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు. వాకాడు మండలం రాయదొరువు వద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు శంకుస్థాపనతో పాటు పులికాట్ సరస్సు సముద్ర ముఖద్వారం పునరుద్ధరణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని సీఎం ప్రకటించారు. ఇదిలావుంటే వైఎస్సార్ మత్స్యకార భరోసా, జాలర్లకు డీజిల్‌పై సబ్సిడీ, ఎక్స్‌గ్రేషియా, రాష్ట్రంలో కొత్తగా నాలుగు పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తారని ముందుగా ప్రకటించినప్పటికీ అది సాధ్యం కాలేదు. ఇదిలావుంటే సీఎం జగన్ పర్యటన కోసం తడ మండలం మాంబట్టు వద్ద విశాలమైన వేదికతో పాటు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. మంత్రుల స్థాయిలో గత నాలుగు రోజులుగా ఏర్పాట్లు జరిగాయి.



# ఆశ్రమ పబ్లిక్ స్కూల్లో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 21, ప్రభాతవార్త :** కాకినాడ నాగమల్లి తోట జంక్షన్ సమీపం ఆశ్రమ పబ్లిక్ స్కూల్లో ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దువ్వల మౌనిక (16) మూడవ అంతస్తు నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు. సర్పవరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. విచారణలో ఆత్మహత్యకు గల కారణాలు తెలుస్తాయన్నారు.

# దళితుల గొంతు నొక్కిన జగన్ సర్కార్

### - కొత్తపేట దళిత శంఖారావంలో టిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు, మాజీ ఎమ్మెల్యే సత్యానందరావు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 21, ప్రభాతవార్త :** దళితుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక దళితుల గొంతు నొక్కారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు అన్నారు. దళితులపై జరుగుతున్న దమన కాండకు నిరసనగా మంగళవారం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో జరిగిన దళిత శంఖారావం కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వైద్య సహాయం అందించేందుకు మాస్క్ అడిగిన సుధాకర్‌ని పొట్టన పెట్టుకున్న ఈ వైసిపి ప్రభుత్వం దళిత వ్యతిరేక ప్రభుత్వం అని అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో దళిత డ్రైవర్‌ని చంపిన ఎమ్మెల్సీని తన పక్కన పెట్టుకు తిరుగుతున్న జగన్ రెడ్డిని ఏం చెయ్యాలో దళితులు ఒకసారి ఆలోచించు కోవాలన్నారు. ఇసుక అక్రమాలను ప్రశ్నించిన దళిత యువకుడికి శిరోముండనం చేసిన ఈప్రభుత్వానికి దళిత సోదర, సోదరీమణులంతా గుండు కొట్టి ఇంటికి సాగనంపేందుకు కృషి చేయాలని కోరారు. చరిత్రలో నాడూ జరగని విధంగా కొత్తపేట ఎమ్మెల్యే జగ్గిరెడ్డి స్వగ్రామం గోపాలపురంలో అంబేద్కర్‌కి అవమానం జరిగిన ఘటనపై ప్రశ్నించిన దళిత యువకులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకి పంపించడం బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం అంతా తనకు తెలిసే జరిగినా ఏమీ తెలియనట్టు నాటకాలు ఆడి దళితులను మోసం చేయడానికి ప్రయత్నించిన ఎమ్మెల్యేను నమ్మలేదని గుర్తు చేశారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో నడిపేందుకు చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన విధానాల్లో, యువతకు ఉద్యోగ కల్పన కోసం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఎటువంటి అవినీతి జరగకపోయినా రాజకీయ కక్షతో జగన్ మోహన రెడ్డి చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయించారన్నారు. హైకోర్టు ఇచ్చిన బెయిల్ తీర్పులో కూడా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అవినీతికి ఎటువంటి ఆధారాలు చూపించలేకపోయారని తీర్పు కాపీలో పేర్కొన్నారని తెలిపారు. దళితులకు జగన్ మోహన్‌రెడ్డి అన్యాయం చేస్తున్నారని గుర్తించాలని అన్నారు.

# సీమలో పూర్తయిన రైలు మార్గం తనిఖీ

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 21 ప్రభాతవార్త** రాయలసీమలోని, దక్షిణ మ ధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని మల్కాపురం-డోన్‌ల మధ్య తాజాగా పూర్తి అయిన డబ్లింగ్, విద్యుత్ రైలు మ ఆర్గాలను రైల్వే భద్రతా కమిషనర్ రంజీవ్ సక్సేనా విస్తృత తనిఖీలు నిర్వహించారు. గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టులో భాగంగా డివిజన్‌లోని నంద్యాల జిల్లా మల్కాపురం-డోన్ రైల్వేస్టేషన్ల మధ్య 12.84 కిలోమీటర్ల ఎగువ రైలు మ ఆర్గం పనులను ర ఐల్వే శాఖ పూర్తి చేసింది. తాజాగా నిర్మించిన ఈ యాప్ లైన్ రైలు మార్గంపై రైళ్ల రాకపోకల నిర్వహణకు సంబంధించి ముందుగా కేంద్ర పౌర విమానయ శాఖకు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ రంజీవ్ సక్సేనా బృందం మంగళవారం ప్రత్యేక రైలులో, మోటర్ ట్రాలీలు, వేగనిర్ధారణ తనిఖీలు చేశారు. గుంతకల్లు డిఆర్ఎం మనీష్ అగ ర్వాల్‌తోపాటు కార్యక్రమంలో నీరజ్ అగర్వాల్, పిడి మిశ్రా, సాయిప్రసాద్,వర్మ, సూర్యనారాయణలు ఉన్నారు.

# టూరిజం హోటళ్లు ప్రైవేటుకు ఒప్పందమా?

### అందుబాటులోకి తేకపోవడంలో ఆంతర్యమేమిటి!

**తిరుపతి,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న వేలాదిమందిభక్తులకు నాణ్యతతో రుచిగా ఆహారపదార్థాలు అందించేందుకు టిటిడి టూరిజంకు హోటళ్ళు కేటాయించినా ఇప్పటివరకు అందుబాటులోకి తీసుకురాకపోవడం వెనుక ఆంతర్యమేమని రాయలసీమ పోరాటసమితి కన్వీనర్ పి.నవీన్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. భక్తులకు సరసమైన ధరలకు ఆహారపదార్థాలు అందించేందుకు వీలుగా టిటిడి అధికారులు తిరుమలలోని నారాయణగిరి పెద్దక్యాంటీన్, అన్నమయ్యభవనంలోపల క్యాంటీన్, తిరుమల బస్టాండ్‌లో బాలాజీ జనతా క్యాంటీన్‌లను నెలవారీ అద్దెచెల్లించేలా పర్యాటకశాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ఒసి నంబర్ టిటిడి -81021(31)22/23 ఉత్తర్వుల ప్రకారం అనుమతిలిచ్చింది. అయితే ఇప్పటివరకు ఈ హోటళ్ళు తెరవకపోగా వీటిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ఆలోచనలో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారా?అని టిటిడి ఇఒ,బోర్డుపై భక్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రపర్యాటకమంత్రి ఆర్‌కె రోజా నెలలో అనేక పర్యాయాలు తిరుమలకు శ్రీవారి దర్శనం కోసం వస్తున్నా తమ శాఖకు కేటాయించిన హోటళ్ళు భక్తులకు అందుబాటులోకి తీసుకురాకపోవడం ఆలస్యంపై దృష్టి పెట్టే ఆలోచన రాదా ?అని నవీన్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. అన్నప్రసాదం తయారీకి అవసరమైన బియ్యం నాణ్యతతో నేరుగా మిల్లర్ల నుండి కొనుగోలుచేస్తామని అట్టహాసంగా ప్రకటించారన్నారు.







శ్రీ పోలమాంబ, దుర్గమాంబ అమ్మవారి మహోత్సవాలకి ముఖ్యఅతిధులుగా విచ్చేసిన 37వ వార్డు కార్పొరేటర్ శ్రీ చెన్న జానకీరామ్, ప్రముఖ వ్యాపారవేత్త రామారావు, టిడిపి నాయకులు బంగారి రవిశంకర్, సిహెచ్ అశోక్‌కుమార్, పాలకవర్గ సభ్యులు చెన్నారవిశంకర్ అధ్యక్షులు, చెన్నా శ్రీనివాస్ జనరల్ సెక్రటరీకి,టి.తిరుమలరావు క్యాషియర్, మరియు ఇతర పాలక వర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త




ఇసుక, మద్యం, మట్టిలో అక్రమాలు జరుగుతున్నాయని

## పురంధేశ్వరి కలగనడం హాస్యాస్పదం



విశాఖపట్నం, నవంబర్ 20, ప్రభాతవార్త


అవినీతికేసులో ముద్దాయి చంద్రబాబుని వెనకేసు కొచ్చే పురధేశ్వరిగారు ఇసుక, మద్యం, మట్టిలో అక్రమాలు జరుగుతున్నాయని కలగనడం హాస్యాస్పదం అని రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ప్రజలంతా ఒకలా అనుకుంటే, పురందేశ్వరిగారు ఇంకోలా భ్రమ పడుతుంటారని, ప్రభుత్వంపై నిందలేసే ముందు మీరు మీ భర్త, మీ కుమారుడు ఎంత నిజాయి తీపరులో ఆలోచించుకోవాలని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. పురందేశ్వరిగారు మీరు ఇసుకర్యాంప్స్, వైన్‌షాప్స్‌కి వెళ్తుంటే కనీసం నలుగురు బిజెపి నాయకులైనా మీతోవస్తున్నారా? మీరు ఏ పార్టీ కోసం పని చేస్తున్నారో బిజెపి మిగతా 11లో

# మారిటైమ్ బోర్డు మళ్ళీ కాయలకే....

నిజాయితీ విధేయత సమర్ధతలకు మరోసారి పట్టం...



11లో



## అంతర్జాతీయ టి-20 క్రికెట్ మ్యాచ్‌కు మూడంచెల భద్రత



-2000 మంది పోలీసులతో భారీ బందోబస్తు
-అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్టేడియం చుట్టూ బారికేడ్లు
- స్టేడియం మొత్తం సీసీ కెమెరాలతో పర్యవేక్షణ
- విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్

10లో

నూతన విధానంలో రిజిస్ట్రేషన్‌కు

## పడిగాపులు పడుతున్న విక్రయదారులు

10లో

### ఫిషింగ్ హార్బర్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



11లో

## ఫిషింగ్ హార్బర్ ఘటనపై దర్యాప్తు ముమ్మరం

విచాణకు కమిటి ఏర్పాటు -యూట్యూబర్ నానీ ప్రమేయంపై పూర్తి స్థాయిలో ఆరా - పోలీసుల అదుపులో 10 మంది అనుమానితులు -బాధితులను పరామర్శించిన పలువురు నేతలు



10లో

అంతర్గత అనుసంధాన రోడ్లను

## పరిశీలించిన జివిఎంసీ కమిషనర్



11లో

## విశాఖ ఫిషింగ్ హార్బర్ అగ్ని ప్రమాద సంఘటనా స్థలాన్ని సందర్శించిన జీవీఎల్



11లో

### బాధితుల పరామర్శ



## గణబాబు కుమారుడు మౌర్యసింహ నవ దంపతులకు ఆశీస్సులు అందజేసిన వెంకయ్యనాయుడు





11లో

వాడబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



11లో

పేదల కళ్ళల్లో ఆనందం చూడాలంటే

## మళ్ళీ జగనన్న కావాలి : ముత్తంశెట్టి



11లో

అట్టహాసంగా ప్రారంభమైన

## విశాఖపట్నం -వారణాసి ఎక్స్‌ప్రెస్ రైలు

బీజేపి ఎంపీ జీవీఎల్‌చే శాస్త్రోక్తంగా ప్రారంభోత్సవం



11లో

## గడప గడపలో జగనన్న సంక్షేమ పాలన అందించడం ప్రభుత్వ ధ్యేయం

భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి



11లో

జిల్లా ఎస్పీ ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు, ముగ్గురు మిలీషియా సభ్యులు 9లో

## సారాతో తరుచుగా పట్టుబడితే పిడి యాక్టు తప్పనిసరి

**సి.ఐ షేక్ బాజీలాల్**



రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త

సారాతో తరుచుగా పట్టుబడితే చట్టప్రకారం పిడి యాక్టు నమోదు చేయడం తప్పదని రాజ వొమ్మంగి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ బాజీలాల్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీ లక్కవరప్పాడు గ్రామ సమీప అటవీప్రాంతంలో సారా బట్టీ నిర్వహిస్తున్నట్లు మంగళవారం సమాచారం వచ్చిందని సిఐ బాజీలాల్ తెలిపారు. తమ ఎస్ఐ వెంకయ్య సిబ్బందితో కలిసి సారాబట్టీపై దాడులను చేసి 1,000 లీటర్లు బెల్లం ఊటను ధ్వంసం చేసి, 20 లీటర్లు నాటుసారాతో ఇదే పంచాయతీ రాజుపేటకు చెందిన వి. నాగేశ్వరరావును పట్టుకుని అరెస్టు చేయడం జరిగిందని సిఐ వెల్లడించారు. 12 డ్రమ్ములు, పాత్రలను కూడా స్వాదీనం చేసుకోవడం జరిగిందని, ఇంకో ముగ్గురు పరారీ అయ్యారన్నారు. రాజవొమ్మంగి మండల ప్రజల తమ ప్రాంతంలో సారా, గంజాయి కాని సమాచారం ఉంటే జెడ్డంగి ఎస్ఐ 9440900 766, రాజవొమ్మంగి ఎస్ఐ 9440900765, సిఐ 9440900764కు ఫోన్ చేసి వివరాలను తెలుప వచ్చునని అన్నారు. సమాచారం చెప్పే వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని సిఐ తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐ షేక్ బాజీలాల్, రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య, యస్.బి. హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, కానిస్టేబుల్‌లు రమణ, చందు, పెద్దబ్బాయి విధులను నిర్వహించారు.

## కులగణన సర్వే పారదర్శకంగా చేయండి

**యంపిపి గోము వెంకటలక్ష్మి**



రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజ వొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం రెండో రోజూ కులగణనపై వలంటీర్లుక శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా యంపిపి గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ కులగణన సర్వే పారదర్శకంగా చేయాలని వలంటీర్లుకు సూచించారు. మంగళవారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో యంపిపి వెంకటలక్ష్మి అధ్యక్షతన కులగణన సర్వేపై 8పంచాయతీల పరిధిలో 125 మంది వలంటీర్లు రెండు విభాగాలుగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ట్రైనర్ చెక్కా రమేష్ ఏవిధంగా కులగణన చేయాలనే అంశంపై వివరించారు. యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ 2011 సం. కులగణన సర్వే జరుగలేదన్నారు. ఈనెల 27 తేదీ నుండి వచ్చే నెల 10 తేదీ లోపు ప్రతీ ఇంటా సర్వే సమగ్రంగా చేయాలని వెల్లడించారు. కులం, ఉపకులం, విద్యార్హతలుతో బాటు హౌస్ హోల్డ్ మ్యాప్ కాకపోతే కూడా చేయాలన్నారు. మరణాలు కూడా నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు, నిధులు కేటాయింపుకు ఈకులగణన దోహదపడుతుందని, ఇదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వారి ఆశయమని యంపిడిఓ అన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ట్రైనర్ చెక్కా రమేష్, చెరుకుంపాలెం, జడ్డంగి, దూసరపాము, రాజవొమ్మంగి..2, వాతంగి, చికిలింత, వంచంగి సచివాలయాలకు చెందిన 125 మంది వలంటీర్లు పాల్గొన్నారు. 16 సచివాలయాల పరిధిలో 269 మంది వలంటీర్లకు శిక్షణ పూర్తి అయ్యింది.

## యువకులు క్రీడలు పట్ల ఆశక్తికి పెంపొందించుకోవాలి

**జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు**



రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త

యువకులు క్రీడలు పట్ల ఆశక్తిని పెంపొదించు కోవాలని జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు అన్నారు. అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామం లో 20 తేదీన పోలీసు..జనమైత్రి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా యువకులకు ఎస్ఐ వాలీబాల్ కిట్లను అందించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలు పట్ల దృష్టి సారించాల న్నారు. క్రీడలు వలన ఆరోగ్యంతో బాటు పలు ఉద్యోగాల్లో ఎంపికకు దోహదపడతా యన్నారు. ఆన్‌లైన్ అప్పులు చేసి ఎవ్వరూ మోసపోవద్దని, ప్రభుత్వం, బ్యాంకులు ద్వారా అనేక రుణ సౌకర్యాలను అందించడం జరుగుతోందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ తగుజా గ్రత్తలను పాటిం చాలన్నారు. మైనర్లకు వాహనాలను ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతీ వాహనదారుడు లైసెన్స్‌తో బాటు ఇన్సూరెన్స్‌ను చేయించుకోవాలన్నారు. ఇన్సూరెన్స్ అవసరంపై అవగాహన కల్పిం చారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ టి.రఘునాధరావు, సిబ్బంది, యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

## 66వ వార్డులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ



గాజువాక నవంబర్21, ప్రభాతవార్త

జీవీయంసీ 66వ వార్డులో తెదేపా శ్రేణుల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ మినీ మ్యానిఫెస్టో హామీ ధృవపత్రాలు ప్రజలకు పంపిణీ చేసారు. నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఒక్క కుటుంబ సభ్యులు రానున్న ఎన్నికలలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉమ్మడిగా పోటీచేస్తున్న తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం తెదేపా, జనసేనాతోనే సాధ్యం అని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రఫీ, నాయకులు మహ్మద్ ముర్తుజ, గోపాద వాసు, చెరుకూరి నాగేశ్వరరావు మహిళా నాయకులు స్వర్ణపురి రాయలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి చిత్తశుద్ధిఉంటే అనకాపల్లిజిల్లాను కరువుమండలంగా ప్రకటించాలి

**సిపిఎం జిల్లాకార్యదర్శి కెలోకనాధం**



నక్కపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త

అనకాపల్లిజిల్లాను కరువుజిల్లాగా ప్రకటించాలని కోరుతూ సిపిఎం జిల్లాకార్యదర్శి కెలోక నాధం అన్నారు. మంగళవారం నక్కపల్లి మండ లం బానిపాలెంలో రైతులతో కలిసి ఎండిపోయిన వరిపొలాలను పరిశీలించారు. రైతులు వేలాదిరూపాయలు అప్పులుచేసి పెట్టుబడులు పెట్టి వర్షాలు లేక ఎండిపోయిన వరిపొలాలుచూసి చాలా ఆవేదన చెందారు. జిల్లాలో ఇంత తీవ్రంగా కరువుకాటకాలతో రైతులు కూలీలు ఇబ్బందిపడుతుంటే ఈప్రభుత్వానికి పట్టకపోవడం అత్యంత దారుణమన్నారు. రాష్ట్రంలో 679మండలాలకు 350మండలాలపై తీవ్రమైన వర్షాభావపడక వర్షాభావ పరిస్థితులు నెలకొనిఉంటే రాష్ట్రంలో 7జిల్లాల్లో 103 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని ఇందులో అనకాపల్లి జిల్లాకు చెందిన ఒక్క మండలంకూడా లేదని అన్నారు. అనకాపల్లిజిల్లాలోని 24 మండలాలలో తీవ్రంగా కరువు ఉందని సాధారణ వర్షపాతం కంటే తక్కువగా వర్షంపడిందన్నారు. వేయాల్సిన పంటలుకంటే అత్యంత తక్కువ పంటలు వేసారని అవికూడా ఎండిపోతున్నట్లు తెలిపారు. కరువు కోరల్లో చిక్కుకున్న రైతులను ఆదుకోవడానికి కరువు మండలాలుగా ప్రకటించే విధంగా ప్రభుత్వం ఒప్పించడంలోగాని ఒత్తిడి తేవడంలోగాని అధికారపార్టీ నాయకులు ఘోరవైఫల్యం చెందారన్నారు. జిల్లాలోగల 7గురు అధికారపార్టీ ఎమ్మెల్యేలు ఇందులో ఇద్దరు మంత్రులు ఉన్నా రైతులను ఆదుకోవడానికి ప్రయత్నాలుచేయలేదన్నారు. వేలాదిరూపాయలు పెట్టుబడులు అప్పుచేసి పెట్టిన పెట్టుబడులతో సాగు చేసిన పంటలు కళ్ళెదుటే ఎండిపోతుంటే వాటిని కాపాడుకోవడానికి అవకాశంలేక కాపాడుకోలేక తీవ్రంగా ఆవేదన చెందుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధిఉంటే ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌రైతుసంఘం అనకాపల్లి జిల్లాప్రధాన కార్యదర్శి అప్పలరాజు, సిపిఎం జిల్లాకమిటీసభ్యులు ఎం రాజు,మండలకార్యదర్శి ఎంరాజేష్, నాయకులు బంగార్రాజు, శ్రీను, డినాని, జిరమణ, శేషు పాల్గొన్నారు.

## వెదురుపర్తిలో జాతీయ కృత్రిమ గర్భధారణ



కశింకోట,నవంబర్21, ప్రభాతవార్త

మండలంలోని జాతీయ కృత్రిమ గర్భ ధారణ కార్యక్రమం సందర్భంగా వెదురుపర్తి గ్రామంలో లేగదూడల అందాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ శివాజీ ఆరంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎల్డిఏ నిర్వహణా ధికారి డాక్టర్ బి.రామ్మోహనరావు మాట్లాడుతూ లేగదూడల పెంపకంలో రైతులు ఆర్థిక పరిపుష్ఠి సాధిస్తారని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు పాడి రైతులను ప్రోత్సాహించేందుకు లేగదూడల అందాల పోటీలు నిర్వహిస్తున్నా మన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ ఎన్.కరుణాకరరావు మాట్లాడుతూ పశువైద్యాధికారి సూచించిన టీకాలు,నట్టల నివారణ మందులు లివర్ టానిక్‌లు రైతులు వేళల్లో దూడలకు పట్టాలని సూచించారు. అనంతరం ఆరోగ్యంగా దృడంగా ఉన్నదూడలను గుర్తించి ప్రథమ బహుమతి శివాజీ వెంకటరమణ ఒంగోలు దూడకు,ద్వితీయ బహుమతి దమ్ము అప్పారావు హెచ్.ఎఫ్ దూడకు,మరియు హెచ్.ఎఫ్ దూడకు తృతీయ బహుమతి సేనాపతి రాము బహుమతులు అం దజేసారు.అలాగే ముర్రా దూడల యజమానులకు కూడా బహుమతులు అంద జేసారు.ఇంకా దూడలను తీసుకొచ్చిన 44మంది పాడి రైతులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ అల్లెన్సాజార్జ్,డాక్టర్ సంధ్య,సౌజన్య,చైతన్యమణి పాల్గొన్నారు.

## 'లేళ్ళ' కన్ను పడితే కబ్జాయే...!

**130ఎకరాల ప్రభుత్వ భూమిని మింగేసిన ఘనుడు -86వ వార్డు తేదేపా కార్యాలయాన్ని పకోడి కొట్టుకు తాకట్టు -కబ్జాస్థలాలలో వ్యాపారాలు -అద్దెరూపంలో లక్షలు వసూళ్ళు -నిద్రపోతున్న ఎంఆర్ఓ -కోటేశ్వరరావు తాయిలాలకు ఆర్‌డిఓ ఫిధా...?**






గాజువాక నవంబర్ 21,ప్రభాతవార్త

జీవీయంసీ 86వ వార్డులో వార్డు కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు ఆగడాలు రోజురోజుకు మితిమీరిపో తున్నాయి. ప్రభుత్వ స్థలం కనబడితే చాలు అమాంతంగా మింగేస్తు వార్డు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. చెరువు, కుంట, స్మశానం, ఇలా ఎక్కడ బడితే అక్కడ అధికారం విపక్షం అని తేడా లేకుండా కన్ను పడితే చాలు కబ్జాయే అన్నట్లుంది. వార్డు చివార్లులలో అమాయకరైతులను లోబర్చుకొని తప్పుడు దృవపత్రాలతో రిజిస్ట్రేషన్లులకు పాల్పడి విలువైన భూములను కొట్టేస్తున్నాడని ప్రచారం జోరుగా సాగుతుంది. వార్డులోని సుమారు 130ఎకరాలు ప్రభుత్వ భూమిని పాతికేళ్ళుగా తన గుప్పెట్లో పెట్టుకొని, ప్రభుత్వ భూములను జీరాయితీ భూములుగా అమాయక ప్రజలకు అమ్మేస్తు లక్షలు మూట గుట్టుకుంటున్నాడు. మిగిలిన వాటిలో వ్యాపారానికి తెరలేపి అద్దెరూపంలో లక్షలు మింగేస్తున్నాడు. సర్వేనెం 116 కూర్మన్నపాలెంలో రెండు ఎకరాలు,జగ్గరాజుపేటలో, కాపుజగ్గరాజుపేటలో, సర్వేనెం.89 రాజీవ్‌నగర్‌లో, అంబేద్కర్‌కాలనీ తదితర ప్రాంతాలలోని ఎన్నో ఎకరాల ప్రభుత్వ భూమిని తన గుప్పెట్లో పెట్టుకొని రెవెన్యూ వర్గాలకు సవాల్ విసురుతూన్నాడు. దీపం ఉండగానే చక్కబెట్టుకుం టున్న తీరుగా కూర్మన్న పాలెం నుంచి దువ్వాడ వరకు వెళ్ళే ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాకి పాల్పడి అందులో షాపులు నిర్మించి వైన్స్ షాపులకు, బార్‌లకు, చికెన్ షాపులకు, వాటర్ ప్లాంట్‌లకు, టిఫిన్ కొట్టులకు, ఎటియం, కాయకూరలు, సిమెంట్ , బ్యాంకు, బట్టలకొట్టులు తదితర వ్యాపారాలకు ఇచ్చి అద్దె రూపంలో ఎడా పెడా వసూళ్ళకు పాల్పడుతున్నాడు. తల్లి పాలు త్రాగి రొమ్ము గుద్దినట్లు ఏకంగా తనకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన తల్లిలాంటి 86వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సైతం కబ్జాచేసి పకోడి కొట్టుకు అద్దెకు ఇవ్వడంపై స్వపక్షంతో పాటు విపక్షాలు సైతం మొహం మీద ఉమ్మేసిన తుడిచేసుకుంటున్న లేళ్లను స్థానిక ప్రజలు ఛీదరించుకుంటున్నారు. స్థానికులు రెవెన్యూ వర్గాలకు ఫిర్యాదు చేసిన కనీసం అధికారులు అటుగా కన్నేతైన చూడకపోవడం వెనుక భారీ ఎత్తున కాసులు చేతులు మారినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. రెవెన్యూ వ్యవస్థలను మేనేజ్‌చేస్తూ ఇన్నేళ్ళుగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని అవినీతికి పాల్పడుతున్నా ఇప్పటివరకు రెవెన్యూ వర్గాలు ఆరా తీయకపోవడం, ప్రజలకు చెందిన విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నా రెవెన్యూ శాఖ పట్టించు కోకపోవడం, గాజువాకలో మండల రెవెన్యూ కార్యాలయం ఉన్నా లేనట్లేనని స్థానికులు మండిపడు తూన్నరు. తహాశీల్దార్ శ్రీవల్లి ఈ వ్యవహారంలో చూసి చూడనట్లు వ్యవహరిస్తుండం వెనుక కారణం స్థానిక ఎమ్మెల్యేనాగిరెడ్డి పేరును లేళ్ళ వాడుకుంటున్నాడని వాదన బలంగా వినిపిస్తుంది. అందుకే కార్పొరేటర్ లేళ్లకు అన్ని రెవెన్యూ వర్గాలు అన్నివిధాలుగా సహకరిస్తున్నారనే వాదన బలంగా వినబడు తుంది. ఆర్‌డిఓ సైతం ఇటుగా చూడకపోవడం వెనుక లేళ్ల కోటేశ్వరరావు భారీ మొత్తంలో పంపకాలు చేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇంత పబ్లిక్‌గా ప్రభుత్వ స్థలాలను కార్పొరేటర్ లేళ్ళ గుప్పిట్లే పెట్టుకున్నా, కాపాడవలసిన రెవెన్యూ వర్గాలు ఎందుకు నీళ్ళు నములుతున్నాయని పలువురు ప్రశ్నిన్నారు. ల్యాండ్ గ్రాబింగ్ చట్టం 1905 ప్రకారం ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జాచేస్తే 6నెలలు శిక్షతో పాటు, 25వేలు జరిమానా పడే అవకాశం ఉందని చట్టం చెబుతుంది. అయితే ఎన్నో ఏళ్ళుగా ప్రభుత్వ భూమిన కాజేసి అనుభవిస్తూన్న లేళ్ల కోటేశ్వరరావు కు రెవెన్యూ వర్గాలు పట్టించుకోకపోవడం, సెక్షన్ 7నోటీసులు జారీ చేయకపోవడం వెనుక రెవెన్యూ వర్గాలు పెద్దమొత్తంలో లాభపడుతున్నాయని తెలుస్తుంది. ఇప్పటికైన లేళ్ల కబంధహస్తాల క్రింద నలుగుతున్న విలువైన ప్రభుత్వ భూములను రక్షించాలని, ప్రజాప్రయోజనాల దృష్ట్యా కార్పొరేటర్ లేళ్ళకోటేశ్వరరావు పై జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓ లు దృష్టి పెట్టాలని,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు, పలు ప్రజాసంఘాలు కోరుతున్నారు.

## ప్రతివిద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపాలి

**విద్యార్థులలో సామర్థ్యాలను అంచనావేయడానికి - బేస్‌లైన్ టెస్టు నిర్వహించాలి-ఎంఈవో నరేష్**



నక్కపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త

ప్రతిఉపాధ్యాయుడు అభ్యసనా సామ ర్థ్యాల పై అవగాహన కలిగిఉండాలని ఎం ఈవో కెనరేష్ అన్నారు. మంగళవారం రెండు రోజుల పాటు నిర్వహించే భాషో పాధ్యాయుల పాఠశాల సముదాయ తరగతు లను ఆయన ప్రారంభించారు. హెచ్‌ఎం రాణిలలిత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈతరగతులలో ఎంఈవో నరేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సకాలంలో నిర్ధేశిత సిలబస్ పూర్తిచేయాలని విద్యార్థులలో సామర్థ్యాలను అంచనావేయడానికి బేస్‌లైన్ టెస్టు నిర్వహించాలన్నారు. లిప్‌లో అమలుఅవుతున్న సంస్కరణలను ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. బోధన, సాధనా పీరియడ్‌లను నిర్వహించాలన్నారు. ప్రతివిద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ద చూపాలన్నారు. చదవడం వ్రాయడంపై దృష్టిసారించాలన్నారు. విద్యార్థుల అభ్యసనంలో ఎదుర్కొం టున్న లోపాలను గుర్తించి తదనుగుణంగా బోధన సాగించాలన్నారు. ఈతరగ తులకు రిసోర్సు పర్సన్ గా కెసత్తిబాబు, విరామకృష్ణ వ్యవహరించారు. స్థానిక హైస్కూలు తెలుగు ఉపాధ్యాయుడు టివిరమణ, పెదబోదుగల్లం హైస్కూలు తెలుగుఉపాధ్యాయుడు ఎన్‌విఎస్ ఆచార్యులు, పాయకరావుపేట, నక్కపల్లి మండలాలనుండి 50మంది భాషోపాధ్యాయులు హాజరయ్యారు. సిఆర్‌పి పిడి అప్పారావు ఉన్నారు.

## శాంతినగర్..బొరుగుపల్లి బిటి రహదారి పనులను సబ్‌డిఎఫ్ఓ పరిశీలన



రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి పంచాయితీ శాంతినగర్.. వయ్యాడ రహదారి పనులను అడ్డతీగల సబ్‌డిఎఫ్ఓ రామారావు మంగ ళవారం మధ్యాహ్నం పరిశీలించారు. అటవీ ప్రాంతం మధ్యలో జరుగు తున్న ఈరహదారిలో అటవీప్రాంతం ఎంత ఉందనే విష యంపై మ్యాప్‌ను చూసారు. రహదారి పనులు శివారు వరకూ సబ్‌డి ఎఫ్ఓ చూడటం జరిగింది. ముందుగా రేంజ్ కార్యాలయంలో రేంజర్ మడకం అబ్బాయిదొర అధ్యక్షతన సిబ్బందితో సమావేశం జరిగింది. అడవుల పరిరక్షణలో విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. అడ వుల అభివృద్ధి పనులుపై చర్చించారు. ఇటీవల నూతనంగా అడ్డతీగల సబ్‌డిఎఫ్ఓగా విధుల్లో చేరి మొట మొదటిగా రాజవొమ్మంగి అటవీశాఖ కార్యాలయానికి రావడం జరిగిందని రామారావు అన్నారు. కార్యక్రమంలో రేంజర్ మడకం అబ్బాయిదొర, సెక్షన్ ఆఫీసర్లు రాము, యం.సుబ్బయ్యమ్మ, అర్జునుడు, డి.యస్.యన్.మూర్తి, బీట్ ఆపీసర్లు ప్రసాద్. ఆనంద్, రైటర్ మధు, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెయిల్ మంజూరుపై చోడవరంలో టీడీపీ నాయకులు సంబరాలు



చోడవరం, నవంబరు 21, ప్రభాతవార్త

ఎన్నిటికైనా నిజమే గెలుస్తాదని అన్యాయానికి ఓటమి తప్పదని ధర్మం ఎదుట అధర్మం నిలబడలేదని మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు అన్నారు. చంద్రబాబుకు బెయిల్ మంజూరు పట్ల చోడవరంలో టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకే కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఎన్ని కుతంత్రాలు పన్నినా ఎన్ని కుయుక్తులు అల్లిన చివరకు న్యాయమే గెలిపిందని ధర్మమే నిలిచిందని ఆయన ఆనందరం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కూడా ఈ రాష్ట్రానికి దిశ దశ చంద్రబాబే నని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజలంతా తీవ్ర ఆగ్రహంతో వున్నారని ఓటు అనే ఆయుధంతో వైసీపీ ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెబుతారని ఆయనన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బత్తుల తాతయ్యబాబు, గునూరు మల్లునాయుడు, గునూరు పెద అచ్చిబాబు, ఈరెల శ్రీనివాస్, కొల్లి శ్రీనివాసరావు, గునూరు లక్ష్మీనారాయణ, మురళి, బాలిబోయిన దేముడు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమీనాబాద్ కాలనీలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం అమీనాబాద్‌కాలనీ గ్రామంలో 22 తేదీ బుధవారం బాబు ష్యూరిటీ. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. ఈకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి (నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి), మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూరమేష్ వస్తున్నారని మండలంలో గల టిడిపి శ్రేణులు, జనసేన పార్టీ వారు కూడా హాజరు కావాలని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ కోరుచున్నారు..

## నేడు వెలుగు కార్యాలయంలో 59 విఓఏలకు రికార్డులకు ఆడిట్

**- ఏపియం ఆదినారాయణ**

రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల వెలుగు కార్యాలయంలో 22 తేదీ బుధవారం మండలంలో గల 59 విఓలకు రికార్డులకు ఆడిట్ జరుగుతుందని ఏపియం ఆదినారాయణ అన్నారు. క్యాష్‌బుక్, లోన్ లెడ్జర్, జమాఖర్చులు, ఓచర్లు, రశీదులు, అప్పులకు సంబందించి డిమాండ్ కలెక్షన్ బ్యాలన్సు, తీర్మాన పుస్తకాలను తప్పనిసరిగా తీసుకుని రావాలన్నారు. 2023సం. ఏప్రిల్ నుండి సెప్టెంబరు నెలాఖరు వరకూ లావాదీవీలపై ఆడిట్ జరుగుతుందని ఏపియం వెల్లడించారు.

## చోడవరం గ్రంథాలయంలో శ్రీకృష్ణ దేవరాయుల భువన విజయమం సభ

చోడవరం, నవంబరు 21, ప్రభాతవార్త



56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు ఉత్సవాలలో భాగంగా శ్రీకృష్ణ దేవరాయుల ఆస్థాన కవుల భువన విజయం సభను నిర్వహించి కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఐవీరామి రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయులు ఎం. రాధా, జె.అనురాధ, కొటాన గోవిందల పర్యవేక్షణలో విద్యార్థులు చక్కగా అభినయించి రక్తి కట్టించారు. ఇందులో శ్రీకృష్ణ దేవరాయులగా వీవీశ్రీలక్ష్మీ, ఆల్లసాని పెద్దనగా సీహెచ్.స్రవంతి, రూర్జటిగా ప్రహ ర్షిత, నంది తిమ్మనగా లక్ష్మీలహరి, మాదయగారి మల్లన జ్యోత్స్న, అయ్యలరాజు రామభద్రుడుగా హర్షిత, పింగళి సూరనగా అమీరున్నిసా, భట్టుమూర్తిగా వర్ధిని, తెనాలి రామకృష్ణుడుగా మౌనికలు అత్యాద్భుత ప్రతిభ పాటవాలతో రసవత్తరంగా అభనయించి అందరి ప్రశంసలు అందుకున్నారు. తోటి విద్యార్థులందరికీ సాహిత్యాభిలాష పెంపొందించేలా తమ సంభాషణ చాతుర్యంతో ఆకట్టుకున్నారు. ఆంగ్ల ఉపాధ్యా యురాలు జి.శ్రీవల్లి, పీడీ సంధ్యారాణి, తితర ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## చంద్రబాబుకు బెయిల్ వచ్చిన సందర్భంగా న్యాయవాదులు సంబరాలు



చోడవరం, నవంబరు 21, ప్రభాతవార్త

చోడవరం కోర్టు ఆవరణలో అనకాపల్లి ఎంపీ నియోజ కవర్గ టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు కొల్లు శ్రీనివా సరావు చంద్రబాబునాయుడుకు పూర్తిస్థాయిలో బెయి ల్ వచ్చిన సందర్భంగా స్వీట్లు పంచి సంబరాలు జరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయం గెలిపించి. అన్యాయం ఓడిదని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. త్వరలోనే రాక్షస పాలనకు సాగనంపే రోజులు దగ్గర పడ్డాయని ఇలాంటి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో పోతల ప్రకాశరావు, గునూరు లక్ష్మీనారాయణ, గోర్లె కృష్ణవేణి, మంతా గౌరీశంకర్, రొంగలి సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దంపతులను ఆశీర్వదించిన వెంకయ్యనాయుడు



గోపాలపట్నం, నవంబరు 21, ప్రభాతవార్తః

స్థానిక ఎమ్మెల్యే పి.గణబాబు కుమారుడు మౌర్యసింహా దంపతులను మంగళవారం భారతదేశ 13వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఆశీర్వదిం చారు. ఇటీవల జరిగిన వివాహ వేడుకలకు హాజరుకాలేక పోయిన వెంకయ్యనాయుడు ప్రత్యేకంగా గోపాలపట్నం వచ్చి దంపతులిద్దరికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, అయ్యన్నపాత్రుడు, బండారు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే పి.శ్రీనివాస్, పీలా గోవింద్‌సత్యనారాయణ, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో భక్తిశ్రద్ధలతో 'లక్షబిల్వార్చన'

కొయ్యూరు, నవంబర్21, ప్రభాతవార్త



కార్తీకమాస పర్వదిన సంధర్భంగా కార్తీక శుద్ధ నవమిరోజైన మంగళవారం కొయ్యూరు భ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి ఆలయంలో లక్షబిల్వార్చన కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. ఆలయధర్మకర్త ఎంవివిప్రసాద్ ఆధ్వర్యంలో రైతులంతా కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం సాగునీరులేక రైతులంతా ఇబ్బందులు పడుతున్నసంగతి విధితమే. ఈనేపధ్యంలో గత 20రోజులక్రితం శివాలయంలో కుంభాభిషేకం నిర్వహించగా, వారంరోజుల్లో కుంభవర్షం కురిసిందని, అటుపై మరలా వర్షాలు లేవని విశ్వసించిన రైతులు ఈ కార్యక్రమం నిర్వహించారు. 11మంది వేదపండి తులచే ఏకాదశి రుద్రాభిషేకాలు, కుంకుమార్చన, వరుణహోమం, రుద్రహోమం, నవగ్రహహోమం, సకలదేవతా హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నూరుజంటల దంపతులు పాల్గొన్నారు.


## మంపలో వైసిపి 'వై నీడ్స్ ఎపి జగన్'

కొయ్యూరు, నవంబర్21, ప్రభాతవార్త



మంగళవారం మండలంలోని మంపలో వైసిపినేతలు 'వై నీడ్స్ ఎపి జగన్' కార్య క్రమం నిర్వహించారు. ఎంపిపి బడుగు రమేష్, మండలపార్టీఅధ్యక్షులు జల్లిబాబు లు, జెసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రస్తుత వైసిపిప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపధకాలను, జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. సంక్షేమపథకాలు, అభివృద్ధిపనులు ముందుకు సాగాలంటే మరలా రాష్ట్రానికి జగనే సిఎంగా కావాలన్నారు. రాష్ట్రంలో వైసిపిప్రభుత్వం చేపట్టిన ప్రత్యేకపధకాలను వివరిస్తూనే, పాడేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి పనితీరును వివరించారు. అనంతరం జెండావిష్కరణచేసి పధకాలలబ్ధియొక్క డిస్‌ప్లేచేసి, గృహసారధులకు కిట్లు పంపిణీచేసారు. కార్యక్రమంలో స్థానికసర్పంచ్ త్రినాధ్‌మూర్తిపడాల్, కన్వీనర్లు ఆగూరురాంబాబు, పుష్ప,వాసు, అరిమెలకొండబాబు, సచివాలయకార్యదర్శి పవన్, వాలంటీర్లు, సచివాలయసిబ్బంది, గృహసారధులు పాల్గొన్నారు.


## మాజీఎమ్మెల్యే ఈశ్వరి నేతృత్వంలో .. బాబుషూరిటి..భవిష్యత్‌గ్యారంటి'



కొయ్యూరు, నవంబర్21, ప్రభాతవార్త

మాజీఎమ్మెల్యే,పాడేరునియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గిడ్డిఈశ్వరి నేతృత్వంలో, మండల టిడిపి ప్రధానకార్యదర్శి తోటదొర బాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జి కూనిశెట్టిచం ద్రరావు ఆధ్వ ర్యంలో మంగళవారం మండలంలోని బూద రాళ్ల పంచాయితీ, బాలరేవుల గ్రామం లో బాబు షూరిటి.. భవిష్యత్‌గ్యారంటి' నిర్వ హించారు. సంధర్భంగా గ్రామస్థులు మాజీఎమ్మెల్యే దృష్టికి పలుసమస్యలు తీసుకొచ్చారు. ముఖ్యంగా పాఠశాలభవనం, సిసిరోడ్లు, తాగునీటి సమస్య, హెల్త్‌సెంటర్‌కై విన్నవించగా, పార్టీఅధికారంలోనికి వచ్చినవెంటనే పరిష్కరి స్తామని ఆమె హామీ ఇచ్చారు. గతంలో టెట్‌పరీక్షల నిమిత్తం నిరుద్యోగులు విశాఖపట్నం వెళ్లేవారని ఈ ప్రభుత్వంలో బెంగుళూరు,మంగుళూరు, ఒరిస్సా,తమిళనాడు వెళ్లాల్సిన పరిస్తితి ఉందన్నారు. నవరత్నాలపేరిట వైసిపి నవమోసం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పలువురు టిడిపికార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తాళ్లపాలెం గ్రంధాలయంలో విద్యార్థులకు బమమతులు అందజేత



కశింకోట, నవంబరు 21 ప్రభాతవార్త

56వ శాఖా గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా ముగిసా యి. ఈ సందర్భంగా కశింకోట, తాళ్ళపాలెం గ్రంధాయాల్లో వివిద కార్యక్రమాలు నిర్వహించారు. విద్యా ర్థులకు పలు పోటీలు నిర్వహించారు.మరియు మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. గ్రంధాలయ వారోత్స వాల సందర్భం గా విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేసారు.ఈ కార్యక్రమాలు కశింకోటలో గ్రంధాలయాధికారిణి, డి.వరలక్ష్మి,తాళ్ళపాలెంలో కె.జగన్నాధం ఆద్వర్యంలో నిర్వహించారు. తాళ్లపాలెంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎంపీటిసి లగిశెట్టి భవానీగణేష్,అంభేధ్కర్ గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ జి.గ్రేసీ,భారతి,గాయిత్రి పాఠశాల ప్రిన్స్‌పాల్ వై.నగేష్,భార్గవి విద్యాసంస్థ కరస్పాండెంట్ డి.రవి చిన్ని భాస్కరరావులు పాల్గొన్నారు.వీరు గ్రంధాలయాధికారి జగన్నాధాన్ని శాలువా కప్పి సత్కరించారు.

## అట్టహాసంగా " గడప గడపకు మన ప్రభుత్వం "

**- నాలుగేళ్ళ సీఎం పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు - ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి**



కూనవరం, నవంబర్ 21, ప్రభాతవార్త ః

కూనవరం మండలం పోచవరం సచివాలయం పరిధిలోని గ్రామాల్లో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంత బాబు, రంపచోడవరం శాసనస భ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొని ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకా లను ఇంటింటికి వెళ్ళి వివరించడం జరిగింది. ప్రతీ ఇంటిలో అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెల్సుకోవడంతో పాటు రానున్న రోజుల్లోల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు. నాలుగు సంవత్సరాల ముఖ్యమంత్రి పాలనలో పేదలకు ఎంతో మేలు జరిగిందని వివరించారు. ఇంటింటికి వెళ్ళి పథకాల ద్వారా వారికి అందిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెల్సుకుని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ కన్వీనర్ ఆవుల మరియాదాస్, జడ్పిటిసి గుజ్జా విజయ, ఎంపిపి పాయం రంగమ్మ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సిపి నాయకులు ఆలూరి కోటేశ్వరరావు, భరతమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ టీడీఎస్ పై అవగాహన సదస్సు



విశాఖపట్నం, నవంబర్ 21 ప్రభాతవార్త

విశాఖపట్నం లోని ఆదాయపు పన్ను శాఖ టిడిఎస్ విభాగం విశాఖపట్నం లోఓ నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ విశాఖ పట్నంకు చెందిన సభ్యులకు మూలం వద్ద పన్ను (టిడిఎస్) మినహాయింపుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం దస్పల్లా హోటల్ నందు సదస్సు నిర్వహించారు ఈసందర్భంగా ఆదాయపు పన్ను డిప్యూటీ కమిషనర్ దేశ నిర్మాణంలో టిడిఎస్ ప్రాముఖ్యతను వివరించారు.ఆదాయపు పన్ను అధికారి ఎమ్ నవీన్‌కుమార్ ఏదైనా స్థిరాస్థిని (వ్యవసాయ భూమి కాకుండా) బదిలీ చేసే సమయంలో టిడిఎస్ తీసివేయడం ప్రాముఖ్యతను పేర్కొన్న ఒప్పందం ప్రకారం చెల్లింపు కాంట్రాక్టర్లకు చెల్లింపులు మొదలైన వాటి గురించి వివరించారు. ఆదాయపు పన్ను అధికారి(టిడిఎస్) జి రవికుమార్, సకాలంలో ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలని తెలియజేశారు. త్రైమాసిక టీడీఎస్ స్టేట్‌మెంట్‌లను సకాలంలో దాఖలు చేయాలని పేర్కొన్నారు. విశాఖపట్నం అధ్యక్షుడు సిహెచ్ నాగ్‌కుమార్ కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ టిడిఎస్ నిబంధనలపై పూర్తి ఆవగాహన కార్యక్రమంలో కౌన్సిల్ సెక్రటరీ సునీల్ కోశాధికారి బైరెడ్డి తో పాటు దాదాపు 100 మంది సభ్యులు హాజరయ్యారు. సమావేశంలో విశాఖ టిడిఎస్ పరిధిలోని ఇన్ కమ్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు పివి రమేష్, పి ఉమామహేశ్వరరావు బిజె సాయిప్రకాష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ ఏజెంట్‌లతో సమావేశం నిర్వహించిన కె కె రాజు



విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 47,48వార్డులకు సంబందించిన పోలింగ్ బూత్ ఏజెంట్లుతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, 48వ వార్డు ఇంచార్జి నీలి రవి, జెసిఎస్ మండల కన్వీనర్ వసంతల అప్పారావు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో నూతన సంస్కరణలు తీసుకువచ్చినది సీఎం జగన్



విశాఖపట్నం నవంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా సంతపేట వార్డు ప్రెసిడెంట్ జీవీ రమణ ఆధ్వర్యంలో జీవీఎంసీ 1వ వార్డు సంతపేట లో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఈనాలుగు ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు ఆలన చేసిన అభివృద్ధి ని అధికారులు అందించిన నివేదిక ద్వారా ప్రజలకు వివరించి రాష్ట్ర జగనన్న ఎందుకు కావాలి అనే విషయం పైఅవగాహన కల్పించి కార్యక్రమం వివరణ తెలిపే బుక్ లెట్‌లను మహిళలకు అందివ్వడం చేశారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ 1వ వార్డు వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్‌లు గృహసారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ కేన్సర్ జనరల్ హాస్పిటల్ లో ఉచిత ఆరోగ్య శిబిరం



విశాఖపట్నం నవంబర్ 21, ప్రభాతవార్త

లయన్స్ కేన్సర్ జనరల్ హస్పిటల్ నందు మంగళవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఎన్‌టీఆర్ సేవాసమితి ట్రస్టు , ఎంవివిఎస్ మూర్తి ట్రస్టు నిర్వహించటం జరిగింది. జనరల్ మెడిషిన్, జనరల్ సర్జరీ, ఈఎన్‌టీ, డెంటల్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, వివిధ విభాగాల 20మంది వైద్యులు 100మందికి పైగా రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వటంతో పాటు వారికి కావల్సిన ఉచిత వైద్య సేవలు, అనేక లక్షల విలువ చేసే శాస్త్రచికిత్సలు గీతం మెడికల్ కాలేజీలో రేపటి నుంచి అందించటం జరుగుతుంది వైద్య శిబిరం విజయవంతం అవటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వీటిని విరివిగా నిర్వహిస్తామని మేనేజింగ్ ట్రస్టీ ప్రొఫెసర్ వి ఉమామహేశ్వరరావు తెలియజేశారు.

## విశాఖలో జరుగు దళిత శంఖారావం విజయవంతం చేయండి



-బుద్ధనాగజగదీష్

అగనంపూడి, నవంబర్ 21, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ అనకాపల్లి జిల్లాలో నిత్యం దళితులపై జరుగుతున్న దాడులు హత్యలు, అత్యాచారాలు వైసీపీ ప్రభుత్వం దళిత వ్యతిరేక నిర్ణయాలుకు నిరసనగా విశాఖపట్నం లో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం దళిత శంఖారావానికి దీనికి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొంటున్న సమావేశానికి జిల్లాలో విభాగంలో ఉన్న వివిధ వారాల్లో ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులు అనకాపల్లి విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు హాజరై సమావేశ ని విజయవంతం చేయవలసిందిగా తెలుగుదేశంపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. సాయంత్రం జిల్లా ఎస్సీ సెల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో బిల్ల్ ఏపీ పేరుతో దళితులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను జిరాయితీ భూములను వైసీపీ నాయకులు బలవంతంగా లాక్కొని వారు భూములకు తక్కువ ధర చెల్లించి ఎక్కువ ధరకు ప్రభుత్వానికి అమ్మి దోచుకున్నారని ఎస్సీల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని జగన్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. జిల్లాలో ప్రతిరోజు ఒకచోట భూములకు పై దాడులు చేయడం అక్రమాలకు పాల్పడడం అక్రమ కేసులు బనాయించడం బెదిరించడం వంటి చర్యలకు వైసీపీ నాయకులు కార్యకర్తలు వెళ్లి పాల్పడుతున్నారని అన్యాయం జరిగిందని పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేస్తే ఫిర్యాదులు పైనే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు హయాంలో ఎస్సీలకు అనేక రకాలైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దళితుల ప్రయోజనాలను కాపాడారని ముఖ్యంగా 14శాతం ఉన్న రిజర్వేషన్లు 15శాతానికి పెంచడం జరిగిందని పున్నయ్య కమిషన్ వేసి అన్య వ్య నిర్ణీత వర్తింపచేసిందని 18 జీవో ఉత్తర్వుల జారీచేసి ఎస్సీలకు ప్రమోషన్లు ను పాస్ చేశారని గణేష్ అన్నారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలక మల్లిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్ లో ఎస్సీ విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక పోషకాహారం అనారోగ్యానికి గురవుతున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూలో మార్పులు లేకపోవడంతో హాస్టల్ విద్యార్థులకు సరైన భోజనం పొందలేకపోతున్నారని తద్వారా మధ్యలోనే విద్యను వదిలి వెళ్లిపోతున్నారని వైసీపీ ప్రభుత్వం పై మల్లిబాబు మండిపడ్డారు. అనకాపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు మైలపల్లి పోతురాజు, సిమ్మిడి రామకృష్ణ కాయల ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' ప్రత్యేక కార్యక్రమం



జగదాంబ, నవంబర్ 21, ప్రభాతవార్త

మాజీ మంత్రి వర్యులు విశాఖ ఉత్తర నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు గంటాశ్రీనివాసరావు ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయబాబు ఉత్తర నియోజకవర్గంలోని 55వ వార్డు కొత్తరెడ్డి కంచర పాలెంలో రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత అధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీల ఉమ్మడి సారధ్యంలో 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' కార్యక్రమంలో భాగంగా పలు ప్రజా ఇబ్బంది పడుతున్న రోడ్ల పరిశీలించి ఈ ప్రభుత్వ దుస్థితిని ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో జనసేన-టిడిపి ఉమ్మడి సారథ్యంలో అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన సెల్ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డేపల్లి రఘు, జనసేన పార్టీ నాయకుడు యల్లాజీ, 55వ వార్డు ప్రెసిడెంట్ గంట్యాడ వీరబాబు సెక్రటరీ మీసాల అప్పలనాయుడు, జిల్లా తెలుగు మహిళా కార్యదర్శి యాగాటి ఆదిలక్ష్మి, జిల్లా పార్లమెంటరీ పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి జాన్, తెలుగు యువత శ్రీను, 24 వార్డు టిడిపి గంటాశ్రీను, 47వ వార్డుప్రెసిడెంట్ తెలుగు శ్రీను, ఏడు కొండలు, నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సిప్పింగ్ హార్బర్ అగ్ని ప్రమాద బాధితులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి

### -ప్రధానమంత్రికి, మినిస్టీకి లేఖ రాసిన.. -ఎంపీ , వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ



విశాఖపట్నం నవంబర్ 21, ప్రభాతవర్త

ఫిషింగ్ హార్బర్ లో ఆదివారం అర్ధరాత్రి దురదృష్ణవశాత్తూ భారీ అగ్ని ప్రమాదం జరిగి దాదాపు నలభై నాలుగు ఫిషింగ లైసెన్స్ ఉన్న బోట్‌లకు నిప్పు అంటుకుని ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి లోనయన ఘటన విదితమే ఈనేపధ్యంలో వారిని ఆదుకోవాలని కోరుతూ విశాఖ పార్లమెంట్ సభ్యుడు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివిసత్యనారాయణ ప్రధాని నరేంద్ర మోదీకి మత్స్య పశుసంవర్ధక పాడి పరిశ్రమ శాఖల మంత్రి పురుషోత్తం రుపాజికి అభ్యర్థిస్తూ లేఖను పంపారు. ఈలేఖలో పూర్తి వివరాలను వెల్లడిస్తూ ఈ ప్రమాదంలో 35బోట్లు పూర్తిగా దెబ్బతిన్నాయి సముద్రంలో మునిగిపోయాయి 9పడవలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈనేపధ్యంలో ఈ ప్రమాదంలో నష్టపోయిన బాధితులకు ఏపీ ముఖ్యమంత్రి 80శాతం పరిహారం ఎక్స్‌గ్రేషియా ప్రకటించారుపై విషయాలను దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నంలో మత్స్యకారుల సంఘం ఒక ప్రధాన సంఘం అని మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. వారి జీవనోపాధికి ఫిషింగ్ మాత్రమే ఆదాయ వనరుగా వారు పూర్తిగా సముద్రపు చేపల వేటపై ఆధారిపడి జీవిస్తున్నారని ఈ మత్స్యకార సామాజిక వర్గంలో చాలా మంది పేద బలహీన వర్గాలు ఉన్నాయి. వారు సముద్రంలో పడవల నుంచి చేపలను పట్టుకుని ఫిషింగ్ హార్బర్‌లో అమ్ముతూ జీవిస్తున్నారు. ఈ ఫిషింగ్ హార్బర్‌లో ఒక్కో బోటుపై దాదాపు 25నుంచి 30కు టుంబాలు ఆధారపడి ఉన్నాయి. దీంతో ఈ భారీ అగ్ని ప్రమాదంలో మొత్తం 44పడవలు కోల్పోయిన మత్స్యకారులు తమ ఆదాయానికి మరో ప్రత్యామ్నాయం లేకుండా చీకట్లో మగ్గిపోయి వారి జీవన పాధి అగమ్యగోచరంగా మారింది కావున పైన పేర్కొన్న పెద్ద ప్రమాదం విషయంలో తగిన చోరవ తీసుకుని మిగిలిన 20శాతం పరిహారం, ఎక్స్‌గ్రేసియా మంజూరు చేయడానికి అవసరమైన అనుకూలమైన ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా మత్స్య పశుసంవర్ధక పాడి పరిశ్రమ శాఖల మంత్రి భారత ప్రభుత్వాన్ని భరించే స్థితిలో లేకపోవడంతో ఈ ప్రమాదంలో బాదితులు నష్టపోయారని కనుక వారిని ఆదుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడాలని పార్లమెంట సభ్యుడు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకరత ఎం వి వి సత్యనారాయణ తన లేఖలో పొందుపరిచి పంపినట్లు పత్రికా ముఖంగా తెలిపారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి సువర్ణ పుష్పములతో అష్టదళ పద్మారాధన



విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం స్వర్ణ పుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ రుసుము రూ. 116/- ఈపూజకు దంపతులను లేక ఇద్దరిని అనుమతించబడును అని తెలిపారు శాస్త్రోక్తంగా శ్రీ అమ్మవారి పందిరి రాట వేసి మార్గశిర మాసోత్సవములకు శ్రీకారం చుట్టుట ఆనవాయితీగా వస్తున్నది. ఈ సాంప్రదాయం ప్రకారం ఉదయం 9.23 ని లకు నాదస్వర వాయిద్యాలు వేద మంత్రాల మధ్య ఈ సంవత్సరం జరగబోయే మార్గశిరమా సోత్స వముల సందర్భంగా పందిర రాట ఉత్సవం శాస్త్రోక్తంగా నిర్వహిం చుట కు ఏర్పాట్లు చేయడమైనది ఈ కార్యక్రమంనకు విశాఖ దక్షిణ నియో జకవర్గం శాసనసభ్యులు వాసు పల్లి గణేష్‌కుమార్ ని దేవాలయ కార్యనిర్వాహణాధికారిణి కె శిరీష, ధర్మకర్తల మండలి చైర్మన్ కె సిం హాచలం ధర్మకర్తల మండలి సభ్యులు బి అనురాధ, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం వార్డు ఆహ్వానించడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభం



### -భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి

విశాఖపట్నం నవంబర్ 21, ప్రభాతవార్త

క్రీడలు అనేవి పలు ప్రాంతాలు మద్య విభిన్న మనస్త త్వాలు కలిగిన క్రీడా కారులు మద్యమంచి స్నేహ బంధాలు ను పెంపొ దింస్తామని భీమిలి శాషన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మంగళవారం భీమిలి జీవీఎంసీ పరిధిలో గల ఫుట్ బాల్ మైదనాం లో ఏపీ అంతర్ జిల్లాలఫుట్ బాల్ టోర్నమెంట్‌ను భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజమని ఓడినవారు ఓటమి రాబోయే గెలుపుకు నాందిగా భావించాలని అలాగే క్రీడాకారులకు గెలుపు కంటే అతి ముఖ్యమైనది క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తి అనేది మరవకూడదని హితవు పలికారు ప్రతిభావంతులైన క్రీడా కారుల్లో ఉన్న నైపుణ్య తను గుర్తించి వారిని పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి క్రీడలకు నిధులు మంజూరు చేసి క్రీడలకు పెద్దపీట వేసారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్ధిని విద్యార్థులను విద్యతోపాటు పాఠశాల దశ నుంచే క్రీడల వైపు మక్కువ చూపేలా ప్రోత్సహించి వారిలో ఉన్నప్రతిభకు గుర్తింపు వచ్చేలా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి చంద్రకళ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వెంకట్రావు ఆర్గనై జింగ్ కార్యదర్శి నాగేశ్వరరావు, ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి చినబాబు, ఫిజికల్ డైరెక్టరలు పాల్గొన్నారు.

## 10వ వార్డులో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి'



ఆరిలోవ, నవంబర్ 21, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు పరిధిలోగల రాజీవ్‌నగర్‌లో మంగళవారం వార్డు ఇంచార్జు జగ్గుపిల్ల జయ అప్పలరాజు ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ జీవీ హాజరై వైఎస్సార్ పార్టీ జెండా ఎగురవేసి, బెనిఫిషియర్స్ డిస్ప్లే బోర్డును ఆవిష్కరించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలు కోసమే ఆలోచించి, ప్రజలకు అండగా నిలబడే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని, జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి చేసే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె. ఆర్.పాత్రుడు, రెవెన్యూ స్పెషల్ ఆఫీసర్ రమేష్, సి ఓ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పద్మనాభం మండల స్థాయి జగనన్నకు చెబుదాం

### కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున

విశాఖసిటీ నవంబర్ 21, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం పద్మనాభం మండలంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు నుండి పద్మనాభం మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం పద్మనాభం ఎంపీడీఓ కార్యాలలయం వద్ద నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. ప్రతి సోమవారం జగన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసేందని చెప్పారు. దీనిలో భాగంగా మంగళవారం 10 గంటల నుండి పద్మనాభం ఎంపీడిఓ కార్యాలయం వద్ద జగనన్నకు చెబుదాం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా హెచ్ ఓడిలు, మండల స్థాయి అధికారులు , సచివాలయ సిబ్బంది తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని పద్మనాభం లోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు అధికారులకు తెలియజేసి, పరిష్కరించుకోవాలని కోరారు.

## పంచాయితీల్లో 'ఆవాస్ దివాస్'వారోత్సవాలు!



కొయ్యూరు, నవంబర్21, ప్రభాతవార్త

మండలంలోని పంచాయితీకేంద్రాల్లో హౌసిం గు శాఖ అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజా ప్రతి నిధులతో కలిసి ఆవాస్‌దివాస్ వారోత్స వాలను నిర్వహించారు. ఈ సోమవారం నుండి ప్రారం భమైన వారోత్స వాలలో భాగంగా మంగళవారం మండలంలోని మర్రివాడ, బూదరాళ్ళ, చీడిపాలెం, కొండగోకిరి, నల్లగొండ, రావణాపల్లి పంచాయితీల్లో హౌసింగు ఎయి పాపాయమ్మ, హౌసిం గువర్క్ఇన్‌స్పెక్టర్ గోవిందు, టిఎ దినేష్, స్థానిక సర్పంచులు, వార్డుమెంబర్లు, ఇంజనీరింగుఅసిస్టెంట్లతో కలిసి ఈ వారోత్సవాలను నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.ఈ సంధర్భంగా వివిధ రకాల హౌసిం గుస్కీంలు, వాటివలన లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలు, స్కీంలను లబ్ధిదారులు వినియోగించాల్సిన తీరు గూర్చి ప్రజలకు క్షుణ్ణంగా వివరిస్తున్నారు. అలాగే ఇప్పటికే వివిధ హౌసింగుస్కీంలద్వారా లబ్ధిదారులైనవారు ఇళ్లనిర్మాణాలను వేగవంతంచేయాలని వారు కోరారు.

## కుట్రలతోనే చంద్రబాబుని జైలులో ఉంచాలని ప్రయత్నించారు.



విశాఖసిటీ నవంబర్ 21, ప్రభాతవార్త

జగన్‌రెడ్డి కుట్రతోనే చంద్రబాబుని అరెస్ట్ చేశారు. అని జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురా లు సర్వసిద్ధి అనంతలక్ష్మి అన్నారు. తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు కి బెయిల్ ఇచ్చిన సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలుగు మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి చేసిన అనతరం బానాసంచా కాల్చారు. ఈ సందర్భంగా అనంతలక్ష్మి మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ అబద్దాల జగన్ రెడ్డి , సజ్జల రెడ్డి వైసీపీ నాయకులు ఏ సమాధానం చెబుతారు అని ప్రశ్నించారు. న్యాయమూర్తి బెయిల్ ఇచ్చినప్పుడు కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు అందులో చంద్రబాబునాయుడు అక్రమంగా స్కిల్ డెవలప్మెంట్ నుంచి డబ్బులు వచ్చాయని కనీసం ప్రాధమిక ఆధారాలు కూడా కోర్డు కి ఇవ్వాలేకపోయారనిచెప్పారు. ఇది కక్ష పూరితంగా అరెస్టు గానే ఉందని కానీ ఈ కేసులో అవినీతి జరిగిందని ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. మరో ముఖ్యమైన విసయం చంద్రబాబు నాయుడుని కేసుల్లో ఇరికించి బయటకు రాకుండా జైల్లో ఉంచడానికి ఈ జగన్‌రెడ్డి ఈ వైసీపీ నాయకులు చేసిన చేసిన కుట్ర చంద్రబాబునాయుడు జైల్లో ఉంచి దొంగ ఓట్లు చేర్చి మళ్లీ అడ్డదారిల్లో ముఖ్యమంత్రి అవడం కోసం నిజుల్ని అబద్దాలుగా చిత్రీకరించి మళ్లీ రాష్ట్ర ప్రజలను మోసం చేసి అడ్డదారిలో ముఖ్య మంత్రిగా గెలిచి మళ్ళీ రాష్ట్రం దోచుకోవడానికి ప్రయత్నం తప్ప ఈ రాష్ట్ర ప్రజల గురించి గానీ రాష్ట్ర అభివృద్ధి గురించి గాని చిత్తశుద్ధి లేదు అని అన్నారు. ఇప్పటి వరకు ఇరవై ఎనిమిది వరకు మాత్రమే ఈ జగన్ రెడ్డి నాటకాలు 29 తరువాత మా ఆట మొదలవుతుందని చెప్పారు. ఈ కార్యక్ర మంలో తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత , దక్షిణ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్య క్షురాలు కేదారిలక్ష్మి, పి.ఉమరాణి సూర్జహాన్ లక్ష్మిలావణ్య, నక్కాపద్మ .ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

## పారదర్శకంగా 'కులగణన' నిర్వహించాలి..!

### శిక్షణాకార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్



కొయ్యూరు, నవంబర్21, ప్రభాతవార్త

ఎంతో ఉన్నతలక్ష్యంతో ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన 'కులగణన'ను సంభంధిత సిబ్బంది ఎంతో పారదర్శకంగా నిర్వహించాలని ఎంపిపి బడుగు రమేష్ కోరారు. మంగళవారం మండలకేం ద్రంలోని మం డలపరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్నిగ్రామ పంచాయితీల పరిధిలోని గ్రామవా లం టీర్లకు, వెల్ఫేర్‌అసిస్టెంట్లకు, విఆర్వోలకు ఉదయం, మధ్యాహ్నం రెండువిడతలుగా ఎంపిడిఓ లాలం సీతయ్య ఆధ్వర్యంలో కులగణనపై శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ తిరుమలరావు, ఎఎస్ ఓ చైత న్య, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు తదితరులు అతిధులుగా పాల్గొన్న శిక్షణాకార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్ మాట్లాడుతూ-కులగణన యొక్క ప్రాముఖ్యతను, ప్రాధాన్యతలను వివరించారు. ప్రజలతో మమేకమై, సామరస్యపూర్వక, స్నేహపూర్వక వాతావరణంలో గణన నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణాకార్యక్రమంలో గ్రామవాలంటీర్లు, సచివాలయ వెల్ఫేర్‌అసిస్టెంట్లు, విఆర్వోలు పాల్గొన్నారు.

## నిరంకుశ బిజెపి,వైసిపిప్రభుత్వాలను గద్దెదింపాలి!

### సిపిఐజిల్లా కార్యదర్శి పొట్టికసత్యనారాయణ

కొయ్యూరు, నవంబర్21, ప్రభాతవార్త

కేంద్రంలో,రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తున్న బిజెపి,వైసిపిప్రభుత్వాలను గద్దెదింపాలని, అందుకు పార్టీకార్యకర్తలు, నేతలు కృషిచేయాలని సిపిఐజిల్లా కార్యదర్శి పొట్టికసత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని బంగారమ్మపేట పంచాయితీ, గుమ్మళ్లపాలెంలో మాజీసర్పంచ్ కూడాకొం డమ్మ అధ్యక్షతన సిపిఐమండల సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగాపాల్గొన్న పొట్టికసత్యనారాయణ మాట్లాడుతూ-రాష్ట్రంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి నిరంకుశ, అరాచక, పక్షపాత పాలన సాగిస్తున్నారని, నిరుపేదలకు తాగునీరు,ఇల్లు,రహదారులు వంటి మౌళికవసతులు కల్పిం చకుండా, నవరత్నాలపేరుతో ప్రజలను మోసంచేస్తున్నారని దుయ్యబట్టారు. గ్రామవాలంటీర్ల ద్వారా తనకు అనుకూలంగా ఉన్నవారిని ఓటరులిస్టులలో ఉంచుతూ, ప్రతికూలంగా ఉన్నవారిని తొలగి స్తున్నారని ఆరోపించారు. భవిష్యత్‌లో పాడేరు నియోజకవర్గంనుండి సిపిఐని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఉమ్మడిజిల్లా రైతుకార్మికసంఘం గౌరవఅధ్యక్షులు శివలంక కొండలరావు, మండలసిపిఐ కార్యదర్శి ఇరువాడదేవుడు, వ్యవసాయకార్మికసంఘం కార్యదర్శి వియ్యపు నానాజి, రావణాపల్లి ఎంపిటిసి ఇరువాడసత్యవేణి, మాజీసర్పంచులు గుమ్మారాంబాబు, కుడుముల రాజారావు, ఇరువాడరాజుమండలమహిళాసమాఖ్య కార్యదర్శి మొల్ల దేవమణి,మొల్లానాగరాజు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ అభివృద్ధి కమిటీల ద్వారా

### 1205 అంగన్‌వాడీ భవనాలు మరమ్మత్తులకు చర్యలు - ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి



పాడేరు,నవంబర్ 21,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లాలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖలో మన అంగన్‌వాడీ నాడు-నేడు రెండవ విడత బిలో భాగంగా 1205అంగన్‌వాడీ కేంద్రాలకు మరమ్మత్తులకు నిధులు మంజూరు అయ్యాయని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి పేర్కొన్నారు.ఇందులో మరుగుదొడ్లు నిర్మాణం, త్రాగునీరు సదుపాయం,విద్యుత్ సదుపాయం, పెయింటింగ్‌లు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అంగన్ వాడీ భవన మరమ్మత్తులకు గాను కమిటీలను నియమించడం జరుగుతుందన్నారు. ఇందులో ఐసిడిఎస్ సూపర్ వైజర్ కన్వీనర్‌గా,సభ్యులుగా అంగన్‌వాడీ వర్కర్,సచివాలయంకు సంబందించిన మహిళా పోలీస్,ఇంజనీర్ అసిస్టెంట్,పాఠశాల ప్రాధానోపాధ్యాయులు,రెండు,నాలుగు తరగతులు పిల్లలు తల్లిదండ్రులు ముగ్గురు ఈ కమిటీలో ఉంటారన్నారు.ప్రజల భాగస్వామ్యంతో అంగన్‌వాడీ భవనాలు మరమ్మత్తుల్లో భాగస్వామ్యంగా ఉంటారన్నారు.ఎటువంటి కాంట్రాక్టు వ్యవస్థ లేకుండా అంగన్‌వాడీ అభివృద్ధి కమిటీ ద్వారా త్వరిత గతిన అంగన్‌వాడీ భవనాల మరమ్మత్తులు పూర్తి చేయాలని ఐసిడిఎస్ పిడి సూర్యలక్ష్మి సూచించారు.మంగళవారం పాడేరు మండల కేంద్రంలో సంబందిత వ్యక్తులతో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖఅధికారి గౌరీ శంకర్,పాడేరు సిడిపిఒ ఝాన్సీ రాణి,కొయ్యూరు సిడిపిఒ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ఎదుట స్వచ్ఛంధంగా లొంటిపోయిన

### ఇద్దరు మావోయిస్టులు,ముగ్గురు మిలీషియా సభ్యులు



పాడేరు,నవంబర్21,ప్రభాతవార్త:

మావోయిస్టు పార్టీ (సిపిపిఐ) కు చెందిన ఇద్దరు మావోయిస్టులు,ముగ్గురు మిలీషియా సభ్యులు స్వచ్ఛంధంగా లొంగిపోయారని అల్లూరిసీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడించారు.మంగళవారం పాడేరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలె ఎస్పీ మాట్లాడారు.స్వచ్ఛంధంగా లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు ఒడిశా రాష్ట్రం పప్పులూరు ధళానికి చెందిన ఇద్దరు మావోయిస్టులు కిల్లో త్రినాథ్(అలియాస్ రాజేష్),కిల్లో బాబురావు(అలియాస్ సుత్తి) అలాగే కిల్లో రాజు,వంతాల భగత్,రాం,పాంగి సదునో మిలీషియా సభ్యులు ఉన్నారన్నారు.లొంగిపోయిన కిల్లో త్రినాథ్(35) మావోయిస్టు ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లా చిత్రకొండ బ్లాక్ ఈతలంక గ్రామానికి చెందిన మావోయిస్టు కాగా మారో మావోయిస్టు కిల్లో బాబురావు(సుత్తి) (49) ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లా చిత్రకొండ బ్లాక్ ఈతలంక గ్రామానికి చెందిన మావోయిస్టు కాగా లొంగిపోయిన మిలీషియా సభ్యులు చిత్రకొండ బ్లాక్ కొప్పతుట్టి పంచాయితీ గంజాయిమల్ల గ్రామానికి చెందిన కిల్లో రాజు,చిత్రకొండ బ్లాక్ నువగూడ పంచాయితీ నవగూడ గ్రామానికి చెందిన వంతాల భగగ్‌రామ్,నవగూడ పంచాయితీ పల్లిగూడ గ్రామానికి చెందిన పాంగి సధునో మిలీషియా సభ్యులు ఉన్నారన్నారు.2008 సంవత్సరంలో లొంగిపోయిన మావోయిస్టులు పప్పులూరు ఏరియా దళ కమాండర్ పార్వతి ప్రోద్బలంతో మిలీషియా సభ్యులుగా చేరి సంవత్సరం కాలంలో పార్టీ సభ్యులుగా ఎదిగి ఒడివా రాష్ట్రం పప్పులూరు దళంలో చురుగ్గా తిరుగుతూ కలిమెల,పప్పులూరు అలాగే ఎఒబి ప్రాంతాల్లో చాలా నేరాల్లో పాల్గొన్నారన్నారు.2010 సంవత్సరంలో పప్పులూరు,కలిమెల ఏరియా చంద్రుపల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో పాల్గొన్నారని ఈ కాల్పుల్లో ఏరియా కమిటీ మెంబర్,ఇద్దరు మిలీషియా సభ్యులు మృతి చెందారని అలాగే 2011లో కోరుకొండ దగ్గరలో నీళ్ళ కమార్ గ్రామం దగ్గరలో గల బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్‌పై పెట్రోల్‌పోసి బ్లాస్ట్ చేసిన సంఘటనలోనూ అలాగే గుత్తికొండ గ్రామానికి చెందిన వార్డు మెంబర్ సాధు అనే వ్యక్తి ఇంటిపై కరువుదాడి చేసిన సంఘటనలోనూ అలాగే ఎన్ను గ్రామానికి చెందిన సర్పంచ్ లైచోన్ ఇంటిపైఉ కరువుదాడి చేసిన సంఘటనలో ఈ ఇద్దరు మావోయిస్టులు పాల్పడ్డారనిజిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.మావోయిస్టు పార్టీకి ప్రజల్లో ఆధరణ తగ్గిందన్నారు.అలాగే మావోయిస్టు పార్టీ బావజాలంమీద భ్రమలు తొలగిపోవడం మావోయిస్టు పార్టీకి పట్టు ఉన్న ప్రదేశాల్లో పోలీసులు గస్తీ పెరగడం,కొత్త పోలీస్ క్యాంప్‌లు పెట్టడంతో స్వేచ్ఛగా తిరగలేక ప్రాణ భయానికి గురికావడంతో మావోయిస్టులు లొంగిపేయే పరిస్థితులు ఏర్పాడుతున్నాయన్నారు. జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్,ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమాలు ద్వారా నిరుద్యోగ గిరిజన యువతీ యుకులకు ఉద్యోగ అవకాశాలు కోసం కల్పిస్తున్న ఉచిత శిక్షణా కార్యక్రమాలు ఉపాధి అవకాశాలు కార్యక్రమాలు నిర్వహించడంతో యువత ఉద్యోగ,ఉపాధి అవకాశా లపై మొగ్గు చూపుతున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సంక్షేమ పధకాలు ప్రతీ గ్రామానికి చేరేఉ విధంగా వారిలో అవగాహనకల్పిస్తున్నామన్నారు.గిరిజనులు సంక్షేమం అబివృద్ధిని సద్వానియోగం చేసుకోవాలని ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపు నిచ్చారు. మావోయిస్టులు పార్టీ నుంచి బయటకు వచ్చి జనసేవన స్రవంతిలో కలవాలని పోలీసులకు లొంగిపోతే పునరావాస లభిస్తుందని ఎస్పీ తుహిన్ స్పష్టం చేసారు.మావోయిస్టులు స్వచ్ఛంధ సంస్థలు,బంధు మిత్రులు ద్వారా స్వచ్ఛంధంగా లొగిపోతే తగిన పునరావసం కలి ్పస్తామన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి అడిషనల్ ఎస్పీప్రతాప్ శివకిషోర్,జికె వీధి సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ జి.అశోక్‌కుమార్,ఎస్ఐ జె.రామకృష్ణ,42 బిఎస్ అసిస్టెంట్ కమాండెంట్ పి.సురేష్, అదనపు ఎస్పీ అడ్మినిస్ట్రేషన్ పి.అనీల్‌కుమార్,సీలేరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, BATTULA ISAC NOBLE KUMAR S/o Batthula John Sanjeeva Rao R/o 32-1-16, Nathayyapalem, Gajuwaka, Vizag changing my name from Battula Isac Noble Kumar to Batthula Isaac Noble Kumar S/o Batthula John Sanjeeva Rao henceforth being called as BATTHULA ISAAC NOBLE KUMAR for all purposes.

(Ro.No.36546)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకుసూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



## నిరంకుశ బిజెపి,వైసిపిప్రభుత్వాలను గద్దెదింపాలి!

### సిపిఐజిల్లా కార్యదర్శి పొట్టికసత్యనారాయణ

కొయ్యూరు, నవంబర్21, ప్రభాతవార్త

కేంద్రంలో,రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తున్న బిజెపి,వైసిపిప్రభుత్వాలను గద్దెదింపాలని, అందుకు పార్టీకార్యకర్తలు, నేతలు కృషిచేయాలని సిపిఐజిల్లా కార్యదర్శి పొట్టికసత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని బంగారమ్మపేట పంచాయితీ, గుమ్మళ్లపాలెంలో మాజీసర్పంచ్ కూడాకొం డమ్మ అధ్యక్షతన సిపిఐమండల సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగాపాల్గొన్న పొట్టికసత్యనారాయణ మాట్లాడుతూ-రాష్ట్రంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి నిరంకుశ, అరాచక, పక్షపాత పాలన సాగిస్తున్నారని, నిరుపేదలకు తాగునీరు,ఇల్లు,రహదారులు వంటి మౌళికవసతులు కల్పించకుండా, నవరత్నాలపేరుతో ప్రజలను మోసంచేస్తున్నారని దుయ్యబట్టారు. గ్రామవాలంటీర్ల ద్వారా తనకు అనుకూలంగా ఉన్నవారిని ఓటరులిస్టులలో ఉంచుతూ, ప్రతికూలంగా ఉన్నవారిని తొలగిస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్‌లో పాడేరు నియోజకవర్గంనుండి సిపిఐని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఉమ్మడిజిల్లా రైతుకార్మికసంఘం గౌరవఅధ్యక్షులు శివలంక కొండలరావు, మండలసిపిఐ కార్యదర్శి ఇరువాడదేవుడు, వ్యవసాయకార్మికసంఘం కార్యదర్శి వియ్యపు నానాజి, రావణాపల్లి ఎంపిటిసి ఇరువాడసత్యవేణి, మాజీసర్పంచులు గుమ్మారాంబాబు, కుడుముల రాజారావు, ఇరువాడరాజుమండలమహిళాసమాఖ్య కార్యదర్శి మొల్ల దేవమణి,మొల్లానాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రప్రదేశ్ కావాలంటే రాష్ట్రానికి జగన్ చాలా అవసరం

## పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు

## -సత్యవరంలో ఘనంగా ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం



పాయకరావుపేట, నవంబర్ 21, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే రాష్ట్రానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సేవలు చాలా అవసరమని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి విశాఖ జిల్లా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పాయకరావుపేట మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో మండలంలోని సత్యవరం గ్రామంలో సోమవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బాబురావు మండల వైసీపీ అధ్యక్షులు చిక్కాల రామారావు సహా వైసిపి శ్రేణులతో కలిసి గ్రామంలో గల ప్రధాన కూడలిలో వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఆ తర్వాత ఆయన ఆ గ్రామానికి వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి మా నమ్మకం నువ్వే జగనన్న ఫ్లెక్సీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబురావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేసిన వైసిపి రథసారథి జగన్ మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని నొక్కి వక్కాణించారు. నవరత్నాలతో పాటు ఆంధ్ర రాష్ట్రానికి నభూతో నవ భవిష్యత్తునిచ్చిన జగన్ మోహన్ రెడ్డి సేవలు చాలా అవసరమని ఎమ్మెల్యే బాబురావు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, జడ్పీటీసీ లంక సూరిబాబు, అనకాపల్లి జిల్లా ప్రసార కమిటీ అధ్యక్షులు దగుపల్లి సాయి, మండల వైసీపీ నాయకులు, పాయకరావుపేట ఉప సర్పంచ్ జగతా శ్రీనివాసరావు, రాష్ట్ర మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ చోడపల్లి శ్రీనివాసరావు, పాయకరావుపేట నియోజవర్గం సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ దేవవరేపు రాజేష్ కన్నా, సర్పంచ్‌లు సెక్యూరిటీ రాము వంగలపూడి రామారావు పస్నీర్ బాబ్జి మేడిశెట్టి రామ గోవిందు కూడా కోటేశ్వరరావు గడ్డంమూడి శ్రీనివాసరావు ఎంపీటీసీలు కొతం నరేష్, ఎగదాసు శ్రీదేవి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దేవవరపు వెంకటేశ్వరరావు, సత్యవరం వైసీపీ నాయకులు గూటూరు వెంకటేశ్వర రావు సహా ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మహిళలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూడడం సమర్ధనీయం కాదు




గాజువాక,నవంబర్ 21,ప్రభాతవార్త

జనాభాలో 50 శాతం ఉన్న మహిళలు రాజకీయాల్లో చురుకైన పాత్ర వహించకపోతే ప్రజాస్వామ్యం విజయవంతం కాదని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి, రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజకీయాలు–మహిళలు అనే సదస్సులో ఆమె ముఖ్యవక్తగా మాట్లాడుతూ–పితృ స్వామిక వ్యవస్థ వల్ల, నిరక్షరాస్యత వల్ల, ఆర్థిక స్వాతంత్రం లేకపోవడం వల్ల, ఆరోగ్య సమస్యలు ఎక్కువగా ఉండటం వల్ల, సమాజంలో స్త్రీలకు తగిన భద్రత లేకపోవడం వల్ల, శీలంపై నిందలు వేసేవారు ఎక్కువ అవ్వడం వల్ల రాజకీయాల్లో మహిళల పాత్ర నామమాత్రంగా ఉందని ఆమె అన్నారు. మహిళలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూడడం సమర్థనీయం కాదని అన్నారు. మహిళలను విరివిగా పార్టీలలో చేర్చుకొని, నాయకత్వ శిక్షణ ఇవ్వాలని ఆమె అన్నారు. అసెంబ్లీ,పార్లమెంటులలో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తున్న సందర్భంగా రాబోయే కాలంలో చట్టసభలలో వారి సంఖ్య గణనీయంగా పెరగనుందని ఆమె అన్నారు. ఈ తరుణంలో మహిళలకు రాజకీయ శిక్షణా తరగతులను అన్ని స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు నిర్వహించాలని ఆమె అన్నారు. సదస్సుకు గ్రంథాలయాధికారి జి. శిరీష అధ్యక్షత వహించగా, సదస్సులో రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు వై. అనసూయా దేవి, తెలుగు అధ్యాపకురాలు వి.లక్ష్మీదేవి, భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు త్రివేణి ప్రసంగించారు.

# మత్స్యకారు మహిళలకు చీరలు పంపిణీ

గాజువాక,నవంబర్ 21,ప్రభాతవార్త



గంగవరం రామాలయం సామాజిక భవనంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగ మంగళవారం నిరాడంబరంగా వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ విశాఖ ఫిస్సింగ్ హార్బర్‌లో అగ్ని ప్రమాదం జరగడం బాధాకరమని అన్నారు. నలభై బోట్లు పూర్తిగా కాలిపోయి మత్స్యకారుల జీవితాల్లో తీవ్ర విషాదం నింపిందని సపమారు యాభై కోట్ల ఆస్తి నష్టం జరిగిందని అన్నారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఏటా గంగవరంలో మత్స్యకారుల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా రావడం వలన సాదాసీదాగా ఈ సంవత్సరం జరుపుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గరికిన పైడిరాజు మండల అధ్యక్షులు పేర్ల అప్పారావు వార్డు అధ్యక్షురాలు గరికిన మాధవి నాయకులు రాదు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలి



గాజువాక నవంబర్ 21, ప్రభాతవార్త

విజ్ఞాన్ హై స్కూల్‌లో ఆరో తరగతి చదువుతున్న గొంప సాహితీ వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టింది సహజంగా పర్యావరణ ప్రేమికురాలు అయినా సాహితి తన పుట్టినరోజు పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడాలని పాఠశాలలో మొక్కలు నాటించి అనంతరం వారికి మొక్కలను అందించింది. ఈ సందర్భంగా సాహితి మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయుల పాత్ర చాలా కీలకం ప్రజల పక్షాన నిలబడి ప్రజల సమస్యలను పత్రికలు మీడియా ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలబడే పాత్రికేయులు పర్యావరణానికి పరిరక్షకు కృషి చేయాలని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకోవాలని పత్రికల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించాలని కోరారు. గాజువాక హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు విజయ ప్రశాంతి,అదిల్ పాత్రికేయులు కృష్ణ, శ్రీను, సునీల్. సురేష్, శంకర్, వాసు,అర్జున్,పాల్గొన్నారు.

# మూసివేసిన జిసిసి సబ్బులు పరిశ్రమను తెరిపించండి

అరకులోయ, నవంబర్ 22, ప్రభాతవార్త



అరకులోయలో గత కొంతకాలంగా మూతబడి ఉన్న సబ్బుల పరిశ్రమను తక్షణమే తెరిపించాలని, కార్మికులను యూనియన్ నాయకులు కోరుతున్నారు. ఈ మేరకు మంగళవారం సబ్బుల పరిశ్రమను తెరిపించాలని కోరుతూ అరకులోయ పర్యటనలో ఉన్న ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబుకు కార్మికులు, కార్మిక సంఘం నాయకులు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి పాంగి సింహాద్రి మాట్లాడుతూ సబ్బుల పరిశ్రమ మూతపడటం వల్ల కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. మూతబడిన జిసిసి సబ్బుల పరిశ్రమను తక్షణం తెరిపించి, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కాగా తమ సమస్యలపై ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవి బాబు సానుకూలంగా స్పందించారని, పరిశ్రమను తెరిపించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారని యూనియన్ కార్యదర్శి సింహాద్రి, ప్రభాకర్, దాసు ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. ఇదిలా ఉండగా సబ్బుల పరిశ్రమను తెరిపించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సోప్ యూనిట్ కార్మికులు సంఘ నాయకులు హెచ్చరించారు.

# అరకులోయలో నూతన ఏపీజీవీబీ భవన ప్రాంగణ ప్రారంభం



## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

అరకులోయ, నవంబర్ 21, ప్రభాతవార్త

అరకు నియోజకవర్గం అరకులోయ మండల కేంద్రం లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ అరకువేలి శాఖ నూతన భవన ప్రాంగణ ప్రారంభోత్సవం. ఈ నూతన భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రారంభించారు. బ్యాంకు ప్రారంభోత్సవ కార్యక్రమం, ఖాతాదారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఈ సందర్భంగా గా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలు మరియు ఖాతాదారులను ఉద్దేశించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ కొన్ని బ్యాంకుల సమ్మేళనం ద్వారా, మరింత శక్తివంతంగా, సమన్వయంతో, ఉద్ధరణ, అభివృద్ధిలో పాల్గొనేందుకు గ్రామీణ వ్యవసాయ రంగం, గ్రామీణ వ్యవసాయేతర రంగం, అణగారిన, గ్రామీణ పేద, గ్రామీణ ఐవేరీ, గ్రామీణ క్రాఫ్ట్‌కు ప్రాధాన్యతనిస్తున్నారు. ఇది భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ యాజమాన్యంలో ముందడుగులు వేస్తుందని వ్యవసాయం, చిన్న వ్యాపారం మరియు సేవలు, గృహ నిర్మాణం, వ్యక్తిగత, విద్య మరియు బ్యాంకింగ్ సేవలకు రుణాలు. ఆదర్శవంతమైన వృత్తి రేట్లతో ఉత్తుత్త లను డిపాజిట్ చేస్తూ ఖాతాదారులు అభివృద్ధిలోనికి రావాలని ఎమ్మెల్యే సూచించారు. ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్ అరకువేలి శాఖ నూతన ప్రాంగణ ప్రారంభోత్సవ కార్యక్రమం, ఖాతాదారుల సమావేశమునకు ఏపీజీవీబీ రీజనల్ మేనేజర్ అధికారి పి చిరంజీవి వెంకటేష్, బిల్డ్ మాజీ అధికార ప్రతినిధి, వైసీపీ పార్టీ మాజీ సమన్వయకర్త శెట్టి అప్పాలు, అరకువేలి మండల ఎంపీపీ ఎంపిపి రంజపల్లి ఉషా రాణి, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, మండల సచివాలయాల జేసీయస్ కన్వీనర్ పట్నాసి సంపత్ కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్సార్ సోషల్ మీడియా ప్రతినిధి మొత్తం రంజిత్ కుమార్, అరకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్ బి వెంకటేశ్వర రావు, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పాడి రమేష్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎల్ బి భీమరాజు, బస్కి సంయుక్తంగా ఉపసర్పంచ్ రామచంద్ర రావు, వైసిపి మండల సీనియర్ నాయకులు ముఖి సొంబ, (రాఘవేంద్ర), జన్ని నరసింహ మూర్తి, సాగర రామారావు, పాంగి నాగేశ్వరరావు, కొర్ర గురుమూర్తి, సందడ ఉదయ్ కుమార్, డీజే బాలు, వైసిపి పార్టీ గృహ సారధి పాంగి రమేష్, ఏపీజీవీబీ బ్యాంక్ సిబ్బంది వైసీపీ నాయకులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

# 22న యలమంచిలిలో జగనన్నకు చెబుదాం.. జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి

అనకాపల్లి, నవంబరు 21, ప్రభాతవార్త

22వ తేదీ బుధవారం యలమంచిలి మండలకేంద్రంలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడునని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండలంలో ఉన్న ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ వారికి తెలియపరచుకో వలసినదిగా కోరారు.

# రాజయ్యపేట గ్రామ జనసేన అధ్యక్షుడిగా పిక్కి స్వామి..



నక్కపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట గ్రామానికి జనసేన పార్టీ అధ్యక్షుడిగా పిక్కి స్వామిని నియమిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు సోమవారం ప్రకటించారు. గ్రామంలో జరిగిన కార్యక్రమంలో స్వామిని ఎంపిక చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

# బైరా దిలీప్ చక్రవర్తిని కలసిన కె.వి...



నక్కపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త

బైరా ఫౌండేషన్ అధినేత ప్రముఖ పారిశ్రామిక వేత్త బైరా దిలీప్ చక్రవర్తినీ హైదరాబాదులోని తన నివాసంలో నక్కపల్లికి చెందిన టిడిపి నాయకులు కర్రీ వెంకట సత్యనారాయణ, పద్మ, దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దిలీప్ చక్రవర్తి వారు ఇరువురిని సత్కరించి రానున్న కాలంలో రాజకీయాల్లో రాణించాలని ఆకాంక్షించారు. వారితోపాటు కృష ఉన్నారు.

# మత్స్యకారులందరికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తా-తోట నగేష్

## జాతీయ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం

## -మత్స్యకారుకొరకు మా సంస్థ పనిచేస్తుంది:బైరా సంస్థ వైస్ చైర్మేన్ బ్రహ్మ నాయుడు






నక్కపల్లి/ఎస్.రాయవరం, నవంబర్ 21, ప్రభాతవార్త

మత్స్యకారులకు అన్ని విధాలా అండగా ఉంటామని గ్రంధాలయ మాజీ చైర్మెన్ తోట నగేష్ అన్నారు. మంగళవారం బంగారమ్మపాలెం లో ప్రపంచ మత్స్యకార దినోత్సవం వేడుకకు హాజరు ఆయన బంగారమ్మపాలెం గ్రామంలో నేవల్ బేషిన్ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకొని వెళ్తానని మత్స్యకారులంతా కలిసి రావాలన్నారు.తీర ప్రాంతంలో ఇప్పటికే 2,3 కంపెనీలు ఏర్పాటుతో మత్స్యకారులకు మత్స్యసంపద నశించి వేట గడవని పరిస్థితి నెలకొందన్నారు. మత్స్యకారులైనా మీరు ఐక్యతగా ఉంటే రాబోయే బల్క్ డ్రగ్ వంటి పరిశ్రమను తిప్పి పంపవచ్చు అన్నారు. జాతీయ మత్స్యకార సంఘం ఆద్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు చేయటం శుభపరిణామం అన్నారు.జాతీయ మత్స్య కార సంఘం వ్యవస్థాపకులు బి.ఆర్.రావు జయంతి రోజున ఈ ప్రపంచ మత్స్యకార దినోత్సవం జరుగుకోవటం మంచి పరిణామం అని, బి.ఆర్.రావు శాస్త్రవేత్త అని దేశానికి సాంకేతిక రంగంలో సేవలు చేశారని తెలిపారు. తీర ప్రాంతంలో కంపెనీలు ఏర్పాటు వలన గ్రామాలో క్యాన్సర్, కిడ్నీ సమస్యలు, గుండె జబ్బులు కాక, స్త్రీలకు గర్భస్రవాలు అధిక సంఖ్యలో ఉన్నాయని తెలిపారు. మత్స్యకారులు ఐక్యత కలిగి ఉన్నప్పుడే తీర ప్రాంతంలో పరిశ్రమ ఇబ్బందులు ఉండవన్నారు.మత్స్యకారుకొరకు త్వరలో బంగారమ్మపాలెం నుండి పాల్మన్ పేట వరకు ఉన్న మత్స్యకారులకు ఉంచితంగా కంటి ఆపరేషనులు పాయకరావుపేటలో చేయిస్తాన్నారు. బైరా పౌండర్ వైస్ చైర్మెన్ బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకార దినోత్సవం రోజన మత్స్యకారులను గుర్తించి తరువాత మర్చిపోయో పద్ధతిగా కాకుండా మత్స్యకారులకు హక్కులు కాపాడె భాధ్యతా ప్రభుత్వాలుదే అన్నారు.మత్స్యకారులు సమస్యలకొరకు మేము మీవెంట ఉండి మాసంస్థ ద్వారా సహకారం అందిస్తామన్నారు. జాతీయమత్స్యకార సంఘ రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు మాట్లాడుతూ కాలాలుమారినా తరాలు మారినా మత్స్యకారుల బ్రతుకు మారటం లేదన్నారు.20సం.లు క్రితం ఏఏ సమస్యలు వస్తాయని ఆరోజు పోరాటం చేసామె నేటికి ఆసమస్యలు వస్తు ఉన్నాయి అన్నారు. తీరం మాహక్కు అయినా తీరంలో ఉన్న భూములుపై మా హక్కులు ఉండవు, పరిశ్రమలకు మాత్రం ఏటువంటి సమస్యలు ఉండవు వారికి నచ్చినట్లు వ్యవహారించి ఎమైనా చేయవచ్చు అన్నారు. మత్స్యకారులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే బడ్జెట్ మత్స్యకారులు కోసమాని చెప్పుతున్న మత్స్యకారులకు ఇచ్చేది కేవలం5శాతం మాత్రమే అన్నారు. ఆక్వా రైతులని, కార్పోరేట్ కంపెనీలకు ఈ సబ్సిడిలు ఇస్తున్నరని, ఆనాటి కాలం నుండి సంద్రంపై జీవనం సాగిస్తున్న మా మత్స్యకారులకు ఇస్తున్నది నామమాత్రమే అని దీనిని సవరించి మత్స్యకారులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. బంగారుచిట్టి మాట్లాడుతూ అమాయకులైనా మత్స్యకారులను మభ్యపెట్టి కంపెనీలు ఏర్పాటు చేయటం జరుగుతుందనీ, మత్స్యకారులు నియోజకవర్గంలో సుమారు 40000వేల ఓట్లు ఉన్నామనీ, ఆయనను రాజకీయ ప్రాధాన్యత లేదనీ ఆన్నారు. సర్పంచ్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ నేవల్ బేషిన్ సమస్య పై దృష్టిపెట్టి మాగ్రామానికి న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ మత్స్యకార జిల్లా అధ్యక్షులు కొవిరి వెంకటేష్, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు మైలపిల్లి జగ్గారావు, రాష్ట్ర కోశాదికారి ఒరుపుల శంకర్, గ్రామ స్వరాజ సమితి చైర్మెన్ రాము, బైరా సంస్థ డైరెక్టర్ షరీఫ్, మత్స్యకార సంఘ నాయకులు కోదండరావు,సిరిపల్లి అప్పలరాజు, శివ, కాశిరమణ, కోదండరావు, మాజీ ఎంపిటిసి రాజారావు,వైస్ ఎంపిపి అప్పన్న,చిట్టెమ్మ తదితరులు పొల్గొన్నారు.

# నూతన విధానంతో రిజిష్ట్రేషన్‌కు పడిగాపులు పడుతున్న విక్రయదారులు

## తలలు పట్టుకుంటున్న రిజిష్ట్రేషన్ అధికారులు

నక్కపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త

కొండ నాలుకకు మందేస్తే... ఉన్న నాలుక ఊడిపోయింది... అన్న చందంగా ప్రస్తుతం నూతన రిజిస్ట్రేషన్ విధానం వినియోగదారులకు పరిస్థితి తీసుకొచ్చింది భూములు అమ్ముకునే వారు కొనుక్కునేవారు ఉదయం కార్యాలయానికి వెళ్తే వారి సమయాన్ని బట్టి లావాదేవీలు పూర్తిచేసుకుని సాయంత్రానికి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకొని ఇంటికి చేరుకునేవారు కానీ దీనికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రిజిస్ట్రేషన్ విధానం అటు కార్యాలయ అధికారులకు ఇటు విక్రయదారులకు తలనొప్పిగా మారింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన నూతనంగా ప్రైమ్ 2.0 విధానంలో అధికారులు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. దీనివల్ల క్రయ విక్రయదారులకు రోజంతా పడిగాపులతో పాటు వారి సహనానికి పరీక్షకు ఎదురవుతున్న పరిస్థితి! ఒకపక్క ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ విధానం వల్ల 20 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పత్రాలు మీ చేతికి అందుతాయి అని చెప్పినప్పటికీ ఎగబడిన విక్రయదారులు రిజిస్ట్రేషన్ జరగడానికి ఒక రోజు పూర్తిగా సమయం తీసుకుంటే పత్రాలు చేతికి ఇవ్వడానికి మూడు, నాలుగు రోజులు సమయం పడుతుందంటే ఈ విధానం వల్ల ఎంత తలనొప్పిగా ఉందో అర్థమవుతుంది. ఈ కొత్త విధానాన్ని నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నవంబర్ ఆరో తేదీ నుంచి అమలు చేస్తున్న విషయం తెలిసినదే.! గతంలో దస్తావేజు తయారు చేసి కార్యాలయంలో సమర్పిస్తే లోపల డేటా ఎంట్రీ చేసి కార్డు విధానంలో రిజిస్ట్రేషన్ చేయడం వల్ల ప్రక్రియ కొంత సులువుగా మారి తొందరగా రిజిస్ట్రేషన్ అయ్యేవి. కానీ ప్రస్తుత నూతన విధానం వల్ల దస్తావేజు సమర్పించిన పార్టీలే డేటా ఎంట్రీ పూర్తి చేసుకుని పబ్లిక్ డేటా ఎంట్రీ పూర్తిచేసుకుని సమర్పించినప్పటికీ పరిశీలన చేసిన అనంతరం రెండు పర్యాయాలు ఈ కేవైసీ చేయాల్సిన రావడం వలన సర్వర్లు సరిగా పని చేయకపోవడం జరుగుతుంది. దీనివలన పలు కారణాల ఎదురై రిజిస్ట్రేషన్ ఆలస్యం అవ్వడంతో పార్టీలు అసహనానికి గురవుతున్నారు. ఇటువంటి పరిస్థితుల మధ్య ఉదయం కార్యాలయ సిబ్బంది రిజిస్ట్రేషన్ మొదలుపెడితే అన్ని పరిశీలించిన అనంతరం టేబుల్ కు చేరాలంటే రాత్రి 10 నుంచి 11 గంటలు వరకు వేచి చూడాల్సి వస్తోంది. దీన్నిబట్టి ఈ విధానం ఎంత తలనొప్పిగా మారిందో అర్థమవుతుంది. ఈ విషయంపై స్థానిక సబ్ రిజిస్టర్ జిలాని గౌస్య నీ వివరణ కోరగా కొత్త విధానం వల్ల సర్వర్లు పనిచేయడం లేదని కొంతకాలం వేచి చూసిన తర్వాత తొందరగా అవ్వడానికి మార్గం సులువు అవుతుందని తెలిపారు. ఏది ఏమైనా అప్పటికి రిజిస్ట్రేషన్ కు వస్తే రోజంతా ఎదురు చూడాలని పార్టీలు ఇబ్బందులు పడుతున్నారని ఆ విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. తక్షణం ఈ సమస్యకు పరిష్కారం కోసం జిల్లా అధికారులతో సంప్రదిస్తానని చెప్పారు.

# అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారి కుటుంబానికి ఎమ్మెల్యే కొట్టగుళ్లి పరామర్శ

## కుటుంబానికి భరోసా -ఇల్లు మంజూరుకు ఎమ్మెల్యే హామీ.. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం: పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు,నవంబర్21,ప్రభాతవార్త

చింతపల్లి మండలం అన్నవరం గ్రామంలో అగ్ని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారి నిత్య కుటుంబాన్ని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మంగళవారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరుపై కుటుంబ సభ్యులను చుట్టూ ప్రక్కల ఉన్న వారిని అడిగి తెలుసుకుంటూ ఎమ్మెల్యే అరా ఆరా తీశారు. సజీవదహనం అయిన నిత్య తల్లిదండ్రులను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఓదారుస్తూ ప్రమాదం ఏ సమయంలో ఏ రూపంలో పొంచి ఉంటుందో మనం ఎవరిమీ ఊహించలేమని జాగ్రత్తలు పాటించడం ఒకటే మార్గమని ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి చెప్పారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న చిన్నారి నిత్య దూరమవడం ఎంతో బాధిస్తుందని తప్పని పరిస్థితుల్లో గుండెను రాయి చేసుకుని బ్రతకాలని ఆమె పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందించారు అలాగే చింతపల్లి ఎంపీపీ జడ్పిటిసి కూడా ఆర్థిక సాయం అందించారు నిత్యావసరసరుకులు కూడా అందజేశామన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. వెంటనే ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆదేశించారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా చూస్తామని ఆమె కుటుంబానికి హామీ ఇచ్చారు. ఆ కుటుంబాలు పరామర్శించిన వారిలో జడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, ఎంపీపీ కోరాబు అనుషాదేవి, ఎంపీటీసీ బాబురావు, సర్పంచ్ బండ సింహాచలం, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు మోరి రవి, ఎంపిటిసి పద్మ, కో ఆప్షన్ సభ్యులు నాజర్ వలి, పాస్టర్లు కిల్లో సుబ్బారావు, గెమ్మిలి సుందర్రావు, సచివాలయ సిబ్బంది, ఉన్నారు.

# అంతర్జాతీయ టీ-20 క్రికెట్ మ్యాచ్‌కు మూడంచెల భద్రత

## 2000 మంది పోలీసులతో భారీ బందోబస్తు -అపశ్రుతులూ జరగకుండా స్టేడియం చుట్టూ బారికేడ్లు -స్టేడియం మొత్తం సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

## -విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఈ నెల 23న ఏ.సి.ఎ-వీ.డీ.సీ.ఏ డా.వై.ఎస్.ఆర్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఇండియా – ఆస్ట్రేలియా దేశాల మధ్య జరగనున్న అంతర్జాతీయ టీ–20 క్రికెట్ మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్టు విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్ తెలిపారు. ఎయిర్పోర్ట్, క్రీడాకారులు బసచేసి హెూటల్స్ అదే విధంగా వాళ్ళు ప్రయాణించే ప్రతీ మార్గాల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, రూట్ బందో బస్తులతో పటిష్ట భద్రత కలిపించామన్నారు. అపశ్రుతులూ జరగకుండా స్టేడియం చుట్టూ బారికేడింగ్ ఏర్పాటు చేసి, స్టేడియంలోనికి వెళ్లే అన్ని గేట్ల వద్దా ఏసిపి స్థాయి అధికారులను నియమించి, ప్రతి ఒక్కరినీ తనిఖీ చేస్తూ, వారి టికెట్స్‌ను పరిశీలించి, ఎటువంటి గుంపులూ ఏర్పడకుండా క్యూలైన్ నందు లోపలకి ప్రవేసించే ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. స్టేడియం వద్ద మూడు అంచల భద్రతతో పలు సెక్టార్లుగా విభజించి స్టేడియం లోపలా, వెలుపలా, చుట్టూ ఉన్న బహుళ అంతస్థుల పైన, రూఫ్ టాప్ లపైన పూర్తి భద్రత ఏర్పాటు చేసి, జన సామ్యార్థం ఎక్కువుగా ఉండే ప్రతి చోటా ఎటువంటి అవాంతరాలు లేకుండా బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. సుమారు 4 గంటలపై సమయం జరిగే అంతర్జాతీయ టీ–20 క్రికెట్ మ్యాచ్ నకు సుమారు 2000 మంది అధికారులు, సిబ్బందితో పూర్తి భద్రత, పర్యవేక్షణతో బందోబస్తూ ఏర్పాటు చేశామన్నారు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో స్టేడియం నందు ఎటువంటి దొంగతనాలు ఇతర అపశృతులు లేకుండా ఉండేందుకు క్రైమ్ సిబ్బందితో పూర్తి నిఘా ఏర్పాటు చేసినట్టు, ఎక్కడా ట్రాఫిక్ నిలిచిపోకుండా పూర్తి ఎర్పాట్లు చేశామన్నారు. మ్యాచ్ టిక్కెట్‌ను 1 లెవెల్‌లో హాఫ్ ఇంచ్ (1) చింపితే ఆకుపచ్చ రంగు కనిపిస్తుందనీ, అలా కనిపిస్తేనే ఆ టికెట్ అసలైనది గా పరిగణించబడుతుందన్నారు. మ్యాచ్ టిక్కెట్ ను సమాంతరముగా (పార్ లెల్) పెట్టి చూస్తే గోల్డ్ కలర్ సెక్యూరిటీ థ్రెడ్ కనిపిస్తుందనీ, అలా కనిపిస్తేనే ఆ టికెట్ అసలైనదిగా పరిగణించబడుతుందన్నారు. మ్యాచ్ టిక్కెట్‌పై గల బారకోడ్‌ను స్కాన్ చేస్తే మ్యూజిక్ వస్తుందనీ, అలా మ్యూజిక్ వస్తేనే ఆ టికెట్ అసలైనది గా పరిగణించబడుతుందన్నారు. మ్యాచ్ టిక్కెట్‌పై వారు వెళ్ళవలసిన స్టాండ్, గేట్ నెంబర్లు, టికెట్ డినామినేషన్, సీట్ నెంబరు ఉంటుందనీ, వాటి ఆధారంగా ప్రేక్షకులు వారి వారి స్థానాలకు వెళ్లాలన్నారు. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కలర్ జెరాక్స్ తీసిన టిక్కెట్స్‌ను అమ్మి మోసగిస్తారనీ, అటువంటి గుర్తు తెలియని వ్యక్తులు వద్ద కలర్ జెరాక్స్ తీసిన టిక్కెట్స్ కొనుక్కుని మోసపోవద్దని మనవి చేసారు. బయట నుండి తీసుకువచ్చే ఎటువంటి తినుబండారాలు, వాటర్ బాటిల్స్ స్టేడియంలోకి అనుమతించబడవన్నారు. ప్రేక్షకులుకు కావాల్సిన తినుబండారాలు ,వాటర్ బాటిల్స్ స్టేడియంలో లభ్యమవుతాయన్నారు. స్టేడియం మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందనీ, ప్రేక్షకులు ఎవరైనా ఎటువంటి చట్టవ్యతిరేక చార్యలకు పాల్పడినా, పరిధి దాటి ఆటగాళ్లతో సెల్ఫీలు తీసుకున్నా, సెల్ఫీలు తీసుకోవటానికి ప్రయత్నించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

# ఫిషింగ్ హార్బర్ ఘటనపై దర్యాప్తు ముమ్మరం

## విచారణకు కమిటీ ఏర్పాటు -యూట్యూబర్ నానీ ప్రమేయంపై పూర్తి స్థాయిలో ఆరా -పోలీసుల అదుపులో 10 మంది అనుమానితులు

## -బాధితులను పరామర్శించిన పలువురు నేతలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ ఫిషింగ్ హార్బర్ అగ్ని ప్రమాద ఘటనపై పోలీసుల దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. విచారణకు వేగం పెంచిన అధికార యంత్రాంగం కమిటీని ఏర్పాటు చేసింది. జిల్లా కలెక్టర్ మల్లికార్జున్ రెవెన్యూ, అగ్నిమాపక, మత్స్యశాఖ, ఫోరెన్సిక్, పోలీస్‌శాఖ అధికారులతో కమిటీని ఏర్పాటు చేశారు. అలాగే పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ క్రైమ్, సీసీఎస్, టాస్క్ ఫోర్స్ విభాగాలతో ప్రత్యేక బృందాలనుఏర్పాటు చేశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి రెండ్రోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు.

### యూట్యూబర్ నానీ ప్రమేయంపై పూర్తి స్థాయిలో ఆరా...

విశాఖ నగర ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాద ప్రమాద ఘటనలో యూట్యూబర్ లోకల్ బాయ్ నానీ ప్రమేయం ఉన్నట్టు సర్వత్రా అనుమానాలు వ్యక్తం అయిన సంగతి తెలిసిందే.. ఈ మేరకు యూ ట్యూబర్ నానిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. ఘటనలో లోకల్ బాయ్ నాని ప్రమేయం ఉందా..? లేదా అన్న కోణాల్లో పూర్తి స్థాయిలో ఆరా తీశారు. అయితే పోలీసుల దర్యాప్తులో ప్రమాద ఘటనకు లోకల్ బాయ్‌కి ఏ సంబంధం లేదని నిర్ధారణ అయినట్టు తెలుస్తుంది. ఆ సమయంలో నాని ఓ హెూటల్లో పార్టీ చేసుకుని బయటకు వస్తున్నట్టు సీసీ కెమెరాలో రికార్డ్‌కావడంతో ఆ దృశ్యాల ఆధారంగా నానికి సంబంధం లేదని చెబుతున్నట్టు సమాచారం.

### పోలీసుల అదుపులో 10 మంది అనుమానితులు....

ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాదానికి అసలు కారణం ఎవరు అనే విషయంపై దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ప్రధాన అనుమానితుడిగా ఉన్న యూట్యూబర్ నాని ఇచ్చిన సమాచారంతో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఇప్పటికే 10 మంది అనుమానితులను అదుపులోకి తీసుకోగా వారిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. డీసీపీ ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో విచారణ జరుగుతోంది. యూట్యూబర్ సెల్ ఫోన్ డేటా, హార్బర్‌లో అతని కదలికలపై విచారణ కొనసాగుతోంది. వారం రోజులగా హార్బర్‌లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని పోలీసులు గుర్తించారు.

### బాధితులను పరామర్శించిన పలువురు నేతలు...

ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితులను అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు పరామర్శించారు. ఫిషింగ్ హార్బర్‌లో ప్రమాద ఘటన స్థలాన్ని వైసీపీ నేత వైవి సబ్బారెడ్డి, వైసీపీ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సమాచారం తెలిసిన వెంటనే ప్రభుత్వం స్పందించిందని, ప్రాణనష్టం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. పక్కనే డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్ ఉన్నా ప్రభుత్వం చర్యల వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని అన్నారు. ఇన్సూరెన్స్‌తో సంబంధం లేకుండా సీఎం జగన్ సహాయానికి చర్యలు తీసుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హామీలు పూర్తి కాకపోవడంతో బోటు ఓనర్‌లలో అపోహలున్నాయని, మా ప్రభుత్వం భరోసా ఇచ్చిందంటే వాటిని పూర్తి చేసి అండగా నిలబడతామని అన్నారు. ప్రమాదం వెనుక కుట్ర, ఆకతాయి తనం ఉన్నా క్రిమినల్ చర్యలు తీసుకోవటం జరుగుతుందని వైవీ సుబ్బారెడ్డి చెప్పారు.

### ఘటన స్థలిని పరిశీలించిన టీడీపీ నేతలు..

ఫిషింగ్ హార్బర్‌లో ప్రమాద ఘటన స్థలాన్నిమాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, కొల్లు రవీంద్ర, టీడీపీ నేతలు మంగళవారం సందర్శించారు. గంటా మాట్లాడుతూ ప్రభుత్వం నష్ట పరిహారం పంపిణీలో జాప్యంలేకుండా చూడాలని, బాధితలను తక్షణమే ఆదుకోవాలని అన్నారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ నూరుశాతం పరిహారం అందించాలని, బోట్లతో పాటు సరుకు, ఆయిల్ కాలిపోయిందని, బోట్లపై ఆధారపడి ప్రమాదంలో ఉపాధి కోల్పోయిన వారికి రూ.20వేలు పరిహారం ఇవ్వాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### బీజేపీ నేతల పరిశీలన ..


ఫిషింగ్ హార్బర్‌లో ప్రమాద ఘటన స్థలాన్ని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, బీజేపీ నేతలు సందర్శించారు. విషయం తెలిసిన వెంటనే కేంద్ర ఫిషరీస్ మంత్రి రూపాలాకు తెలియజేశామని జీవీఎల్ చెప్పారు. ఘటన స్థలానికివెళ్లి బాధితులకు భరోసా ఇవ్వాలని నన్ను పంపించారని చెప్పారు. స్టేట్ డిజైస్టర్ లో 90శాతం నిధులు కేంద్రమే అందిస్తుందని, పరిహారం తక్షణమే అందేలా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని జీవీఎల్ అన్నారు. గంటలు గడుస్తున్నప్పటికీ ప్రమాదానికి గల కారణాలు పోలీసులు చెప్పలేకపోతున్నారని అన్నారు. ఈ ఘటన మానవ తప్పిదంలా అనిపిస్తోందని, అనధికార వ్యక్తులు ఫిషింగ్ హార్బర్ కు వస్తున్నారు.. హార్బర్లో భద్రత పెంచాలని గతంలోనే చెప్పామని జీవీఎల్ అన్నారు. తక్షణమే పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని, ఘటనకు గల కారణాలపై వెంటనే నివేదిక ఇవ్వాలని అన్నారు. కేంద్ర మత్స్య సంస్థలతో బాధితులను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జీవీఎల్ తెలిపారు.

### పవన్ కల్యాణ్ ట్వీట్..

విశాఖ షిప్పింగ్ హార్బర్‌లో జరిగిన 60కిపైగా బోట్ల దగ్ధం జరిగి నష్టపోయిన బోట్‌ల యాజమానులకు, వారి కుటుంబాలకు జనసేన పార్టీ తరపు నుండి యాబై వేల రూపాయలు ఆర్థిక సాయం చేయాలని నేను నిర్ణయించుకున్నానని పవన్ కళ్యాణ్ తెలిపారు. వచ్చే రెండుమూడు రోజుల్లో నేనే స్వయంగా వచ్చి సాయం సొమ్ము అందిస్తానని, వారి కుటుంబాలకు జనసేన అండగా ఉంటుందని పవన్ కళ్యాణ్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# అగ్ని ప్రమాదంలో మృతి చెందిన బాలిక కుటుంబాన్ని ఆదుకోండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి పి సత్యనారాయణ, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్



పాడేరు,నవంబర్21,ప్రభాతవార్త

చింతపల్లి మండలం అన్నవరం పంచాయతీ, అన్నవరం గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు తగలబడి ఏడేళ్ల చిన్నారి మృతి చెందిన ఆ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆదుకో వాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. చింతపల్లి మండలం అన్నవరం గ్రామంలో హృదయ విదారక ఘటన పలువురిని కంటతడి పెట్టించింది. తల్లిదండ్రుల ముందు ఆడుతూ పాడుతూ తిరిగే చిన్నారి తమ కళ్ళ ఎదుటే అగ్నికి ఆహుతి అవుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్న తల్లిదండ్రుల రోదనలు విన్న ప్రతి ఒక్కరూ చలించి పోయిన పరిస్థితి అన్నవరంకి చెందిన గెమ్మెల రాజేష్ తన కుటుంబంతో కలిసి చిన్న ఓపాకలో తినుబండారాలు తయారు చేసే దుకాణాన్ని నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. కాగా సోమవారం అన్నవరం సంత కావడంతో ఉదయం అరిసెలు తయారు చేసేందుకు కట్టెల పొయ్యిని సిద్ధం చేసి దాని మీద నూనె పెట్టి పిండి కలిపేందుకని ఇంటి లోపటికి వెళ్ళగా అక్కడే ఆడుకుంటున్న తన కూతురు నిత్య (7) కట్టెల పొయ్యిపై ఉన్న నూనెలో ప్రమాదవశాత్తు పడింది. నూనె మరు గుతుండడం, కట్టెల పొయ్యి కావడంతో వెంటనే మంటలు, పాక అంతట వ్యాపించడంతో పాకలో ఉన్న కట్టెలతో పాటు చెక్క సామాగ్రి మొత్తానికి నూనె తూలి మంటలు చెలరేగాయని ఇది గ్రామస్తులు స్థానికులు, తండ్రి రాజేష్ మంటలను ఆర్పేందుకు విశ్వ ప్రయత్నం చేసినప్పటికీ, వంట నూనె మొత్తం పాకడం వల్ల మంటలు అదుపులోకి రాక తన కుమార్తె కళ్ళ ఎదుటే కాలిపోయింది. అగ్ని ప్రమాదానికి ఇల్లు మరియు బాలిక మృతి పై ఆ కుటుంబానికి అన్ని రకాలగా ప్రభుత్వం తక్షణమే మానవతా దృక్పథంతో ఆదుకోవాలన్నారు.

# మారిటైమ్ బోర్డు మళ్ళీ కాయలకే.....

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

నిజాయితీ, విధేయత సమర్ధతలకు మరోసారి పట్టం కడుతూ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంటరెడ్డి రెండవసారి నియమితులయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధారణ పరిపాలన విభాగం ఈమేరకు వారం ఉత్తర్వులను విడుదల చేసింది. ఈ ఉత్తర్వులను విడుదల చేసింది ఈ ఉత్తర్వుల్లఉ విడుదలైన నాటినుంచి ఏళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు అంతకుముందు 2021 ఆగస్టు 11వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## మారిటైమ్ బోడర్డు చైర్మన్‌గా....

ఉత్తరాంధ్ర రియల్ ఎస్టేట్ రంగంలో రారాజుగ ఆవెలుగొందుతున్న కెవిఆర్ గ్రూప్ చైర్మన్‌గా వ్యాపార రంగంలో ఊపిరి సలపనంత బిజీగా ఉన్నప్పటికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనపై నమ్మకం తో అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ చైర్మన్‌గా మారిటైమ్ బోర్డు అభివృద్ధికి తద్వారా రారష్ట అభివృద్ధికి కాయల వెంకటరెడ్డి నిరంతరం శ్రమతో అతి తక్కువ కాలంలోనే ఆంధ్ర ప్రదేశ్ లో మారిటైమం రంగం గణనీయమైన పురోగతిని సాధించింది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌లు నిర్మాణం శరవేగంగా సాగుతోంది స్వాతంత్రం సిద్ధించిన నాటి నుంచి నేటీ వరకు మన రాష్ట్రంలో ఆరు పోర్టులు ఉండగా ఈయన హాయాంలో మరో నాలుగు పోర్టుల నిర్మాణాలు మొదలయి వడివడిగా పనులు జరుగుతున్నాయి మచిలీపట్నం రామాయపట్నం భావన పాడు మూలపేటలో సుమారు 20వేల కోట్ల రూపాయల వ్యయంతో నాలుగు పోర్టుల నిర్మాణాలను ప్రారంభించారు నిర్మాణం పూర్తయితే స్థానికంగా అనేక మందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడడమే కాక ఎగుమతులు ద్వారా రాష్ట్రానికి ఇతోధికంగా విదేశీ మారకద్రవ్యం కూడా సమకూరుతుంది పోర్టుల నిర్మాణంతోపాటు మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపేందుకు గుడగట్టపాలెం పూడిమడక ఉప్పాడ, బియ్యపుతిప్ప, మచిలీపట్నం, నిజాంపట్నం, ఒడరేవు కొత్తపట్నం, జువ్వలదిన్నెలలో 9ఫిషింగ్ హార్బర్లు కూడా తయారువుతున్నాయి. ఇవి పూర్తయితే లక్షలాదిగా ఉన్న మత్స్యకారులు చేపలు వేట నిమిత్తం గుజరాత్ కు ఇతర ప్రాంతాలకు వలసలు పోకుండా స్థానికంగానే వారికి ఉపాధి దొరుకుతుంది ప్రస్తుతం నిర్మిస్తున్న పోర్టులను అనుబందంగా కొన్ని చోట్ల పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడం వలన ఈ పోర్టుల నిర్మణం పూర్తయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూపురేఖలే పూర్తిగా మారిపోతాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు.

## వేగంగా ఎదుగుతూ ...ఎదిగిన కొద్ది ఒదుగుతూ...

తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామంలో అతి సామాన్య కుంటుంబంలో జన్మించారు కాయల వెంకటరెడ్డి విద్యపై మక్కువతో కష్టపడి చదివి ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. ఆయన అనుకోకుండా వ్యాపారరంగంలోకి ప్రవేశించిన ఈయన చిన్న స్థాయిలో మొదలయి విశాఖపట్నం విజయనగరం కేంద్రాలుగా వ్యాపారరంగంలో ఇంతింతయి వటుడింతయి అన్నట్టుగా ఎదిగారు ఈయనచైర్మన్‌గా గల కెవిఆర్ ఎస్టేట్స్ ఉత్తరాంధ్రలోనే రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామి సంస్థ వ్యాపార రంగంలో తాను ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండడమే ఆయన తత్వం తనాఉ ఆర్ధికంగా ఎదుగుతున్న కొద్దీ తన వారిని తనను నమ్ముకున్న వారిని తనతో పాటే అభివృద్ధి పథంలోకి తీసుకువెలుతున్న అరుదైన వ్యక్తిత్వం ఆయనది.

## పార్టీ మనకు ఏమి ఇచ్చింది అన్నది ముఖ్యం కాదు పార్టీకి మనం ఏమి చేసామన్నదే ముఖ్యం....

స్వతహాగానే కాంగ్రెస్ పార్టీ అభిమాని అంతకంటే ముఖ్యంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వీరాభిమాని కాయల వెంకటరెడ్డి తన స్వగ్రామం మహేంద్రవాడలోను తన వ్యాపార సామ్రాజ్యానికి కేంద్ర బింధువయిన విజనగ రంలోను కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తెర వెనుక కృషి చేసినా ఆయన ఏనాడూ ప్రత్యక్షంగా రాజకీయాల్లో పాల్గొన్నదిలేదు.న రాష్ట్ర ప్రతిపక్ష నేతగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేతగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర ఈయనను రాజకీయంగా వెలుగులులోకి తెచ్చింది 3648 కిలోమీటర్ల పాటు నభూతో నభవిష్యత్తు అన్నట్లుగా సాగిన యాత్రకు గుర్తింపు చిహ్నంగా పాదయాత్ర ముగింపు చిహ్నంగా పాదయాత్ర ముగింపున ఇచ్ఛాపురంలో అంతే ఘనంగా పైలాన్ ను నిర్మించారు వెంకటరెడ్డి, ప్రతిపక్షంలో అప్పటి పరిస్థితులలో యోధానుయోధాలే పైలాన్ నిర్మాణాన్ని తన భుజస్కందాలపై వేసుకుని కేవలం 30రోజుల వ్యవధిలో రేయింబవళ్ళు పనిచేయిస్తూ ఈఫిల్ టవర్ ను తలదన్నేలా అత్యద్భుతమైన సైలాన్ ను నిర్మించి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మనసులో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు. గడచిన శాసనసభ ఎన్నికలలో ఇచ్ఛాపురం నుంచి అభ్యర్ధిత్వాన్ని ఆశించినా అధినేత సూచనతో వెనక్కతగ్గారు. పార్టీలో చేరిన మరుసటి రోజులివి పార్టీకి ఎంతో సేవ చేసినా ఆశించిన సీటు దక్కకపోయిన నిరాశ చెంద కుండా పార్టీకి నాకేమీ ఇచ్చింది. అని కాకుండా పార్టీకి నేనేమి ఇచ్చింది. అని కాకుండా పార్టీకి నేనేమి చేశాను, అన్న లోచనతోనే ఆ ఎన్నికలలో ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలలో అధినేత తనకు అప్పగించిన శాషనసభ అభ్యర్థులకు అన్ని రకాలుగా నూ సహకరించి వారి విజయానికి బాటలు వేశారు. వెంకటరెడ్డి పార్టీ ఎన్ని ఘన విజయాలు సాధించినా విశాఖ నగరంలో మాత్రం పార్టీకి ఎప్పుడూ గడ్డు పరిస్థితులే అయితే నగరపాలక సంస్థ ఎన్నికలలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడిగా పార్టీ తనకు అప్పగించి నియోజకవర్గంలోని 17డివిజన్లకు గాను 15డివిజన్లలో విజయకేతనం ఎగురవేయించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను మహవిశాఖ నగరపాలక సంస్థపై ఎగురవేయంచడంలో వెంకటరెడ్డి కీలకపాత్ర వహించారు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు పార్టీకి మరీ ముఖ్యంగా అధినేతకు విశ్వాసపాత్రుడిగా వెంకటరెడ్డి అందించిన సేవలను పార్టీ అధిష్టానం కూడా అంతే ఘనంగా గుర్తించింది. రాష్ట్రంలోని కార్పొరేషన్ల అన్నిం టిలోనూ అతి ముఖ్య మయినది కావడంతో ఎంతోమంది హేమాహేమీలు ఆశించినా మారిటైమ్ బోర్డు పీఠం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో వెంకటరెడ్డికే దక్కింది. పార్టీ తనకు అవకాశం కల్పించినా కల్పించకపోయినా క్రమశిక్షణ గల సైనికుడిగా పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను తూచ తప్పు కుండా నిర్వర్తిస్తూ అధినేత విధేయుడిగా నిజాయితీగా సమర్ధవంతంగాతాన బాధ్యతలను నిర్వర్తించినందుకు గుర్తింపుగానే మరో మారు మారిటైమ్ బోర్డు పదవి లభించింది అనడంలో సందేహం లేదు.

# పేదల కళ్ళల్లో ఆనందం చూడాలంటే ..

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జీవీఎంసీ 89వ వార్డులో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా మాజీమంత్రి శ్రీనివాసరావు చేతుల మీదుగా వైసిపీ పార్టీ జెండా ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మా నమ్మకం నీవే జగనన్న అనే నినాదంతో ఈ నాలుగు ఏళ్లలో 89వ వార్డునందుక్షేమం ఎ అభివృద్ధి క్రింద అందించిన వివరాలను ఫ్లెక్సీరూపంలో ఆవిష్కరించడం దానిని ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే విషయం తెలుపే బుక్ లెట్ లను మహిళలకు అందివ్వడం జరిగింది. అనంతరం రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే విషయాలను ను ప్రజలకు ముత్తంశెట్టి వివరించడం జరిగింది. ఈకార్య క్రమంలో జీవీఎంసీ 89వ వార్డు వైసీపీ శ్రేణులు, సచివాలయం కన్వీనర్ లు గృహసారధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ..

విశాఖపట్నం నవంబర్ 21, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజల కోరిక కుల సంఘాల నాయకులందరూ హాజరుకాగా హరహర మహాదేవ, జైశ్రీరామ్ అని నినాదాలు విన్పింపుతూ ఉండగా ఎంపీ జీవీఎల్ తన ప్రయత్నంలో సాధించిన ఉత్తర భారతీయులు, హిందూ సంఘాలవారు, ఎంతో కాలంగా కోరుతున్న విశాఖపట్నం వారణాసి ఎక్స్‌ప్రెస్ రైలుకు ఎంపీ జీవీఎల్ ప్రారంభోత్సవం చేశారు.మంగళవారం వాల్తేరు రైల్వే స్టేషన్ 1వ ప్లాట్ ఫార్మ్‌లో పెట్టబడిన ఈ రైలు వేద పండితుల మంత్రోచ్ఛారణతో జీవీఎల్ పూజాధికాలు నిర్వహించి తెలుగు సాంప్రదాయ పద్ధతిలో గుమ్మడికాయ కొట్టడం ద్వారా ప్రారంభోత్సవం చేశారు. శాం స్వర్గలాలు సులువుగా చేరుకునే అవకాశాన్ని ఈ రైలు ద్వారా కల్పించడం, హిందువులందరూ జీవితకాలంలో ఒక్కసారైనా సందర్శించాలని తప్పించే కాశీ యాత్రకు మార్గాన్ని సుగమం చేసినందుకు అనేక మంది ఉత్తరభారతీయులు, హిందూసంఘాలవారు, బీజేపీ పార్టీ శ్రేణులు వందలాదిగా హాజరై జీవీఎల్ ను అభినందించారు. జీవీఎల్ మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి వారణాసికి ఎక్స్‌ప్రెస్ రైలు సాధించగలగడం తన పూర్వజన్మ సుకృతం అని ఈ రైలు కేటాయించి నందుకు ప్రధాని మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఇక విశాఖ వాసులకు, ఉత్తరాంధ్ర వారికి కాశీ క్షేత్ర సందర్శన ఆ మహాశివుని దయ వలన సులభతరం కానుందని వ్యాఖ్యానించారు.

## విశాఖ ఫిషింగ్ హార్బర్ అగ్ని ప్రమాద సంఘటనా స్థలాన్ని సందర్శించిన జీవీఎల్

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

ప్రాథమిక అంచనా ప్రకారం 33బోట్లుగా నిర్ధారించారు. ఇంకా ఉన్నట్లు అంచనా వేశారు. కేంద్ర మంత్రి రూపాల తో మాట్లాడినాని నష్టపోయిన మత్స్యకారులకు న్యాయం చేస్తానని చెప్పారు. వారి తరపున కేంద్ర ప్రభుత్వం తరపున ఆయనే స్వయంగా నన్ను పంపారు. కేంద్రశాఖకు మంగళవారం నష్ట అంచనా నివేదిక పంపిస్తున్నాం అని ప్రమాదంలో గల కారణమేంటని ఇప్పటివరకు పోలీసులు తెలుసుకోలేక పోయారు అదృష్టవశాత్తు ప్రాణహాని జరగలేదన్నారు. సంవత్సరం క్రితం ఫిషింగ్ హార్బర్ సందర్శనకు వచ్చినప్పుడు ఇక్కడ పోలీస్ పోస్ట్ ఒకటి పెట్టాలని నేను కోరడం జరిగిందన్నారు. అసాంఘిక కార్యకలా పాలు జరుగుతుండటానికి అందుకు అవకాశముందని వారు పాలకులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాను. కానీ ఇప్పటికీ అది సాకారం కాలేదు అలాంటి జాగ్రత్తలు తీసుకుని ఫుంటే ఇలాంటి దుశ్చర్య జరిగి ఉండేది కాదు. మత్స్యకారులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది వెంటనే ఇక్కడ పోలీస్ పోస్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. నష్టానికి ప్రాథమిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే ఉంటుం దన్నారు. హామీలు ఇచ్చి సంవత్సరాల పాటు తాత్సారం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే నష్ట పరిహార హామీ అమలు చేయాల రేపటి లోపలే నష్ట పరిహారాన్ని చెల్లించాలని అని కోరారు. కేంద్రప్రభుత్వం సంస్థల ద్వారా కూడా వీలైనంత సహాయం నష్టపోయిన వారికి అందేలా ప్రయత్నిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## గణబాబు కుమారుడు మౌర్యసింహా నవ దంపతులకు ఆశీస్సులు అందజేసిన వెంకయ్యనాయుడు

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

భారత 13వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు నివాసంలో వారి కుమారుడు మౌర్యసింహా నవ దంపతులకు ఆశీస్సులు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం గణబాబు కుటుంబ సభ్యులతో అల్పాహారాన్ని సేవించారు. వారితో పాటు అయ్యన్నపాత్రుడు బండారు సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, పీల గోవింద సత్యనారాయణ సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ,కంకటాల మల్లిక్ తదితరులు ఉన్నారు.

# అంతర్గత అనుసంధాన రోడ్లను..

విశాఖపట్నం నవంబర్ 21, ప్రభాతవార్త

విశాఖ నగరపాలక సంస్థ 2వ జోన్ పరిధిలోని బీచ్ రోడ్ల నుంచి మారికవలస హైవే రోడ్ల వరకు ఉన్న అంతర్గత అనుసంధాన రోడ్లను జీవిఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ మంగళవారం జివిఎంసీ ప్రధాన ఇంజనీర్ పి రవికృష్ణ రాజు, విఎంఆర్ డిఎ పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు లతో కలిసి పరిశీలించారు ఈ పరిశీలనలో భాగంగా కమిషనర్ మాట్లాడుతూ జివిఎంసీ జోన్ 2 పరిధిలో బీచ్ రోడ్ల నుంచి హైవే రోడ్లకు అంతర్గత అనుసంధాన ప్రాంతాలలో వాహనాల రాకపోకలకు ప్రజలు సంచరించుటకు అంతరాయం లేకుండా అనుసంధాన రోడ్లను అభివృద్ధి చేయి ప్రతిపాదనలలో భాగంలో రాజీవ్ నగర్, గొల్లల ఎండాడ ఎండాడ గీతం కాలేజీ ఋషికొండ స్వర్ణభారతి నగర్ పనోరమ హిల్స్ ఐటిసెజ్ విజ్ఞాన కాలేజీ బావికొండ హరిత అపార్ట్మెంట్ మిధిలాపురం కాలనీ రోడ్డు కొమ్మాది మీదుగా మారికవలస నుంచి తిమ్మాపురం ప్రాంతాల్లోని అంతర్గత అనుసంధాన రోడ్లను పరిశీలిస్తూ ఆయా రోడ్ల మరమ్మత్తులు పారిశుద్ధ్యం వీధి దీపాలు, మొదలైనవి కమిషనర్ పరిశీలించడమైనదన్నారు. పలు చోట్ల అనుసంధాన రోడ్లను వేయవలసి వుందని కొన్ని రోడ్లను మరమ్మత్తులు చేయవలసి ఉందని అన్నారు. ఈ పరిశీలనలో గొల్లల ఎండాడ రాజీవ్ నగర్ వద్ద రోడ్లపై వ్యర్థాలు అధికంగా వున్నందున పారిశుద్ధ్యం సరిగా నిర్వహించడం లేదని, వెంటనే పారిశుద్ధ కార్మికులుచే ఆ ప్రాంతాలను పరిశుభ్రపరచాలని జోనల్ కమిషనర్ కె కనకమహాలక్ష్మిని కమిషనర్ ఆదేశించారు.ఈ పరిశీలనా కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ పి రవికృష్ణ రాజు, విఎంఆర్ డిఎ పర్యవేక్షక ఇంజనీర్ బాలరామరాజు, జివిఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం కొండపై నుంచి... దిగువకు మరో ఘాట్ రోడ్డు

## భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రెండు ప్రత్యామ్నాయాలు చూపుతూ ప్రతిపాదనలు

## -సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా చర్చించిన జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్

విశాఖసిటీ నవంబర్ 21, ప్రభాతవార్త

సింహాచలం దేవస్థానం పైనుంచి కిందకు దిగేందుకు వీలుగా మరో ఘాటీరోడ్డును నిర్మించేందుకు యంత్రాంగం చర్యలకు ఉపక్రమించింది. పర్వదినాల్లో భక్తుల రాకపోకలు, వాహనాల రద్దీని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఘాటీరోడ్డు వేసేందుకు సింహాచలం దేవస్థానం అధికారులు రెండు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అలాగే తొలిపావంచ నుంచి కొండపైకి ప్రస్తుతం ఉన్న రహదారిని దశావతారం కూడలి నుంచి 2.5 కిలోమీటర్లు మేర విస్తరించేందుకు ప్రణాళికలు రచించారు. ఈ మేరకు వాటి సాధ్యాసాధ్యాలపై వివిధ విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ స్థానిక వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న రహదారుల కెపాసిటీ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని తీసుకొని తీసుకోబోయే చర్యలు గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఆర్ అండ్‌బి, పోలీసు, దేవస్థానం. ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొని వారి సలహాలు, సూచనలు అందజేశారు. భవిష్యత్తు అవసరాలను, ప్రధానంగా గిరి ప్రదక్షణ, చందనోత్సవం వంటి పర్వదినాల్లో భక్తులు, వాహనాల రాకపోకలను పరిగణనలోకి తీసుకొని చర్యలు తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

## రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు ఈ విధంగా ....

సింహాచలం దేవస్థానం కొండ నుంచి దిగేందుకు రెండు ప్రత్యామ్నాయాలను చూపుతూ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కొండపై ఉన్న టీవీ టవర్ నుంచి బిఆర్‌టిఎస్ రోడ్డు లో పాత గోశాల వైపు దిగేలా 6 కిలోమీటర్లు మేర ఒక రోడ్డును ప్రతిపాదించారు. కొండపై భాగంగంలోని ఎత్తు రోడ్డు నుంచి 4.5 కిలోమీటర్లు మేర బిఆర్‌టిటిఎస్ రహదారిలో దిగేలా కృష్ణాపురం గోశాల (సూర్యనారాయణ దేవాలయం) వైపు మరోక రహదారిని దేవస్థానం అధికారులు ప్రతిపాదించారు. తొలి పావంచ నుంచి ప్రస్తుతం ఉన్న రహాదారిని దశావతారం కూడలినుంచి పైవరకు 2.5 కిలోమీటర్లు విస్తరించేందుకు ప్రతిపాదన చేశారు.

## మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించండి

దేవస్థానం ప్రతిపాదించిన ప్రత్యామ్నాయాల్లో అనుకూలమైన మార్గాన్ని చూపేందుకు , అధ్యాయనం చేసేందుకు దేవస్థానం .పోలీసు, ఇంజనీరింగ్ , ఆర్ అండ్ బి, ట్రైబుల్ వెల్ఫేర్ అధికారులతో కూడిన కమిటీ నియమిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, సింహాచలం దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి, ఈఈ శ్రీనివాసరాజు, డిసిపీ ఆనంద్‌రెడ్డి ,పలువురు ఏసీపీలు , ఆర్‌అండ్ బి ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిషింగ్ హార్బర్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాఖసిటీ నవంబర్ 21, ప్రభాతవార్త

ఫిషింగ్ హార్బర్‌లో ఇంతపెద్ద ప్రమాదం జరగడం ఇదే మొదటిసారని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆధుకోవాలని మాజీ మంత్రి ,ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మాజీ మంత్రి కొల్లురవీంద్ర తోపాటు టీడీపీ నాయకులతో కలసి ఆయన జెట్టీ ని సందర్శించారు. ముందుగా ఆయన బోటు యజమానులతో కలసి మాట్లాడారు. వారిని ఎలా జరిగింది ఎంత నష్టం వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బోటు యజమానులు బాధలు విన్నామని అన్నారు. ప్రభుత్వం 80 శాతం నష్టం ఇస్తానంటోందని కానీ ఇతర అనుబంధ అంశాలను కూడా పరిణిలోకి తీసుకోవాలని సూచించారు. ముందురోజు సాయంత్రం షిప్‌లలో పూర్తిగా డీజిల్ నింపుకోవడంతోపాటు వారికి కావలసిన సామానులు కూడా పెట్టుకున్నారని వీరితోపాటుగా ముందురోజు సాయంత్రానికి కొన్ని షిప్‌లు వేట నుండి వచ్చాయని అందులో చేపలను తీయలేదని అందులోనే ఉండిపోయాయని ఆయన తెలిపారు. కేవలనం షిప్‌లు వయస్సు బట్టికాకుండా అందరినీ ఆదుకోవాలని వీటితోపాటుగా సామానులకు కూడా లెక్కలు కట్టాలని ఆయన సూచించారు. శాశ్వతంగా కోలుకునేలా ఎలాంటి షరతులు లేకుండా ఉదారంగా సహాయం చేయాలని ఆయన డిమాండ్ చేసారు. దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జ్ గండి బాబ్జీ మాట్లాడుతూ బోటు వయస్సు తో నిమిత్తం లేకుండా సాయం అందించాలని అన్నారు. సర్వేస్ ను లెక్క కడితే నష్టపోతారని పేర్తి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైలు ప్రమాదం జరిగినప్పుడు ఒకలాగా ఎల్‌జీ పాలిమర్స్ ఘటనలో ఒక లాగా నష్టపరిహారం ఇవ్వాకూడదని ఆయన చెప్పారు. వివక్షత లేకుండా విలువకట్టలని ఆయన సూచించారు. మాజీ మంత్రి కొల్లురవీంద్ర మాట్లాడుతూ 36 బోట్లు పూర్తిగా కాలిపోయాయని 9 పాక్షికంగా కాలిపోయాయని ఆయన చెప్పారు. ఒక బోటు మీద యజమాని ఒక్కరే నష్టపోరని దానిపై ప్రత్యేక్షంగా, పరోక్షంగా సుమారు 30 మంది బ్రతుకుతారని ఆయన తెలిపారు. వారి అందరికి ప్రభుత్వం ఆధుకోవాలని వారికి సుమారు 6 నెలల పాటు భృతి అందించాలని కోరారు. ఈ కార్య క్రమంలో కాకినాడ మాజీ ఎమ్మెల్యే కొండబాబు,టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వాడబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

విశాఖ ఫిషింగ్ హార్బర్ లో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాద దుర్ఘటనలో మత్స్యకార బాధిత కుటుంబాలకు మద్దతుగా నిలవాలని ఉద్దేశంతో మత్స్యకారుల దినోత్సవం జరుపుకోవడం బాధాకరమని సభ్యులందరూ తమ అభిప్రాయాలను వ్యక్తం పరిచారు.తీరప్రాంతం వాడ బలిజ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు జి.వి.రామచంద్రరావు వారి సాధక బాదకాలను విచారించారు. ఓ మత్స్యకార కుటుంబానికి చెందిన వాన్నిగా ఈ ప్రమాదంలో దాదాపు 300కుటుంబాలు జీవనధారం కోల్పోయానివారికి మంగళవారం టిఫిన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. తొందరలో వారికి నెలకి సరిపడా సరుకులను అందజేస్తామని తెలిపారు. వరల్డ్ ఫిషర్మెన్ డే జరుపుకున్నట్లేగానీ ఈ ఏడాది శ్రీకాకుళం జిల్లా కళింగపట్నం లో ఘనంగా నిర్వహిస్తున్న వరల్డ్ ఫిషర్మెన్ డే కార్యక్రమానికి తీరప్రాంత వాడబలిజ మత్స్యకారుల సంక్షేమ సంఘం తరుపు అధిక సంఖ్యలో పాల్గొనడానికి కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన చేసుకున్న తరుణంలో సంఘటన కారణం వలన శ్రీకాకుళం వెళ్లే కార్యక్రమాన్ని విరమించు కోవడమైనది. సంఘం అధ్యక్షులు కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు అభిప్రాయాలు మేరకు మన తీరప్రాంత వాడబలిజ మత్స్యకార సంక్షేమ సంఘం బేనర్ తో సంఘం ఆఫీసు నుంచి ర్యాలీగా బయలుదేరి మత్స్యకార బాధిత కుటుంబాలతో కలిసి సంఘీభావం తెలియజేయడం జరిగింది. సంఘం అధ్యక్షులు అర్జాల వి రమణ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో పాల్గొన్న సంఘ వ్యవస్థాపకు అధ్యక్షులు వాసుపల్లి కృష్ణారావు జనరల్ సెక్రటరీ తోలాన వెంకట శివప్రసాద్ గంపల వెంకట రామచంద్రరావు, కాకినాడ నుంచి వచ్చిన కొనాడ ప్రకాష్, అర్జిల్ల సత్యనందం మెరుగు ఇసా ృయిల్ నారాయణ గంగిరి నాగేశ్వరరావు పారిశ్రామిక వాడబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు మురిపిల్లి రమణ, వాసుపల్లి కామరాజు చింతకాయల వెంకటరమణ సింగుపల్లి జ్యోతి కుమారి, పోట్టి లక్ష్మి, కోవిరి పార్వతిరామారావు, గురులక్ష్మీ, గనగళ్ళ సత్య, గరికిన సత్యవతి మైలపల్లి మమత, నాగరాజు, చెప్పా అప్పారావు, మెరుగ రమేష్ దౌలపల్లి దాసు కంబాల షణు ్ముఖ్, మైలపల్తిల దాసు మెరుగు నరసింగరావు, ఉమి ్మడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపలో జగనన్న సంక్షేమ పాలన అందించడం ప్రభుత్వ ధ్యేయం

విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో పద్మనాభం మండలం నరసాపురం లో రెండువ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పర్యటించడం జరిగింది నరసాపురంలో రెండువ రోజు పర్యటనకు విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి జై జగన్ జై ముత్తంశెట్టి నినాదాలుతో అడుగడుగునా ప్రజలు నాయకులు అభిమానులు సాదర స్వాగతం పలకడం జరిగింది. పర్యటన లో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు 807ఇళ్ళు గడపగడపకు వెళ్ళి ఈ నాలుగు ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పదకాలు అమలు పాలనపై ప్రజలకు వివరించడం జరిగింది. వైసీపీ ప్రభుత్వం పాలనపై ప్రజలను మీ అభిప్రాయం తెలుపమని ముత్తంశెట్టి శ్రీనివాసరావు అడుగగా ఈ ప్రభుత్వ పాలనలో మేమంతా సంతోషంగా ఉన్నామని ప్రజలు సంతోషం తో హర్షం వ్యక్తం చేయడం జరిగింది. దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అవంతి అడగగా ఆయన దృష్టిలో పెట్టిన దీర్ఘకాలిక సమస్యలు నరసాపురం మొత్తం మీద డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని పలు కారణాలు చేత సంక్షేమ పధకాలు అమలు కాలేదు వాటిని మరల పునర్వపరిశీలన చేసి అందేలా చేయాలని సమస్యలు విన్న ముత్తంశెట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులు కు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సమస్యలు పరిష్కారం కై శ్రీకారం చుట్టిన స్థానికులు సంతోషంతో ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మంలం వైసీపీ శ్రేణులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు సచివాలయం కన్వీనర్ లు గృహసారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక, మద్యం, మట్టిలో అక్రమాలు జరుగుతున్నాయని..

7వ పేజీ తరువాయి..

నాయకులకే కాదు, ఆ పార్టీ క్యాడర్‌కు తెలుసు. మీకుసపోర్ట్‌గా టిడిపి వారు మాత్రమే మైకుల ముందుక వస్తున్నారు. తరచుగా పార్టీలు మారే మీరు ఇప్పటికైనా ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీకే పనిచేయండని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిసలహా ఇచ్చారు. -పురంధేశ్వరి తాపత్రయమంతా బావగారి మేలుకోసమే. అమూల్ డెయిరీకి ఆస్తులెలా అప్పగిస్తారని ప్రశ్నిస్తారు. అమూల్ వచ్చాకే పాలులీటరు ధర వెన్నశాతాన్ని బట్టి రూ.10-20 వరకు పెరిగింది. పాడి రైతులకు33 నెలల్లో రూ.2,604 కోట్ల అదనపు లబ్ది చేకూరింది. ఆమెకు ఇవన్నీ పట్టవు.హెరిటేజ్ ఎక్కడ నష్టపోతుందో అని ఆందోళన చెందుతున్నారు.

# డిసెంబర్ 3న జాతీయ ఉపకార వేతన పరిక్ష

ఆరిలోవ, నవంబర్ 21, ప్రభాతవార్త

2023-24 విద్యా సంవత్సరం గాను జరగనున్న జాతీయ ఉపకార వేతన పరిక్ష డిసెంబర్ 3వ తేదిన (ఆదివారం) 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరగనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారిని ఎల్. చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిక్షకు హాజరువుతున్న విద్యార్థిని విద్యార్థుల యొక్క హాల్ టికెట్‌లను ప్రభుత్వ సంచాలకుల కార్యాలయపు WWW.BSE.AP.GOV.IN వెబ్ సైట్ నందు స్కూల్ లాగిన్‌లో అందుబాటులో ఉంచబడమైనట్లు తెలిపారు. కనుక సంబంధిత ఉపాధ్యాయులు పాఠశాల యు-డిఐఎస్ఇ కోడ్‌ను ఉపయోగించి లాగిన్ అయ్యి తమ పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల యొక్క హాల్ టికెట్లును డౌన్ లోడ్ చేసి విద్యార్థులకు అందజేయవల్సిందిగా డీఈఓ తెలిపారు.


# బిజేపి మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ విజయవాడలో ధర్నా



విశాఖసిటీ నవంబర్ 21, ప్రభాతవార్త

దేశవ్యాప్త కార్మిక , ఉద్యోగ , రైతు సంఘాల పిలుపు మేరకు విజయవాడలో నవంబరులో 27,28 తేదీల్లో జరిగే కార్మిక ,రైతు మహాధర్నాకు విశాఖ జిల్లా నుంచి వేలాదిగా కదిలిరావాలని సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, జగదాంబ, సిఐటియు ఆఫీస్ ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ కార్మికులకు , రైతులకు, ప్రజలకు,దేశానికి వ్యతిరేకమైన వినాశకర కార్పొరేట్ అనుకూల విధానాలను కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం దూకుడుగా అమలు చేస్తోందని ఇటువంటి ప్రభుత్వాన్ని అధికారం నుండి దింపటమే మార్గమని కొత్తగా కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే ప్రభుత్వాలు ఈ కార్మిక ,రైతు వ్యతిరేక విధానాలను అమలు చేయడానికి భయపడే స్థాయిలో కార్మిక రైతు ఐక్య పోరాటాలు పెరగాలన్నారు. ఈ దిశలో విజయవాడ మహాధర్నాలో పెద్ద ఎత్తున పాల్గోనాలని కోరారు. పోరాటాలకు తలొగ్గి రైతు వ్యతిరేక చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసిందని ఆ సందర్భంలో కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పిస్తామని విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లును వెక్కి తీసుకుంటామని చేసిన వాగ్దానాలను నెరవేర్చలేదన్నారు. కార్మిక కోర్కెల పరిష్కారం కోసం ప్రతి సంవత్సరం కనీసరం ఒకసారి జరగాల్సిన త్రైపాక్షిక భారత కార్మిక మహాసభను మోదీ ప్రభుత్వం 2015 నుండి జరపడం లేదని ఆయన ఆరోపించారు. రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం మోడీ ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల అడుగులకు మడుగులోత్తుతోందని మోడీ ఆదేశాలకు అనుగుణంగా విద్యుత్ సహకార రంగాలను ప్రైవేటీకరిస్తోందని చెప్పారు. కనీసం 26 వేల రూపాయలు ఇవ్వాలని 8 గంటల పనిదినాలు అమలు చేయాలని ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనపథకం ,విఓఎ తదితర స్కీం వర్కర్క్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, కార్యదర్శి బి.జగన్ , కోశాధికారి ఎస్.జ్యోతీశ్వరరావు పాల్గొన్నారు.

# భజన మారుతీగా శ్రీయోగ సిద్ధాంజనేయస్వామి



జగదాంబ, నవంబర్ 21, ప్రభాతవార్త

జాతీయ రహదారి సూర్యనగర్లో వేంచేసిఉన్న శ్రీయోగ సిద్ధాంనేయస్వామి కార్తీక మాసం తొలి మంగలవారం సందర్భంగా శ్రీభజన మారుతీగా భక్తులకు దర్వనమిచ్చారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామి వారికి శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు సింధూర అర్చన ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామి వారికి శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు సింధూర అర్చన ప్రతే ్యక పూజలు ఘనంగా నిర్వహించారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన మాలధారణ భక్తులందరిచేత 108 సార్లు శ్రీరామ మహామంత్రాన్ని సామూహిక సంకీర్తన చేయించారు. తదుపరి శ్రీస్వామివారికి నక్షత్రహారతి నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వేడుకగా నిర్వహించిన ఆధ్యాత్మిక ఉత్సవంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ఆలయ కమిటి సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ స్థానికులు పరిసర ప్రాంతవాసులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. విచ్చేసిన వారందరికి తీర్థప్రసాదాలు అందచేసారు. యధావిధిగా భక్తలందరి చేత సామూహికంగా సుందరాకాండ పారాయణ నిర్వహించారు.

# నేడు దక్షిణ నియోజకవర్గంలో సామాజిక సాధికార బస్సుయాత్ర

## పార్టీ శ్రేణులంతా కలిసి విజయవంతం చేయండి - వైకాపా జిల్లా అధ్యక్షుడు కోలాగురువులు



విశాఖసిటీ నవంబర్ 21, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలో బుధవారం జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైకాపా జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు ఒక ప్రకటన ద్వారా కోరారు. ఈ యాత్రలో భాగంగా మధ్యాహ్నం 12.30 గంటలకు డైమండ్ పార్క్ కూడలి వద్ద నుండి ద్విచక్రవాహనాలు ప్రారంభమౌతాయని చెప్పారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సిహార్స్ కూడలిలో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, బూడి ముత్యాలనాయుడు , స్పీకర్ తమ్మినేని సీతారం , మంత్రులు విడుదల రజిని ,గుడివాడ అమర్నాద్, సిదిరి అప్పలరాజు, సిహెచ్ శ్రీనివాస్ వేణుగోపాల్ కృష్ణ , ప్రభుత్వ విప్పు కరణం ధర్మశ్రీ , నగర మేయర్ హరివెంకట కుమారి, పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ , శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, జిల్లా పరిషత్ చైర్మన్ ,పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, సమన్వయ కర్తలు, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ పరిశీలకులతో పాటు జిల్లా లో గల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొంటారని కోలా గురువులు ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గల కార్పొరేటర్లు , జడ్పీటీసీలు, ఎంపిటీసిలు, జిల్లా కమిటీ సభ్యులు, వార్డు ఇంచార్జులు పార్టీ శ్రేణులు , అభిమానులు, ప్రజలంతా పాల్గోని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోలా గురువులు కోరారు.

# 200 రోజుకు చేరిన రోగుల సహాయకుల పది రూపాయలకే భోజనాలు



జగదాంబ, నవంబర్ 21,ప్రభాతవార్త

రోగుల సహాయకులకు పది రూపాయలకే భోజనాలు అందించే కార్యక్రమం శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహణలో ఇప్పటికి రెండు వందల రోజులుకు చేరింది.సంస్థ ప్రతిరోజు భోజనాలను సంస్థ మహిళాసభ్యులు ప్రతిరోజు ప్యాకింగ్ చేసి అందిస్తున్నా రు. ఈ సందర ్భంగా రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు మాట్లాడుతూ దూరప్రాంతాల నుండి విచ్చన పేషెంట్లు సహాయకులకు నారాయణసేవ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతిరోజు పది రూపాయలకే ఈ భోజనాలను అందిస్తున్నామని ఈ అవసరం ఇక్కడ అవసరం ఉందని గుర్తించి, రౌండ టేబుల్ సంస్థ సభ్యులు ఈ సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు విక్రాంత్ హనుమంతు, సందీప్‌రెడ్డి, మక్సుద్‌అహ్మద్,కళ్యాణ్ ఆదిత , విరాజ్‌పోలిశెట్టిజేఓజా, అరవిందు,రవినలమోతు, భారత్ కొల్లపూడి , వివేకానంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నాటక పుస్తక ప్రదర్శన

జగదాంబ, నవంబర్ 21, ప్రభాతవార్త

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, నాటక పుస్తక ప్రదర్శనకు రైటర్స్ అకాడమి వ్యవస్థాపకులు, లీడర్ దినపత్రిక సంపాదకులు వి.వి.రమణమూర్తిలు ముగింపు సందర్భంగా మాట్లాడుతూ బాదంగీర్‌సాయి భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఈ నాటక గ్రంథాలయాన్ని స్థాపించడం ఎంతో ఆనందదాయకమన్నారు. అధేవిధంగా నూతనంగా ఈ నాటక రంగంలోనికి వచ్చే వారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని నగరంలో ఉన్నటువంటి నాటక కళకారులు ప్రతి ఒక్కరు విచ్చేసి ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. అలాగే నగరానికి చెందిన మరొక పాత్రికేయుడు, స్మార్ట్ సిటి రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బంగారు అశోక్‌కుమార్ గ్రంథాలయాన్ని సందర్శించి, వారి అభిప్రాయాన్ని తెలియచేస్తు బాదంగీరుసాయిని అభినందించారు. ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు ఈ నాటక గ్రంథాలయాన్ని వీక్షించాలని పిలుపునిచ్చారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భగా ద్వారకానగర్ వైభవ్‌జ్యూయలర్స్ ఎదురుగా గల ఆర్టీసి షాపింగ్ కాంప్లెక్స్‌లో నాటకాల పుస్తకాలు, నాటకాల సాహిత్య పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసామని ఈ 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను, నాటక పుస్తకాల ప్రదర్శనను విజయవంతంచేసి ప్రతిష్టాత్మకమైన (మీ) మన మీడియా ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రా ప్రజలందరికి తెలియచేసిన మీడియా మిత్రులకు,సందర్శించి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# మారుమూల 'వంతమర్రి'లో ఆధార్‌కేంద్రం

కొయ్యూరు, నవంబర్21, ప్రభాతవార్త

మండలంలోని అతిమారుమూల బూదరాళ్లపంచాయితీ వంతమర్రి గ్రామంలో తాత్కాలిక ఆధార్ నమోదు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. మండలంలోని అతిపెద్ద విస్తీర్ణంగల బూదరాళ్ల పంచా యి తీపరిధిలోగల 44 గ్రామాల గిరిజనులకు ఆధార్‌సేవలు అందుబాటులోలేక గతకొంతకాలంగా ఈ మారు మూల గిరిజనులంతా ఇబ్బందులు పడుతున్నారు. దీనితో గతంలో చౌడుపల్లి, చీడిపల్లి గ్రామా లలో కూడా కొన్నాళ్లపాటు తాత్కాలికంగా ఆధార్‌నమోదు కేంద్రం ఏర్పాటుచేసిన విషయం విధితమే. అయితే ఇంకనూ ఆధార్‌సేవలకు నోచుకోని గిరిజనులు ఎక్కువగా ఉండటంతో సోమవారం ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభించారు. ఈ అవకాశాన్ని చుట్టుప్రక్కల ప్రజలు సద్వినియోపర్చుకోవాలని నిర్వాహకులు కోరుతూ, గ్రామవాలంటీర్లంతా సంభంధిత గ్రామగిరిజనులకు సమాచారం అందించాలని కోరుతున్నారు.

## నిబంధనలను ఉల్లంఘించిన 28 స్కూలు ఆటోలపై కేసులు నమోదు



### నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

మాధవధార, నవంబర్ 21, ప్రభాతవార్త

ఈ నెల 1వ తేదీ నుండి ఇప్పటి వరకు జిల్లాలో స్కూలుకు తీసుకుపోవు ఆటోలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అధిక సంఖ్యలో స్కూలు విద్యార్థులను తీసుకోనుపోవుచున్న ఆటోలపై 28 కేసులను నమోదు చేయడం జరిగిందని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు. ఎవ్వరైనా ఆటోలలో అధిక ప్యాసింజర్లను ఎక్కించిన, పరిమితికి మించి స్కూలు విద్యార్థులను తీసుకుపోయిన, ప్రమాదకరమైన రీతిలో ప్రయాణీకులను ఎక్కించిన, నడిపిన వారి వాహనాలను సీజు చేస్తామని తెలియజేయడమైనది. కనుక అందరూ ఇది గమనించి నిబంధనలను పాటించాలని తెలిపారు.

## సత్య కళాశాల విద్యార్థుల ప్రతిభ



మాధవధార, నవంబర్ 21, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ఎస్.పల్లవి, బిఎ ద్వితీయ సంవత్సరం, సిహెచ్ శ్రీలక్ష్మి, బిఎ ప్రథమ సంవత్సరం వీరిద్దరూ 2023 నవంబర్ 17నుంచి 19వ తారీఖు వరకు శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో జరిగిన 10వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంతర్ జిల్లాల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్‌లో వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు. ఎస్ పల్లవి 64కేజీల విభాగంలో బంగారు పతక, సిహెచ్ శ్రీలక్ష్మి 81కేజీల విభాగంలో రజిత పతకం సాధించారు. తైక్వాండో కురేగిలో కుమారి షేక్ నూరున్నిష, బికాం ప్రథమ సంవత్సరం ఆంధ్ర యూనివర్సిటీ గేమ్స్ మరియు స్పోర్ట్స్ 2023-24లో అంతర్ కళాశాలల పోటీలో ప్రథమ స్థానాన్ని పొంది, తరువాత రాజస్థాన్‌లో జున్ జున్‌లో జరిగిన జోన్ పోటీలలో కూడా ప్రథమ స్థానం పొంది జాతీయ స్థాయి అంటే అంతర్ యూనివర్సిటీ పోటీలకు ఎంపిక అయ్యింది. ఈ పోటీలు జనవరి 2024లో జరుగుతాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డా.ఎంశశి భూషణ రావు, కళాశాల ప్రిన్సిపల్ డా.ఎంవి సాయి దేవ మణి, కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్య వేణి వెయిట్ లిఫ్టింగ్ కోచ్ చల్లా రాము కళాశాల అధ్యాపకలు,విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలిపారు. విజేతలకు నగదు బహుమతిని కూడా అందజేశారు.

## భారీ కురుస్తున్న వర్షం.. వరి కోత చేసిన పనలు తరలిస్తున్న గిరిజనులు..



పెదబయలు, నవంబర్ 21,ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు మోస్తారు వర్షం కురిసింది దింతో వ్యసాయదారులైన గిరిజన రైతులు ఆందోళనలో పడ్డారు. నెలరోజుల క్రితం కురవ వలసిన వర్షం అల్పపీడనం కారణంగా హఠాత్తుగా వర్షాలు కురుస్తుండటంతో స్థానిక రైతులు చేతికి వచ్చిన వరిపంట వర్షాల ధాటికి కొట్టుకు పోతుందని ఆందోళన చెందుతున్నారు. వర్షానికి వరి కొత్తలో నీరు ప్రవేశించడంతో కళ్ళనికి వరికట్టలు తరలించడానికి ఇబ్బందులుండటంతో ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. వర్షాలు అధికమైతే వరి నీటి పాలు కాకా తప్పదని అంటున్నారు. కొత్తకోసిన వరి కట్టలు నిల్వ ఉంచుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలంటున్నారు. ఏడాది పాటు కష్టపడి పండించిన వరి వర్షాలతో నీటి పాలైతే కరువులు వస్తాయని స్థానికులంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వ్యవసాయ రైతులను ఆదుకోవాలంటున్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం..



ఎటపాక, నవంబర్ 21, ప్రభాతవార్త

మండల పరిధిలోని సీతాపురం గ్రామంలో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత ఇండియా గ్యాస్‌ను సీతాపురం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు మోదుగు పెరమయ్య ఆధ్వర్యంలో వంశి ఇండియా గ్యాస్ ఉచిత గ్యాస్ కనెక్షన్‌ను బిజెపి నాయకులు నోముల రామారావు పాయం వెంకయ్య చింత దుర్గారావు చేతుల మీదుగా నూట యనాబై ఐదు గ్యాస్ కనెక్షన్‌లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి నోముల రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య మాట్లాడుతూ దేశంలోనే నరేంద్ర మోడీ మహిళలకు పెద్దపీట వేశారని అన్నారు. ప్రతి ఆడ బిడ్డకు కట్టెల పొయ్యి పోయి వంట గ్యాస్‌లు వచ్చాయని అన్నారు. పది కోట్ల యాభై లక్షలు కనెక్షన్లు నిరంతర ప్రక్రియగా మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్స్‌లను దేశం అంతట ఇవ్వడం జరిగిందని అన్నారు. నరేంద్ర మోడీ దేశ మహిళలకు అన్ని రంగాలలో ముందడుగు ఉంచాలని ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఉచిత గ్యాస్ కాకుండా ప్రతి ఆడ కూతురుకు మరుగుదొడ్లు అలాగే చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అన్నారు. ఈ రోజున ప్రతి ఒక్క మహిళలకు నరేంద్ర మోడీ చేసే సేవలను అందరికి అందే విధంగా చూడాలని మరి ఒక దృఢమైన సంకల్పంతో ఇటువంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సింతా దుర్గారావు మహిళా మోర్చా శాంతకుమారి మండల ప్రధాన కార్యదర్శి గుండుపూర్ రమేష్ మండల కార్యదర్శి బియ్యన వెంకట సాయి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ములకలపల్లి రామకృష్ణపాల్గొన్నారు.

## న్యూట్రిషన్‌పై మహిళలకు అవగాహన కార్యక్రమం



పీఎం పాలెం, నవంబర్ 21, ప్రభాతవార్త

వాసవ్యామహిళా మండలి కుషాల్ ప్రోజెక్ట్ ఆధ్వర్యంలో మంగళవారం స్వతంత్రనగర్ పొదుపు సంఘ సభ్యులకు న్యూట్రిషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషక విలువలు కల్గి వున్న రాగి పిండితో హల్వ తయారు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో బాలికల నుండి రుతువిరతి స్త్రీ వరకు సంపూర్ణ ఆరోగ్యం తెలియజేసే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి కుషాల్ ప్రోజెక్ట్ కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ కే.వి.పార్వతి, ఆర్పీ తెంటు మాధవి తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్స్‌ను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

పీఎం పాలెం, నవంబర్ 21, ప్రభాతవార్త



డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి అధ్యక్షతన ఆర్ట్ సరోగసి బృందంతో కలిసి కుటుంబ ఐవిఎఫ్ కేంద్రం (ఆర్ట్ లెవెల్-2, ఆర్ట్ బ్యాంక్, సరోగసి), అక్షయ హాస్పిటల్ (ఆర్ట్ లెవెల్-2, ఆర్ట్ బ్యాంక్, సరోగసి), శ్రీ కృష్ణ హెల్త్ సెంటర్ (ఆర్ట్ లెవెల్-2), శివ ఐవిఎఫ్ కేంద్రం (ఆర్ట్ లెవెల్-2, ఆర్ట్ బ్యాంక్)లను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.పి.జగదీశ్వర రావు వారు సదరు కేంద్రముల వారికి పలు సూచనలు చేసారు. ఆపరేషన్ థియేటర్, వార్డ్, స్కానింగ్ మెషిన్ తనిఖీ చేసారు. ఈ పై ఆసుపత్రులు ఆర్ట్ కేంద్రముల నిర్వహణకు అనుమతులు కలవో లేవో అని డాక్టర్స్, స్టాఫ్ విద్యార్హతలు, ల్యాబ్ పరికరములు పరిశీలించి తగు సలహాలు ఇచ్చారు. ఈ పరీక్షలకు వచ్చే పేదవారికి కూడా ఫీజు తగ్గించి తీసుకోవాలని కోరారు. ఈ తనిఖీ బృందంలో డా.గీతా వందన, డా.శోభశ్రీ, ఎల్.వి.రమణి, గాయత్రి వెల్ఫేర్, డా.బి.ఉమావతి, విమెన్ హెల్త్ అధికారి, బి.నాగేశ్వరరావు, డెమో, కె.శివాజీ, మానిటరింగ్ కన్సల్టెంట్ మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు వివరించడమే పల్లెకు పోదాం కార్యక్రమం

### అల్లూరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్



గూడెంకొత్తవీధి,నవంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాలలో ప్రజలకు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల ముందుకు వెళ్లి వారికి తెలియజేయడానికే పల్లెకు పోదాం పల్లెనిద్ర కార్యక్రమా లను ఏర్పాటు చేయడం జరిగిందని అల్లూరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ అన్నారు. మండలంలోని పెదవలస గ్రామ సచివాలయ పరిధిలో ఆయన పల్లెకు పోదాం పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల వ్యవధిలో గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైఎస్ఆర్సిపి పార్టీ ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని వీటిని ప్రజల ముందుకు తీసుకొని వెళ్లడం లక్ష్యంగా పథకాల లబ్ధి పొందని వారు ఉంటే వారి వివరాలను సేకరించడానికే పల్లెకు పోదాం కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని ఆయన అన్నారు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాలలో అనేక సంక్షేమ పథకాలను పెట్టి ఎటువంటి అవినీతి అవకతవకలకు అవకాశం లేకుండా నేరుగా ప్రజలకే పథకాలు అందే విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా ఈ పథకాలను లబ్ధిదారులకు నిరాటంకంగా అందే చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజలు సంతృప్తితో రాబోయే ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గెలిపించి రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పగ్గాలు చేపట్టే విధంగా ప్రజా మద్దతు కూడా కట్టడానికి ఇందులో తిరిగి ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తెలియజేయడమే కాకుండా వారి మద్దతు కూడా తీసుకోవాలని ప్రతి సచివాలయ పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా ఏ సచివాలయం పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమం జరిగితే ఆ సచివాలయం పరిధిలో ఉండే గ్రామాలలోని పల్లెనిద్ర కార్యక్రమాన్ని అమలు చేస్తూ ఆయా గ్రామాలలో ఉన్న ప్రజలతో ప్రభుత్వం అమలు చేసే పథకాలను తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెదవలస గ్రామసచివాలయ సర్పంచ్ వంశీకృష్ణ పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ వైయస్సార్ పార్టీ నాయకులు గిరిబాబు అంజనేయులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో బాబా యువజన దినోత్సవ వేడుకలు



మాడుగుల, నవంబర్ 21, ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 98వ జన్మదిన వేడుకలలో భాగంగా మంగళవారం యువజన దినోత్సవం సందర్భంగా మాడుగుల సమితి దత్తత గ్రామం రాంచంద్రపురంలో స్వామివారి నమసంకీర్తన, గ్రామంలో ప్రజలకు స్వామివారి ఫోటో, వీబుది, ఫలహారం మిఠాయిలు పంపిణి చేసి అందరిని స్వామి పుట్టినరోజు వేడుకలలో పాల్గొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ పి,బలరాం, సేవాదళ్ కోఆర్డినేటర్ కే రాజుకొండ, యువజన సేవాదళ్ కో-ఆర్డినేటర్ పి.శివరామ క్రిష్ణ పాల్గొన్నారు.

## బ్రాహ్మణులను కించపరిచిన సుబ్బరాజుపై చర్యలు తీసుకోవాలి

చోడవరం, నవంబర్ 21, ప్రభాతవార్త

బ్రాహ్మణ, పురోహిత జీవనాధార వృత్తులపై వాఖ్యలను ఖండిస్తూ ఏ.పి. ప్రైవేట్ అర్చక, పురోహిత సంఘం విశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చామర్తి కేశవాచార్యులు, పిళ్ళా అరుణ్ కుమార్ శర్మ మంగళవారం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు.వివాహ సంబంధాలు, వేద మంత్రాలు, నిశ్చితార్థం తదితర శుభ కార్యక్రమాల విషయంలో బ్రాహ్మణుడుపై పెనుమత్స సుబ్బరాజు చేసిన విమర్శలు సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ అవుతున్నాయి. దీనిపై తీవ్రంగా స్పందించిన అర్చక పురోహిత సంఘాలు, బ్రాహ్మణ వృత్తుల పై వాఖ్యలు తమ జీవనాధారాన్ని దెబ్బ తీసే విధంగా ఉన్నాయని, ఇటువంటి అంశాలను జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించి, బ్రాహ్మణులు వారి వృత్తులు పై హేయమైన వాఖ్యలు చేసిన సుబ్బరాజు పై క్రిమినల్ చర్యలు తీసుకోవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు. పురోహిత వృత్తి, పురోహితుల మీద దుష్ప్రచారం సమాజానికి తప్పుడు సూచనలు ఇవ్వడం, వివాహ, ఉపనయన, బారశాల మొ.. శుభ కార్యక్రమాల పట్ల హేళనగా మాట్లాడుటను ఏ.పి.ప్రైవేట్ అర్చక, పురోహిత సంఘం ఖండిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

## ఉచిత కుట్టు యంత్ర శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

చోడవరం, నవంబర్ 21, ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగ కల్పనలో భాగంగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు యంత్రం ఆపరేషన్, టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కోర్స్‌కి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. అయితే మహిళలకు మాత్రమే ఈ శిక్షణ అందించబడుననీ, ఆసక్తిగల అభ్యర్థులు తమ పేర్లను చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి తరగతులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. వివరాలకు ఈ క్రింది నెంబర్ కు సంప్రదించాలన్నారు.

## గుమ్మాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న పైలా

మాడుగుల నవంబర్ 21, ప్రభాతవార్త



కె కోటపాడు మండలం ఎ కోడూరు పంచాయతీ పొడుగుపాలెం గుమ్మాలమ్మ అమ్మవారినీ మంగళవారం మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలప్రసాదరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గుడి దగ్గర సూరెడ్డి కల్లాలలో కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. గతంలో అమ్మవారి గుడి నిర్మాణానికి రూ.30వేల ఆర్థిక సహాయం అందజేసిన పైలాను గ్రామస్తులు కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం కార్యక్రమంను తిలకించారు. ఈ కార్యక్రమంలో లెక్కల ముత్యాలనాయుడు (మనసుబు), సూరెడ్డి కుల్లయ్య, సూరెడ్డి దేముడు నాయుడు,సురెడ్డి శ్యామ్, సింగన్నదొరపాలెం సర్పంచ్ వెలగల పైడం నాయుడు, కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మంగళపురం ఆనకట్టకు ఎంపీ శంకుస్థాపన



చోడవరం నవంబర్ 21, ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గ పరిధిలో బుచ్చయ్యపేట మండలం మంగళాపురం గ్రామంలో 40 లక్షల ఎంపీ నిధులతో నిర్మించనున్న మంగళాపురం రిజర్వాయర్ ఆనకట్టుకి మంగళవారం అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు బిసెట్టి వెంకట సత్యవతి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ భూమి పూజ నిర్వహించారు.డాక్టర్ విష్ణుమూర్తి ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మంగళపురం గ్రామ ప్రజలు ఆనకట్టు నిర్మాణం కోసం గతంలో కలవడం జరిగిందని స్థానిక శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ సూచనలతో ఆనకట్టు నిర్మాణానికి ఎంపీ నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ ఆనకట్టు నిర్మాణం వలన చోడవరం మాడుగులలో ఉన్న 8 గ్రామాలకు చెందిన రైతులకు సుమారు 1000 ఎకరాల సాగుభూమికి నీరు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళాపురం గ్రామ సర్పంచ్ కంటే పద్మ రేఖ, రామరాజుపేట గ్రామ సర్పంచ్ యల్లపు విజయకుమారి, లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ లక్ష్మీ గణపతి నాయుడు, మండల అధ్యక్షుడు జోగా దొండ బాబు, జడ్పీటీసీ దొండ రాంబాబు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏరువాక సత్య రావు, ఎంపీపీ నాగేశ్వరి, మాజీ ప్రెసిడెంట్ కొరబిల్లి కుర్మారావు, చోడవరం నియోజకవర్గం జడ్పీటీసీలు, ఎంపీపీ లు,ఎంపీటీసీ లు,వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిపై కఠిన చర్యలు తీసుకోవాలి

యలమంచిలి, నవంబర్ 21, ప్రభాతవార్త



గంజాయిపై కఠిన చర్యలు తీసుకోవాలని సమావేశాల్లో ఎస్ఈబి అధికారులను కోరుతున్నా కనీసం ఒక్క కేసు కూడా నమోదు చేయకపోవడం దురదృష్టకరమని ఎంపీపీ గోవింద్ అన్నారు. యలమంచిలి పట్టణంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ బోదుపు గోవింద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ అధికారులతో పాటు మండలంలో గల సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సర్వేలోని చాలా లోటుపాట్లు జరుగుతున్నాయని మండలంలో గల సర్పంచులు సమావేశంలో అధికారులకు దృష్టికి తీసుకువచ్చారు. కనీసం భూమి కూడా లేని వారికి 20 సెంట్లు భూమి ఉన్నట్లు పట్టాలు ఇచ్చారని వాటి వల్ల చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అలా తీసుకున్న వారు బ్యాంకుల్లో కూడా రుణాలు పొందుతున్నారని సర్పంచులు సమావేశంలో తహశీల్దార్ రాణి అమ్మాజీని అడిగారు దీనిపై తహశీల్దార్ స్పందిస్తూ సర్వేపై సమగ్ర విచారణ చేపడతామని తిరిగి ఇది సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఎక్కడైనా పొరపాట్లు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం ఎంపీపీ బోదుపు గోవింద్ ఎస్ఈబి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ గత సంవత్సరం కాలం నుండి సమావేశాల్లో గంజాయి పై అడుగుతున్న సరియైన సమాచారం ఇవ్వడం లేదని ప్రభుత్వానికి దీనిపై చాలా చెడ్డ పేరు వస్తుందని దీనిపై దృష్టి చేయాలని సూచించారు. యువత ఈ గంజాయి మత్తు వల్ల ప్రమాదంలోకి వెళ్తున్నారని ఇటువంటిది ఎక్కడ జరిగిన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఈబి అధికారులను కోరారు. ఈ సమావేశంలో అత్యంత సర్పంచులు అధికారులను పలు విషయములపై ప్రశ్నించారు. ప్రధానంగా రెండు సంవత్సరాల నుండి రోడ్లు వేస్తామని కాలవలు నిర్మిస్తున్నామని ట్యాంకులు కడతామని చెబుతున్నారని కానీ పనులు ఎక్కడా జరగడం లేదని సర్పంచ్ సమావేశంలో దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే గ్రామం పర్యటించినప్పుడు రోడ్లు కాలవలు నిర్మాణం చేపడతారని చెప్పారని వెంటనే తర్వాత రోజు అధికారులు వచ్చి అక్కడ ఫోటోలు దిగి వెళ్లారే తప్ప అప్పుడు వచ్చి కాలువలు గాని రోడ్లు గాని నిర్మించలేదని వాపోయారు తక్షణం వాటర్ ట్యాంకు స్మశాన వాటికను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శేషు జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి ఎంపీడీవో సర్పంచులు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.


## వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ సరఫరాకు నేడు, రేపు అంతరాయం

యలమంచిలి, నవంబర్ 21, ప్రభాతవార్త

132 కె.వి పెద్దాపురం పాయకరావుపేట పరిధిలో మరమ్మత్తులు నిమిత్తం 22, 23 తేదీలలో యలమంచిలి మండలం ఎస్.రాయవరం మండలంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిలిపివేయబడినని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ డివిజన్ కె.రాజశేఖర్ తెలియజేశారు. అవకాశం ఉన్నచోట ప్రత్యామ్నాయంగా ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా చేయబడిన వినియోధాలు సహకరించవలసిందిగా కోరారు.

## గడప వద్దకే సంక్షేమ పథకాలు :ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

హుకుంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త



సిఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో గడప వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నా యని, వీటి ద్వారా ప్రతీ గిరిజన పేదవాడికి మేలు జరుగుతోందని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి, పల్లెకు పోదం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మట్టుజోరులో ఆయన స్థానిక నాయకులతో కలిస పర్యటించారు. ఈ నేపథ్యంలో సచివాలయ కేంద్రాంలో సంక్షేమ పథకాల బోర్డును అవిష్కారించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శమావేశంలో ఆయన మాట్లాడుతు గిరిజనుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాలు అందించడమే కాకుండా, వాలింటిర్, సచివలయ వ్యవస్థ ద్వారా గ్రామ స్థాయిలోనే అన్ని రకాల సమస్యలు పరిస్కారం అవుతుందన్నారు. పంచాయితీ పరిధిలో ప్రజలకు పంపిణి చేసిన పథకాల కర్చు రూ.8కోట్ల 18 లక్షల 68 వేల 752 రూపాయలు పథకాల ప్రభుత్వం కర్చు చేసిందన్నారు. అంతేకాకుండా. గ్రామలభి వృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జేడ్పిటీసీ సభ్యుడు రేగం మత్యలింగం, పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినాయ్, జేసీయస్ మండల ఇంచార్జీ కే.రామకృష్ణా, స్థానిక సర్పంచ్ సీదరి సాంభ, నాయకులు మురళి, కోటిబాబు, సింహాచలం, సుబ్బారావు, చప్పల మహేష్, రాజరావు పాల్గోన్నారు.

## వైఎస్సార్ బీమా పథకంతో ఆర్థిక సహాయం



హుకుంపేట, నవంబర్ 21, ప్రభాతవార్త

మండలంలోని బాకూరు పంచాయతీ గోప్పుల పాలెం గ్రామానికి చెందిన చెదల పైడన్న అనే కల్లుగీత కార్మికుడు చెట్టు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి జూన్ నెలలో మృతి చెందాడు. కుటుంబ యజమాని అయిన పైడన్న మృతి చెందడంతో వారి కుటుంబీకులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. దీంతో ప్రభు త్వం నుండి వైఎస్సార్ బీమా పథకం కింద రూ.5 లక్షల చెక్కులు స్థానిక ఎంపీపీ కూడా రాజబాబు చేతుల మీదుగా మంగళవారం మృతుడి భార్య రాజులమ్మకు అందజేశారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి వైఎస్సార్ బీమా పథకం ద్వారా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎంపీపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరావు, వైఎస్సార్ బీమా డీపీఎం రమణి, వెలుగు ఏపీఎం చిన్నారావు, వైఎస్ఆర్ బీమా ఎంఓ టి.గుజ్జల చంద్రశేఖర్, బాకూరు సంక్షేమ సహాయకులు కే.కామేశ్వర రావు, సచివాలయం కార్యదర్శి జి.అశోక్ కుమార్, అధికారులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుడికి న్యాయం చేయాలి

నర్సీపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త



అగ్రకులస్థుల చేతిలో తీవ్రంగా గాయపడ్డ రావికమతం మండలం మర్రివలస గ్రామానికి చెందిన వారా కన్నయ్య (నాయుడు)కు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. మంగళవారం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పెద్దోడు లోవరాజు, గౌరవ అధ్యక్షులు డిసిహెచ్. రాజబాబులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితుడికి న్యాయం జరిగే వరకూ తమ పార్టీ, దళిత హక్కుల పోరాట సమితి అండగా ఉంటుందన్నారు. తీవ్రమైన గాయాలతో బాధపడుతున్న బాధితునికి మెరుగైన వైద్య అందించాలని, బాధితునికి 10 లక్షల ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అలాగే బాధితుల కుటుంబానికి రెండు ఎకరాల వ్యవసాయ భూమిని ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, నిందితులపై ఎస్సీ, ఎస్టీ హత్యా నేరం, హత్య ప్రయత్నం కింద కేసును నమోదు చేసి కఠినంగా శిక్షించి, ఇటువంటి దాడులపై కఠినమైన శిక్షలు విధించాలని, ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని రక్షించాలని డీఎస్పీని కోరామని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రామునాయుడు, జి.గురుబాబు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పెద్దోడులో రాజు, సహాయ కార్యదర్శి పి.కృష్ణ పాల్గొన్నారు.

## ఉత్తమ డిపో మేనేజర్ ధీరజ్



నర్సీపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

నర్సీపట్నం ఆర్టీసి డిపో మేనేజర్ ధీరజ్ ఉత్తమ డిపో మేనేజర్ అవార్డు అందుకున్నారు. దసరా మహోత్సవాలు సందర్భంగా నర్సీపట్నం నుండి మెరుగైన సేవలందించుట ద్వారా విజయనగరం జోన్-1లో అత్యధిక ఆదాయం రావడానికి కృషి చేసి నర్సీపట్నం డిపోకు అక్టోబర్ 25, 26 తేదీల్లో వరుసగా 102 శాతం ఆక్యుపేషన్ రేషియో సాధించినందుకు ఉత్తమ డిపో మేనేజర్ ఎంఎస్. ధీరజ్కు విజయవాడలో ఏపిఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు కార్యాలయంలో ప్రశంసాపత్రం, నగదు పురస్కారం. అందుకున్నారు.

## నర్సీపట్నంలో బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు



నర్సీపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ 19వ వార్డు కొత్తబైపురెడ్డిపాలెంలో మంగళవారం జరుగుతున్న బాల్యవివాహాన్ని ఐసిడిఎస్ సిడిపిఒ మేరీ సువార్త నిలిపివేశారు. 21 ఏళ్లు నిండని యువకుడికి వివాహం జరుగుతున్న నేపథ్యంలో వాలంటీర్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఐసీడీఎస్ అధికారులు అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ బాల్య వివాహంతో జరిగే అనర్థాలను వివరించారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## చోద్యంలో మళ్లీ జగనే కావాలి



గొలుగొండ, నవంబర్ 21, ప్రభాతవార్త

ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే కావాలి అంటూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం చోద్యం సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం సమావేశంలో మళ్లీ జగనే ఎందుకు కావాలో వివరించారు. మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ ముఖ్యమంత్రిగా ఉండడం ఎంత అవసరమో తెలియజేసేందుకు ఏమ్మెల్యే పెట్ల ఉమాశంకర్గణేష్ ఆదేశాలతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హతను బట్టి ఏ సిఫార్సు లేకుండా ఇంటికి చేరే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశారన్నారు. ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని మరల సీఎంను చేసేందుకు ప్రజలంతా పట్టుదలతో పనిచేయాలన్నారు. అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఎన్ని కుట్రలు చేసినా మాకు జగనే సీఎంగా కావాలనే దృఢ సంకల్పంతో ప్రజలంతా జగన్ వెంట నడిచేందుకు సిద్ధమవ్వాలన్నారు. ఐదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలతో పాటు కొత్త హామీలను కూడా నూరు శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం ప్రజలు మధ్య ప్రజా ప్రతినిధులు వారధులుగా నిలిచి నిత్యం ప్రజల్లో ఉంటూ పాటుపడుతున్నారని గుర్తు చేశారు. ఇంతటి సంక్షేమ పాలన ఇంత ప్రజాదరణ మునిపెన్నడు ఏ ప్రభుత్వాలు అందించలేదన్నారు. ప్రజలంతా గమనించాలని ఇటువంటి దళారీలు లేకుండా నేరుగా ఇంటికే సంక్షేమం చేరుతుందని తెలిపారు. అలాగే గ్రామ వాలంటీర్ల ద్వారా వివరాలు సేకరించి సచివాలయాలకు అందజేస్తున్నారని అన్నారు. ఏమైందిప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బొందల రాజు పాల్గొన్నారు.

## కోటవురట్ల పోలీస్ స్టేషను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

### ప్రమాదాల అదుపునకు ప్రత్యేక చర్యలు చేపట్టిన ఎస్పీ

కోటవురట్ల, నవంబర్ 21, ప్రభాతవార్త



కోటవురట్ల మండలం స్థానిక పోలీసు స్టేషను మంగళవారం జిల్లా ఎస్పీ. మురళీకృష్ణ సందర్శించి స్టేషను ప్రాంగణం, ప్రాపర్టీ రూం, రిసెప్షన్ రూమ్ పరిశీలించి స్టేషను రికార్డులు, సిడి ఫైల్స్ తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల్లో దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి నిందితులకు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం తగ్గుముఖం పట్టాయని, ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ ఎక్కువ కేసులు నమోదు చేయడం, ప్రజలు మరియు స్కూల్, కాలేజ్ విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన కల్పించడం మరియు ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పని చేయడంతో తగ్గుముఖం పట్టాయని తెలిపారు. సైబర్ క్రైమ్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఓటిపి ఎవరైనా అడిగిన చెప్పకూడదని, మోసపోరితమైన లింకులను నొక్కవద్దని, ఉద్యోగాలు ఇస్తామని మరియు సులభంగా అప్పు వస్తుందనే ఉద్దేశంతో లోన్‌యాప్ ద్వారా అప్పులు తీసుకోవడం తదితర ఇంటర్నెట్ ఆధారంగా జరిగే మోసాలకు గురికావద్దని తెలిపారు. నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్, నక్కపల్లి సర్కిల్ సిఐ అప్పన్న, కోటవురట్ల ఎస్సై జి.నారాయణరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యవరంలో ఎమ్మెల్యే బాబురావుకు వైసీపీ శ్రేణుల ఘన సన్మానం

పాయకరావుపేట, నవంబర్ 21,ప్రభాతవార్త



ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి విశాఖ జిల్లా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో మండలంలోని సత్యవరం గ్రామంలో సోమవారం పర్యటించిన ఎమ్మెల్యే బాబురావును వైసీపీ శ్రేణులు ఘనంగా సత్కరించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా సత్యవరం గ్రామంలో విస్తృత పర్యటన చెబట్టిన ఎమ్మెల్యే బాబురావును మండల వైసీపీ అధ్యక్షులు చిక్కాల రామారావు అధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పలువురు పుష్పగుచ్ఛం అందజేసే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాబురావు మాట్లాడుతూ గ్రామస్తులు సహా పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమాన గణం తన పట్ల చూపిస్తున్న ఆధరాభిమానాలను ఎన్నడూ మరువజాలని కితాబు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, జడ్పీటీసీ లంక సూరిబాబు, అనకాపల్లి జిల్లా ప్రసార కమిటీ అధ్యక్షులు దగుపల్లి సాయి,మండల వైసీపీ నాయకులు, పాయకరావుపేట ఉప సర్పంచ్ జగతా శ్రీనివాసరావు, రాష్ట్ర మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ చోడపల్లి శ్రీనివాసరావు, పాయకరావుపేట నియోజవర్గం సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ, నక్కపల్లి మండల వైసిపి అధ్యక్షులు శీరం నరసింహమూర్తి, పిఎసిఎస్ చైర్మన్ దేవవరేపు రాజేష్ కన్నా,సర్పంచ్‌లు సెక్యూరిటీ రాము వంగలపూడి రామారావు పన్నీర్ బాబ్జి మేడిశెట్టి రామ గోవిందు కూడా కోటేశ్వరరావు గడ్డంమూడి శ్రీనివాసరావు ఎంపీటీసీలు కొతం నరేష్, ఎగదాసు శ్రీదేవి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దేవవరపు వెంకటేశ్వరరావు, సత్యవరం వైసీపీ నాయకులు గూటూరు వెంకటేశ్వర రావు సహా ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పలువురు పాల్గొన్నారు.

# మచ్చలేని చంద్రుడు చంద్రబాబు- ఇక వేట మొదలు

## మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



శృంగవరపుకోట, నవంబర్ 21 ప్రభాతవార్త

మచ్చలేని చంద్రుడు టీడీపీ అధినేత చంద్రబాబు అని ఇక వైసిపి ప్రభుత్వంపై వేట మొదలవుతుందని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. దివంగత నేత మాజీ మంత్రి కోళ్ళ అప్పలనాయుడు జ్ఞాపకార్థం, ఆయన సతీమణి కోళ్ళ పైడితల్లమ్మ ఆశీస్సులతో మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పలరాంప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్.కోటలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన అన్నాక్యాంటీన్ మంగళవారం నాటికి 111వ రోజుకు చేరుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అన్నా క్యాంటీన్ వద్ద ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం నిరుపేదలకు ఆయన చేతుల మీదుగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అయ్యన్న విలకర్లతో మాట్లాడుతూ చంద్రబాబును నేరుగా ఎదుర్కోలేక ఆయనపై వైసిపి ప్రభుత్వం లేనిపోని అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టులకు పాల్పడిందని ఆరోపించారు. ఇప్పటి వరకు చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులలో ఆరోపణలే తప్పా ఏ ఒక్కటీ సాక్ష్యాధారాలతో వైసిపి ప్రభుత్వం నిరూపించలేక పోయిందన్నారు. సైకో జగన్ కళ్లలో ఆనందం కోసమే చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారని ఆయన ఆరోపించారు. అందుకే చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసిందని త్వరలో ఆయన నిర్దోషిగా నిరూపించుకుంటారని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలోని రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్‌లను ఏర్పాటు చేసి నిరుపేదలకు ఆకలి తీర్చామని సైకో జగన్ ప్రభుత్వం వచ్చి అన్నాక్యాంటీన్‌లను ఎత్తివేసి నిరుపేదల కడుపులను కాల్చి వారి ఉసురుపోకున్నాడని ఆయన ఆరోపించారు. రానున్న ఎన్నిల్లో టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అప్పుడు రాష్ట్రంలో మళ్లీ అన్నా క్యాంటీన్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, ఎస్.కోట నియోజకవర్గ నాయకుడు రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపిపి రమణాజీ, టీడీపీ నాయకులు మల్లేశ్వరరావు, ఐ.శ్రీనురాజు, బీశెట్టి అరుణ, సి.హెచ్ కిరణ్ ,వబ్బిన సన్యాసినాయుడు, టీడీపీ, జనసేన కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఫలాలు అర్హులు అందరూ అందుకోవాలి

రామభద్రపురం, నవంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని బుసాయివలస గ్రామంలో గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతీ పేదవాడికి జగనన్న పథకాలు మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి ఏ ఏ పథకాలు అందుతున్నాయో బుక్‌లెట్ ద్వారా తెలుసుకుంటున్నారు. దీనికి ముందు గ్రామంలో నిర్మించిన భారత నిర్మాణ సేవ కేంద్రం, విలేజ్ క్లినిక్, రైతుభరోసా కేంద్రం ప్రారంభం చేశారు. మళ్ళీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలని ప్రతి పేదవాడు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డబ్ల్యు.వి.ఎల్.ఎన్.రాయులు ప్రముఖ కాంట్రాక్టర్, బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌చార్జి శంబంగి వేణుగోపాల్‌నాయుడు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, మండల అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు, చింతల సింహచలం నాయుడు, కె.చంద్రశేఖర్, పట్టి గుల్ల ఏకనాద్, నాగిరెడ్డి కామేశ్వరరావు, కనికమేర అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎగువ తాడికొండలో ఉచిత వైద్య శిబిరం

గుమ్మలక్ష్మీపురం, నవంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని మారుమూల గిరిశిఖర గ్రామమైన ఎగువ తాడికొండలో రాఫా పౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మధు శ్రీ వైద్య కేర్ వైద్యులు డాక్టర్ రవికుమార్ పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరానికి లప్పటి, వాడబాయ్, సి.హెచ్.భద్ర, అడ్డంగి జంగడిభద్ర, వామాసి, తాడికొండ తదితర గ్రామాల నుంచి గిరిజన ప్రజలు హాజరై ఉచిత వైద్య సేవలను పొందారు. ఈ కార్యక్రమంలో రాపా పౌండేషన్ డైరెక్టర్ ప్రవీణ్ కంటి మహంతి, ప్రతినిది పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# డివిఎం పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

పార్వతీపురం, నవంబర్ 21 ప్రభాతవార్త



విద్యార్థుల విద్యా స్థాయిలను పర్యవేక్షించేందుకు ప్రతీ ఉన్నత పాఠశాలకు ప్రత్యేక అధికారులు, దత్తత అధికారులను నియమించినట్లు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. నిశాంత్‌కుమార్ స్వయంగా పార్వతీపురంలోని డివిఎం మున్సిపల్ హైస్కూల్ని దత్తత తీసుకున్నారు. మంగళవారం ఆయన పాఠశాలను సందర్శించి 9,10 తరగతుల విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ఆయన ఉపాధ్యాయునిగా మారి గణితాన్ని బోధించారు. పఠనా నైపుణ్యాలను పరీక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్‌కు ఉపయోగపడేలా చక్కగా బోధించాలని సూచించారు. బోధనలో నిబద్ధత అద్భుత ఫలితాలు సాధిస్తుందని ఆయన ఉద్బోధించారు. పిల్లలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చదువుపై ఏకాగ్రత పెంచుకోవాలని, జ్ఞానాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. జ్ఞానం అందరికీ ఒకేలా ఉంటాయని, కష్టపడటంలో వ్యత్యాసాలు వల్ల ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. గత ఏడాది మాదిరిగానే జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని, అందుకు ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక బాధ్యత వహించాలని విజ్ఞప్తి చేశారు. దత్తత తీసుకున్న అధికారులు తమ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు మంచి ఫలితాలు సాధించుటకు శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.ప్రేమకుమార్, ప్రదానోపాధ్యాయులు బి.గోవిందరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమావేశ ప్రాంగణం పరిశీలన

బొబ్బిలి, నవంబర్ 21 ప్రభాతవార్త

ఈనెల 23 న ప్రజా సాధికార బస్సు యాత్ర విజయవంతం చేయాలని రాష్ట్ర శాసన మండలి సభ్యులు ,లేళ్ళ బుచ్చిరెడ్డి, రాష్ట్ర నవరత్నాల ఎడ్యుక్యూటీవ్ డైరెక్టర్ నారాయణ రావు ఎంపి బెల్లాన చంద్రశేఖర్ బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు పిలుపునిచ్చారు. బస్సు యాత్ర ఏర్పాట్లను మంగళవారం వైసీపీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ 23న జరగబోవు బస్సు యాత్రకు ముందు రామభద్రపురంలో పార్టీ కార్యలయం వద్ద మంత్రులు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడతారని, అనంతరం బస్సు యాత్ర ఉంటుందని తెలిపారు. అనంతం గ్రోత్ సెంటరలో సహారా పరిశ్రమ వద్ద మధ్యాహ్న బోజనం అనంతరం జరిగే సభలో మంత్రి ధర్మాన ప్రసాదురావు ,బూడి ముత్యాలనాయుడు, రాజన్నదొర, వైవి సుబ్బారెడ్డి, ఎంపి బెల్లాన చంద్ర శేఖర్‌రావు, మజ్జిశ్రీనివాసరావు, తదితర నాయకులు పాల్గొంటారని అన్నారు.

# న్యూరో సైన్స్‌కు పెరుగుతున్న ప్రాధాన్యత : సెంచూరియన్ రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి

నెల్లిమర్ల, నవంబరు 21 ప్రభాతవార్త




ప్రస్తుత రోజుల్లో న్యూరో సైన్స్‌కు ప్రాధాన్యత రోజు రోజుకు పెరుగుతున్నదని రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి అన్నారు. 'సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన న్యూరో సైన్స్ అండ్ కాగ్నిటివ్ అప్రోచెస్' అనే పేరుతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సదస్సు యువతకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. హైదరాబాద్ ఐఐటికి చెందిన ప్రధాన వక్త కనాల సుధేష్ణ మాట్లాడుతూ మనస్తత్వం అంచనా వేయడంలోనూ, వత్తిడి అధిగమించడంలోనూ ఈ శాస్త్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సిసిసిడిసి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త డీన్ ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్ ఆచార్యులు, అసిఫ్, బెనర్జీ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు

# పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



గరుగుబిల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త

వార్షిక తనిఖీల్లో గరుగుబిల్లి పోలీస్‌స్టేషన్‌కు మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ముందుగా సిబ్బంది నుంచి గౌరవవందనం స్వీకరించి, పోలీస్‌స్టేషన్‌లోని ఎస్‌హెచ్‌ఒ, రైటర్, సిబ్బంది గదులను, కేస్ ప్రాపర్టీ భద్రపరిచిన గదులు, స్టేషన్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న కేసులను, క్రైమ్ రికార్డులను, కేసు నమోదు మొదలు, కోర్టు డిస్పోజల్ వరకు గ్రేస్/నాన్ గ్రేస్ కేసుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి పెండింగ్ కేసుల దర్యాప్తు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, చీటింగ్, ఇతర కేసుల సిడి ఫైల్స్, పెండింగ్ ట్రాయల్ కేసుల ఫైళ్ళు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్ ప్రాపర్టీ రిజిస్టర్, కోర్టుకు సంబంధించిన రికార్డ్స్, ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసులలో దర్యాప్తు జరుగుతున్న విధానం, పురోగతి ఆరా తీసి, సదరు కేసులు చేదింపునకు దోహదపడే దర్యాప్తు విది విధానాలప దిశా నిర్దేశం చేశారు. అనంతరం పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ మమేకమై గ్రీవెన్సు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన మేరంగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.ప్రసాద్, గరుగుబిల్లి ఎస్.ఐ ఎం.రాజీవ్, పోలీస్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిస కావద్దు

మెంటాడ, నవంబర్ 21 ప్రభాతవార్త




మండలంలోని ఆంద్ర లోతుగెడ్డ గ్రామాలలో మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం అవుతాయని గజపతినగరం ఈబిఎస్ఐ అప్పారావు అన్నారు. ఓ యువతి యువకులారా మేలుకోండి మీ జీవితాలు నాశనం చేసుకోవద్దని మంగళవారం గజపతినగరం ఎస్ఈబి సర్కిల్ పరిధిలోగల ఆంద్ర, లోతుగెడ్డతో పాటు పలు గిరిజన గ్రామాల్లో ఎఎస్పీ వెంకటరావు ఆదేశాల మేరకు గజపతినగరం సి.ఐ ఎం.విజయలక్ష్మి ఆధ్వర్యంలో పరివర్తన కార్యక్రమం జరిగింది. నాటుసారా, గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను ఎస్.ఐ అప్పారావు గిరిజనులకు సమగ్రంగా వివరించారు.

# వైఎస్సార్ పొలంబడి రైతులకు ఎంతో దోహదపడుతుంది

పాచిపెంట, నవంబర్ 21 ప్రభాతవార్త



డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం రైతులకి ఎంతో దోహదపడుతుందని మండల వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. మంగళవారం మండలంలో మాతుమూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వివిధ పంటలపై సంపూర్ణ పరిజ్ఞానాన్ని అందించాలని ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసినదే డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం చేపట్టారని అనానరు. కాబటి రైతులందరూ పాల్గొని రబీ సీజనల్లో మొక్కజొన్న పంటపై పొలంబడిని విజయవంతం చేయాలని వ్యవసాయ అధికారి కోరారు. ప్రస్తుతం రైతులు అవలంబిస్తున్న పద్ధతులపై 30 మంది ఎంపిక చేసిన పొలంబడి రైతులను, పదిమంది పొలంబడిలో పాల్గొనని రైతులు వ్యవసాయ పద్దతులపై ప్రాథమిక సర్వే జరుపబడుతుందని అనంతరం వారి విషయ పరిజ్ఞానంపై ప్రీ బ్యాలెట్ టెస్ట్ నిర్వహించబడి తదుపరి 14 వారాల పాటు పొలంబడి కార్యక్రమం నిర్వహించి పంటప పూర్తి అవగాహన వచ్చే విధంగా వివిధ అంశాలపై చర్చ జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ ప్రతినిధి బోను ధనంజయరావు మాట్లాడుతూ గ్రామంలో పంటల స్థితిగతుల్లో మార్పు తేవడానికి డాక్టర వైఎస్సార్ పొలంబడి ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులందరూ విశేషంగా పాల్గొనాలని విచక్షణ రహితంగా ఎరువులు పురుగు మందుల వాడకం తగ్గించాలని కోరారు. గ్రామ వ్యవసాయ సలహ మండలి చైర్మన్ సెనగల సింహచలం మాట్లాడుతూ రైతులు కేవలం రసాయన ఎరువులు మీద ఆధారపడకుండా రసాయన ఎరువులతో పాటుగా సేంద్రీయ ఎరువులను కూడా మిళితం చేసి వినియోగించుకుంటే ఆరోగ్యవంతమైన పంటతో పాటు భూమి ఆరోగ్యం కూడా బాగుపడుతుందని తెలిపారు. ఎంపిటిసి ప్రతినిధి మూకల అప్పారావు కార్యక్రమంలో ఏఏ దినేష్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# వర్క్‌షాప్‌లు విద్యార్థుల మేదస్సుకు పదును

గరివిడి, నవంబర్ 21 ప్రభాతవార్త



వర్క్‌షాపులు విద్యార్థుల మేదస్సుకు పదును పెడతాయని అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అన్నారు. ప్రతి విద్యార్థి విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు వర్క్‌షాప్‌ల్లో కొత్త కొత్త అంశాలను అవగతం చేసుకోవాలని సూచించారు. ఉన్నత ఉద్యోగాలు, ఉత్తమ భవిష్యత్‌కి దోహదికారిగా నిలిచే వర్క్‌షాపుల్లో పాల్గొని ప్రతిభాశీలురుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల నాన్ డిస్ట్రికిటప్ టెస్టింగ్ మెదడ్స్ అనే అంశంపై మంగళవారం కళాశాలలో వర్క్‌షాప్ జరిగింది. హైదరాబాద్‌కి చెందిన ఈర్వీఎస్ క్వాలిటీ సర్టిఫికేషన్ సంస్థ నిర్వహించిన వర్క్‌షాప్‌లో ప్రిన్సిపాల్ జయప్రసాద్ పాల్గొని పలు అంశాలు వివరించారు. టెస్టింగ్ మెదడ్స్‌ను కాస్టింగ్, వెల్డింగ్, మెరైన్, ఏరో నాటికల్ అప్లికేషన్స్ జర్నల్ బీరింగ్ టెస్టింగ్‌ల్లో ఉపయోగిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు. రేడియో వేవ్, ఎక్స రే, గామా రే టెస్టింగ్స్‌లో శిక్షణ పొంది గ్రేడ్-1 ఏఎస్టీ సర్టిఫికేట్‌తో బహుళ కంపెనీల్లో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలన అధికారి జి.అనిల్‌కుమార్, మెకానికల్ విభాగపతి ఏ.ఆర్.నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# కురుపాం ఎంపిడిఓగా సురేష్‌బాబు

కురుపాం, నవంబర్ 21 ప్రభాతవార్త

కురుపాం ఎంపిడిఓగా పనిచేస్తున్న శివరామప్పకు ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందారు. సురేష్‌బాబును ఎంపిడిఓగా నియమిస్తూ సీఈఓ రాజకుమార్ ఆదేశాలు జారీ చేశారు. నూతన ఎంపిడిఓగా సురేష్ బాబు పదవీ బాధ్యతలు చేపట్టారు.

# నెల్లిమర్ల పేదలకు ప్రత్యామ్నాయ స్థలం చూస్తా : ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల, నవంబరు 21 ప్రభాతవార్త




నెల్లిమర్ల నగర పంచాయితీలోని పేదలకు త్వరలో ప్రత్యామ్నాయ స్థలాలను చూసి అప్పగిస్తామని ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని వార్డు సచివాలయం 5 పరిధిలో మంగళవారం 'ఎపికి ఎందుకు జగనే కావాలి ?' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదో మైలు రాయి ప్రాంతంలో పార్టీ జెండాను ఎంఎల్ఏ బడ్డుకొండ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బయిరెడ్డి సూర్యనారాయణ కళ్యాణ మండపంలో జరిగిన వైసిపి నగర పంచాయితీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు అధ్యక్షతనజరిగిన సభలో బడ్డుకొండ మాట్లాడారు. నవ రత్నాలు పేరిట సంక్షేమ పథకాలు శత శాతం అమలుచేసిన ఘనత సిఎం జగన్మోహనరెడ్డిదేనని అన్నారు,నెల్లిమర్ల నగర పంచాయితీలోని 1300 మంది పేదలకు ఇల్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని, ఆ స్థలం అనువుగా లేని కారణంగా ప్రత్యామ్నాయ స్థలం కోసం చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఇందుకు సంబంధించి తహసీల్దార్‌తోమాట్లాడినట్లు వివరించారు. అధికార దాహంతో తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రజలకు వస్తున్నారని, వారి మాటలను నమ్మవద్దని బడ్డుకొండ సూచించారు. ఈకార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో చిక్కాల సాంబశివరావుతో పాటుచైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు,రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, ఆర్ అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, కౌన్సిలర్లు చికాల సంతోష్‌కుమార్, మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు, బూర సత్తిబాబు,నల్లి శ్రీను, తుమ్మ నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, నాని, కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, ఆర్ఐ రాజ్యలక్ష్మి, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు , సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# హత్యకి గురైై మరణించిన విఓఏ కుటుంబానికి ఆర్థిక సాయం



లక్కవరపుకోట, నవంబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని కళ్లేపల్లి గ్రామానికి చెందిన విఓఎ గోకాడ మహేశ్వరి ఆర్థిక లావాదేవీల కారణంగా స్నేహితురాలుచే హత్య చేయబడి మరణించింది. ఆమె కుటుంబానికి సహాయం చేయాలని తలచి వెలుగులో పని చేసే ఉద్యోగులు అందరూ కలిసి యాభై వేలు సేకరించి మహేశ్వరి కుటుంబ సభ్యులకు ఎంపిపి గేదెల శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అప్పలనాయుడు, వెలుగు సిసిలు, విఓఎలు, ఎంపిటిసి యడ్ల కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి మహాయజ్ఞం

విజయనగరం అర్బన్, నవంబర్ 21 ప్రభాతవార్త



పట్టణంలో పూల్‌బాగ్ ప్రాంతంలో ఉన్న సరస్వతి శిశు మందిర్ ప్రాంగణంలో హరిద్వార్ గాయత్రి పరివార్ గురువులచే గాయత్రి మహాయజ్ఞం కార్యక్రమాన్ని కుసుమంచి పౌండేషన్ పౌండర్ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమంచి సుబ్బారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ గాయత్రి యజ్ఞంలో సుమారు 125 మంది భార్యభర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుసుమంచి సుబ్బారావు మాట్లాడుతూ లోకకల్యాణం కోసం ప్రతీ సంవత్సరం హరిద్వార్ గురుకుల గాయత్రి పరివారం అంతా దేశమంతటా వేర్వేరు ప్రాంతాల్లో ఈ గాయత్రి మహాయజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారని తెలిపారు. అందులో భాగంగా విజయనగరం పట్టణంలో కూడా మన ప్రాంత ప్రజల సంక్షేమం కోసం ఈ గాయత్రి మహాయంత్రాన్ని జపిస్తూ మహాయజ్ఞం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యులు, బీజేపి సభ్యులు, హిందు దార్మిక సంస్థ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# చిన్నశ్రీను గృహంలో సిరిసహస్ర రైజింగ్ ప్యాలెస్ ఘనంగా గోఅష్టమి వేడుకలు

విజయనగరం అర్బన్, నవంబర్ 21 ప్రభాతవార్త



జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్ పార్టీ జిల్లా అద్యక్షులు చిన్నశ్రీను కుటుంబ సమేతంగా గోఅష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. సతీమణి పుష్పాంజలి, కుమార్తె సిరిసహస్ర కలిసి స్వగృహంలో గల తమ సొంత గోశాలలో రాధా కృష్ణ గోమాతలకు ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసి గోవులకు పసుపుకుంకుమలతో అలంకరించి ఘనంగా వేడుకలు జరిపారు. అనంతరం అందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# గ్రామ వాలంటీర్‌కు నియామక పత్రం అందజేత

దత్తిరాజేరు, నవంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని మరడాం గ్రామ వాలంటరీగా కర్రి ప్రియాంకను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చేతుల మీదుగా మంగళవారం నియామక పత్రాన్ని అందజేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసి అను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు ప్రభుత్వానికి వారిధిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ రమేష్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, వైసిపి నాయకులు శంకరరావు, సన్యాసిరావు పాల్గొన్నారు.

# శ్వేతాచలపతి పాఠశాలలో ది జంగిల్ డే

బొబ్బిలి, నవంబర్ 21 ప్రభాతవార్త



స్థానిక శ్వేతా చలపతి పాఠశాలలో ది జంగిల్‌డే గణంగా నిర్వహించారు. అడవులు అటవీ ప్రాణులు,సంరక్షణ పై భావితరాలకు తెలియ చేయు విధంగా విద్యార్దులు తల్లిదండ్రులు ప్రదర్శిలను చూపించారు. సందర్బంగా పాఠశాలలో 380 మంది కిండర్‌గార్డెన్ విద్యార్దులు తో 291మంది పులి,సింహం, ఏనుగు ,జిరాఫీ ఒంటె కోతి ,నెమలి మొదలగు ఆటవీప్రాణుల వేషధారణలో ప్రదర్శినులు చూపరులను అబ్బుర పరిచాయి. జంగ్‌లడే కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జార్జి, హెడ్ మాస్టర్ రవికుమార్ ,ప్రీస్కూల్ డైరెక్టర్ నిక్కీశామ్యూల్ అసిస్టెంట్ డైరెక్టర్ జెన్నీ ఉపాధ్యాయులు, సామూహికంగా పాల్గొని అబ్బుర పరిచే జంగిల్‌తపంచే సెట్ట చేయడం పై జంతువు ,పాములు , పుట్టలు ఆకొట్టకొన్నాయనడంలో సందేహింలేదు. పిల్లులకు సృజనాత్మకతో విద్యాభోదన ఎంతో భావితరాలకు ఉపయోగమని ముఖ్యఅతిగా విచ్చేసిన గోనాఅప్పారావు, తల్లిదండ్రులు అన్నారు.

# వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో ఆదినారాయణకు బంగారుపతకం

## అభినందించిన సెంచూరియన్ విసి, రిజిష్టార్

నెల్లిమర్ల, నవంబరు 21 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించిన సెంచూరియన్ విశ్వవిద్యాలయం బిబిఎ విద్యార్థి ఆదినారాయణను ఆ యూనివర్శిటీలో జరిగిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ప్రశాంత్‌కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి ఘనంగా సత్కరించారు.ఈ సందర్బంగా స్పోర్ట్స్ డైరెక్టర్ డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ మాట్లాడుతూ ఆదినారాయణ జూనియర్, సీనియర్ విభాగాల్లో 81 కిలోల కేటగిరీలో పాల్గొని స్నాచ్‌లో 137 కిలోల బరువు, క్లీన్ అండ్ జర్క్‌లో 157 కిలోల బరువు ఎత్తి బంగారు పతకం సాధించాడని వివరించారు. ఈ కార్యక్రమంలో కోచ్ అర్జున్, స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంతర విశ్వవిద్యాలయ కబడ్డీ పోటీలకు నెల్లిమర్ల క్రీడాకారిణులు



నెల్లిమర్ల, నవంబరు 21 ప్రభాతవార్త

తమిళనాడు రాష్ట్రం కరైకుడిలోని అలగప్పా యూనివర్శిటీలో ఈ నెల 22 నుంచి నాలుగు రోజుల పాటు జరుగునున్న దక్షిణ భారత అంతర విశ్వవిద్యాలయాల క్రీడా పోటీలకు నెల్లిమర్లకు చెందిన నలుగురు క్రీడాకారిణులు ఎంపికయ్యారని కోచ్, రిటైర్డు ఫిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు చెప్పారు.ఆయన ఇక్కడి విలేకర్లతో మాట్లాడారు. నెల్లిమర్ల నగర పంచాయితీకి చెందిన తాడ్డి లావణ్య, సోమాదుల బాను, గుర్రాల భువన, తామాడ భవాని ఎంపికయ్యారని ఆయన వివరించారు. గతంలో లావణ్య, భాను, భువన ఆంధ్ర యూనివర్శిటీ తరపున క్రీడాపోటీల్లో పాల్గొన్నారని అన్నారు. భవాని ఈ ఏడాది తొలి సారి ఎంపికయిందని అన్నారు. ఈ నలుగురు ఆంధ్ర యూనివర్శిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారని రామారావు చెప్పారు. వీరిని రామారావుతో పాటు నెల్లిమర్ల కబడ్డీ అసోసియేషన్ అద్యక్షుడు బోని సూర్యనారాయణ (నాయుడు ) అభినందించారు.

emptty file:Layout 1 1/1/02 5:57 AM Page 1




# వ్యక్తుల్ని ఉద్దేశించి కాదు.. వ్యవస్థను ఖండిస్తూ తీసిన సినిమా: అల్లు అరవింద్

రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్‌రోల్స్‌లో తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం కోట బొమ్మాళి పిఎస్.. శ్రీకాంత్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటించారు.. ఈచిత్రాన్ని గీతా ఆర్ట్స్ 2 బ్యానర్‌పై బన్నీవాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు.. ఈనెల 24న ఈచిత్రం విడుదల కానుంది. ప్రీరిలీజ్ ఈవెంట్‌ను తాజాగా ఘనంగా నిర్వహించారు.. మీడియాను స్టేజీపై కూర్చొబెట్టి సినిమా వారు ప్రశ్నలుఅడిగారు.. ఈకార్యక్రమం అందరినీ అలరించింది.. అనంతరం మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లాడారు. ఈసినిమా తీయటానికి ముఖ్యఉద్దేశ్యం చెబుతూ, ఎవరూ చెప్పని ఒక చిన్న కథ చెబుదామనే అన్నారు. పోలీసులు క్రిమినల్స్‌ని, క్రిమినల్స్ వాళ్లకే లొంగేవారిని లొంగ



దీసుకోవటం వంటిది జరుగుతుందన్నారు.. ఈ కథలో ప్రత్యేకం సింపుల్, పోలీసు చేజెస్ పోలీస్ అన్నారు. పోలీసులని పోలీసులు పట్టుకోవలనే ఒక విచిత్రమైన కథ అన్నారు. ఎవరూ హీరోలు లేరని, కథే హీరోగా వెళ్తుందన్నారు. తప్పకుండా ఈ వెరైటీని ఆదరిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. బోయపాటిగారు ఈ వేడుకకు వచ్చినందుకు ధన్యవాదాలు అని తెలిపారు. పోలీసులను రాజకీయ నాయకులు ఎలా వాడుకుంటారు? అనేది చెప్పటం కోసం కోటబొమ్మాళి అనేది తీసుకున్నా మన్నారు. ఇది ఏ రాజకీయ నాయకుడిని, పోలీసు ఆఫీసర్‌ను ఉద్దేశించి మేం తీయలేదన్నారు. అలాగే ఇండియాలో ఉన్న ఓ వ్యవస్థనుఖండిస్తూ తీసినసినిమా అన్నారు. పోలీసులను న్యాయం చేయ నీయరు అనేది చెప్పటం జరిగిందన్నారు.. ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ, టీంకుఆల్ ది బెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలో హీరో శ్రీకాంత్, చిత్ర నిర్మాత బన్నీవాస్, బేబి చిత్ర నిర్మాత ఎస్‌కెఎన్, ప్రముఖ దర్శకుడు సాయి రాజేష్, హీరో రాహుల్ విజయ్, హీరోయిన్ శివాని రాజశేఖర్, చిత్ర దర్శకుడు తేజ మార్ని, డైలాగ్‌రైటర్ నాగేంద్రకాశీ, సంగీత దర్శకుడు రంజిన్ రాజ్, డిఒపి జగదీష్,కొరియోగ్రాఫర్ విజయ్ తదితరులు మాట్లాడారు.

# విష్ణు మంచు బర్త్‌డే సందర్భంగా కన్నప్ప క్రేజీ అప్‌డేట్



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప... ఈచిత్రంలో ప్రతి ఇండస్ట్రీ నుంచి ఓస్టార్ పాల్పంచు కున్నారు. ప్రభాస్, మోహన్ లాల్, శివరాజ్ కుమార్ ఈ చిత్రంలో నటిస్తున్నారు. మోహన్‌బాబు కీ రోల్‌లో నటిస్తున్నారు.. టైటిల్ పాత్రలో మంచు విష్ణు కన్పించనున్నారు. ప్రస్తుతం యూనిట్ న్యూజిలాండ్‌లో షూటింగ్ చేస్తోంది.. దాదాపు 80శాతం చిత్రీకరణ పూర్త యింది.. విష్ణు బర్త్‌డే సందర్భంగా నవంబర్ 23న ఈ చిత్రం నుంచి క్రేజీ అప్‌డేట్ రానుందని మేకర్స్ తెలిపారు. శివభక్తుడైన కన్నప్ప జీవిత చరిత్ర చుట్టూ ఈచిత్రం కథ సాగుతుంది.. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్లపై ప్రతిష్టా త్మకంగా తెరకెక్కిస్తున్నారు.

# ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా 'ఉషా పరిణయం'



క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ప్రముఖ దర్శకుడు కె.విజయ్ భాస్కర్ దర్శకత్వంలో తాజాగా మరో లవ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రూపొందనుంది.. ఉషా పరిణయం .. అనే బ్యూటిఫుల్ టైటిల్‌తో రూపొందనున్న ఈచిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు.. క్రాఫ్ట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై కె.విజయ్‌భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందనుంది.. శ్రీకమల్, తాన్వీ ఆకాంక్ష, సూర్య నటిస్తున్నారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ లవ్‌ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈసినిమాకు ఆర్‌ఆర్ ధ్రువన్ సంగీతం అందించబోతున్నారు.

# ఎమోషనల్ మూవీగా 'దళారి'

రాజీవ్ కనకాల, షకలక శంకర్, శ్రీతేజ్, ఆక్సా ఖాన్, రూపిక ప్రధాన పాత్రధారులుగా కాచిడి గోపల్‌రెడ్డి రచన, దర్శకత్వంలో ఎడవెల్లి వెంకట్‌రెడ్డి నిర్మించిన చిత్రం దళారి.. ఈచిత్రంలో అన్నదమ్ముల మధ్య మంచి ఎమోషనల్ సన్నివేశాలతోపాటు, రాజకీయ నాయకులు, దళారీలు, బినామీల మధ్యలో జరుగుతున్న కొత్త అంశాలను జోడిస్తూ సెన్సార్ పూర్తిచేసుకని అతి త్వరలో



విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. కార్యక్రమంలో పొలిమేర2 ఫేమ్ సత్యం రాజేష్, రచయిత, దర్శకుడు , ప్రొడ్యూసర్ కోన వెంకట్, హీరో సునీల్ తదితరులు లిరికల్ వీడియోను విడుదల చేశారు. దర్శకుడు గోపాల్‌రెడ్డి, నిర్మాత వెంకట్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.




లేటెస్ట్ ఫోటో షూట్
నభానటేష్

# 'హాయ్ నాన్న' ట్రైలర్ రిలీజ్ డేట్




నాచురల్‌స్టార్ నాని తాజా చిత్రం హాయ్ నాన్న.. .వైర ఎంటర్‌టైన్‌మెంట్ తొలి ప్రొడక్షన్‌గా రూపొందింది.. ఈ చిత్రం ద్వారా శౌర్యున్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పాన్ ఇండియాస్థాయిలో తెరకెక్కిన ఈసినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. బేబీకియారా ఖన్నా కీలక పాత్రలోన నటించింది.. ట్రైలర్‌ను ఈనెల 24న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలియజేస్తూ ట్రైలర్ పోస్టర్‌ను విడుదల చేశారు.. లీడ్‌పెయిర్ నాని, మృణాల్ ఠాకూర్ అద్భుతమైన కెమిస్ట్రీతో ఆకట్టుకున్నారు.. టీజర్, పాటలు ప్రామిస్ చేసినట్టుగా హాయ్ నాన్న ఎమోషన్స్‌తో కూడిన రోలర్ కోస్టర్ రైడ్‌గా ఉండబోతోంది.. మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీఎత్తున నిర్మించారు.. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందించారు.. డిసెంబర్ 7న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'ఇలాంటి సినిమా మీరెపుడు చూసుండరు'

రాజా కృష్ణ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెలుగు సినిమా చరిత్రలో ఇప్పటి వరకు ఎవరూ చూయని సినిమా. ఎవరు ఇవ్వని పెర్ఫామెన్స్‌తో 'ఇలాంటి సినిమా మీరెపుడు చూసుండరు'. అనే సినిమా రూపొందుతుందని హీరో, రైటర్, డైరెక్టర్, ప్రొడ్యూసర్ సూపర్ రాజా పేర్కొన్నారు. ఒకే షాట్‌లో తెరకెక్కిన రెండు గంటల సినిమాలో దాదాపు 1500 డైలాగులు బ్రేక్ లేకుండా చెప్పమని



దాని కోసం హీరో సూపర్‌రాజా , వంశీ గొన ఇద్దరు కలిసి 7నెలలు విరామం లేకుండా రిహార్సల్స్ చేశామని తెలిపారు.. ఒకే షాట్‌లో ఆక్ట్ చేస్తూ అలాగే డైరెక్టు కూడ చేయటం చాలా కష్టమైనా ఇష్టపడి అన్ని అడ్డంకులను ఎదుర్కొని సినిమాను పూర్తిచేశామని తెలిపారు. తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ట్రైలర్ లాంచ్‌ను విడుదల చేశారు.. కార్యక్రమంలో నటి రమ్య ప్రియ, వంశీ గొన తదితరులు మాట్లాడారు.



# నా బర్త్‌డే ఇలా...

అందాల భామ నేహాశర్మ... రామ్‌చరణ్ మూవీ 'చిరుత'తో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది.. నటనలో మెప్పించింది..ఆపై హిందీ, ఇతర భాషల్లో సినిమాలుచేసింది.. ఇక సోషల్ మీడియాలో అమ్మడు షేర్ చేసే ఫొటోలు రెగ్యులర్‌గా ఈ భామను వార్తల్లో ఉంచుతున్నాయి..హాట్ ఫొటో షూట్స్ కారణంగా చాలా గుర్తింపు దక్కించుకుంది..తాజాగా తనబర్త్‌డే సందర్భంగా నా బర్త్‌డే ఇలా అంటూ చిలౌట్ అవుతున్న ఫొటోలును షేర్‌చేసి ఫ్యాన్స్‌కు, ఫాలోవర్స్‌కు కనువిందుచేసింది.ఆమె అందాల విందుతోనే ఆఫర్లు దక్కించు కుంటోందని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు.

# 'మా'-ఎపి కార్యవర్గం రద్దు: ఎన్నికలకు సమాయత్తం

మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ ప్రస్తుత కార్యవర్గాన్ని రద్దుచేసినట్టుగా సంస్థ వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా తెలిపారు. గత కార్యవర్గ పదవీకాలం ముగియటంతో ఎన్నికలకు సమాయత్తం అయినట్టు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతోమాట్లాడుతూ, వివిధ రాష్ట్రాలకు చెందిన 'మా-ఎపి' సభ్యులతోనవంబర్ 26న ఆదివారం ఉదయం 10.30 కు హైదరాబాదన మియాపూర్‌లో సర్వసభ్య సమావేశం జరుగుతుందనితెలిపారు. మా-ఎపి సభ్యుల్లోని కొందరు టెక్నీషియన్లు తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ఉండటం వలన ముందగస్తుగానే సమాచారం అందిస్తున్నట్టు తెలిపారు. యూనియన్‌లోని సభ్యులైన




80శాతం సాంకేతిక నిపుణులు నవంబర్ 26న షూటింగ్‌లకు వెళ్లకుండా ప్రత్యామ్నా య ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా కోరారు. సమావేశంలోప్రధాన ఎజెండా ఎన్నికల నిర్వహణ మాత్రమే అన్నారు. సభ్యుల అభిప్రాయాలు, సూచనలు పరిగణలోకి తీసుకోవటం జరుగుతుందన్నారు. తాజా మాజీ కార్యవర్గం అధ్యక్షురాలు నటి కవిత, ఉపాధ్యక్షుడు నరసింహరాజు, కార్యదర్శి అన్నపూర్ణమ్మ సేవలకు కృతజ్ఞతలు అనితెలిపారు. హైదరాబాద్‌లోని 'మా'కు ఎంతమాత్రం వ్యతిరేకం కాదని అన్నారు. మిలటరీ ప్రసాద్ తదితరులుమాట్లాడారు.

మెగా హీరో వైష్ణవ్ పంజా, యువ సంచలనం శ్రీలీల జంటగా నటించిన యాక్షన్ చిత్రం ఆదికేశవ. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చున్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.. శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. నవంబర్ 24న విడుదల కానుంది.. ఈనేపథ్యంలోమంగళవారం వైష్ణవ్ పంజా మీడియాతో మాట్లాడారు.

# కొత్తదనం మాస్ మూవీ:



**ఆదికేశవ ప్రయాణం ఎలా మొదలైంది?**

రంగ రంగ వైభవంగా చిత్రీకరణ దశలో ఉన్నపుడు నిర్మాత నాగవంశీగారు ఈ కథ వినమని చెప్పారు.. వినగానే ఎంతో నచ్చింది.. ఆ తర్వాత ఆకత ఇంకా ఎన్నో మెరుగులు దిద్దుకుని అద్భుతంగా వచ్చింది.

**మాస్ హీరోగా పేరు తెచ్చుకోవటం కోసం ఈసినిమా చేశారా?**

అలాంటి ఉద్దేశ్యం లేదు.. కథ నచ్చి చేశాను నాకు తెలిసిందల్లా కష్టపడి నిజాయితీగా పనిచేయటమ.. ఫలితం గురించి ఆలోచించి ఏదీ చేయను.. నా మొదటి సినిమా ఉప్పెన కూడ అలాగే చేశాను.. నాకుముందు కథ నచ్చాలి.. ఎవరైనా అడిగినా కూడ నేను హీరోని కాదు.. నటుడిని అనే చెబుతాను.. పవన్‌కల్యాణ్‌గారు కూడ నాతో నటుడు అన్పించుకుంటే విభిన్న పాత్రలు చేసే అవకాశం ఉంటుందనిచెప్పారు.

**కథలో మీకు నచ్చిన అంశం ఏంటి?**

ఇది పూర్తిస్థాయి మాస్ సినిమా.. అయినప్పటికీ కథలోకొత్తదనం ఉంటుంది.. ఇలాంటి పాయింట్ ఎవరూ టచ్ చేయలేదని అన్పించింది. ఇందులో కామెడీ, సాంగ్స్, విజువల్స్, ఫైట్స్ అన్నీ బాగుంటాయి.. ప్రేక్షకులు సినిమా చూసి థియేటర్ల నుంచి ఆనందంగా బయటకు వస్తారు.

**యాక్షన్ సన్నివేశాలు ఎలా ఉండబోతున్నాయి?**

యాక్షన్ సన్నివేశాలు కథలో భాగంగానే ఉంటాయి. వాటిని సాధ్యమైనంత మేర సహజంగానేచిత్రీకరించాం.. ఫైట్స్ ఎక్కడా ఓవర్ ది బోర్డ్ ఉండవు. కొడితే పది మంది గాలిలో ఎగరటం అలాంటివి ఉండవు.. నా వయసుకి తగ్గట్టునేగాఫైట్లు ఉంటాయి.

**ఉప్పెన చిత్రానికి , అలాగే అల్లు అర్జున్‌కు జాతీయ అవార్డులు రావటంఎలా అన్పించింది?**

బన్నీకి అవార్డు రావటం గర్వంగా అన్పించింది.. అలాగే ఉప్పెన విషయంలో చాలా సంతోషం కలిగింది. అందరి కష్టానికి తగిన ఫలితం వచ్చింది అన్పించింది.

**కథల ఎంపికలో ఎలాటి జాగ్రత్తలు తీసుకుంటారు?**

కచ్చితంగా కథలో కొత్తదనం ఉండాలి. అలాగే పాత్రలో కొంచెం కమర్షియాలిటీ ఉండేలా చూసుకుంటాను.. ఈ తరానికి నచ్చేలా ఉండాలి.

# అందరూ ఎంజాయ్ చేసేలా 'సౌండ్‌పార్టీ'

ఫుల్ మూన్ మూవీస్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రూపొందిన చిత్రం సౌండ్ పార్టీ.. వీజేసన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. జయశంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు. రవిపోలిశెట్టి , మహేంద్ర గజేంద్ర, శ్రీశ్యామ్ గజేంద్ర నిర్మాతలు.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలు పెంచిన ఈచిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది. ఈనెల 24న విడుదల అవుతుంది. తాజాగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడారు.. సినిమా మంచి విజయం సాధించాలని



కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాతల మండలి అధ్యక్షుడు కెఎల్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, సన్నీ మంచి టాలెంటెడ్ నటుడు అని అన్నారు. ఈ సినిమా విజయం సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నానని అన్నారు.. నాచురల్ స్టార్ నాని కొరియోగ్రాఫర్ శేఖర్ , హైపర్ ఆది వీడియో బైట్స్ ద్వారా యూనిట్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు విజయ్‌కుమార్, సన్నీ, శివన్నారాయణ, హ్రితిక శ్రీనివాస్, సంజయ్ శేరి, నిర్మాత రవిపోలిశెట్టి నిర్మాత మహేంద్ర,సంగీత దర్శకుడు మోహిత్ రెహమానిక్, లిరిసిస్ట్ పూర్ణాచారి తదితరులు మాట్లాడారు.

# 'మనం సైతం' ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ

మనం సైతం. పేదలకు సాయం చేయటంలో గత పదేళ్లుగా ఎంతోమందికి సాయం చేస్తోంది.. కాదంబరి కిరణ్ నిర్వహణలోని మనంసైతం ఫౌండేషన్..ఈసందర్భంగా ఆరుగురికి ప్రముఖ నిర్మాత దిల్ రాజు, దామోదర్ ప్రసాద్ చేతులమీదుగా చెక్కులు పంపిణీచేశారు. తమ సాయం నిరంతరంగా కొనసాగుతూనే ఉంటుందని ఫౌండేషన్ పేర్కొంది. ఫిల్మ్‌ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో కాదంబరి కిరణ్ మాట్లాడారు. మనం సైతం ఫౌండేషన్‌నుప్రారంభించిన్పటి నుంచి నేటి వరకు అండగా ఉంటున్న కళామతల్లి ముద్దుబిడ్డలైన ప్రతిఒక్కరికీ పాదాభివందనం అని అన్నారు.



పేదలైన సినీ కార్మికులకు కోటి రూపాయలకు పైగా సహాయం చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. విజ్ఞప్తుల మేరకు సహాయం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, నిర్మాతల మండలి అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్,నిర్మాత రామసత్యనారాయణ, దర్శకులు చంద్రమహేష్, ప్రేమ్‌రాజ్, మహనంద్ రెడ్డి, సాంబశివరావు, బందర్‌బాబీ, మనంసైతం సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమమే జగనన్న ధ్యేయం :జెడ్‌పి ఛైర్మన్ విజయమ్మ



కవిటి,నవంబరు21ప్రభాతవార్త

మత్స్యకారుల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం అంటూ జెడ్‌పి ఛైర్మన్ విజయమ్మ అన్నారు.ఈమేరకు మంగళవారంనాడు కవిటిమండలం ఇద్దివానిపాలెం గ్రామములో ప్రపంచ మత్స్యకార దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా వేలాదిమంది మత్స్యకార మహిళలు సముద్ర దేవతకు పూజలు చేసారు.అనంతరం జరిగిన బహిరంగ సభలో విజయమ్మ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో మత్స్యకారులకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్నదేనని అన్నారు.మత్స్యకారుల వేటకోసం,అలానే చేపల నిల్వకోసం అదిక సంఖ్యలో హర్బలను ఏర్పాటు చేస్తున్న ఘనత జగనన్నదేనని అన్నారు.అనంతరం ఇటీవల పొట్టకూటికోసం చెన్నై వలసవెల్లి మృతిచెందిన రెండుకుటుంబాల వారికి శ్రీచింతామణి సీఫుడ్ అసోయేషన్‌వారు ఆర్ధిక సహాయం ఆమె చేతుల మీదుగా అందించే కార్యక్రమము చేపట్టారు.మత్స్యకారులకు భవిష్యత్తులో ముఖ్యమంత్రి జగనన్న మరింత భరోసా నిలుస్తారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమములో ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్,వైఎస్ ఎంపిపి కర్రి గోపయ్య,ఎఎంసి వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య,ఐక్యవేదిక అధ్యక్షులు మాదా సోమయ్య,సోంపేట మండల ఉపాధ్యక్షులు బట్టి మాధవరావు,కవిటి,ఇచ్ఛాపురం మండలాల అధ్యక్షులు బైపల్లి మోహనరావు, సర్పంచ్‌లు కాయి భీమసేను,గండుపల్లి రమేష్‌లు,ప్రతినిధులు అర్జాల ముకుందరావు,గండుపల్లి హనుమంతుతోపాటు పలువురు మత్స్యకార ప్రతినిధుధులు పాల్గొన్నారు.

## ఉపాధిపై ప్రత్యేక దృష్టి : సర్పంచ్ పూడి లక్ష్మణరావు

కవిటి,నవంబరు21ప్రనభాతవార్త



కవిటి మేజర్‌పంచాయితీలో ఉపాది కల్పించే దిశగా పూర్తి ప్రయతా న్లు జరుగుతున్నామని కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు.ఈమేరకు మంగళవారంనాడు కవిటిపంచాయితీ ఆవరణలో ఉపాదిహామీ పథకంపై ప్రత్యేక సమావేశం జరిగిందిఈ సందర్భముగా పంచాయితీలో సుమారు 37పనులును 3కోట్ల రూపాయిల వ్యయంతో చేపట్టడానికి ప్రణాళికలు సిద్దచేసినట్లు తెలిపారు.భవిష్యత్తు అందరికీ ఉపాధికల్పించాలన్నదే తన ధ్యేయం అంటూ తెలిపారు.ఈ కార్యక్రమములో ఇఒ వీరబద్రస్వామి,ఎంపిటిసి పూడి నీలాచలం,మాజీ సర్పంచ్ బెందాళం వెంకటేశ్వరరావు,పలువురు ప్రజాప్రతినిధులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## అర్హులంతా ఓటుహక్కు పొందాలి



కవిటి,నవంబరు21ప్రభాతవార్త

18సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరు ఓటుహక్కు పొందాలంటూ కవిటి తహశీల్దార్ పి శేఖర్ అన్నారు.ఈమేరకు మంగళవారంనాడు జిల్లాకలెక్టరు ఆదేశాలు మేరకు కవిటి ఎస్‌విజె విధ్యాసంస్థల విధ్యార్దుల్లో ఓటు హక్కు ఆవశ్యకతను గూర్చి వివరించారు.అనంతర పురవీదుల్లో విధ్యార్ధులచే ర్యాలీని నిర్వహించి మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశమంటూ కొనియాడారు.అందుకే అర్హులైన ప్రతి ఒక్కరు ఓటుహక్కు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమములో ఎస్‌విజె ప్రిన్సిపాల్ జె బాస్కరరావు,ఎన్ఎస్ఎస పిఒలు జగన్నాయకులు, బీమారావు,విఆర్ఒ ప్రశాంతిలతోపాటు పలువురు ఉపాద్యాయులు విధ్యార్ధులు పాల్గొన్నారు.

## కులగణన పక్కాగా చేపట్టాలి

ఆముదాలవలస, నవంబర్ 21 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కులగణన పక్కాగా చేపట్టాలని కమిషనర్ ఎం.రవిసుధాకర్ ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం పురపాలక స్థాయిలో వార్డు, సచివాలయ పరిపాలన, ప్రణాళిక, సంక్షేమ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డు, సచివాలయ స్థాయిలో ఈ నెల 23వ తేదీలోగా సచివాలయం సిబ్బందికి, వాలంటీర్లకు శిక్షణ ఉంటుందని తదుపరి వారం రోజుల్లో కులగణన పూర్తి చేయాల్సి ఉందన్నారు. కులగణన కోసం వచ్చే సిబ్బందికి ప్రజలు సహకరించి తగు సమాచారం తెల్పడంతో పాటు సమాచార ధృవీకరణ నిమిత్తం కుటుంబ సభ్యులు బయోమెట్రిక్ నిర్ధారణ చేయాలని కోరారు. భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు మరింత సులభతరంగా ప్రజలు పొందాలంటే కులగణన సర్వేలో తమ సమాచారం తప్పక పొందుపర్చుకోవాలని సూచించారు.

## ఊపందుకున్న వీరఘట్టం రహదారి పనులు

### డివైడర్ పనులు వేగవంతం .. సంక్రాంతి నాటికి రహదారిని పూర్తి చేసేందుకు సన్నహాలు

వీరఘట్టం, నవంబర్ 21 ప్రభాతవార్త



మండలం ప్రజల చిరకాల వాంఛ వీరఘట్టం రహదారి విస్తరణ పనులు. అయితే ఈ పనులు ఈ మధ్యకాలంలో నత్తనడకనే కొన సాగాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అయితే ప్రజాప్రతినిధుల ఒత్తిడో లేక అధికారుల ఆదేశాలో తెలియదు గాని ఇటీవల గుత్తేదారులు గేర్లు మార్చి ఏకంగా స్పీడ్ పెంచేసారు. ఫలితంగా మంగళవారం నుంచి డివైడర్‌పనులు కూడా ప్రారంభించేసి ప్రజలకు మంచి సంకేతాలనే ఇచ్చినట్లయ్యింది. ఇప్పటికే రహదారి పనులు చాలా వరకు పూర్తి చేసి బీటీ రహదారిని వేసేందుకు అన్ని సిద్ధం చేస్తున్నారు. దీంతో మండల ప్రజలు హమ్మయ్య రోడ్డు త్వరలో పూర్తవుతుంది. తమ కష్టాలన్నీ తీరిపోతాయని గంపడాశతో ఆనందంతో మునిగి తేలుతున్నారు. చాలా రోజుల నుంచి రహదారి నిర్మాణానికి వేసిన రాళ్లు పైకి తేలిపోవడంతో అనేక ప్రమాదాలు కూడా చోటు చేసుకున్నాయి. అంతే కాకుండా ఈ రహదారి గుండా వెళ్లే వాహనాల వల్ల దుమ్ము, దూళి చెలరేగడంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రజలు చాలా వరకు అనారోగ్యాలతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అయితే స్థానిక పంచాయతీ గుత్తేదారులు తరచూ రహదారిని నీటితో తడపడంతో కొంత వరకు దుమ్ము దూళి రాకుండా పోయింది. ఇటీవల విజయనగరం జిల్లా పారాది దగ్గర వంతెన మరమ్మతులకు గురికావడంతో అటుగా వెళ్లే భారీ వాహనాలన్నీ వీరఘట్టం మీదుగా మళ్లించడంతో దుమ్ము దూళి మరింత చెలరేగడంతో పాటు తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. రోడ్డు మీదకు రావాలంటేనే ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వస్తున్నారంటే ప్రమాద తీవ్రత ఎలా ఉందో ఇట్టే అర్థమవుతుంది. అయితే ఇటువంటి భారీ వాహనాలు రావడంతో రహదారి నిర్మాణానికి కూడా కొంత వరకు ఇబ్బందులు కలగక తప్పదు మరి. రహదారి పనులు ఊపందుకున్న సమయంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా పోలీస్‌శాఖ కూడా సహకరిస్తే గుత్తేదారులు రహదారి పనులను మరింత వేగం చేసేందుకు వీలు కలుగుతుంది. ఈ విషయంలో ప్రజలు కూడా సహకరించితే పనులు ముందుకు సాగి త్వరితగతిన రహదారి నిర్మాణం పూర్తయ్యేందుకు వీలుంటుంది. ఎంతో కాలం నుంచి వీరఘట్టం మండల ప్రజలు రహదారి విస్తరణ పనులతో చాలా వరకు విసిగిపోయి ఉన్నారు. ఇటువంటి తరుణంలో ఈ రహదారి నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ఇంటింటికి మంచినీటి కుళాయిలు : జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

వీరఘట్టం, నవంబర్ 21 ప్రభాతవార్త



ప్రభుత్వం జలజీవన్ మిషన్ కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన ఇంటింటికి మంచినీటి కొళాయిల ద్వారా తాగునీరు అందించి ప్రజల కల నెరవేర్చనుందని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. వీరఘట్టం మండలంలోని విక్రమపురం, నడుకూరు, గరుగుబిల్లి మండలం దత్తివలస, టి.కె.పురం, పాలకొండ మండలం తుమరాడ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి జలజీవన్ మిషన్ పనులను మంగళవారం పరిశీలించారు. గ్రామంలో ఇప్పటి వరకు లక్ష్యం మేరకు ఏర్పాటు చేసిన మంచినీటి కొళాయిలు, పూర్తి కావల్సిన పనుల వివరాలను ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి ట్యాంక్ నింపే నీటి సౌలభ్యం, సంపు నుంచి పైప్‌లైన్‌ల ద్వారా నీటి సరఫరా పరిశీలించారు. మంచినీటి కొళాయిలకు ఏర్పాటు చేసిన ట్యాప్‌ల నాణ్యతను తనిఖీ చేశారు. నడుకూరు కాలనీలో శివారు ప్రాంతం వరకు ఇంటింటికి వెళ్లి కొళాయిలు నుంచి సరఫరా అవుతున్న మంచినీటి ప్రవాహం, సామర్థ్యాన్ని పరిశీలించారు. ఇంటింటికి మంచినీటి కొళాయిల ద్వారా తాగునీరు సరఫరా ఎలా ఉందని, ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని మహిళలకు కలెక్టర్ ప్రశ్నించగా తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేయడం వలన తాగునీటి సమస్యలు తీరాయని, అవసరాల మేరకు తాగునీరు అందుతుందని బదులివ్వడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. టి.కె.రాజపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న 40వేల లీటర్ల సామర్థ్యం గల ఓవర్ హెడ్ ట్యాంక్ పనులను పరిశీలించి వచ్చే డిసెంబర్‌లోగా పనులను పూర్తి చేసి గుత్తేదారు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పనులలో నాణ్యతాపరంగా లోపం లేకుండా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. వీరఘట్టం మండలంలోని విక్రంపురం గ్రామంలోని హెచ్‌డిపిఈ పైప్‌లైన్ పనులను పరిశీలించి వారం రోజుల్లోగా పైపులైన్లు ఏర్పాటు చేసి ఇంటింటికి కొళాయి కనెక్షన్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏ ఒక్క మంచినీటి కొళాయి పెండింగ్ ఉండకుండా పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రణాళికాబద్ధంగా పని చేసి ఇంటింటికి కొళాయిలను అమర్చాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి గ్రామీణ సరఫరా ఇంజనీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, పాలకొండ డీఈ పి.ధిల్లేశ్వరరావు, పాలకొండ, వీరఘట్టం ఏఈలు కె.విన్సీ, ప్రవల్లిక, పవన్‌కుమార్, ఇంజనీరింగ్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ వెంటే ప్రజలు



వీరఘట్టం, నవంబర్ 21 ప్రభాతవార్త

జగన్ వెంటే ప్రజలు ఉన్నారని, రాష్ట్రంలో దమ్మున్న నాయుడు జగనన్నేనని ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు అన్నారు. జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని రేగులపాడు గ్రామంలో సర్పంచ్ మెరుగల భవాని చంద్రమౌళీశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. రాష్ట్రంలో మెరుగైన పరిపాలనను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కర్రి లీలాప్రసాద్, జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, వైస్ ఎంపీపీ పర్రి విజయలక్ష్మి, మెరుగుల ఉమామహేశ్వరరావు, సచివాలయం సిబ్బంది, వైసీపీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వయంశక్తి మినీ బ్యాంకింగ్‌పై అవగాహన : ఏపీఎం పైడి కూర్మారావు

ఆమదాలవలస, నవంబర్ 21 ప్రభాతవార్త



మహిళా స్వయంశక్తి సంఘాలు గ్రామాల్లో మినీ బ్యాంకులుగా వ్యవహరిస్తున్న విధానాన్ని, అవలంభించాల్సిన పద్ధతులను తూచా తప్పకుండా పాటించాలని, పారదర్శక విధానాన్ని అవలంభించాలని, వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు వివరించారు. మంగళవారం మండల మహిళా సమాఖ్య ప్రాంగణంలో తమ సిబ్బంది అందరికీ అవగాహన కల్పించారు. ప్రతి సంఘం పంచ సూత్రాలు పాటిస్తూ, సభ్యుల నుంచి డిపాజిట్‌గా సేకరించిన పొదుపు మొత్తాలను బ్యాంకు సేవింగ్ ఖాతాలో నుంచి సంఘ సభ్యులందరి ఆమోదంతో తమ సభ్యులకు అవసరం మేరకు నేరుగా సభ్యురాలు ఖాతాకు అప్పులు మంజూరు చేసుకోవచ్చని తెలిపారు. మండల పరిధిలో ఇప్పటి వరకు పొదుపు ఖాతాల నుంచి అప్పులుగా మంజూరు చేసిన సుమారు నాలుగు కోట్ల రూపాయలకు సంబంధించిన రీపేమెంట్ విధానాన్ని అనుసరిస్తున్న పుస్తక నిర్వహణను పరిశీలించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు ధనలక్ష్మి, రేణుక, ఉషారాణితో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు, మండల సమైఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వ పెద్దపీట : ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



సంతబొమ్మాళి, నవంబర్ 21 ప్రభాతవార్త

మత్స్యకారుల అభివృద్ధి కోసం జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మలగాం పంచాయతీ సూరాడవానిపేటలో మండల మత్స్యకారుల సంఘం అధ్యక్షులు సూరాడ వెంకటేష్ అధ్యక్షతన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. మైదాన ప్రాంతంలో బ్రతకడం ఒకటైతే సముద్రంపై ఆధారపడి జీవించడం అతి కష్టమన్నారు. ఇప్పటికీ మత్స్యకారుల జీవన పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయన్నారు. మత్స్యకారుల సమస్యల పట్ల స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పోలాకి జెడ్పీటీసీ డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బోటు యజమానులకు సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి సీదిరి అప్పలరాజును పంపించి బాధితులకు అండగా నిలవాలని ఆదేశించారు. అనంతరం కొర్లాంకు చెందిన సుదిష్ట చేసిన జానపద నృత్యం, శాస్త్రీయ నృత్యం, టెక్కలికు చెందిన శాంతాబాయి బృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అంతకు ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున మహిళలు గంగమ్మతల్లికి ముర్రాటలు పట్టుకుని వెళ్లి పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు, మత్స్యకార నాయకులు లండ రుద్రమూర్తి, జోగి రాములమ్మ, గోపినాథ్ బెహరా, లండ చైతన్య, సూరాడ రాజారావు, మైలపల్లి శ్రీనివాసరావు, వంక చిరంజీవి, బట్టి రాజు, రట్టి పెరుమాళ్, అంగ అప్పారావు, బి.సుధాకర్ పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రంథాలయ అధికారిణిగా రూపావతి

సంతబొమ్మాళి, నవంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని నౌపడ శాఖా గ్రంథాలయంలో పని చేస్తున్న బి.రూపావతిని ఆమె సేవలకు ఉత్తమ గ్రంథాలయ అధికారిణిగా పురస్కారం అందించారు. 56వ గ్రంథాలయ వారోత్సవాలు సమర్ధవంతంగా నిర్వహించిన మేరకు జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్‌పర్సన్ సువ్వారి సువర్ణ ఆధ్వర్యంలో పలువురు సంస్థ ప్రతినిధులు రూపావతిని మంగళవారం సన్మానించి ప్రతిభా పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రా కుమార్‌రాజు, సత్యన్నారాయణ, శంకరరావు, గ్రంథాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాళ్ల రాజు, ఎస్వీ రమణ పాల్గొన్నారు.

## క్రీడలతోనే సమాజంలో గుర్తింపు

### బూర్జలో అంతర్ పాఠశాలల ఆటల పోటీలు



బూర్జ, నవంబర్ 21 ప్రభాతవార్త

క్రీడలతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని టిడ్కో రాష్ట్ర డైరెక్టర్ ఖండాపు గోవిందరావు అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూర్జలో అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను హెచ్‌ఎం చల్లా వెంకటలక్ష్మీనారాయణ, పీడీ నెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర పాఠశాలలో క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువు సంస్కారంతో పాటు క్రీడల్లో కూడా ప్రతి ఒక్క విద్యార్థి రాణించాలని ఆయన కోరారు. క్రీడా పోటీలు ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే నిర్వహించడం జరుగుతుందని కార్పోరేట్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఈ ఆనందం కరువైందన్నారు. వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణనాయుడు, ఎఎంసి మాజీ చైర్మన్, ఎంపీటీసీ గుమ్మడి రాంబాబు మాట్లాడుతూ క్రీడల్లో అనేక విజయాలను సొంతం చేసుకుని జిల్లాస్థాయి పోటీల్లో విజేతలుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రనాథ్, తహశీల్దార్ ఎస్.రమణారావు, మన్యం జిల్లా అధ్యక్షుడు మజ్జి రామకృష్ణ, శ్రీకాకుళం జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాసరావు, వాలీబాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రాజేంద్రకుమార్, విద్యాకమిటీ చైర్మన్ కోరగంజి ధనలక్ష్మి, ఎంపీటీసీ పోలినాయుడు, సర్పంచ్ ప్రతినిధి రాజారావు, ఎంఆర్‌పి కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఉన్నత పాఠశాలల నుంచి 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సీనియర్ బాలురు, బాలికలు సంబంధించి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను మండల స్పోర్ట్స్ ఆర్గనైజర్ నెల్లి వెంకటరమణ, పిఈటీలు నిర్వహించారు. విజేతలకు ఆముదాలవలస మండలం తొగరాంలో నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి క్రీడలకు పంపించారు.

## కొలమాన పద్ధతిలో పథకాలు పంపిణీ

వీరఘట్టం, నవంబర్ 21 ప్రభాతవార్త



కొలమాన పద్ధతిలో అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎంపీపీ డి.వెంకటరమణనాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని నడిమికెళ్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సచివాలయ పరిధిలోని నాడు-నేడు, గడపగడపకు మన ప్రభుత్వం, గ్రామ సచివాలయాల కార్యాలయాలు, రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి కోట్లాది రూపాయలు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు డిస్‌ప్లేలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డోకల సుజాత శ్రీనివాసరావు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కె.ఎల్.ప్రసాద్, విక్రమపురం మాజీ సర్పంచ్ మాచర్ల వెంకటరమణ, ఈఓపిఆర్‌డి నాయుడు పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా భారతమ్మ

జలుమూరు, నవంబర్ 21 ప్రభాతవార్త



జలుమూరు, నరసన్నపేటకు సంబంధించి మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా గోండేల భారతమ్మను నియమించిన నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసుకు నియోజకవర్గ దళిత నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారు మాట్లాడుతూ బలహీన వర్గానికి, దళితులకు చెందిన జలుమూరు మండలంలోని అందవరం గ్రామానికి చెందిన భారతమ్మను నియమించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో అనడానికి ఇది ఒక నిదర్శనమని అన్నారు. దళితుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాసు ఆశీస్సులతో దళిత వర్గానికి పెద్దపీట వేసినందుకు ధన్యవాదములు తెలుపుతూ యువ నాయకులు ధర్మాన కృష్ణచైతన్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి శ్రీను, లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ రామినాయుడు, గణేష్, శ్రీనివాస్, రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## పెద్దలక్ష్మీపురంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



మెళియాపుట్టి, నవంబర్ 21 ప్రభాతవార్త

వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బైపోతు ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో మెళియాపుట్టి గ్రామం నుంచి పెద్దలక్ష్మీపురం గ్రామం వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. పెద్దలక్ష్మీపురం గ్రామ సచివాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పెద్దలక్ష్మీపురం గ్రామ సచివాలయం పరిధిలోని పెద్దలక్ష్మీపురం, గంగరాజపురం, పెద్ద జగన్నాథపురం, గోపినాథపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వంలో అర్హులందరికీ అన్ని రకాల సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా ఇవ్వడం జరుగుతుందని స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. పెద్దలక్ష్మీపురం గ్రామ పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధికి తన వంతు సహకారం అందించినట్లుగా తెలిపారు. ఎంపీపీ సొంత పంచాయతీ కావడంతో అత్యధిక సంఖ్యలో వైఎస్సార్ సీపీ అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సందడి వాతావరణంలో ఊరేగింపుగా అభిమానుల మధ్య రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ, జెడ్పీటీసీ గూడ ఎండయ్య, వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు బైపోతు ఉదయ్‌కుమార్ మండల పార్టీ అధ్యక్షులు పల్లి యోగి మండల స్థాయి అధికారులు పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిదంబరేశ్వర ఆలయం వద్ద అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

ఇచ్ఛాపురం, నవంబర్ 21 ప్రభాతవార్త



చిదంబరేశ్వర ఆలయం వద్ద అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందాడు. టౌన్ ఎస్సై కె.గోవిందరావు అందించిన వివరాల మేరకు రత్తకన్న భవానీపురంకాలనీకి చెందిన తిప్పన మీనరాజు (25) అనే యువకుడు చెడు వ్యసనాలకు బానిసై ఇంటి వద్ద ఉన్న తన తల్లి, చెల్లిలతో గొడవ పడి బైక్ కొనడానికి డబ్బులివ్వమని అడిగినట్లు చెప్పారు. కోపంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకునేందుకు చిదంబరేశ్వర ఆలయం పక్కనే గల రైల్వే ట్రాక్‌పై ఉండగా ట్రైన్ ఢీకొని తలపై, శరీరంపై బలమైన గాయాలయ్యాయి. గాయాలతో గుడివరకు వచ్చి ముఖద్వారం వద్ద పడిపోవడంతో మృతి చెందినట్లు ఎస్సై చెప్పారు. మృతుడు మీనరాజుకు తండ్రి లేరు. జెసిబి డ్రైవర్‌గా పని చేస్తున్న మీనరాజు ఒరిస్సా పితాతొలి స్వగ్రామం కాగా భవానీపురం కాలనీ వద్ద నివాసం ఉంటున్నట్లు తెలిసింది. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసును ఎస్సై గోవిందరావు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డిసెంబర్ 9లోగా కొత్త ఓటరుకు నమోదు చేసుకోవాలి



ఇచ్ఛాపురం, నవంబర్ 21 ప్రభాతవార్త

డిసెంబర్ 9లోగా కొత్తగా ఓటరు నమోదుకు ధరఖాస్తు చేసుకోవాలని పలాస ఆర్‌డిఓ మరియు ఇన్‌చార్జ్ నియోజకవర్గ ఎన్నికల అధికారి భరత్‌నాయక్ చెప్పారు. ఈ మేరకు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. చనిపోయిన వారి ఓట్లు, వలస వెళ్లిన వారి ఓట్లు తొలగించాలని కోరారు. రెండుసార్లు ఓటు నమోదు ఉన్న అన్ని ఆధారాలతో తొలగించాలని చెప్పారు. అంతకు ముందు తహశీల్దార్ గురుప్రసాద్ ఆధ్వర్యంలో బిఎల్ఓలతో సురంగిరాజా కోట నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ఓటుహక్కుకై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి గురుప్రసాద్, కాళ్ల ధర్మారావు, కాళ్ల జయదేవ్ యాదవ్, ప్రత్తి అన్వేష్, సహదేవ్‌రెడ్డి, లోపింటి పద్మనాభం, గణపతి, రోకళ్ల భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రత్తకన్న ఎల్‌సిగేట్‌ను ఆటో ఢీకొనడంతో అరగంటకు పైగా ట్రాఫిక్ జాం

ఇచ్ఛాపురం, నవంబర్ 21 ప్రభాతవార్త



రత్తకన్న ఎల్‌సి గేట్ వద్ద గేటు వేస్తున్న సమయంలో ఆటో గేట్‌ను ఢీకొంది. దీంతో అరగంటకు పైగా ట్రాఫిక్‌జాం తలెత్తింది. కొళిగాం నుంచి ఇచ్ఛాపురం వైపు రాకపోకలు సాగించే వాహనాలన్నీ నిలిచిపోయాయి. ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ప్రత్యామ్నాయ మార్గం లేకపోవడంతో వాహనాలన్నీ నిలిచిపోయాయి. గత కొంత కాలంగా గేటు వల్ల నరకయాతన పడుతున్న ప్రజలు అండర్‌పాసెజ్‌తో పాటు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతున్నప్పటికి ప్రతిపాదనల దశలోనే నిలిచిపోయింది. నిత్యం ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. రైల్వే సిబ్బంది గేటుకు మరమ్మతులు చేసి తాత్కాలికంగా గేటు తెరవడంతో ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. బరంపురం ఆర్‌పిఎఫ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి చర్యలు తీసుకున్నారు.

## రాజకీయ పార్టీలతో సబ్‌కలెక్టర్ సమావేశం

టెక్కలి, నవంబర్ 21 ప్రభాతవార్త



టెక్కలి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ నూరల్‌కుమార్ రాజకీయ పార్టీలతో ఓటర్ వెరిఫికేషన్, చేర్పులు, మార్పులు, సంబంధిత విషయాలు గురించి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు, మల్ల బాలకృష్ణ, కుజ్జా తాతయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్నతోనే రాష్ట్ర భవిష్యత్తు



కంచిలి, నవంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు అని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. మంగళవారం కంచిలి మండలం కొల్లూరు పంచాయతీలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ కోసం తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులపై తప్పుడు కేసులు వేసి అక్రమ అరెస్టులు చేస్తున్నారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నాలుగు సంవత్సరాలు గడచినా అభివృద్ధి జాడ లేదని అన్నారు. చంద్రబాబునాయుడును అక్రమ అరెస్ట్ చేసి ఎటువంటి నిరూపణ చేయలేకపోయారని అన్నారు. కార్యక్రమంలో కొల్లూరు పంచాయతీ మాజీ సర్పంచ్ పైల సూర్యనారాయణరెడ్డి, ఐటిడిపి సభ్యులు వాసాల రమేష్, బంగారు కురయ్య, మాదిన రామారావు, పైల పురుషోత్తంరెడ్డి, మర్రిపాటి పూర్ణ, టి.వి.రమణ, పైల మన్మధరావు, తమరాల శోభన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.


## 13మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

కంచిలి,నవంబర్ 21 ప్రభాతవార్త

కంచిలి మండలం సామంతరామచంద్రాపురం పరిధిలో 13 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు కంచిలి ఇన్‌చార్జ్ ఎస్సై ఎస్.చిరంజీవులు తెలిపారు. సోమవారం రాత్రి ఇండియన్ ఆయిల్ పెట్రోల్‌బంక్ వెనుకవైపు సింగ్ ఖాళీస్థలంలో పేకాట ఆడుతున్న విషయం తెలుసుకున్న పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. పోలీసుల దాడిలో గరికి గోపాలకృష్ణతో పాటు మరో 12 మంది నుంచి 4లక్షలు, 14 ఆండ్రాయిడ్ ఫోన్లు స్వాధీనం చేసుకుని దొరికిన 13 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రతి విద్యార్థి తెలుగుపై మక్కువ చూపాలి

కంచిలి, నవంబర్ 21 ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి తెలుగు సబ్జెక్టుపై మక్కువ చూపేలా బోధించాలని రీసోర్సు పర్సన్ రామారావు అన్నారు. కంచిలి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటి నుంచి లిప్‌పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారామనాయుడు రిసోర్సుపర్సన్‌గా వ్యవహరిస్తూ విద్యార్థులు తెలుగు సబ్జెక్టుపై దారాళంగా చదివే నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు చక్కని ప్రణాళిక రూపొందించుకుని రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ సప్పటి శివరాంప్రసాద్, రామారావు, నేతాజీ, కంచిలి, ఇచ్ఛాపురం మండలాల పరిధిలో తెలుగు సబ్జెక్టు బోధనా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

22-11Pg10:Layout 1 1/1/02 5:54 AM Page 1



# దక్షిణాఫ్రికా గడ్డపై అండర్ 19 వరల్డ్ కప్

## జనవరి 14 నుండి ఫిబ్రవరి 15 వరకూ మ్యాచ్‌లు

## శ్రీలంక జట్టుపై సస్పెన్షన్‌ను ఎత్తివేయవద్దు

### అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం




**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది జరగాల్సిన అండర్-19 వరల్డ్ కప్ వేదికను దక్షిణాఫ్రికా గడ్డపై నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) నిర్ణయించింది. ఈ మ్యాచ్‌లో జనవరి 14 నుండి ఫిబ్రవరి 15 వరకూ జరుగనున్నాయి. అదే సమయంలో దక్షిణాఫ్రికా టీ-20 లీగ్ రెండో సీజన్ కూడా ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో క్రికెట్ కౌన్సిల్ శ్రీలంక క్రికెట్ బోర్డుకు షాక్ ఇస్తూ అండర్-19 వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను దక్షిణాఫ్రికాకు తరలిసిస్తున్నట్లు ప్రకటించింది. శ్రీలంక క్రికెట్ బోర్డులో అంతర్గత కుమ్ములాటల నేపథ్యంలో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు మంగళవారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అహ్మదాబాద్‌లో సమావేశమైంది. 2024 అండర్-19 ప్రపంచ కప్ నిర్వహణ, దానికి సంబంధించిన ఏర్పాట్లుపై ఈ సమావేశంలో చర్చించింది. ఓమన్, యునైటెడ్ ఎమిరేట్ అరబ్‌లో టోర్నీ జరపాలనే ప్రస్తావన వచ్చినప్పటికీ మంచి స్టేడియాలు, ఇతర సౌకర్యాలు ఉన్న దక్షిణాఫ్రికా వైపునకు అందరూ మొగ్గు చూపారు. కాగా శ్రీలంక క్రికెట్ బోర్డులో నెలకొన్న విబేధాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడవుతోంది. అంతేకాకుండా ఈ నెల 10న లంక క్రికెట్ బోర్డును రద్దు చేయడం సబబే అని మరోసారి తేల్చిచెప్పింది. శ్రీలంక క్రికెట్ బోర్డుపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేయవద్దని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సభ్యులందరూ ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇక శ్రీలంకలో క్రికెట్ సాధారణంగానే ఉంటుందని లంక క్రికెట్ బోర్డ్ మాజీ అధ్యక్షుడు షమ్మీ సిల్వా ఓ ప్రకటనలో తెలిపాడు. కాగా సొంతగడ్డపై జరిగిన ఆసియా కప్ 2023లో నిరాశపరచిన శ్రీలంక, ఇక వరల్డ్ కప్‌లోనూ తేలిపోయింది. హ్యాట్రిక్ ఓటములతో శ్రీలంక జట్టు పసికూనను తలపించింది. రెగ్యులర్ కెప్టెన్ దసున్ శనక గాయంతో టోర్నీ నుండి వైదొలిగాక, కుశాల్ మెండిస్ పగ్గాలు అందుకొని వరుసగా రెండు విజయాలు అందించాడు. కానీ మళ్లీ వరుస ఓటములతో సెమీస్ రేసులో శ్రీలంక వెనుకబడింది. పైగా భారత్ చేతిలో 302 పరుగుల భారీ తేడాతో ఓడిపోవడం లంక అభిమానుల ఆగ్రహానికి కారణమైంది. దాంతో ఆ దేశ క్రీడా మంత్రి లంక క్రికెట్ బోర్డును రద్దు చేశాడు. మంత్రి నిర్ణయాన్ని సవాల్ చేసిన షమ్మీ ఏకంగా బోర్డునే రద్దుచేయాలని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌ను కోరాడు. ఈ నేపథ్యంలో క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో అండర్ వరల్డ్ కప్ 19 టోర్నీ వేదికను శ్రీలంక నుండి మార్చడమే కాకుండా, క్రికెట్ జట్టుపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయవద్దని తీర్మానం చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# వచ్చే నెల 2 నుండి ప్రో కబడ్డీ మ్యాచ్‌లు

## మొత్తం 12 జట్ల మధ్య 132 మ్యాచ్‌లు

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** ప్రో కబడ్డీ లీగ్ 10వ సీజన్ మరో రెండు వారాల్లో ప్రారంభం కానుంది. ఈ టోర్నీ డిసెంబరు 2 నుండి ప్రారంభం కానుంది. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్ గుజరాత్ జెయింట్స్, తెలుగు టైటాన్స్ మధ్య జరగనుంది. అహ్మదాబాద్‌లోని అరేనా బై ట్రాన్స్‌స్టాడియాలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ సీజన్‌లో లీగ్ దశలో మొత్తం 12 జట్ల మధ్య 132 మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రో కబడ్డీ సీజన్ 10 డిసెంబరు 2 నుండి మొదలై 2024 ఫిబ్రవరి 21 వరకూ కొనసాగనుంది. ఈ మ్యాచ్‌లన్నీ 12 నగరాల్లో జరుగుతాయి. అన్ని జట్లు ఒక్కో నగరంలో 6 రోజుల పాటు ఆరు మ్యాచ్‌లు ఆడనున్నాయి.

ఆ తర్వాత మరో నగరానికి షిఫ్ట్ అవుతాయి. కాగా సీజన్ ప్రారంభం 6 రోజులూ అహ్మదాబాద్‌లో మ్యాచ్ జట్లు తలపడతాయి. తదుపరి బెంగుళూరు, పూణే, చెన్నై, నోయిడా, ముంబై, జైపూర్, హైదరాబాద్, పాట్నా, ఢిల్లీ, కోల్‌కతా, పంచకులలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఇక ఈ సీజనుకు సంబంధించిన షెడ్యూల్ త్వరలో విడుదల కానుంది. అయితే ఈ సారి ఒక రోజులో రెండు మ్యాచ్‌లకు మించి జరగవు.

రెండు మ్యాచ్‌లు జరగాల్సిన రోజు మొదటి మ్యాచ్ రాత్రి 8 గంటలకు, రెండో మ్యాచ్ రాత్రి 9 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రతి ఆరు రోజుల తర్వాత ఒక రోజు విశ్రాంతి ఉంటుంది. అదే సమయంలో అన్ని జట్లు ఒక నగరం నుండి మరొక నగరానికి మారతాయి. కబడ్డీ ప్రేమికులు ప్రో కబడ్డీ మ్యాచ్‌లను ఆయా నగరాల్లోని స్టేడియంలకు వెళ్లి వీక్షించడమే కాకుండా టివీల్లో ప్రత్యక్షంగా ప్రసారమయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# పాక్ బౌలింగ్ కోచ్‌లుగా ఉమర్, అజ్మల్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్‌లో బాబర్ అజాం సేన దారుణ వైఫల్యంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చర్యలు చేపట్టింది. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తప్పుకోడం, మరో ఏడు నెలల్లోటీ 20 వరల్డ్ కప్ ఉన్నందున అతడి స్థానంలో తమ దేశానికే చెందిన ఉమర్ గుల్, సయాద్ అజ్మల్‌ను కోచ్‌లుగా నియమించింది. ఈ మేరకు మంగళవారం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు బౌలింగ్ కోచ్‌ల నియామక వివరాలను ఒక ప్రకటనలో తెలిపింది.

గుల్ ఫాస్ట్ బౌలింగ్ యూనిట్‌కు, అజ్మల్ స్పిన్ యూనిట్‌కు కోచింగ్ ఇవ్వనున్నాడు. పాకిస్థాన్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనతో వీళ్లకు తొలి పరీక్ష ఎదురవ్వనుంది. డిసెంబరు తొలి వారంలో షాన్ మసూద్ సారథ్యంలోని పాక్ బృందం ఆస్ట్రేలియాకు వెళ్లనుంది. ఈ టూర్ కోసం 18 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. అక్కడ ఒక వామప్ మ్యాచ్‌తో కలిపి పాక్ మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. కాగా ఉమర్ గుల్ గతంలో కోచ్‌గా పనిచేసిన అనుభవం ఉంది.

అఫ్గానిస్థాన్‌తో టీ20 సిరీస్, ఆ తర్వాత స్వదేశంలో న్యూజిలాండ్ సిరీస్‌కు గుల్ కోచ్‌గా ఉన్నాడు. గుల్ తన 13 ఏండ్ల కెరీర్‌లో మూడు ఫార్మాట్లలో 427 వికెట్లు పడగొట్టాడు. మాజీ వరల్డ్ నంబర్ బౌలర్ అయిన అజ్మల్ పాక్ తరపున 35 టెస్టులు, 113 వన్డేలు, 64 టీ20లు ఆడాడు. మొత్తంగా 447 వికెట్లు తీశాడు. అజ్మల్ కూడా పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఇస్తామాబాద్ యునైటెడ్ జట్టుకు కోచ్‌గా సేవలందించాడు.

# చైనా మాస్టర్స్ 16వ ఎడిషన్ ప్రారంభం

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** చైనా మాస్టర్స్ 16వ ఎడిషన్ పోటీలు మొదలయ్యాయి. జపాన్ ఓపెన్ సూపర్ 500 రెండో రౌండ్‌లో ఓడిన ప్రణయ్ మంగళవారం ప్రారంభమైన ఈ చైనా మాస్టర్స్ ఈవెంట్‌లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

వచ్చే 2024 ఏప్రిల్ 28 నాటికి టాప్ 16లో చోటు సంపాదించి ఒలింపిక్స్‌కు అర్హత సాధించాలని పోరాడుతున్న లక్ష్యసేన్, కిదాంబి శ్రీకాంత్‌లు కూడా బరిలోకి దిగుతున్నారు. ఇక ఈ టోర్నమెంట్‌లో వివిధ దేశాలకు చెందిన మొత్తం 64 మంది సింగిల్స్ ప్లేయర్లు తో పాటు, 96 డబుల్స్ జట్లు పోటీ పడుతున్నాయి. భారతదేశం నుండి 5 గురు సింగిల్స్ ప్లేయర్లు, 2 డబుల్ జట్లు ఎంపికయ్యాయి. భారత్ తరపున సింగిల్స్ షట్లర్లలో ఆకర్షి కశ్యప్, లక్ష్య సేన్, కిదాంబి శ్రీకాంత్, హెచ్‌ఎస్ ప్రణయ్, ప్రియాంషు రజావత్ ఉన్నారు.

అయితే మహిళ సింగిల్స్‌లో భారత్ నుండి చైనా మాస్టర్స్‌లో పోటీపడుతున్న ఏకైక భారతీయురాలు ఆకర్షి కశ్యప్ కావడం విశేషం. అదేవిధంగా మెన్స్ డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి, అలాగే మహిళల డబుల్స్‌లో రుతపమ, శ్వేతపర్ణ పాండస్‌లు భారత్ డబుల్స్ జోడీలుగా ఆడనున్నారు.

# టి20 భారత్ జట్టు కెప్టెన్‌గా సూర్యకుమార్

## ఆస్ట్రేలియా జట్టు సారథిగా మాథ్యూ వేడ్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** భారత్, ఆస్ట్రేలియా మధ్య ఈ నెల 23 నుండి ఐదు రోజుల పాటు జరుగనున్న నాల్గవ టీ20 స్క్వాడ్ 2023 ఇంటర్నేషనల్ సిరీస్ జరగనుంది. దీనికి సంబంధించి భారత్ జట్టు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్‌ను నియమిస్తూ బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసీసీఐ) నిర్ణయించింది. అలాగే రుతురాజ్ గైక్వాడ్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించింది. అంతేకాకుండా ఇటీవల వరల్డ్ కప్ స్క్వాడ్ నుండి సూర్యకుమార్‌తో పాటు, ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాన్ కిషన్‌ను తీసుకుంది. వరల్డ్ కప్ టోర్నీలో ఆడిన శ్రేయస్ అయ్యర్‌కు మూడు మ్యాచ్‌ల వరకూ విశ్రాంతినిచ్చింది. డిసెంబరు 3వ తేదీన రాయ్‌పుర్‌లో జరిగే మ్యాచల్‌లో వైస్ కెప్టెన్‌గా అయ్యర్ ఎంట్రీ ఇవ్వనున్నాడు. ఈ సిరీస్ మ్యాచ్‌ల్లో భారత్ ఆటగాళ్ల జట్టులో సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్ (వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్, యశస్వి జైస్వాల్, తిలక్ వర్మ, రింకూ సింగ్, జితేష్ శర్మ (డబ్ల్యుకె), వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, శివమ్ దూబే, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, అవేష్ ఖాన్, ముఖేష్ కుమార్ ఉన్నట్లు భారత్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. అలాగే టీ 20 సిరీస్‌లో పాల్గొనే ఆసిస్ జట్టును కూడా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టులో 15 మందిని ఎంపిక చేసింది. కెప్టెన్‌గా కీపర్ మాథ్యూ వేడ్‌ను నియమించగా, జట్టులో డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మ్యాక్స్‌వెల్, స్టోయినిస్, జంపాలు ఉన్నారు. వరల్డ్ కప్ విన్నింగ్ టీమ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌తో పాటు, మిచెల్ మార్ష్, కెమెరూన్ గ్రీన్, హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్‌కు బోర్డు విశ్రాంతినిచ్చింది. మొత్తంగా ఆస్ట్రేలియా జట్టులో మాథ్యూ వేడ్ (కెప్టెన్), డేవిడ్ వార్నర్, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినీస్, జాష్ ఇంగ్లీస్, జాసన్ బెరన్‌డార్ఫ్, టిమ్ డేవిడ్, సిన్ అబాట్, తన్వీర్ సంఘా, స్పెన్సర్ జాన్సన్, నాథన్ ఎల్లీస్ ఉన్నారు.






# భారత్ క్రికెటర్ సిరాజ్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి ఓదార్పు

## గెలుపు ఓటములు సహజమన్న నిర్మలా సీతారామన్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** వరల్డ్ కప్ టైటిల్‌ను దక్కించుకోలేకపోయిన భారత్ జట్టు ఆటగాళ్లు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ముఖ్యంగా హైదరాబాద్ పేసర్ మహ్మద్ సిరాజ్ భారత్ ఓటమిని తట్టుకోలేక మ్యాచ్ జరిగిన అహ్మదాబాద్ గ్రౌండ్‌లోనే చిన్న పిల్లాడిలా ఏడ్చాడు. కప్ చేజార్చుకున్న అనంతరం భారత్ జట్టు స్టార్ క్రికెటర్లు తమ ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో సిరాజ్ హైదరాబాద్ చేరుకునే సమయంలో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కలిశారు. ఈ సందర్భంగా సిరాజ్‌కు ధైర్యాన్ని చెప్పే ప్రయత్నం చేశారు. మ్యాచ్‌ల్లో గెలుపు ఓటములు సహజమని ఓదార్చారు. టోర్నీలో అద్భుతమైన ప్రదర్శన కనపబరిచిన భారత్ జట్టును సీతారామన్ అభినందించారు. కాగా ప్రపంచ కప్ 2023 ఎడిషన్‌లో భారత్‌కు ప్రారంభ ఫాస్ట్ బౌలర్లలో సిరాజ్ ఒకడు. వరల్డ్ క్రికెట్ టోర్నీలో సిరాజ్ ఆడిన 11 మ్యాచ్‌లలో 33.50 సగటుతో 14 వికెట్లు పడగొట్టాడు. శ్రీలంకపై 16 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టి వరల్డ్ కప్‌లో తన అత్యుత్త బౌలింగ్ గణాంకాలు నమోదు చేశాడు. జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ షమీలతో కలిసి సమర్థవంతంగా ప్రత్యర్థి జట్లను ఎదుర్కొన్నాడు. మ్యాచ్ రోజున పరాజయం చెందిన వెంటనే అక్కడే ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం డ్రెసింగ్ రూమ్‌కు వెళ్లి ఆటగాళ్లకు ధైర్యం చెప్పారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే జోరును కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలు సూచీలకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 275.62 పాయింట్లు పెరిగి 65,930.77 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 89.40 పాయింట్లు పెరిగి 19,783.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.35 వద్ద నిలిచింది. జెఎస్‌డబ్ల్యు స్టీల్, టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, మారుతి సుజుకి, ఎల్అండ్‌టి, ఎస్‌బిఐ, టిసిఎస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఏసియన్ పెయింట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డిసిఎక్స్ సిస్టమ్స్ షేరు ఇంట్రాడేలో 14 శాతానికి పైగా పెరిగి రూ.364.40 వద్ద సరికొత్త గరిష్టానికి చేరింది. చివరికి 12.48 శాతం పెరిగి రూ.361.35 వద్ద నిలిచింది. రూ.500 కోట్ల సమీకరణకు ఇటీవల కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. అప్పటి నుంచి స్టాక్ ర్యాలీ అవుతూ వస్తోంది. గత వారం రోజుల్లో కంపెనీ షేరు 27 శాతం పెరిగింది. టైటాన్ కంపెనీ షేరు మంగళవారం సరికొత్త గరిష్టానికి చేరింది. మూడు లక్షల కోట్ల డాలర్ల మార్కెట్ కేపిటలైజేషన్‌ను అందుకున్న రెండో టాటా గ్రూప్ కంపెనీగా నిలిచింది. చివరికి ఈ షేరు 1.27 శాతం పెరిగి రూ.3,380 వద్ద ముగిసింది.




# రూపీ చెల్లింపులపై రష్యా కీలక వ్యాఖ్యలు..

**న్యూఢిల్లీ, నవంబరు 21:** అంతర్జాతీయ విపణిలో డాలర్‌కు ప్రత్యామ్నాయంగా భారత్ రూపాయిని నిలపాలని మోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా వివిధ దేశాలతో లోకల్ కరెన్సీ ద్వారా బిజినెస్ చేసేందుకు చకచకా పావులు కదుపుతోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం చైనాతో ఏర్పడిన ప్రతిష్టంభన దీనికి మరింత ఆజ్యం పోశాయి. భారత్‌తో ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు తాము ప్రయత్నిస్తున్నట్లు రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ తెలిపారు. అయితే చెల్లింపు సమస్యలు వాణిజ్యానికి ఆటంకం కలిగిస్తున్నాయన్నారు. ఈ ఇబ్బందిని అధిగమించేందుకు బ్యాంకులు మరియు ఎగుమతి దారుల నుంచి అదనపు ప్రయత్నాలు అవసరమని భావిస్తున్నట్లు చెప్పారు. వోస్ట్రో ట్రేడ్ సెటిల్‌మెంట్ మెకానిజం సరిగా పనిచేయలేదని పేర్కొన్నారు. ఎంసిసిఐ నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్ సందర్భంగా ఓ ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానం ఇచ్చారు. పేమెంట్స్ విధానాల్లో ఇబ్బందుల పరిష్కారానికి ఫైన్-ట్యూనింగ్ అవసరమని అంగీకరించారు. బ్యాంకులు కూడా ఇందుకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ సవాళ్ల ఉన్నప్పటికీ, చెల్లింపు విధానం క్రమబద్ధీకరించబడిన తర్వాత వాణిజ్య వృద్ధి ఊహించిన మేర ఆశాజనకంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఎంఎస్ఎంఇ రంగంలో మరింత సహకారం కోసం చూస్తున్నట్లు చెప్పారు. ఇంధనం, రక్షణ, అంతరిక్షం. లాజిస్టిక్స్, విద్య, రైల్వేలు, మరియు ఆతిథ్య రంగాలపై ఆసక్తిని కనబరిచారు. 2023లో ద్వైపాక్షిక వాణిజ్యం 49బిలియన్‌డాలర్లకు చేరగా, ఇండియాకు రష్యా నాలుగవ అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా కొనసాగుతోంది.



# అనిల్ అంబానీ వ్యాపారాలతో ఎల్ఐసి, ఇపిఎఫ్ఒకు భారీ నష్టం

**ముంబై, నవంబరు 21:** అంబానీ సోదరుల్లో ఒకరైన అనిల్ వ్యాపారాలు ఒకదాని తర్వాత మరొకటి దివాలా తీసిన విషయం విదితమే. ఈ క్రమంలో ఆయనకు సంబంధించిన మరొక కంపెనీ చేతులు మారుతోంది. దివాలా పరిష్కార ప్రక్రియ కింద ఇది జరిగింది. అనిల్ అంబానీకి చెందిన ఫైనాన్స్ కంపెనీ రిలయన్స్ కేపిటల్. దీనిని హిందుజా గ్రూప్ దివాలా ప్రక్రియలో బిడ్డింగ్ ద్వారా దక్కించుకుంది. దీనికి తాజాగా రిజర్వ్ బ్యాంకు నుంచి అవసరమైన అనుమతి కూడా లభించిన విషయం విదితమే. ఈక్రమంలో రిలయన్స్ కేపిటల్ బోర్డులో హిందుజా గ్రూప్‌కు చెందిన ఐదుగురు ప్రతినిధులను డైరెక్టర్లుగా చేర్చే ప్రణాళికను సెంట్రల్ బ్యాంకు ఆమోదించింది. ఏప్రిల్‌లో జరిగిన రెండో రౌండ వేలంలో రిలయన్స్ కేపిటల్‌ను కొనుగోలు చేసేందుకు హిందుజా గ్రూప్ అత్యధికంగా రూ.9,650 కోట్లకు బిడ్ దాఖలు చేసి విజయవంతమైంది. ఈ లెక్కన దాదాపు రుణదాతలు రూ.10వేల కోట్ల వరకు తిరిగి పొందేందుకు వీలు ఉంటుందని తెలుస్తోంది. అయితే కంపెనీకి గతంలో రుణాలు ఇచ్చిన బ్యాంకులు మిగిలిన మొత్తాన్ని నష్టపోవాల్సిందే. ఈ జాబితాలో దేశీయ అతిపెద్ద బీమా సంస్థ ఎల్‌ఐసితో పాటు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఇపిఎఫ్ఒ కూడా ఉన్నాయి. వాస్తవాలను పరిశీలిస్తే, రిలయన్స్ కేపిటల్‌కు రుణాలు అందించిన బ్యాంకులు, ఇతర రుణదాతలు వారు ఇచ్చిన మొత్తం సొమ్ములో కేవలం 43శాతం మాత్రమే తిరిగి పొందే అవకాశం ఉందని వెల్లడైంది. ప్రస్తుతం కంపెనీ వద్ద కేవలం రూ.400 కోట్ల నగదు నిల్వలు మాత్రమే ఉన్నాయి. సెప్టెంబరు 2021లో రిలయన్స్ కేపిటల్ తన వాటాదారులకు కంపెనీకి రూ.40 వేల కోట్ల కంటే ఎక్కువ రుణాన్ని కలిగి ఉన్నట్లు వెల్లడించింది. రూ.23,666 కోట్ల ఆర్థిక రుణదాతల క్లెయిమ్‌లను అడ్మినిస్ట్రేటర్ ధృవీకరించారు. ఈ క్రమంలో ఎల్‌ఐసి అప్పు రూ.3,400 కోట్లు, ఇపిఎఫ్ఒ అప్పు రూ.2,500 కోట్లుగా ఉన్నాయి. వీటిలో ఎల్‌ఐసికి రూ.1,460 కోట్లు, ఇపిఎఫ్ఒకు రూ.1,075 కోట్లు తిరిగి రావొచ్చని అంచనా.




# పిఎస్‌యు బ్యాంకులకు ఆర్థిక శాఖ అలెర్ట్

**వాషింగ్టన్, నవంబరు 21:** అమెరికా, చైనా వంటి అగ్రదేశాల బ్యాంకింగ్ రంగం అతలాకుతలం అయిన వేళ, భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ మెరుగ్గా రాణించింది. అయితే అడపా దడపా సంభవించే కొన్ని అనూహ్య పరిణామాలు, బ్యాంకుల పట్ల సామాన్యులకు ఉన్న నమ్మకం పోయేలా చేస్తున్నాయి. ఇటువంటి సంఘటనే ఒకటి ఇటీవల యూకో బ్యాంకు ద్వారా అనుభవం అయింది. కోల్‌కతా బేస్డ్ యూకో బ్యాంకులో ఇటీవల ఓ భారీ పొరపాటు దొర్లింది. దాదాపు 820 కోట్ల విలువైన తప్పిదమిది. ఐఎంపిఎస్ ద్వారా అనేక మంది ఖాతాదారుల అకౌంట్లకు అనుకోకుండా నగదు జమైంది. వెంటనే స్పందించిన బ్యాంకు యాజమాన్యం ఎఫ్ఐఆర్ దాఖలు చేసి రాష్ట్ర పోలీసులను అప్రమత్తం చేసింది. దీనితో పాటు సిబిఐ దర్యాప్తును కూడా కోరింది. తప్పుగా జమ అయిన మొత్తంలో దాదాపు 649 కోట్లను బ్యాంకు విజయవంతంగా తిరిగి తెచ్చుకోగలిగింది. మిగిలిన 171 కోట్లను రికవరీ చేయాల్సి ఉంది. దీంతో ఐఎంపిఎస్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసేందుకు చర్యలు చేపట్టింది. అయితే నెఫ్ట్ సహా ఇతర లావాదేవీలు సాధారణంగానే పనిచేస్తున్నట్లు ప్రకటించింది. ఇది మానవ తప్పిదం లేదా సైబర్ దాడి వల్ల జరిగి ఉండవచ్చని అందరూ భావిస్తున్నారు.




# వాణిజ్యం

# ఆమ్‌వే ఇండియాపై ఇడి దాడులు

**ముంబై, నవంబరు 21:** దేశంలో డైరెక్ట్ సెల్లింగ్ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది ఆమ్‌వే ఇండియా సంస్థ. అయితే ఈ కంపెనీ ప్రస్తుతం చట్టపరమైన సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో ఆమ్‌వేపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చర్యలు తీసుకుంది. ఏకంగా రూ.4,050 కోట్ల మనీలాండరింగ్ కేసులో కంపెనీపై హైదరాబాద్‌లోని ప్రత్యేక కోర్టులో ఫిర్యాదు దాఖలైంది. కంపెనీ డైరెక్టర్లపై నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ప్రస్తుతం ఇడి దర్యాప్తును వేగవంతం చేసింది. ఆమ్‌వే ఇండియా మనీ సర్క్యులేషన్ స్కీమ్‌ను అక్రమంగా ప్రచారం చేసిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపిస్తోంది. ఇదొక పిరమిడ్ స్కీమ్ అని విచారణలో తేలింది. దీనిలో ఉన్నత శ్రేణిలో ఉన్నవారు ఎంతో లబ్ధి పొందుతున్నారని ఇడి గుర్తించింది. వివిధ వస్తువుల విక్రయాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, దీని కోసం అధిక కమిషన్లను ఎరగా చూపుతున్నారని చాలా ఫిర్యాదులు వచ్చాయి. సభ్యులు పెరిగే కొద్ది పొందే కమిషన్ పెరుగుతుంది. ఈ స్కీమ్ ద్వాఆర ఆమ్‌వే అక్రమంగా రూ.4,050.21 కోట్లు ఆర్జించినట్లు విచారణలో తేలింది. పైగా స్కీమ్ ద్వారా వచ్చిన మొత్తంలో సగానికిపైగా అంటే రూ.2,859 కోట్లను విదేశాల్లో ఉన్న ఇన్వెస్టర్లకు పంచిపెట్టినట్లు ఇడి గుర్తించింది. దీంతో కంపెనీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రాడార్ పరిధిలోకి వచ్చింది. దీంతో కంపెనీకి చెందిన రూ.757.77 కోట్ల ఆస్తులను ఇడి అటాచ్ చేసింది. దీనిపై స్పందించిన కంపెనీ కేసు 2011లోనిదని, దర్యాప్తు అధికారులకు తాము పూర్తిగా సహకరిస్తున్నట్లు పేర్కొంది. దాదాపు 25యేళ్ల కిందట భారతదేశంలో కంపెనీ తన వ్యాపారాన్ని ప్రారంభించింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 2,500 మంది ఉద్యోగులు, 5.5 లక్షల మందికిపైగా పంపిణీదారులను కలిగి ఉంది.




# బైజూస్‌కు ఇడి నోటీసులు!

**ముంబై, నవంబరు 21:** ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. విదేశీ మారక నిబంధనలు ఉల్లంఘించి రూ.9000 కోట్లు విదేశాలకు తరలించినట్లు నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ వార్తలను బైజూస్ ఖండించింది. మీడియాలో వస్తున్న కథనాలను తోసిపుచ్చుతున్నట్లు ఆ సంస్థ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. ఫెమా నిబంధనలు ఉల్లంఘనపై ఇడి నుంచి తమకు ఎలాంటి సమాచారం రాలేదని తెలిపారు. ఒక కథనం ప్రకారం, 2011 నుంచి 2023 మధ్య విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల రూపంలో రూ.28వేల కోట్లు బైజూస్ అందుకున్నట్లు ఇడి వర్గాలు తెలిపినట్లు పేర్కొంది. ఇదే కాలంలో విదేశీ పెట్టుబడులు రపంలో ఇతర దేశాలకు రూ.9,.754 కోట్లను బైజూస్ తరలించినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఫెమా నిబంధనల ఉల్లంఘన కింద ఈ యేడాది ఏప్రిల్‌లో బెంగళూరులోని బైజూస్ వ్యవస్థాపకుడు రవీంద్రన్, బైజూస్ మాతృ సంస్థ థింక్ అండ్ లెర్న ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన మూడు ప్రదేశాల్లో సోదాలు జరిగాయి. దీంతో రవీంద్రన్‌కు, థింక్ అండ్ లెర్న్‌కు ఇడి నోటీసులు జారీ కావడం విశేషం. థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్‌ను రవీంద్రన్, ఆయన భార్య దివ్య గోకుల్‌నాథ్ 2011లో ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి శిక్షణ ఇచ్చేందుకు ఆన్‌లైన్ లెర్నింగ్ ప్రోగ్రాములను అందించేవారు. 2015లో బైజూస్ లెర్నింగ్ యాప్‌ను ప్రారంభించారు. 2018 నాటికే 1.5 కోట్ల యూజర్లను సంపాదించుకున్న ఈ యాప్, కొవిడ్ సమయంలో మరింత పాపులర్ అయింది. డిజిటల్ ఆన్‌లైన్ క్లాసులకు అడ్డాగా మారింది. అయితే కొవిడ్ తగ్గుముఖం పట్టిన అనంతరం ఆన్‌లైన్ విద్యకు డిమాండ్ తగ్గడం, భారీ సంఖ్యలో ఉద్యోగుల తొలగింపు, ఆర్థిక కష్టాలు, కోర్టు కేసులు వంటి ఒడుదుడుకులను బైజూస్ ఎదుర్కొంటోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.